# గొల్లపూడి కాలమ్

2009

– గొల్లపూడి మారుతీరావు




శ్రీ

కౌముది

మీ ముంగిళ్ళలో సాహితీ వెన్నెల

www.koumudi.net

ప్రచురణ సంఖ్య: 92






# Index


(Jan 05, 2009) Media Coverages – Modern Times ప్రసారం–ప్రచారం ........ 4

(Jan 12, 2009)Political Promises నోరూరించే సంస్కరణలు ........ 6

(Jan 19, 2009) About Satyam Raju సత్యం..ఇదీ సత్యం..! ........ 8

(Jan 26, 2009)Slum Dog Millionaire 'దరిద్ర ' కళ ........ 10

(Feb 02, 2009) Slum Dog – An Explanation స్లం డాగ్ ఒక వివరణ ........ 12

(Feb 09,2009) About Ramasena Incident ప్రశ్నలు..ప్రశ్నలు..ప్రశ్నలు. ........ 14

(Feb 16, 2009) Govt Awards జాతి గర్వించే ప్రమాదం ........ 16

(Feb 23, 2009) Politicians' Behavior గురివింద కథ ........ 19

(March 02,2009) Indian Judicial System న్యాయానికి సంకెళ్ళు ........ 21

(March 09,2009) Political Gifts ఎన్నికల ఉంగరాలు ........ 23

(March 16,2009) Neo Modern Gods చెవిలో పువ్వులు ........ 25

(April 06,2009) Political Promises రామరాజ్యం ........ 27

(April 13,2009) Shoes and Press Meets సిక్కుఘూ–కథా కమామీషూ ........ 29

(April 20,2009) Election Politics ఎన్నికల రాజకీయాలు ........ 31

(April 27,2009) Regional Leaders నీతిమూతి ........ 33

(May 04,2009) Sri Sri నాకు తెలిసిన శ్రీశ్రీ ........ 35

(May 11,2009) Obama Hussein Sahib ఒబామా హుస్సేన్ సాహెబ్ ........ 38

(May 18,2009) Lessons Learned From Elections ఎన్నికలు – ఎన్ని పాఠాలు..! ........ 40

(May 25,2009) Agitations And Elections ఉద్యమాలు–ఉబ్బరాలు ........ 42





(June 1,2009) ఫేమిలీ అండ్ కో Family And Co. ........ 44

(June 8,2009) సరస్వతీ నమస్తుభ్యం Corruption Compared To River Saraswathi ........ 46

(June 15,2009) Women Reservation Bill మను(న)సంతతి ........ 48

(June 22,2009) In Search Of God దేవుళ్ళు-దేవులాట ........ 50

(June 29,2009) Two Sides Of A Coin బొమ్మా-బొరుసు ........ 52

(July 06,2009) Materialistic Graveyards లౌకికసమాధులు ........ 54

(July 13,2009) New Type Of Revolution చీమ కుట్టిన విప్లవం ........ 56

(July 20,2009) Price Of Pleasure ఆనందం ఖరీదు-ఆలోచన ........ 58

(July 27,2009)Ring Festival ఉంగరం గరంగరాలు ........ 60

(Aug 03,2009)Crime and Punishment సీజరు పెళ్ళాలు ........ 62

(Aug 10,2009) Fake Melodrama దొంగ మెలోడ్రామా ........ 64

(Aug 17,2009) Exploiting Tomorrow 'రేపు ' దోపిడీ ........ 66

(Aug 24,2009) Story Of A Student's Tooth కుర్రాడి పన్నుకథ ........ 68

(Aug 31,2009) Time Will Not Rewind కాలం వెనక్కి తిరగదు ........ 70

(Sept 07,2009) A Tribute An analysis ఒక నివాళి ఒక విశ్లేషణ ........ 72

(Sept 14,2009) Glamour In Corruption గ్లామర్ అవినీతి ........ 74

(Sept 21,2009) New Face In NewDelhi ఢిల్లీకి కొత్త గొడ్డు ........ 76

(Sept 28,2009) Remembering S.Varalakshmi ఎస్.వరలక్ష్మి అస్తమయం ........ 78

(Oct 05,2009) Two Crimes రెండు నేరాలు – రెండు న్యాయాలు ........ 80

(Oct 12,2009) Natural Calamities విపత్తు – విపరీతం ........ 83

(Oct 19,2009) New Wave కొత్తనీరు ........ 86





(Oct 26,2009) Modern Gods కొత్తదేవుళ్ళు ........ 88

(Nov 2,2009) Suffering Of Ignorance అజ్ఞాని ఆవేదన ........ 91

(Nov 9,2009) Hugging of Rajanartaki రాజనర్తకి పరిష్వంగం ........ 93

(Nov 16, 2009) Story Of Sambar And Vada సాంబారు వడ కథ ........ 95

(Nov 23,2009) Award For 'Trash' "చెత్త" నోబెల్ ........ 99

(Dec 07,2009) Story Of Commissions కమీషన్లు–కమామీషు ........ 102

(Dec 14, 2009) Fear of Hiranyakasipa హిరణ్యకశిపుడి భయం ........ 105

(Dec 21,2009) Small Treatment చిన్న చికిత్స ........ 108

(Dec 28,2009) Story Of A New Lion కొత్త సింహం కథ ........ 110

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బా నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# ప్రసారం - ప్రచారం

జనవరి 05, 2009

ప్రముఖ నోబెల్ బహుమతి గ్రహీత అలెగ్జాండర్ సోల్జెనిత్సిన్ ఓ మాట అన్నాడు: తొందరపాటు, కృత్రిమత్వం - 20 వ శతాబ్దపు మానసికమయిన రోగాలు. ఈ రోగం అన్నిటికన్నా ఎక్కువగా కనిపించే రంగం పత్రికలు - అని.

మా రోజుల్లో దాదాపు ఏడెనిమిదేళ్ళు కిందా మీదా పడితే కాని ఓ రచన పత్రికలోకి రావడానికి అర్హత వచ్చేది కాదు. తీరా ప్రచురితం అయాక - దాన్ని పెద్దలు చదివి బాగుందంటారో, వెక్కిరిస్తారోనని హడలి చచ్చేవాళ్ళం. రచన ప్రచురణ అయిందన్నదే ఆనందపడే దశ అది. గర్వపడడం చాలా దశాబ్దాల తర్వాతి మాట. ఇవాళ - మన దేశంలో ఆహార పదార్థాలలాగ - రాసిందే తడవుగా నెత్తికెత్తుకుని ప్రచురించే పత్రికలు, సంచికలు కోకొల్లలు. ఇంకా ఓ రూపం దిద్దుకోని ఏ చిన్న ప్రయత్నమయినా 'ప్రతిభ' అని ప్రతీవాడూ అర్థం చేసుకుని గర్వపడే స్థితి ఈ నాటిది. సగం సగం ఉడికిన మెతుకుల్లాగ ఎటువంటి పరిణతి సాధించని సాహిత్యం కనిపిస్తూంటుంది. "దొరికితే చాలు" అనే యావ పత్రికలది. "దొరికించుకోవడం నా గొప్పతనం" అనే పొంగు రచయితలది. ఈ పరుగులో గర్వంగా ఉవ్వెత్తున నిలిచే సాహితీ శృంగాలు ఏర్పడే అవకాశం లేదు. మరుగుజ్జు బోన్సాయిలూ, విలువల erosion ఫలితం. ఇది సాహిత్యం వరకు.

ఇక వార్తల, విశ్లేషణల దరిద్రమూ ఇదే. కనిపించిందల్లా ప్రచురించడం - ఆసక్తిని కలిగించే ప్రతీ వార్తనీ ప్రముఖంగా శీర్షికల్లో నిలపడం ఫాషన్ అయిపోయింది. పాఠకుల్ని ఆకట్టుకోవడమే గాని, విలువల పునరుద్ధరణ ఎవరికీ పట్టదు.

రోడ్డు మీద కుర్రాడు పోలీసు చేతా, పట్టుకుంటే వార్త. గూండా ఎమ్మెల్యే ఇంజనీర్‌ని చంపితే ప్రముఖంగా గూండా ఫోటో. ఇందువల్ల దురన్యాయాన్ని గర్హించే లక్ష్యం కాక, గూండాయిజం గ్లామరస్‌గా కనిపిస్తుంది. ఫలితం దౌర్జన్యం, దోపిడీ, హత్యలకు పెద్ద పీటలు వేసేవారు నాయకత్వపు స్థాయికి, శిలా విగ్రహాల స్థాయికి ఎదగడం. పదిమందిని రెచ్చగొట్టడమే 'వార్త'ల పని. పదిమంది గొంతే న్యాయం. పదిమంది తల పంకిస్తే నాయకత్వం. పదిమంది దౌర్జన్యం ప్రజాస్వామ్యం. వెరసి - వందలాదిమందికి జరిగే అన్యాయానికి పత్రికలు కొమ్ముకాస్తున్నాయి. సునిశితమయిన అవగాహనగాని, విచక్షణని, విలువల పరిపోషణగాని పట్టించుకునే నాథులు పత్రికల్లోనూ లేరు. పత్రికలకు రాసేవాళ్ళలోనూ లేరు. Mediocrity is taken for granted as "novelty", sensationalism is the yardstick of popularity. The papers stopped "telling" long back. They are in a mad urge to "sell"

డజన్లకొద్దీ వెలుగు చూస్తున్నాయి తెలుగు ఛానల్స్. ఆ ఛానల్స్‌లో వార్తల్ని ప్రచారం చేసే సగం సగం భాష తెలిసిన యాంకర్లు, న్యూస్ రీడర్లు విరివిగా వార్తల్ని పంచుతున్నారు.ఇది ప్రేక్షకులకు అందే వినిమయం. ఒకరి కంటే ఒకరు రెచ్చిపోయి వార్తలని అమ్మడమే ఆయా ఛానళ్ళ పాపులారిటీకి కొలబద్ద. ఒకానొక ఛానల్ సమాజంలోని 'కుళ్ళు'ని కదపకుండా దాచినందుకు కొన్ని కోట్లు గడించిందని ఈ మధ్య నాతో ఒకాయన అన్నాడు. 'అవినీతి' ప్రాచుర్యాన్ని వదటోపే 'బ్లాక్‌మెయిల్' కూడా ఈనాటి వ్యాపారంలో ఒక భాగం.

మొన్న 26 /11 న ముంబైలో ఊహించని దురన్యాయం జరిగింది. ప్రపంచమంతా నిర్విణ్ణమయింది. చచ్చిపడే అమాయకులు, చంపే దౌర్జన్యకారులు, వారిని వేటాడడానికి పరుగులు తీసే దళాలు, ఆకాశంలోకి రేగే అగ్నిజ్వాలలు, గుండెలు పగిలే బంధువులు, గాలిలోకి లేచే హాహాకారాలు - ఛానళ్ళకి అదొక పెద్ద తిరణాల. ఏ ఛానలూ ఆ 62 గంటలూ నిద్రపోలేదు. రెచ్చిపోయి - ఒకరిని మించి

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఒకరు ఆవేశంతో, పొంగి పొర్లే ఉత్సాహంతో, అందరూ కలిసి ఒకరి మీద ఒకరు కొత్త విషయాల్ని చెప్తున్నామని ప్రేక్షకుల్ని ఒప్పించాలనే ఆదుర్దాతో, వ్యాపార లక్ష్యంతో - దేశాన్ని ఊదరగొట్టేశారు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

Institutions are collapsing. Mediocrity is taken for granted as expertise. Media is enlarging sub-standard into glorified eminence.

[illegible]

ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# నోరూరే సంస్కరణలు

జనవరి 12, 2009

**ఇప్పుడిప్పుడే** రాజకీయాలలో కొత్త అధ్యాయం ప్రారంభం కానున్నదని చెప్పడానికి గర్వపడుతున్నాను. పాతకాలపు నాయకులు ఆనకట్టలు కట్టి, వ్యవసాయానికి రాయితీలు ఇచ్చి, ఉక్కు కర్మాగారాలు నిర్మించి తలలు బద్దలు కొట్టుకున్నారు. అయితే జమ్మలమడుగులో ఉండే పొన్నమ్మకి ఉక్కు కర్మాగారం ఉపయోగం ఏం తెలుస్తుంది? కనుక అందరికీ అర్థమయే, అందరినీ ఆనందపరిచే దగ్గరతోవని, రూఢీ అయిన తోవని ఈ తరం నాయకత్వం కనుక్కొంది. అందులో ఇద్దరు మేధావుల పేర్లు ఉటంకిస్తాను - కరుణానిధి, చిరంజీవి. ఎనభయ్యో పడిలో ఉన్న కరుణానిధిగారి అనుభవసారాన్ని, మేధా సంపత్తిని చిరంజీవిగారు అందిపుచ్చుకున్నారు. అది మన అదృష్టం. ఒక చరిత్ర.

వీరిద్దరూ సాధించిన ఘనత ఏమిటి? ఆనకట్టలూ, ఉక్కూ, తొక్కూలాంటివన్నీ పక్కన పెట్టేశారు. కరుణానిధిగారు రేపు పొంగల్‌కి (మన సంక్రాంతికి) - మామూలు ప్రజానీకానికి పొంగల్ వండుకునే సామాగ్రిని అందజేస్తున్నారు. ప్రజలు చేయాల్సిందల్లా చక్కగా ఆ పదార్థాలను పొయ్యి మీద పెట్టుకుని వండుకుని తినడమే. అందులో ఏముంటుంది? బియ్యం, పెసరపప్పు, జీడిపప్పు, మిరియాలు, నెయ్యి ఇత్యాదులుంటాయి. ఈ సంవత్సరం పొంగల్ పెట్టుకోడానికి కంచాలు ఇవ్వడం లేదు. ఈసారి ఎన్నికయితే ఒక పొయ్యి, కంచం, కలుపుకునే గరిటె, చెయ్యి తుడుచుకునే తువాలు - ఇవన్నీ ఇచ్చే అవకాశం ఉంది. మీ ఓటు తమిళనాడులో ఉంటే ఆలశ్యం చెయ్యకుండా - మీ వాటా పొంగల్ పాట్లాన్ని మీరు తీసుకోవచ్చు. ఇంత ఆచరణాత్మకంగా ఆలోచించిన రాజకీయ నాయకులు మన రాష్ట్రంలో ఎవరూ లేరని వాపోతుండగా కొత్త తరానికి సరికొత్త యువ నాయకులు చిరంజీవి దర్శనమిచ్చారు. వారికీ స్ఫూర్తి కరుణానిధిగారే అయివుండాలి.

మరి చిరంజీవిగారేంచేస్తున్నారు? అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డులున్నవారికి 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, ఉప్పు, వంట నూనె, అరకిలో చింతపండు ఇస్తారు. ఈ విషయంలో చిరంజీవిగారు ఒకడుగు ముందుకు వేశారని చెప్పక తప్పదు. వందరూపాయలకే వంటింటి సరుకులన్నీ వారు సమకూరుస్తారు. నెల్లూరులో పర్యటనలో చిరంజీవిగారు ఆవేశంతో ఈ రాయితీలను ప్రకటించారు గాని, ముందు ముందు మిత్రాగారితో, పరకాల వారితో ఆలోచించిన మీదట కొన్ని సవరణలు చేస్తారని నేను నమ్ముతున్నాను. ఉదాహరణకి - కందిపప్పు తిని జీర్ణించుకోలేనివారుండవచ్చు. వారికి కందిపప్పు స్థానంలో పెసరపప్పు - అదీ ఇదీ అక్కరలేనివారికి మైదాపిండి, గోధుమ రవ్వ, లేదా సేమ్యా వంటివి ఇవ్వొచ్చు. అలాగే రాత్రివేళల్లో - భోజనం కాక ఫలహారం చేసేవారికి గోధుమ పిండి ఇవ్వొచ్చు. అలాగే తాలింపు సామాను - మినప్పప్పు, ఆవాలు, మెంతులు, ఒక్కొక్క కుటుంబానికీ ఒకటి రెండు కరివేపాకు రెమ్మలు, కాస్తంత కొత్తిమీర ఇచ్చే ఏర్పాట్లు చెయ్యాలి. ఆంధ్రాలో స్థిరపడిన కన్నడిగులకు - కరుణానిధిగారి మార్గదర్శకత్వంలో - 'బిసిబెళబాత్' చేసుకునే సామగ్రిని ఇవ్వవచ్చును. కర్ణాటక, మహారాష్ట్ర పొలిమేరలలో ఉన్న వారికి 'పాలోళి' చేసుకునే సామాగ్రిని ఇవ్వాలి. హైదరాబాదువారికి - ముఖ్యంగా ముస్లిం సోదరులకి బిరియానీ సామాగ్రి ఇవ్వడం న్యాయం. వెనుకబడినవారికి ఎక్కువ సామాగ్రి, మిగతావారికి తక్కువ కాకుండా ప్రత్యేకంగా 'వాటాల' మంత్రిత్వశాఖని ఏర్పాటు చెయ్యాలి. ఆయా ప్రాంతాలని బట్టి,




అలవాట్లను బట్టి, కార్డుల రంగుని బట్టి రిజర్వేషన్లు ఉండాలి. ఈ రిజర్వేషన్లు, రాజకీయ రిజర్వేషన్లలాగ వీధిన పడకుండా 'తిండి రిజర్వేషన్' మంత్రిని ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యాలి.

అలాగే మన సంక్రాంతి పండగకి పరమాన్నం చేసుకునే సామగ్రిని ఇవ్వాలి. ఇందులో మళ్ళీ తిరకాసు ఉంది. చక్కెర వ్యాధి ఉన్నవారు పరమాన్నం తినడం మంచిదికాదు కదా? వారికి – బోండా, పెసరట్టు, మినపట్టులాంటి రెండుమూడు ప్రత్యామ్నాయాలను ఇవ్వాలి. అలాగే పరమాన్నం పాకెట్ కేవలం పరమాన్నానికే వాడాలా? ఇలాంటి ప్రశ్నలకి నాకు పక్షాల అవగాహన ఉన మిత్రాగారి సలహా ఎక్కువ పాటించాలి. ఇదంతా ఎందుకు? వారిని 'పరమాన్నం' మంత్రిగా నియమిస్తే చాలుకదా!

ఇహపోతే చింతపండు: వాడని ఇళ్ళ మాటేమిటి? వారికి అరటితో చింతపండుకి బదులు ఏమివ్వాలి? నిమ్మకాయల్లో, పొరకాయల్లో ఇవ్వొచ్చు. మైనారిటీల మనస్సు ఎరిగి ఈ విషయంలో న్యాయం చెయ్యడానికి ఒక మంత్రిత్వశాఖని ఏర్పరచాలి. దానికి రెండు పేర్లు పెట్టవచ్చు – చింతపండు శాఖ,పొరకాయ శాఖ. దీనికి పరకాలవారు సరిగ్గ సరిపోతారని మనం భావించవచ్చు.

త్వరలో – ఆంధ్రదేశంలో ఫుడ్ కార్పొరేషన్ వారి తరఫున – ఉప్పు విలువలు, చింతపండు విలువలు చేసే గోదాములు నిర్మిస్తారని మనం ఆశించవచ్చు. మరొక ముఖ్యమయిన సత్యాన్ని చిరంజీవిగారు గుర్తుంచుకోవాలి. వేలవారు కుటుంబాలలో భర్తలు కేవలం 'భోజనం' ఎరచూపితే ఇళ్ళకు చేరక పోవచ్చు. వారి ఓట్లు ఎటుచూసినా ఎక్కువ అవసరం (చూ: మిత్రాగారిని అడగండి). కనుక కొన్ని ప్రత్యేక రాయితీలను కల్పించి – ఈ మైనారిటీ కుటుంబాలకు 50 నుంచి వంద మిల్లీల నాటుసారాయో, కల్లో అందజేసి ఆయా కాపురాల్ని ఆదుకోవాలని మనవి. ముఖ్యంగా 'ఆంధ్రమాత'గా పేరుగాంచిన గోంగూర పచ్చడిని ఏటేటా – ప్రజారాజ్యం వార్షికోత్సవాలను 'ఆవిలాల'లో జరిపి తెలుగువారందరికీ సీసాలతో అందజేయాలని – తద్వారా తెలుగు వైభవాన్ని పర్యాలకీ చాటాలని నా సూచన.

ఏతావాతా, నా ఓటు తమిళనాడులో ఉండిపోయింది కానీ – చిరంజీవిగారి తాయిలాలు విన్నాక – వెంటనే ఆంధ్ర దేశానికి పరుగున వచ్చి ఓటు వేయాలని నాకు నోరూరుతోంది.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com



# సత్యం - ఇదీ సత్యం!

జనవరి 19, 2009

**నేను యూనివర్శిటీలో** చదువుకునే రోజుల్లో ఓ సినిమా చూశాను. 54 సంవత్సరాల తర్వాత ఇంకా ఆ సినిమా స్పష్టంగా నా మనస్సులో నిలిచి ఉంది. అనాటి ప్రఖ్యాత శీలెస్టరు నటుడు రాడ్ స్టీగర్ నటించిన 'ఎక్రాస్ ది బ్రిడ్జ్' అది.

ముగ్గురు విదేశీయులు ఆ దేశపు ఆర్థిక సలహాదారుని కలుసుకోవడానికి వస్తారు. హాలు తలుపులు తెరవగానే - 80 అడుగుల పెద్ద చిత్రం. కింద నేల మీద మామూలు మనిషి - రాడ్ స్టీగర్. అదీ అతని పరిచయం! అయిదారు ఫోనుల్లో మాట్లాడుతున్నాడు - ఒకేసారి. వైర్ల చిక్కులు పడిపోతున్నాయి. మెడని రగిలిస్తూ ఓ అందగత్తె. రెండుసార్లు వారించాడు. కుదరలేదు. అసిస్టెంటుని పిలిచి ఆమెని అరెస్ట్ చెయ్యమన్నాడు.

కథంతా అక్కరలేదు. ఆ దేశపు సంపదని పట్టుకుని పక్క దేశానికి పారిపోయాడు. ఈ దేశం పోలీసులు అతన్ని అరెస్టు చెయ్యాలని చూస్తున్నారు. ఆ దేశానికి వెళ్ళి అరెస్టు చేసే ఆస్కారం లేదు. అంత గొప్ప వ్యక్తి - పరపతిని, డబ్బుని పోగొట్టుకుని పతనమయాడు. ఓ రోడ్డు మీద ఓ కుక్క అతనికి స్నేహమయింది. పుల్లి విస్తరాకుల్లోంచి తను తిని దానికీ పెట్టే స్థితికి వచ్చాడు.

ముగింపు అద్భుతం. ఓ బ్రిడ్జిమీద రెండు దేశాల పొలిమేరకి ఓ గీత. పోలీసులు కుక్కకి ఎరచూపి తమ దేశంలోకి లాక్కొచ్చారు. ఈ దేశంలోకి పరిగెత్తింది. దాన్ని దక్కించుకోడానికి ఈ దేశంలో అడుగుపెట్టాడు. పోలీసులు వెంటబడ్డారు. కుక్కతో గీతని దాటబోయాడు. పోలీసులు కాల్పులు జరిపారు. రెండు దేశాల్ని విడదీసే గీతమీద కుక్కా, తనూ పడి ప్రాణాలు వదిలారు.

మరో సినిమా. మార్లిన్ డీట్రిచ్ నటించిన 'బ్లూ ఏంజిల్' (స్టైన్ బర్గ్ దర్శకుడు). 1930 నాటి చిత్రం. ఓ గొప్ప వృక్షశాస్త్ర మేధావి, ఉపాధ్యాయుడు - నగరంలో దొమ్మరి ఆటకి వచ్చిన ఓ వగలాడి వ్యామోహంలో పడి పతనమయే కథ. ఓ అద్భుతమైన సీను ఇప్పటికీ కళ్ళకు కట్టినట్టు గుర్తుంది. ప్రొఫెసర్ రోజూ స్కూలుకి వెళ్ళే దారిలో ఓ గడియారాల దుకాణం ఉంది. ఆ దుకాణం యజమాని రోజూ ప్రొఫెసర్ తన దుకాణం ముందుకు రాగానే నమస్కరించి - తన గడియారాలన్నీ 8కి సవరించుకుంటాడు. అదీ ప్రొఫెసర్ క్రమశిక్షణ. స్త్రీ వ్యామోహంతో పడి ఆ అమ్మాయి ఇంట్లో లేచి స్కూలుకి పరుగు తీస్తాడు ప్రొఫెసర్ ఒక రోజు. గడియారాలు 8.30 చూపిస్తున్నాయి. అయినా దుకాణదారుడు వాటిని నమ్మలేదు. అప్పుడూ ప్రొఫెసర్‌నే నమ్మాడు. ఓ క్షణం ఆశ్చర్యపోయి - గడియారాల్ని 8 కి సవరిస్తాడు!

ఓ గొప్ప రాజకీయనేత్త, ఓ గొప్ప మేధావి నైతికంగా పతనమయిన రెండు గొప్ప కథలివి. నిన్నకాక మొన్న ఓ గొప్ప పతనాన్ని మనం విని ఇంకా షాక్ నుంచి తేరుకోలేదు. సత్యం అధినేత రామలింగరాజు. ఆయన చేసిన అవినీతి, మోసం గురించి నేను మాట్లాడటంలేదు. అవన్నీ కోర్టులపని. ముందు ముందు మనం వింటాం. కాని ఓ వ్యక్తి పతనం గురించే నేను చెప్పబోయేది. రామలింగరాజుని ఓ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌తో గౌరవించింది. ఆయన అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ సరసన గర్వంగా కూర్చునే దశకి వచ్చారు. కొన్ని లక్షలమంది ఆయన సంవత్సరాలుగా ఒప్పించిన అబద్ధాన్ని (గడియారం షాపు యజమానిలాగ) నమ్మారు. కాని ఇవాళ ఆయన చంచల్ గూడా (హైదరాబాదు) జైల్లో హంతకులు, దోపిడీదారుల సరసన నిద్రపోతున్నాడు.




కొందరు జారుడు బల్ల మీద క్రమంగా జారుతారు. కొందరు జారి ఏదో ఒకచోట నిలిచిపోతారు. కొందరు పుంజుకుని మళ్ళీ మెట్లెక్కుతారు. కొందరే - రాడ్ బ్లేగర్‌లా, ప్రొఫెసర్లా, రామలింగరాజులా అవుతారు. ఆ పతనం క్రమంగా జరగదు. హఠాత్తుగా, స్పష్టంగా, భయంకరమైన వేగంతో జరుగుతుంది. విచారణలూ, జైలు శిక్షలూ, అవమానాలూ, ఆత్మహత్యలూ - ఇవన్నీ కథలో భాగం. అవి పతనం తర్వాతి పర్యవసానాలు. కాని ఎందుకు ఈ పతనం? కారణం ఏమిటి?

గుర్తుపట్టగలిగితే కారణాన్ని - కొన్నివేల సంవత్సరాల కిందట భగవద్గీత చెప్పింది. దానికి హిందూమతం, శ్రీకృష్ణుడూ, దేవుడు, తత్వవాదం - లాంటి రకరకాల రేపర్లను తొడిగి చాలమంది 'కుహనా' ఆధునికులు అటకెక్కించారు. కాని పలకరిస్తే మనిషిని కాపాడే శాశ్వత విలువల్ని ఈ దేశంలో పెద్దలు 5000 సంవత్సరాల కిందట పొందుపరచారని గర్వపడడానికే ఈ కాలమ్. భగవద్గీత పుక్కిట పురాణం కాదు. మతఛాందసం కాదు. మనిషి మనుగడని నిర్దేశించే మాన్యువల్. అందుకనే దాన్ని ఏ తరానికి ఆ తరం మేధావులు ఆ కాలానికి అన్వయిస్తూ భాష్యం చెపుతూ వచ్చారు. అనిబిసెంట్ వంటి విదేశీయురాల్ని భగవద్గీత ఆకర్షించింది.

సాంఖ్య యోగంలో 62, 63 శ్లోకాల వివరణతో ఈ కాలమ్ ముగిస్తే చాలు.

ఇంద్రియాలను ఉత్తేజపరిచే విషయాల గురించి ఆలోచించే కొలదీ 'ఆసక్తి' పెరుగుతుంది. ఆసక్తి వల్ల వాటిని సంపాదించాలనే 'కోరిక' పుడుతుంది. కోరికవల్ల దానికేదైనా విఘాతం కలగడంతో 'కోపం' పుట్టుకొస్తుంది. కోపం 'అవివేకాన్ని' కలిగిస్తుంది. అవివేకం వల్ల మంచిచెడ్డల విచక్షణ పోతుంది. దానితో 'బుద్ధి' నశిస్తుంది. తర్వాత మానవుడు పతనమౌతాడు.

'సత్యం' విషాదం ఈ సత్యాన్ని ఆవిష్కరించగలిగితే మన జీవితాల్లో కొత్త పుటని తెరిచినట్టే. ఈ నిజాన్ని నమ్మితే వెంటనే 'భగవద్గీత' బూజు దులపండి.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# 'దరిద్ర' కళ

జనవరి ౨౬, ౨౦౦౯

మొన్న మా పెద్దబ్బాయి - దాదాపు రాత్రి పదిగంటల సమయంలో నా గదిలోకి వచ్చాడు. అతని ముఖమంతా చెమటలు పట్టి ఉంది. జబ్బు పడిన మనిషిలాగ ఉన్నాడు. "ఏం జరిగింది?" అన్నాను కంగారుగా.

"స్లమ్ డాగ్ మిలియనీర్ చూసి వస్తున్నాను" అన్నాడు నీరసంగా.

అంతలో ఈ సినిమా ఎక్కడ దొరికింది - ఇంకా రిలీజు కావలసుందే? మా అబ్బాయికి సినీ దర్శకుడు రాజీవ్ మీనన్ క్లాసుమేట్. సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ తన దగ్గర ఉన్న సీడీని అతనికిచ్చాడట. రాజీవ్ మీనన్ ఇంట్లోనే చూశాడు. గోల్డెన్ గ్లోబ్ బహుమతులన్నీ కొల్లగొన్న సినిమాని చూడాలని నేనూ ఉబలాటపడుతున్నాను. కాని ఈ జబ్బు లక్షణాలేమిటి?

మావాడు కాస్సేపే చూడగలిగాడు. ఓ దృశ్యాన్ని వర్ణించాడు. బొంబాయిలో ఓ మురికి కూపం. అక్కడ మలవిసర్జనకి ఓ చిన్న కూపం ఉంది. దానిని ఎవరయినా వాడుకోవాలంటే రెండు రూపాయలు చార్జీ. ఓ కుర్రాడు కూపంలో ఉన్నాడు. బయట వాడి మిత్రుడు మరో కస్టమర్ దగ్గర రెండురూపాయలు వసూలు చేసి నిలబెట్టాడు. ఈ కుర్రాడిని బయటికి రమ్మని తొందర చేస్తున్నాడు. మలవిసర్జన ఈతి బాధ. రాలేకపోతున్నాడు. ఈలోగా ఆకాశంలో విమానం. 'అమితాబ్ బచ్చన్' అన్న కేకలు. బయట కుర్రాడు పిచ్చెక్కిపోయాడు. దొడ్డి బయట గొళ్ళెం పెట్టి పరుగుచ్చుకున్నాడు. లోపలున్న కుర్రాడి పరిస్థితీ అదే. అమితాబ్ పేరు వినగానే వెర్రెత్తిపోయాడు. కాని బయటికి రాలేడు. తలుపు గుంజాడు. రాలేదు. చివరికి - కిందవున్న మలకూపంలోకి దూకి ఒంటి నిండా మలంతో పరిగెత్తాడు.

ఈ దృశ్యాన్ని చూసి అక్కడికక్కడే వాంతి చేసుకున్నాడట మావాడు. విన్న నాకే అలాంటి పరిస్థితి. కొయ్యబారిపోయాను. ఇంక చూడలేకపోయాడు. అదీ కథ.

నా సినీ జీవితంలో ఓ చిన్న సంఘటన. నేను ఓ సినిమాలో విలన్ని. హీరోగారి దగ్గర ఓ పెద్ద కుక్క ఉంది. ఓ సందర్భంలో - హీరో నన్ను కొట్టాడు. కింద పడ్డాను. ఆ తర్వాత కుక్క వచ్చి - కాలెత్తి నా మీద మూత్ర విసర్జ చేస్తుంది. అంతవరకూ పరవాలేదు. దుర్మార్గుడికి పరాభవం ప్రేక్షకులకి ఆటవిడుపు. కాని దర్శకుడు 'వాస్తవికత'ని మరికాస్త ఎక్కువ సాధించే ప్రయత్నం చేశాడు - కళా హృదయుడు కనుక. ఓ ఇంజక్షన్ సిరెంజ్ తెప్పించి - క్లోజ్ షాట్‌లో నా ముఖం మీద కుక్క 'ఉచ్చ'ని పోసినట్టు పిచ్చికారీ కొట్టించాడు. ఇక తట్టుకోలేక తిట్టేశాను. సెన్సారు ఆ షాట్‌ని తర్వాత తొలగించారు అది వేరే సంగతి.

జీవితంలో దరిద్రమయిన, హేయమయిన, తుచ్ఛమయిన, నీచమయిన, దుర్భరమయిన దృశ్యం ఏనాడూ 'కళ' కానేరదు. కారాదు. కాకూడదు. అయితే అది 'అభిరుచి దారిద్ర్యం' అనిపించుకుంటుంది. అంతకు మించి ఆ దర్శకుడి సంస్కారపు హీనతని చాటి చెప్తుంది...

విదేశీయులకి - ఇప్పటికీ ఓ రోగం ఉంది. భారతదేశం అంటే అడుక్కుతినే, గర్భదరిద్రుల, వ్యభిచారుల, వ్యసనపరుల, నీచుల దేశమని. ఇంతకన్న దుర్భరమైన, హేయమైన దృశ్యాల్ని - మా అబ్బాయి స్థితికి తీసుకువచ్చే చిత్రాల్ని - బెల్జియం వంటి దేశాల నుంచి - అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో చూశాను.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

భారత దేశం, అరబ్ దేశాల దారిద్ర్యం, క్రమశిక్షణారాహిత్యం - విదేశీయులకి వినోదం. చూసి, చూసి నవ్వుకోవడం ఓ వ్యసనం. అలాంటి నీచపు స్థాయి విదేశీయులతో తయారయిన చిత్రం 'స్లమ్ డాగ్ మిలియనీర్', చూడకపోయినా నా కెట్టి సందేహమూ లేదు. గోల్డెన్ గ్లోబ్ న్యాయనిర్ణేతలు కూడా - అశుద్ధంలో ఒళ్ళంతా మునిగిన కుర్రాడిలో - వాస్తవికతనీ, కళనీ చూసి మురిసిపోయిన మహా కళాకారులయి ఉంటారు.

నాకాశ్చర్యం కలిగించిందల్లా - ఇంత దరిద్రమయిన చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ ఎలా సంగీత దర్శకత్వం వహించాడా? ఇంతమంది భారతీయులు గర్వంగా ఈ 'దరిద్రాన్ని' భారతీయ 'కళ'గా వెక్కిరింతకు గురి అవుతుంటే ఎలా సహించి ఊరుకున్నారా అని. అంతర్జాతీయ ఖ్యాతి ఒక మత్తు. క్లింటన్‌తో రంకు జరిపిన మోనికా లెవెన్స్కీకి కూడా ప్రపంచ ప్రఖ్యాతి వచ్చింది. ఎట్టి పరిస్థితిలోను దలైలామా ఖ్యాతితో దానిని ఆలోచనలోనయినా పోల్చలేము.

సృష్టిలో అతి హేయమైన దృశ్యం - నగ్నత్వం. ముఖ్యంగా స్త్రీ నగ్నత్వం. మనిషికీ పశువుకీ తేడాని తెలిపేది ఈ నగ్నత్వానికి మనం ఏర్పరచుకునే ముసుగే. అయితే - ఆ నగ్నత్వాన్ని - ఆకర్షణీయంగా, అందంగా, మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేలాగ తీర్చి దిద్దడం ఓ ఛాలెంజ్. కళాకారుడికి - అది చిత్రకారుడయినా, ఫోటోగ్రాఫరయినా - స్త్రీ నగ్నత్వాన్ని దృశ్యయోగ్యమూ, ఆకర్షణీయమూ చేయగలగడం - ఓ గ్రాడ్యుయేషన్. ఓ పరాకాష్ఠ. అందుకే స్త్రీ నగ్న చిత్రం చిత్రకారుడికి ultimate test

మన దేశపు వైభవాన్ని, మన వ్యక్తుల ఔన్నత్యాన్ని - అనితర సాధ్యంగా వెండితెర మీద చిత్రించిన ఒకే ఒక మహానుభావుడు - రిచర్డ్ అటెన్‌బరో. తొమ్మిది ఆస్కారులు గర్వంగా అందుకున్న చిత్రం - గాంధీ.

"స్లమ్ డాగ్" నిర్మాతలకి, విదేశీ దర్శక శిఖామణులకీ మన దరిద్రాన్ని చూసి, చూసి - ప్రపంచంలో నవ్వులపాలు చేసి బహుమతులందుకున్న అపర కళాకారులకి - సాధ్యమయితే - ఎల్లోరా, అజంతాల సౌందర్యాన్ని, హాలీబీడు శిల్పసంపదనీ, త్యాగరాజ సంగీతాన్ని, రవివర్మ చిత్రవైదగ్ధ్యాన్ని, టాగోర్ గీతాంజలిని, భగవాన్ రమణ మహర్షి ఆశ్రమ ప్రశాంతతని చాటే వాస్తవాల్ని - దమ్ముంటే చూపమనే ఆలోచనలేకపోయింది.

విదేశీ వ్యామోహం - విదేశాలలో అభిరుచి దారిద్ర్యంతో మన దరిద్రాన్ని చూపి 'ఘనత'గా భావించే నీచపు స్థాయికి మన 'కళ'ని కూడా తీసుకెళ్ళిన దుస్థితి ఇన్నాళ్ళకి కలిగింది.

ఓ అభినవ్ బింద్రా, ఓ విశ్వనాథన్ ఆనంద్, సచిన్ తెండూల్కర్ స్థాయిన స్లమ్ డాగ్‌ని నిలిపి గర్వపడడం హేయమయిన పతనం. ఈ జాతి నిర్వీర్యతకి మరో నిదర్శనం.

ఒక్కటి మాత్రం నిజం. నేను 'స్లమ్ డాగ్'ని చస్తే చూడను. చూడనందుకు గర్వపడుతున్నాను.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com




# స్లమ్ డాగ్ - ఒక వివరణ

ఫిబ్రవరి 2, 2009

నా ముప్ఫై ఏళ్ళ కాలం రచనలో ఏనాడూ వ్రాసిన కాలమ్ మీద 'వివరణగా' మరో కాలమ్ వ్రాయలేదు. అయితే ఈ మెయిల్ సౌకర్యం కారణంగా "స్లమ్ డాగ్.." మీద నా విమర్శని సమర్థిస్తూ ఎక్కువమంది, వ్యతిరేకిస్తూ కొంతమందీ రాశారు. వ్యతిరేకించినవారు సహేతుకంగా తమ తమ అభిప్రాయాలను సోదాహరణంగా చెప్పగల విజ్ఞులు. ఆలోచించే జిజ్ఞాసువులు. కనుక వారికి సమాధానాన్ని కేవలం ముక్తసరిగా కాకుండా, సహేతుకంగా చెప్పాలనిపించింది. ఇది కేవలం వివరణ. సంజాయిషీ కాదు.

Sight is a faculty, but seeing is Art అన్నది గొప్ప వాక్యం. సినిమాకు వచ్చేసరికి Seeing is faculty, but showing is Art అనాలనిపిస్తుంది నాకు.

నిత్య జీవితంలో హేయమైన జీవనం మన చుట్టూ లేదా అని కొందరు వాపోయారు. ఉంది. కాని దాన్ని యథాతథంగా చూపడానికి 'తెర' అక్కరలేదు. ఒక అద్దం చాలు. కిటికీలోంచి కనిపించే దారుణమైన హత్య మిమ్మల్ని భయపెడుతుంది. తెర మీద హత్య ఆ 'భయాన్ని' మీ మనస్సులో 'అనుభూతి'ని చేస్తుంది. మొదటిది దారుణం. రెండవది - కళ. ఆ దారుణం పట్ల మీలో స్పందనని కలిగించడమే కళ పని. (ఈ మధ్య 'ఇజాల' పేరుతో కవిత్వం ద్వారా సమాజాన్ని ఉద్ధరిస్తామని పలకలు గుద్దుకుంటున్న చాలా మందికి కళ 'పరిమితి'ని, అభ్యంతరం లేకపోతే, 'నియతి'ని చెప్పడమే నా ఉద్దేశం. గొప్ప కళ సమస్యలని పరిష్కరించదు. సమస్యలకి స్పందించేటట్టు చేస్తుంది. మళ్ళీ విషయానికి దూరంగా పోతున్నాను.) హేయమైన సన్నివేశాన్ని చూసినప్పుడు జీవితంలో 'ఛీ' అంటాం. తెరమీద చూసినప్పుడు 'అబ్బా' అంటాం. 'హరిశ్చంద్ర'లో హరిశ్చంద్రుడి దుఃఖమంతా - చివరికి - దుఃఖాన్ని మనకు అందివ్వగలిగిన కళాత్మకమైన నటీనటుల సామర్థ్యం అన్న స్పృహ 'ఆనందం'గా మారుతుంది. ఆ తర్వాత 'సామాజిక స్పృహ' మాట. Figure of speech, కళాత్మకమయిన Interpretation ఆ 'హేయమైన' విషయాన్ని 'అనుభూతిగా' మలిచి ఆ సన్నివేశం ఉద్దేశాన్ని బలపరుస్తాయి.

సత్యజిత్ రే కంటె, మృణాళ్ సేన్ కంటె, గౌతమ్ ఘోష్ కంటె ఈ దేశపు పేదరికాన్ని, దైన్యతని ఎవరూ చెప్పలేరనుకుంటాను. సత్యజిత్ రే చిత్రాల్లోంచి రెండు ఉదాహరణలు:

'పథేర్ పాంచాలి' ఇప్పటికీ neo-realism కి ప్రతీకగా ప్రపంచమంతా పరిగణించబడుతోంది. అందులో ఓ సన్నివేశం. అక్క (పదేళ్ళ పిల్ల) ఓ పూసలదండ దొంగతనం చేసిందని ఎవరో ఆరోపిస్తారు. ఏడేళ్ళ చిన్నతమ్ముడు గమనిస్తుంటాడు. తను తియ్యలేదంటుంది. అక్క బాధనీ, నిజాయితీని అర్థం చేసుకున్నది తమ్ముడే. చాలా నెలల తర్వాత అక్క చచ్చిపోయింది. కుటుంబం ఊరు వదిలిపోబోతోంది. సామాన్లు తీస్తుంటే ఓ భరిణెలో పూసలదండ కనిపించింది కుర్రాడికి. (డానీ బోయిల్ అయితే ఏం చేసేవాడు? ఆ పూసల దండ పట్టుకుని చచ్చిపోయిన పిల్ల అబద్ధాన్ని దండోరా కొట్టేవాడు - వాస్తవం కదా? అందరి షాక్‌ని భూతద్దంలో చూపించేవాడు - వాస్తవాని రెచ్చగొట్టడం నేటి ధోరణి కదా? ఉదా: స్లమ్ డాగ్) కాని రే అనే 'ఋషి' ఏం చేశాడు? ఆ ఎనిమిదేళ్ళ కుర్రాడు ఆ పూసల దండ పట్టుకుని చెరువు దగ్గరికి పరిగెత్తాడు. దండని చెరువులో విసిరాడు. కప్పిన ఆకులు, నాచు మధ్యనుంచి మెల్లగా దండ నీటిలోకి మాయమయింది. 'అక్కయ్య అబద్ధం' శాశ్వతంగా కాలగర్భంలో కలిసిపోయేవరకూ చూస్తూ నిలుచున్నాడు. నాకు



ఒక్కసారి వెక్కిళ్ళలాగ దుఃఖం వచ్చింది - 50 సంవత్సరాల కిందట. ఆ అనుభూతి ఈనాటికీ గుర్తుంది. ఓ శేత హృదయం human spirt లో అపశృతికి ఇచ్చిన నివాళి అది.

మరొక సన్నివేశం. రే చిత్రం 'అశని సంకేత్'లోనిది. బెంగాల్ కరువు. తిండి లేదు. ఆకలితో మరణించే వేలాది మంది. ఓ సన్నివేశంలో ఓ పనిమనిషి తోటలో మగాడి పక్కనుంచి పరిగెత్తింది. అక్కడ ఏం జరిగిందో అర్థమయింది. ఓ 'భద్ర మహిళ' అది గమనించింది. కళ్ళు ఉరిమి 'సిగ్గులేదూ!' అంది. ఆ మనిషి ఆగి చెంగున ఉన్న బియ్యం నూకల్ని చూపించి 'ఉందమ్మా - కాని ఆకలి కూడా ఉంది' అంటుంది. ఇది కావ్యం. డానీ బోయల్ ఏం చేసేవాడు? చెమటతో, కామంతో పెనుగులాడే ఇద్దరి సెక్స్ క్రీడని కళ్ళముందు చిత్రించేవాడా? అలా చేస్తే ఆకలి మీద ఫోకస్ పోయి 'సెక్స్' మిగులుతుంది. ఇది నా మనస్సులో దాదాపు 40 ఏళ్ళు నిలిచిన అనుభూతి.

కళ దైన్యత రంజని పెంచి అనుభూతి పునాదుల్ని బలం చెయ్యాలి. Naked realism scandalize the mood and even distort the focus on the truth. It eventually defeats the very purpose of Art.

మళ్ళీ చెప్తున్నాను. 'మలకూపంలో అశుద్ధం' ఆస్కార్ న్యాయనిర్ణేతల్ని అలరిస్తే వాళ్ళకి నా నమస్కారం. కాని నా అభిప్రాయానికి, నా 'వెగటు'కి నాకూ ఓ చిన్న space ఉంది.

క్రితంసారి అమెరికా వెళ్ళినప్పుడు బ్రాడ్వేలో "ఇన్‌హెరిట్ ది విండ్" (శీర్షికలోనే ఎంత కవిత్వం! ఎంత ఆలోచనాత్మకం! స్లమ్ డాగ్ కాదు! ఇలాంటి జీవనాన్నే చూపే లోగడ హాలీవుడ్‌లో అద్భుతమయిన చిత్రానికి ఓ పేరు పెట్టారు - 'చిల్డ్రన్ ఆఫ్ లెస్సర్ గాడ్'. ఇదీ కళయొక్క శక్తి. హేయమైన విషయాన్ని స్పందించే అనుభూతిగా తర్జుమా చెయ్యడం. ఇలా చెప్తున్నప్పుడు - మల కూపం మీద పన్నీరు జల్లాలని నా ఉద్దేశం కాదు!) ఆ నాటకాన్ని చూశాను. మనిషి కోతికి పరిణామ దశ అన్న డార్విన్ సిద్ధాంతాన్ని చర్చి ఎదిరిస్తుంది - స్థూలంగా ఇది ఇతివృత్తం. నాటకం ముగింపు -చర్చిది విజయం. కాని 'అభిప్రాయభేదానికి ఎప్పటికీ ఓ చోటుంటుంది' అన్న ఆలోచనతో నాటకం ముగుస్తుంది

ఆఖరుగా నా మాట: I am entitled to my space to defer.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com




## ప్రశ్నలు... ప్రశ్నలు.. ప్రశ్నలు..

ఫిబ్రవరి 9, 2009

ఈ కథకి ముగింపు తెలియక శీర్షికని ఇలా ఉంచాల్సి వచ్చింది. ఇదో అందమయిన కథ - కామెడీ.

మంగుళూరులో ఈ మధ్యన "ఆమ్నీషియా" అనే బార్‌లో కొందరమ్మాయిలూ, అబ్బాయిలూ కలిసి మందు సేవిస్తూ సరదాగా గడుపుతున్నారు. ఉన్నట్టుండి ఓ 40 మంది శ్రీరామ సేన కార్యకర్తలు వచ్చి పడ్డారు. అందరూ పెద్ద పెద్ద కుంకుమ బొట్లతో, పెద్ద తిలకం నామాలతో ఉన్న దైవభక్తులు. వీరు 'జై భారతమాతా!' అనే నినాదాలతో బార్‌లో ప్రవేశించి అమ్మాయిల జుత్తులు పట్టుకుని వాయగొడుతూ 'లంజా ము___' అనే సరసమయిన పదజాలంతో వారి జాకెట్లు చించి, గొప్ప తడిమి వెంటబడి మరీ కొట్టి భారతమాత ప్రతిష్టని ఇనుమడింపజేశారు. మందులో, మత్తులో ఉన్న అమ్మాయిలు కింద పడి లేచి పరుగులు తీశారు. ఓ కుర్రాడు మాత్రం వాళ్ళకి అడ్డుపడబోయాడు. అతన్నీ రామ భక్తులు తరిమి కొట్టారు. ఇది మొదటి సన్నివేశం.

టీవీ ఛానెళ్ళు ఈ సుందర దృశ్యాల్ని విరివిగా దేశానికి పంచారు. కారణం వారందరిని ఈ సేన ముందుగానే ఆహ్వానించింది. ఏంకర్లు పేళ్ళు మారారు. మహిళా సంస్థలు కన్నెర్రజేశాయి. నాయకులు కెమెరాల ముందు మండిపడ్డారు. ఇంతకీ ఈ రామసేన బీజేపీలో భాగమా? హిందూ పరిషత్‌లో భాగమా? భజరంగ్ దళ్‌లో భాగమా? ఎవ్వరూ ఎవరితోనూ సంబంధాల్ని కెమెరాల ముందు ఒప్పుకోలేదు. కర్నాటక ముఖ్యమంత్రిగారు - అతి కష్టంగా "దుండగుల మీద తగిన చర్య తీసుకుంటాం" అన్నారు. రామసేన నాయకులు సెట్టిగారు తమ కార్యకర్తల కృషిని మెచ్చుకున్నారు. తర్వాత ఆయన మాయమయారు.

పోలీసులు తప్పనిసరి పరిస్థితులలో 27 మందిని అరెస్టు చేశారు. మరి మిగతా పదమూడు మంది మాట? ఎవరూ అడగలేదు. సేన అధ్యక్షులు ప్రమోద్ ముతాలిక్‌గారు తమ కార్యకర్తలు కొట్టింది పొరపాటేకాని 'కారణం' గురించి అందరినీ ఆలోచించమన్నారు. ఆడపిల్లలు క్లబ్బుల్లో తైతెక్కలాడడం సహించమన్నారు. ఆ మర్నాడే అతన్ని అరెస్టు చేశారు. అప్పుడు దేశానికి తెలిసిన విషయం వారి మీద ఇలాంటి 'దేశభక్తి' పూరితమైన ప్రకటనలు చేసినందుకు 47 కేసులున్నాయట. అయితే అన్నీ పరిశీలనలో ఉన్నాయి. ఏ ఒక్కటీ రుజువుకాలేదు. (ఇది మనకి ఆశ్చర్యం కలిగించే విషయం కాదు. పదవిలో ఉన్నవారి, పదవులలో ఉన్నవారి మద్దతు ఉన్నవారిపైన కేసులు ఎన్నటికీ బుజువుకావు!)

ఈలోగా జాతీయ మహిళా సమాఖ్య మంత్రి రేణుకా చౌదరి వీరిమీద కత్తులు నూరింది. ఈ సమాఖ్య సభ్యురాలు నిర్మలా వెంకటేష్ పరిశీలనకి వచ్చారు. ఏరేం తేల్చారు? ఆమ్నీషియా అనే క్లబ్బుకి లైసెన్స్ లేదని, బార్‌లకి వచ్చేవారికి తగిన రక్షణ కలిపించాలని. తాను కూడా అలాంటి రక్షతోనే తిరుగుతారట. దీనినే తుంటిమీద కొడితే పళ్ళు రాలడం అంటారు. ఆవిడ పరిశీలించాల్సింది 40 మంది గూండాల అత్యాచారాన్ని గురించికదా? మరి పబ్ యజమాని మీద అభియోగం వేసి చేతులు కడుక్కోడాన్ని ఏమంటారు? దీన్ని 'రాజకీయం' అంటారు. యజమాని అత్యాచారాన్ని గురించి పత్రికలతో మాట్లాడాడు. పాలకులకి న్యాయంగా వారిమీద కోపం ఉంటుంది. నిర్మలమ్మగారు బీజేపీ పాలక పక్షపాతి అయివుండవచ్చు. కనక ఈ నిర్ణయం!

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

కేంద్ర మంత్రి (ఆవిడ మరో పార్టీ - కాంగ్రెసు - మనిషి) ఈ పరిశీలన మీద దృష్టిని సారించలేదు. "ఆవిడెవరు నామీద పెత్తనం చేయడానికి? నేనెవరికీ సంజాయిషీ చెప్పనక్కరలేదు" అని వాకృచ్చారు నిర్మలగారు. ఈ దేశంలో ఫెడరల్ బాధ్యతకి తిలోదకాలిచ్చి చాలా రోజులయింది. ఒక్క నిర్మల, ఒక్క రేణుకగార్లు ఈ దౌర్భాగ్యానికి చిన్న ఉదాహరణలు మాత్రమే.

అరాచకాన్ని జరిపే వారికి బుద్ధి చెప్పాలంటే ఏం చెయ్యాలి? ఆ అరాచకాన్నే పదిమంది కలిసి చెయ్యాలి! పది మందితో చావు పెళ్ళితో సమానమని కదా పెద్దలు వాకృచ్చారు? కనుక రేణుకా చౌదరి గారి సంధించిన కొత్త అస్త్రం ఏమిటంటే - 'పబ్ భరో' ఉద్యమం. అందరూ వెళ్ళి పబ్బుల్లో కూర్చోమన్నారు. ఇదో కొత్త విహారం.

ఇంతకూ అవమానాల పాలయిన ఈ అమ్మాయిలెక్కడ? వారెందుకు ఫిర్యాదు చెయ్యలేదు? చేస్తే గుండాలు లోపాయకారిగా వారిని చావగొడతామని బెదిరిస్తారేమో. కాగా - అంతకన్న ముఖ్యమైన విషయం - రేపు వాళ్ళకి పెళ్ళిళ్ళు జరగాలి. మన మహిళా 'స్వేచ్ఛ' పబ్బులదాకా, మందుతాగేదాకా వచ్చిందికాని - వీధిన పడి కోర్టులెక్కేదాకా రాలేదు! సంప్రదాయం ఇంకా కొన ఊపిరితో ఎక్కడో మూలుగుతోంది. అమ్మాయిల పబ్బు యాత్రలను పక్కనపెట్టుకుని - వారి భవిష్యత్తుకి ఇంకా 'పరువు' ముసుగుని కాపాడుతోంది! స్త్రీ వాదాన్ని హైజాక్ చేసిన టిపికల్ సందర్భమిది.

ఈలోగా "పబ్బుల సంస్కృతిని అణచివేస్తాం" అన్నారు కర్ణాటక ముఖ్యమంత్రి ఎడ్యూరప్పగారు. మేమూ అదే చేస్తాం అన్నారు రాజస్థాన్ ముఖ్యమంత్రి గెహ్లాట్‌గారు. వారు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి. మాకూ అలానే అనిపిస్తోంది అన్నారు మహిళా ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ గారు. "ఇదిగో చూశారా, ముగ్గురు ముఖ్యమంత్రులు మమ్మల్ని సమర్థిస్తున్నారు" అని కెమెరాలముందు గర్వపడ్డారు గూండాలు.

ఇంతకూ వ్యక్తి స్వేచ్ఛ పబ్బుల కెళ్ళడానికా? మందుతాగడానికా? తాగి తన్నులు తిన్నా నోరెత్తకుండా పడివుండడానికా? - నాలాంటి వారికి అర్థం కాలేదు.

కర్ణాటక పోలీసు డైరెక్టరు జనరల్ గారు "మీరు ఏమయినా ఫిర్యాదు ఇవ్వదలిస్తే రాసి ఇవ్వండి" అని చేతులు దులుపుకున్నారు. కోర్టులకి ఛానల్స్‌లో ఆడపిల్లలు తన్నులు తిన్న బొమ్మ కనిపిస్తోంది. ఆడపిల్లలెవరూ కనిపించటంలేదు. కనుక కోర్టు 27 మందికి బెయిలిచ్చి విడుదల చేసింది. నాయకులు ముతాలిక్ గారూ బయటికి వచ్చారు. వారి మీద ఇది 48 వ కేసు. అందరూ కెమెరాల ముందు ఆనందంగా, గర్వంగా - రాము సేతువు నిర్మించినంత గర్వంగా జైలులోంచి బయటికి నడిచారు. ఒకాయన - పెద్ద కుంకుం బొట్టుతో విజయోత్సాహంతో ఊగిపోతూ "మళ్ళీ ఆడపిల్లలు ఇలా పబ్బులకి వెళితే మళ్ళీ తంతాం" అని గర్వపడ్డాడు.

దేశమంతా ఈ వినోదాన్ని చూసి - మరొక్కసారి ఆనందించింది. 'మరొక్కసారి' ఎందుకంటే ఇది ఈ దేశంలో సర్వసాధారణమైన విషయం కనుక. ఈ కథ ఇంతటితో సమాప్తం. ఇక భేతాళుడి ప్రశ్నలు - 1) ఆడపిల్లల మీద అత్యాచారానికి మనం బాధపడాలా? 2) మరి మహిళా కమీషన్ గూండాలను గర్హించలేదేం? 3) నిర్మలా వెంకటేష్‌కీ, రాము సేనకీ, బీజేపీకీ ఏమయినా సయోధ్య ఉందా? 4) ఆడపిల్లలు ఫిర్యాదులు ఎందుకు చెయ్యరు? 5) మళ్ళీ రామసేన జైలులోంచి వచ్చాక పెద్ద సభ జరిపితే గవర్నమెంటు ఊరుకుంటున్నదేం? వీటిలో వేటికయినా, అన్నిటికయినా, కొన్నిటికయినా - సమాధానాలు దొరికితే ఈ కథని ముగించవచ్చు. కాని సమాధానాలు దొరకవు. కనుక - ఇది ఒక అంతులేని కథ.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com




# జాతి గర్వించే ప్రమాదం

ఫిబ్రవరి 16, 2009

తాతగారికి ఘనమైన గౌరవం - జాతీయ స్థాయిలో లభించింది. ఆయనకి 87 సంవత్సరాలు. మనవడు - పన్నెండేళ్ళ కుర్రాడు - ఆనందంగా పరిగెత్తి వచ్చాడు.

తాతగారికి ఇప్పుడు చెముడు కూడా వచ్చింది.

"తాతయ్యా - నీకు ఢిల్లీ నుంచి గొప్ప బహుమతి వచ్చింది"

తాతగారు తల మీద చుండ్రు గోక్కుంటున్నారు. సరిగా బోధపడలేదు.

"ఏం వచ్చింది?"

"బహుమతి - అదే - గొప్ప గౌరవం"

"ఇప్పుడెందుకొచ్చింది?"

"నువ్వు గొప్పవాడివి కనుక తాతయ్యా"

"అని ఎవరన్నారు?"

"ఎవరూ అనలేదు. కాని ఈ గౌరవానికి అర్థం అదే"

"నేనిప్పుడు బాగానే ఉన్నాను కదా?"

"దానికీ దీనికీ సంబంధం లేదు. నువ్వు బాగా పాడతావని"

"ఇప్పుడు గొంతు పోయింది కదా?"

"ఒకప్పుడు బాగాపాడేవాడివని..."

"అప్పుడు విన్నవాళ్ళు ఢిల్లీలో ఉన్నారా? ఇప్పుడు"

"ఎవరో చెప్పి వుంటారు తాతయ్యా"

"చెప్పుడు మాటలు వినడం తప్పుకదా?"

"ఇది మంచి విషయమే కదా? నువ్వు గొప్ప గాయకుడివని..."

"అప్పుడు పాడితే ఇప్పుడెందుకీ గొడవ?"

"ఎప్పుడో ఒకప్పుడు గౌరవించడం గొప్ప కదా తాతయ్యా?"

"ఎవరికి గొప్ప? వీపు దురద పెడుతోంది కొంచెం గోకు"

మనవడికి తాత మీద జాలేసింది. ఈ తాతకి ఇలాంటి గొప్పతనం విలువ తెలీదు అనుకున్నాడు. సరే గోకిన వచ్చాడు.

"నీకు గర్వంగా లేదూ తాతయ్యా? "

"ప్రస్తుతం లేదు... కాని వీపు దురదగా ఉంది. గోకు"

మనవడికి కోపం వచ్చింది.



"గొప్పతనాన్ని అనుభవించడం నీకు తెలీదు. నిన్ను తెలిసిన వాళ్ళంతా ఈ విషయం విని గర్వపడుతున్నారు".

"వాళ్ళకెందుకూ గర్వం?"

"నీలాంటి భారతీయుడున్నందుకు"

"నేను 87 ఏళ్ళుగా ఉన్నాను కదా?"

"అయితే గౌరవించే రోజు రావాలి కదా?"

సరిగ్గా వినిపించడం లేదు. "అది ఎక్కణ్ణుంచి వస్తుంది?"

"రోజు... రోజు..." అని చెవిదగ్గర మూతి పెట్టి అరిచాడు మనవడు.

"ఇప్పుడెందుకీ గొడవ? - మీ అమ్మని పిలువు. చిన్నవాడివి నీకు తెలీదు"

కూతురు వచ్చింది. "చూడమ్మా - వీడేదో అంటున్నాడు"

"మీకు గొప్ప గౌరవం ఇచ్చారు నాన్నా"

"దాని వల్ల మరేం ప్రమాదం లేదు కదా?"

"ఛ ఛ! అదేమిటి నాన్నా - ఇది గౌరవం"

"ఏమిటో ఇన్నాళ్ళూ హాయిగానే గడిచిపోయాయి. ఇప్పుడీ గొడవ ఏమిటో - నా రోజులు బాగులేవు"

"ఇది గొడవ కాదు నాన్నా - అదృష్టం - అవకాశం"

"ఇన్నాళ్ళూ ఇది లేకపోయినా హాయిగా ఉన్నాను కదమ్మా"

"ఇప్పుడూ ఉంటావు..."

"మరి ఉండనివ్వకుండా - ఇప్పుడీ ఉపద్రవం ఏమిటి?"

ఇప్పుడు మనవడు చెవిలో ఊదాడు: "నిన్ను మహా నాయకులు గౌరవిస్తారు తాతయ్యా"

"ఉన్నట్టుండి ఇప్పుడేం తప్పు చేశానురా?"

కూతురు అంది: "తప్పు కాదు నాన్నా - సంగీతానికి సేవ చేశావు"

"అదెప్పటి మాటో కదమ్మా? కాటికి కాళ్ళు జాచుకుని ఉన్నవాడిని నా మీద జాలిపడకుండా ఇప్పుడేమిటమ్మా ఈ రొష్టు? నీ పుణ్యముంటుంది - నా మానాన నన్ను వదిలెయ్యమని వాళ్ళకి చెప్పమ్మా"

"ఇది అందరికీ దక్కే గౌరవం కాదు నాన్నా"

ముసలాయన అలిసిపోయాడు. "సరే. ఇప్పుడేమవుతుంది?"

"నిన్ను ఢిల్లీ తీసుకెళ్ళి గౌరవిస్తారు"

"నా కసలే కీళ్ళ నొప్పులు - నేను రాలేను."

"నువ్వు రాకపోతే వాళ్ళే వస్తారు తాతయ్యా"

"ఉదయం పదకొండు గంటల్లోపున రావద్దని చెప్పు. తిండీ తిని ఓ గంట నిద్రపోతేనేగాని ప్రాణం తేలిక పడదు. ఆ తర్వాత ఏదో భరిస్తాను. ఏం చెయ్యను? నా రోజులు బాగులేవు"

"పోనీ ఆ తర్వాతే...."

"ఓ పదిరోజులు పోయాక రమ్మను. రెండు పళ్ళు పీకించుకోవాలి"

"అలాగే"

"ఏమిటో సుఖంగా ఉన్న ప్రాణాన్ని కష్టపెడుతున్నారు. ఆ పాటా అదీ ఎప్పుడో పోయాయి. దొంగలు పడి ముప్ఫై ఏళ్ళయింది.."

"దొంగలు కాదు. వచ్చేవాళ్ళు దొరలు..." అన్నాడు మనవడు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

"పోన్లే. గొడవలేదంటున్నావు. అదే పదివేలు. ముందు ఈ ముండ్రుకి ముందురాయి. ఆ గౌరవమేదో ముగ్గడు కన్నా ఇబ్బంది పెట్టేటట్టుంది... రామచంద్రా... రామచంద్రా..."

*(87 వ ఏట ఇల్లు కూడా కదలలేని స్థితిలో ఉన్న ప్రముఖ సంగీత విద్వాంసుడు భీం సేన్ జోషికి ఢిల్లీ నుంచి హోం శాఖ కార్యదర్శి ఇంటికి వచ్చి 'భారతరత్న' గౌరవాన్ని సమర్పించి వెళ్ళారు. ఆ వార్త విన్నాక -)*

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

# గురివింద కథ

ఫిబ్రవరి 23, 2009

ఈ దేశాన్ని సుభిక్షంగా , సుస్థిరంగా ఉంచడానికి  అవసరమైతే రాజ్యాంగాన్ని చట్టాల్ని సవరించే అమోఘమైన అధికారాలనూ, బాధ్యతలనూ- ఈ దేశప్రజలు సమిష్టిగా అందించిన , ప్రధాన పాలకమండలి లోక్‌సభలో మన ప్రతినిధులను ఉద్దేశించి ఒకాయన ఇలా అన్నారు:

"మీరందరూ ఎన్నికలలో ఓడిపోవాలి. అందుకు ప్రజలు సరైన నిర్ణయాన్ని తీసుకుంటారని ఆశిస్తున్నాను. ప్రజలు మీ అందరికీ ఒక పాఠం చెప్పాలి. మీరు ఈ దేశ వ్యవస్థనే అవమానిస్తున్నారు. ఈ పార్లమెంటుని నిరవధికంగా వాయిదా వెయ్యాలి. ప్రజాధనాన్ని మీ మీద వృధా చెయ్యకూడదు. ప్రజాధనాన్ని ఒక్క పైసా ఐనా పుచ్చుకునే అర్హతమీకు లేదు."

( పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు సభ్యులకు - ఒక్కొక్కరికీ రోజుకి వసతి, జీతాలు, రాకపోకల ఖర్చులు వగైరాలకు లక్ష రూపాయలు ఖర్చవుతుంది. అంటే పార్లమెంటు ఒక్క రోజు సమావేశమైతే ప్రజాధనం 547 లక్షలు ఖర్చవుతుంది)

ఇంతకన్న గొప్ప కితాబు మన ప్రజాప్రతినిధులకు ఎవరూ ఇవ్వలేరు. ఈ ‘అభినందన’ని దేశ ప్రజలంతా ఛానళ్ళలో చూశారు. దీనిని సమర్పించింది ఎవరో కాదు- లోక్ సభ అధ్యక్షులు సోమనాథ ఛటర్జీ గారు.

ఇందుకు కారణాలను స్పష్టంగా చెప్పుకుంటే చాలు. వెనుకబడ్డ కులాల, వర్గాల బిల్లుమీద తమ విముఖతని తెలియచేస్తూ సమాజ్ వాదీ పార్టీ, లోక్ జనశక్తి పార్టీ, భారతీయ జనతా పార్టీలు, శ్రీలంక సమస్యమీద ప్రణబ్ ముఖర్జీ ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ మారి మలర్చి ద్రవిడ మున్నేట కళగం , పట్టాలి మక్కల్ కచ్చి, తెలుగుదేశం పార్టీ - అంతా ఏకమయి లోక్‌సభ చర్చ జరగకుండా స్పీకర్ ముందు నిలబడి నినాదాలు చేసారు, కేకలు వేశారు. ఇందుకు ప్రజలకు అయిన ఖర్చు ఆ నాటికి 547 లక్షలు.

ఇప్పుడిప్పుడు నేలబారు ఓటరు - తన హక్కుని వినియోగించుకునే అవకాశం వచ్చినప్పుడు , నిర్దుష్టంగా, నిష్కర్షగా తన విసుగునీ, విముఖతనీ తెలియజెప్తున్నాడు. అయినా డబ్బు, అధికారం, జులుం, తాయిలాలు, చెల్లింపులు, గుండాగిరీ, మైనారిటీ ప్రలోభం, కొన్ని వర్గాల ‘మన కడుపు నిండితే చాలు’ అనే వైఖరి, అన్నింటికీ మించి - ఉపాధికి తన ఓటుని అమ్ముకునే పేదరికం - వెరసి మన పార్లమెంటు. ఇందులో అతి కొద్దిమందే తాటి చెట్టుకింద పాలు తాగుతున్నారు. మిగతా వారందరూ పాలు తాగుతున్నామని మనల్ని బుకాయిస్తున్నారు.

మొన్న ఒరిస్సాలో, శాసన సభలో , నలుగురయిదుగురు ఎమ్మెల్లేలు కిందనుంచి పట్టుకోగా ఓ ఎమ్మెల్లే స్పీకరు టేబుల్ మీదికి పాకుతూ ఎక్కేశాడు. టేబిలు అంచున సర్కసులోలాగ నడిచి పక్కకి వెళ్ళాడు. అసెంబ్లీ స్పీకరు ఏడవలేక నవ్వుతూ అక్కడే కూర్చుని ఆ దృశ్యాన్ని గమనిస్తున్నాడు. అందరూ సోమనాథ ఛటర్జీలు కాలేరు. ఇది ఒరిస్సా ముచ్చట. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో గవర్నరు గారి మీద - కాలేజీ గేటుల దగ్గర అమ్మాయిలమీద పోకిరీ కుర్రాళ్ళు విసిరినట్టు - కాగితం ఉండల్ని విసిరారు. గవర్నరుగారి రక్షణ ఉద్యోగులు, శాసనసభ రక్షకదళం ఆ  వుండల్ని అందుకోడానికి గెంతులు వేశారు. మంగళ ధారణ ముహూర్తం అయ్యాక నూతన వధూవరుల బంతులాటని చూసినట్టు  ఆ వినోదాన్ని దేశమంతా చూసి ఆనందించింది.



తమ కులానికి మేలు జరగాలని ఆవేశపడిన ఓ కులం వారు ఆంధ్రప్రదేశ్ సభనెత్తిన ఎత్తి - ప్రహరీ గోడల్ని పట్టుకుని వీరంగం చేశారు. కొందరు షోలేలో ధర్మేంద్రని తలపించారు. పోలీసులు వాళ్ళని కాళ్ళూ వేళ్ళా పట్టుకుని లాగారు.

న్యాయానికి దన్నుగా నిలబడాల్సిన తమిళనాడు న్యాయవాదులు ఈ సంవత్సరంలో ఏ కారణాలకయినా సరే - కేవలం 9 రోజులు మాత్రమే న్యాయస్థానం తన విధుల్ని నిర్వహించనిచ్చారు.

ఈ మధ్య పరాయి పెళ్ళాల్ని తన పెళ్ళాలుగా ఫొటోలు తీయించుకుని విదేశాలకి రవాణా చేసి లక్షలు సంపాదించే ఓ పార్లమెంటు సభ్యుడి కథ మనం విన్నాం. ఆ కేసు ఇంకా నిర్ణయం కాలేదు. ఆ సభ్యుడి పార్టీ బలంగా వుండి, భగవంతుడు మేలు చేసి ఆ సభ్యుడు ఏ మాయావతి మంత్రివర్గంలోనో స్థానం సంపాదించుకో గలిగితే ఎప్పటికీ నిర్ణయం కాదు.

అన్నట్టు - మాయావతి మంత్రివర్గంలో యీ మధ్య పదవ గూండా చేరాడని పత్రికల్లో చదివి ఆనందించాం. ప్రస్తుతం బుకాయింపుతో, దెబ్బింపుతో, ఎదిరించడంతో, దౌర్జన్యంతో, చౌర్యంతో ప్రజా జీవితం సుఖంగా సాగిపోతోంది.

16 దేశాలు దౌర్జన్యకారులుగా గుర్తించిన బెబ్బులుల్ని, 20 సంవత్సరాలు తమ పార్టీ నాయకుల్ని, దేశ నాయకుల్ని, పొరుగు దేశాల నాయకుల్ని భయంకరంగా, క్రూరంగా హత్యలు చెయ్యడమే పనిగా పెట్టుకున్న శ్రీలంక పులుల్ని ఆ దేశం ఎదిరిస్తుంటే ఎదిరించరాదని తమిళనాడులో కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎల్.టి.టి.ఈ.యాని సమర్థించిన సీమన్ ఇవాళే లొంగిపోయాడు. మరి ప్రతి సభలోనూ అదే పని చేస్తున్న వైకోని ఎందుకు అరెస్టు చెయ్యరు?

అయ్యా..వైకోల మీద, ప్రమోద్ ముతాలిక్‌ల మీద, జయలలితల మీద, మాయావతుల మీద డజన్ల కేసులుంటాయి. అవి ఎప్పుడు ఓ దారికి వస్తాయో. అసలు వస్తాయో రావో ఎవరికీ తెలీదు. 13 ఏళ్ళ తర్వాత ఇప్పటికి - అమ్మయ్య ఇప్పటికి - టెలికామ్ కుంభకోణంలో సుఖ్‌రామ్ నేరస్థుడన్నారు. ఎప్పటిమాట! ఆయన పీవీ నరసింహారావు గారి హయాంలో మంత్రి. ఈ తర్వాత ఆయన జైలు గడప చూడడానికి చాలా మజిలీలున్నాయి.

ఈ లోగా మనం సోమనాథ ఛటర్జీ వంటి అమాయకుల ఆక్రోశాన్ని వింటుంటాం. కాని రోజుకి ఒకసారయినా మన నాయకుల విన్యాసాల్ని దేశంలో ఎక్కడో ఒక చోట చూస్తూనే వుంటాం.

నాకో ప్రశ్న వేయాలనిపిస్తుంది. ఇంత ముమ్మరమయిన అన్యాయాన్ని చట్ట సభలదాకా తీసుకెళ్ళిన మనకి - పాకిస్థాన్ జర్దారీలను, గిలానీలను, ఖురేషీలను, లఖ్వీలను, మసూద్ అజర్ లనూ నిందించే హక్కు ఏముందని? అయితే ప్రతి గురివింద ఎదుటా మరొకటి ఉండవచ్చు. మనది 'హిందూ' గురివింద కనుక- మనకా హక్కు వుందని మన నాయకులు చెబుతారు. వారు ప్రస్తుతం నాయకులు కనుక మనం వినక తప్పదు. అది మన ఖర్మ.

* * *

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






# న్యాయానికి సంకెళ్ళు

మార్చి 2, 2009

నా అజ్ఞానం, అవగాహనా లోపం పెట్టుబడులుగా ఈ కాలమ్ రాస్తున్నాను.

తెల్లారి లేస్తే - ఈ మధ్య ప్రముఖ నాయకుల దగ్గర్నుంచి - నా లిస్టులో మాయావతి, అమ్మా, అద్వానీ ప్రభృతులంతా ఉన్నారు - మామూలు మనిషి దాకా అందరూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. నలుగురితో చావు పెళ్ళితో సమానం అన్నది సామెత కనుక - ఇది పెద్ద ఎత్తున జరిగే పెళ్ళి అని మనమంతా చంకలు గుద్దుకోవచ్చు.

ఇప్పుడు నాలుగయిదు పెళ్ళిళ్ళ ముచ్చట్లు చెప్పుకుందాం. అయిదుసార్లు శాసనసభకీ, మూడు సార్లు లోక్‌సభకీ ఎన్నికయి కేంద్రంలో టెలికాం మంత్రిగా ఉన్న సుఖ్‌రాం గారి పడకగదిలో అప్పుడెప్పుడో - 1991లో - 2.45 కోట్ల సొమ్ము దొరికింది. మరొక చోట మరికొంత - వెరసి 4.25 కోట్లు దొరికాయి. అప్పుడాయన విదేశాల్లో వున్నారు. తిరిగొచ్చి - 'ఇదంతా కాంగ్రెస్ సొమ్ము. పరుపు మెత్తగా ఉంటుందని పెట్టుకున్నాను' అన్నారు. కేసు ప్రారంభమయింది. అవి పీవీ నరసింహారావు ఏలుబడి రోజులు. వారూ 2004 లో సాక్ష్యం చెప్పారు. తర్వాత సుఖ్‌రాంగారు హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఇప్పుడు - 13 ఏళ్ళ తర్వాత - దొంగలు సజ్జ అరు నెలలకి - కోర్టు వారిని నేరస్థుడని నిర్ణయించింది. మూడేళ్ళు జైలు శిక్ష - కేవలం 2 లక్షలు జరిమానా విధించింది. ఆయన కిప్పుడు 82 ఏళ్ళు కనుక జాలి తలచి వెంటనే బెయిలు మంజూరు చేసింది.

1992 లో బొంబాయి మారణహోమం జరిగింది. కొందరు పెద్దవారు పొరుగుదేశాలకి తరలి పోయారు. దాదాపు 15 ఏళ్ళ తర్వాత దొరికిన వాళ్ళకి శిక్ష వేశారు. దొరకని వాళ్ళ మాట?

మరో పెళ్ళి - సాంబశివుడు అనే ఓ సంఘ సంస్కర్త - మావోయిస్టు - కి చాలా ఏళ్ళ తర్వాత తన కుటుంబంతో గడపాలని కోరిక పుట్టింది. ఆయన మీద 15 కేసులు వున్నాయి. వాటిలో దోపిడీలు, ఖూనీలు, హత్యలు రకరకాలు. గవర్నమెంటు సంతోషించి వారిని సాదరంగా ఆహ్వానించి 4 రోజులు వారి బంధువులతో గడపడానికి అన్ని సదుపాయాలు కల్పించారు. 15 నేరాలూ పార్టీ సిద్ధాంతాలకోసం చేసినవి కనుక వాటిని నేరాలుగా పరిగణించరాదని సాంబశివుడు వ్రాకున్నారు. అయితే బంధువులతో భేటీ కాగానే రెండుచేతులకూ గాను వారిని కోర్టు ముందు హాజరు పరిచింది ప్రభుత్వం. ప్రభుత్వం తనని మోసం చేసిందని దొరికిపోయినందుకు ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నారు సాంబశివుడు అనే సంఘ సంస్కర్త. ఇందులో నా సొంత పైత్యం ఏమీ లేదు.

మరో పెళ్ళి కథ. ఉత్తరప్రదేశ్‌లో ఒకావిడ 18 మందిని ఊచకోతకోసింది. దోపిడీలు చేసింది. చివరికి ఆమెకి హత్యలమీద బోరుకొట్టి, దేశసేవ చేయాలనే సదుద్దేశం కలిగి పోలీసులకి లొంగిపోయింది. ఆ గ్లామరుతో ఆమె పార్లమెంటు సభ్యురాలైంది. ఆమె పేరు ఫూలన్ దేవి.

మరో సంఘ సేవకురాలు - పేరు సీమా పరిహార్ - అంతకంటే కొంచెం తక్కువ హత్యలు చేసి, మనస్సులో పశ్చాత్తాపం చోటు చేసుకోగా పోలీసులకి లొంగిపోయింది. చాలా పార్టీలు ఆమెకి టిక్కెట్టు ఇవ్వడానికి ఎగబడ్డారు. అయితే హత్యల స్థాయి చాలకో, గ్లామరు తగినంత లేకో ఆమె ఎన్నికలలో ఓడిపోయింది. ఆమె సేవని ఈ దేశం నష్టపోయింది.

ఈ దేశంలో కోట్లకి కోట్లు గల్లంతు చేసిన హర్షద్ మెహతాకు బెయిల్ దొరికింది. ఆయన నేరం రుజువు కాకుండానే

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

వచ్చిపోయాడు. బతికుంటే సుఖ్‌రాం అంతటి వాడై ఏ రాష్ట్రానికో ముఖ్యమంత్రి అయేవాడు. నల్ల జింకని ప్రేయసులతో (బహు వచనం వాడే) వెళ్ళి వేటాడి - ఒక్క రాత్రే జైలులో వుండి వచ్చిన సల్మాన్‌ఖాన్ అనే మహా నటుడు ప్రస్తుతం మనకి వెండి తెరమీద వినోదాన్ని పంచుతున్నాడు.

జెస్సికాలాల్‌ని చంపిన మనూశర్మ మొన్నటి దాకా షోకుగా బయటే ఉన్నాడు. చాలస్ బాధ పడలేక ఈ మధ్యనే జైలుకి వెళ్ళాడు. త్వరలో మన మధ్యకి వస్తాడు.

పార్లమెంటుమీద దాడి చేసి, సుప్రీం కోర్ట్ దేశద్రోహిగా మరణ శిక్షను విధించిన అఫ్జల్ గురు - మైనారిటీల మద్దతుతో ప్రస్తుతం జైల్లో సేద తీర్చుకుంటున్నాడు.

7000 కోట్లు గల్లంతు చేశానని ఒప్పుకుని, చెప్పుకుని లొంగిపోయిన రామలింగరాజు గారికి జైల్లో రాచమర్యాదలు జరపాలని కోర్టు నిర్ణయించింది. ఢిల్లీలో తాగి కారు తోలించి ఇద్దరిని చంపిన ఖరీదైన కుర్రాడికి ఈ మధ్యనే కోర్టు బెయిల్ ఇచ్చి గౌరవించింది.

ఈ దేశంలో నేరాలు 13 ఏళ్ళ తర్వాత ఫలవంతమవుతాయి. ప్రతి 5 కోట్ల దోపిడీకి కేవలం రెండు లక్షల జరిమానాయే విధిస్తారు. 18 హత్యల పై చిలుకు చేస్తే పార్లమెంటుకి పంపి గౌరవిస్తారు. మతం వారయితే మరణశిక్షఉండదు. ఖరీదైన కుటుంబాల వారికి జైళ్ళలోనే 5 నక్షత్రాల సౌకర్యాలుంటాయి.

అదృష్టం మరోలాగాయన - ఛార్లెస్ శోభరాజ్ జైల్లో ఉండగానే ఒకావిడ ప్రేమించి పెళ్ళి చేసుకుంది. భోజనం జైల్లోనే జరిపించారు. పలుగురితో చావు పెళ్ళితో సమానం అన్నది కేవలం సామెత కాదని - పచ్చి నిజమని శోభరాజు గారు నిరూపించారు.

నేరాలకి కాలదోషం పడితే - వయస్సు మీద పడితే , సామూహిక హత్యలను పార్టీ సిద్ధాంతాలకు చేస్తే, మీరు మైనారిటీ వర్గీయులైతే ఈ వ్యవస్థ గౌరవిస్తుంది. ఇతోధికమైన రిబేట్లు ఇస్తుంది. ఎవరయినా పడిలో పడితే న్యాయస్థానాలు జాలిని చూపిస్తాయి.

ఈ విషయాన్ని ఒక ఉదాహరణతో సమర్థించదలచుకున్నాను. ఇప్పటొక చిన్న లెక్క. 4.25 కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్న సుఖ్‌రాం గారు 2 లక్షల జరిమానా చెల్లిస్తే చాలునని ఘనత వహించిన న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఈ లెక్కన 7000 కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్న రామలింగరాజుగారు 3 కోట్లు చెల్లిస్తే సరిపోతుంది. కాకపోతే రాజు గారికి 50 ఏళ్ళు లేవు కనుక జైలు శిక్షకి బెయిలు ఇవ్వరు. పోనీ, 15 ఏళ్ళ తర్వాత - 70 ఏళ్ళ రాజు గారికి రెండేళ్ళ జైలు శిక్షతో ఇంటికి పంపరా? ఈ విషయాన్ని కన్యాశుల్కంలో వెంకటేశంగారి గిరీశం గారినో, సాలీ నారిమన్ గారినో, రాం జెఠ్మలానీ గారినో అడిగి తెలుసుకోవాలి. ఒక్కటి మాత్రం నిజం. రామలింగరాజు గారి పేరు రామలింగ 'గురు' అనీ, రామలింగ 'కసాబ్' అనో ఉంటే మరికొన్ని రాయితీలు దక్కేవి.

నిన్న ఏదో టీ.వి.కార్యక్రమంలో ప్రముఖ క్రిమినల్ లాయర్ మాజీద్ మెమూన్ గారు పాకిస్తాన్ టెర్రరిస్ట్ కసాబ్ గురించి మాట్లాడుతూ justice delayed is justice denied; justice hurried is justice buried అన్నారు. ఇలాంటి బూతు మాటలు అప్పుడప్పుడూ వింటుంటాం.

నా ఉద్దేశంలో కసాబ్ మీద కేసు 11 వేల పేజీల నేరారోపణ దృష్ట్యా (వారి మీద ఆరోపణలు విక్టోరియా స్టేషన్‌లోకి టిక్కెట్టు కొనకుండా రావడం కూడా ఉంది - గమనించండి!) మరో 20 సంవత్సరాలు విచారణ సాగుతుందని - అప్పటి వారి వృద్ధాప్యం దృష్ట్యావో, మైనారిటీ హక్కుల దృష్ట్యావో వారి పట్ల జాలి తలచి న్యాయస్థానం వారికి అఫ్జల్‌గురు పక్క గదిని కేటాయించి గౌరవిస్తారని నా కనిపిస్తుంది.

* * *

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# ఎన్నికల ఉంగరాలు

## మార్చి 9, 2009

తమిళ పేర్లు ఉన్నవారందరికీ తమిళనాడు ప్రభుత్వం తలో ఉంగరాన్ని యిస్తున్నట్టు ప్రకటించింది. ఇది ప్రాంతీయమైన అభిమానాన్ని ప్రోత్సహించే గొప్ప చర్యగా భావిస్తున్నాను.

అయితే కొన్ని యిబ్బందులున్నాయి. ఇలాంటి అదృష్టం రాబోయే కాలంలో ప్రభుత్వాలు కల్పిస్తాయని తెలిసి ఉంటే - ఆనాటి పెద్దలందరూ తలో ఉంగరాన్ని సంపాదించుకునే ప్రయత్నం చేసే వారు - పిల్లలకి ఆనాడే తమిళ పేర్లు పెట్టుకుని. ఆనాడు పెద్దలు రెండు మూడు పొర్లు పొరపాట్లు చేశారు. దేశభక్తితో గాంధీ, స్వరాజ్యం, భాగ్యం, సుభాష్‌చంద్ర బోస్ లాంటి పేర్లు పెట్టుకుని ఉంగరాలు నష్టపోయారు. మరి కొందరు రామన్, కృష్ణన్, మురుగన్ లాంటి పేర్లతో భక్తిని చాటుకుని నష్టపోయారు. అయితే 'మురుగన్' వంటి పేర్లు తమిళ పేర్లు కిందికి వస్తాయో రావో ప్రభుత్వం తేల్చి చెప్పాలి

ఏమీ సందేహం అక్కరలేని పేర్లు కొన్ని ఉన్నాయి. తమిళ సెల్వి, మగన్, పంచ పాకేశన్, అళగిరి (ఇది కరుణానిధి అబ్బాయి గారి పేరు. ఆయన మనసులో అనుకుని వుంటారు - పెద్దయ్యాక తన కొడుక్కి, గవర్నమెంటు ద్వారా ఓ ఉంగరం యిప్పిస్తానని), పెరియన్, కుమరాండి, ముత్తు, ఇళవరసి - ఇలా అచ్చమయిన పచ్చి తమిళ నామాలున్నాయి. అయితే కరుణానిధిగారే రెండో అబ్బాయి విషయంలో తప్పులో కాలేశారు. స్టాలిన్ అని పేరు పెట్టి. అయితే 'తమిళ స్టాలిన్' అంటే ఉంగరం దక్కుతుందా? ముఖ్యమంత్రి గారే తేల్చాలి.

అసలు సమస్య - దేవుళ్లతో వస్తుంది. తమిళనాడులో ఎక్కడ చూసినా రామన్‌లూ, కృష్ణన్‌లూ, లక్ష్మణన్‌లూ ఉన్నారు. వీళ్లని తమిళులుగా గుర్తించాలా వద్దా అన్నది పెద్ద పాలసీ సమస్య. ఉంగరం కోసం ఒకరిని 'తమిళ్ రామన్' చెయ్యవచ్చునేమో కానీ రామాయణాన్ని తమిళనాడులో ఎక్కడ సృష్టించగలరు? అలాగే ఉంగరం కోసం తమిళనాడులో ఓ 'బృందావనం' ఏర్పాటు చేయగలరా? ఈ దేవుళ్ళు పరాయి రాష్ట్రాల దేవుళ్ళు కారా? ఇది వైకో వంటి దేశభక్తులు ఒక ఉద్యమం లేవదీయడానికి సరిపోయే సమస్య. విజయవాడ దుర్గనీ, అయోధ్య సీతనీ, బృందావనం రాధనీ ఏ విధంగా తమిళులు ఆమోదించగలరు? ఇది ప్రాంతీయమైన అభిమానానికి గొడ్డలి పెట్టు కదా? కనుక ఇప్పుడు ఉన్న తమిళ పేర్లవారికి ఉంగరాలు ఇచ్చి - అతి త్వరలో -లేదా ఒక నిశ్చితమైన గడువులో ఇలాంటి పరాయి రాష్ట్రాల పేర్ల వారంతా తమ పేర్లు సవరించుకోవాలని ప్రభుత్వం ఒక శాసనం చేయాలి. అప్పుడు రామన్ కావాలంటే ఏ 'పీలన్' అనో , కరుణానిధి గారు కాస్త సవరణ కల్పించి 'స్టాలిన్' ని తమిళ పేరుగా గుర్తిస్తే 'స్టాలిన్' అనో పెట్టుకోవచ్చు. నాలిమ్నాయి పేరు కనిమొళి. వారు దాదాపు 30 ఏళ్ళ కిందటే ఈ ఉంగరాలను దృష్టిలో పెట్టుకున్నారని ఈ పేరుని బట్టి మనకి అర్థమవుతుంది. వారి దూరదృష్టికి ఇది నిదర్శనం.

ఇలాంటి సౌకర్యాలు మన తెలుగు నాయకులూ కల్పించాలని నా కోరిక. అయితే అక్కడ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. రామయ్య, కృష్ణయ్య, కన్నప్ప, సీత, అహల్య, సావిత్రి - వీరంతా ఏమైపోతారు? వారికి ఉంగరాలు దక్కవా? మరో సందేహం పిచ్చయ్య, పెంటయ్య లాంటి పేర్లు మన రాష్ట్రం పేర్ల కిందికి వస్తాయా? లేదా తమిళనాడులో లాగ 'తెలుగు పిచ్చయ్య' 'తెలుగు పెంటయ్య' అని పెట్టుకోవాలా? సింహాచలం, పైడి తల్లి, బుల్లెయ్య, బండయ్య, పోలకాలు, ఏడుకొండలు, వెంకయ్య, గవరయ్య, గురవయ్య, కోటిబాబు, తవిటయ్య, తప్పెటయ్య, గంగులు, భూమయ్య - యివన్నీ ఘట్టి తెలుగు పేర్లు. ఇలా చూస్తుంటే మన తెలుగు వారికే ఎక్కువ వుంగరాలు




దక్కేట్టు కనిపిస్తుంది. మళ్ళీ మన రాజకీయ నాయకురాలు విజయశాంతి పార్టీ పేరు 'తెలంగాణా తల్లి' అని పెట్టినట్టు రేపు తెలంగాణా వచ్చాక ఆ ప్రభుత్వం సమ్మక్క, సారక్క, నరసింలు, యాదగిరి వంటి పేర్లు పెట్టిన వారికే ఓ చార్మినార్ డాలర్ యివ్వవచ్చు.

కాస్త దూరదృష్టితో ఈ మాట చెప్తున్నాను - మరో యిరవై ముప్పైయ్యేళ్ళ తర్వాత మన నాయకులలో ఎలాంటి ఆలోచనలొస్తాయో తెలీదు కనుక - అప్పుడు ఉంగరాలు, ఫౌంటెన్ పెన్నులు, వడ్డాణాలు వంటి గవర్నమెంటు తాయిలాలను తప్పిపోకుండా యిప్పట్నుంచే మీ యిళ్ళకి, మీ కుక్కలకీ, ఆవుదూడలకి, కోడి పెట్టలకీ, గుడిసెలకి - అన్నిటికీ యిప్పట్నుంచే మీ మాతృభాషలో పేర్లు పెట్టెయ్యండి. - చిట్టితల్లి, బుజ్జిముండ, చిన్నారి, తెలుగు కొంప, కోడితల్లి - యిలాగ. ఏ విధంగా మీకు మేలు చేయాలని ఆశిస్తారో మనకి తెలియదు. అందుకని యిప్పట్నుంచే మేలుకోండి.

ఏమయినా 'పేరులోన నేమి యున్నది?" అని మాట యిరవయ్యేళ్ళ క్రిందట గిరీశం గారన్నారు కాని "పేరులోననే ఉంగరం యున్నది!" అని ప్రాంతీయ పార్టీలు రుజువు చేస్తున్నాయి. ఏ రూపేణా అయినా పేదవారికి - ఉంగరమో, ఉగ్గు గిన్నో, ఉమ్మెత్తకాయో రాజకీయ నాయకులు ప్రసాదిస్తే ఆ మేరకి వారికి మేలు జరుగుతుంది కదా?

ఇలాంటి ఆలోచనలు ఆనాడు నెహ్రూ, పటేల్ వంటి వారికి రాకపోవడం శోచనీయం. మన నాయకత్వం ముందంజ వేసి మనిషి పేర్లలో కూడా ఎంతో కొంత లబ్ధిని సామాన్య ప్రజలకి కల్పించడం ముదావహం. త్వరలోనే తెలుగు పార్టీలు ఈ చర్యని మార్గదర్శకంగా తీసుకుని మన వారికి కొన్ని మేళ్ళు జరపాలని నా ఆశ.

ప్రాంతీయ అభిమానాన్ని ఎన్ని రకాలుగా వెర్రి తలలు వేయించి చదువూ, విచక్షణ చాలని వేలాది మనిషి ఆశని రెచ్చగొట్టి వాటిని వోట్లుగా తర్జుమా చేసుకోవాలనే అవకాశవాదం నేడు రాజ్యమేలుతోందని తమరు భావిస్తే నేను ధన్యుణ్ణి. భావించకపోతే మరింత ధన్యుణ్ణి. ఇంకా ముందుంది ముసళ్ళపండుగ. నిన్ననే ఎన్నికల తేదీలను ప్రకటించారు. రకరకాలుగా తాయిలాల ప్రకటనకిదే సమయం. వేచి ఉండండి. ప్రస్తుత నాయకత్వం ఎంతటి నీచానికి, ఎంతటి ప్రలోభాలకి దిగజారగలదో, మన నాయకుల మనసుల్లో ఎన్నెన్ని ఆలోచనలున్నాయో మీరెంత ఊహించినా వారి ముందు ఓడిపోక తప్పదు. హిరణ్య కశిపుడికి ప్రహ్లాదుడెప్పుడూ లోకువే!

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com









# చెవిలో పువ్వులు

మార్చి 16, 2009

మన మతంలో 33 కోట్ల మంది దేవతలున్నారు. గట్టిగా కూర్చుని జాబితా తయారు చేస్తే మన దేవుళ్ళు కోటి మంది వరకూ ఉంటారు. కత్తులూ, కటార్లూ, చెట్లూ, పుట్టలూ, పాములూ, ఆవులూ, పందులూ, ఎద్దూ - దాదాపు అన్నీ మనకు దేవుళ్ళే. కారణాన్ని పెద్దలు చెప్పారు. సృష్టితో ప్రతి వస్తువుతోనూ దేవుడిని దర్శించే సంస్కారం మన మతం నేర్పిందని. దీనికి మామూలు సంస్కారం చాలదు. ఎంతో గొప్ప పరిణతి కావాలి. అలాంటి వారు ప్రస్తుతం బీహారులో ఉన్నారని మనం గర్వపడొచ్చు. వారు ఈ మధ్యనే లల్లూ గారికీ, రాబ్రీ దేవిగారికీ గుడికట్టి పూజలు జరుపుతున్నారు.

ఇందుకు మనం ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఆక్షేపించాల్సిన అవసరం అంతకన్నా లేదు. కష్టాల్లో వున్న గుమాస్తాకి పండగ బోనస్ ఇప్పించిన అధికారి దేవుడిలాగ కనిపిస్తాడు. బొత్తిగా చదువురాని, ఏదో చిల్లరమల్లర గూండాయిజం చేసుకుంటూ, అప్పుడప్పుడు చిన్న చిన్న హత్యలు చేసుకుంటూ కాలం వెళ్ళబుచ్చుకునే సాదా సీదా నాయకుడికి పార్టీ టిక్కెట్టు యిచ్చిన నాయకుడు దేవుడైపోతాడు. టిక్కెట్టు యిచ్చినా యివ్వకపోయినా - ఎప్పటికయినా కరుణించడా అని భక్తితో వినమ్రంగా మనసా వాచా కర్మణా మోకరిల్లే గొప్ప సంస్కారులు తమిళనాడులో ఎక్కువగా కనిపిస్తారు. తమిళనాడు భక్తులకు కర్మభూమి. అంతా దేవుళ్ళ మయం. వారికి 'అమ్మ' (జయలలిత) ని చూస్తే ఒళ్ళు పులకరిస్తుంది. కళ్ళు చెమరుస్తాయి. వెన్నుపూసలు నిక్కబొడుచుకుంటాయి. కాళ్ళు తడబడతాయి. తనకు తెలియకుండానే శరీరం నేలమీదికి వాలిపోతుంది.

ఇందులో ఒక న్యాయం ఉంది. దేవుడు మరీ తెలుగు సినిమాల్లో లాగ ఆకాశంలో - మేఘాల మధ్య - పీజన్ల ప్రమేయం లేకుండా -మైనస్ 30 డిగ్రీల చలిలో కూడా చొక్కా, లేకుండా నగలన్నీ పెట్టుకుని తిరుగుతుంటాడేమోకాని - భారత దేవుళ్ళు మనకి పార్లమెంటుల్లోనూ, అసెంబ్లీలలోనూ, ఎన్నికల సమయాల్లో వీధుల్లో, గల్లీల్లో దర్శనమిస్తుంటారు. నిజానికి ఆకలితో అలమటిస్తున్న వాడికి పట్టెడన్నం పెట్టేవాడే దేవుడు. ఏళ్ళ తరబడి గుమాస్తాగా మగ్గేవాడికి ప్రమోషన్ యిచ్చేవాడే దేవుడు. తరతరాలుగా 'కులం' కారణంగా యిక్కట్లు పడే వాడికి రిజర్వేషన్ విముక్తిని కలిగించేవాడే దేవుడు. కొండొకచో కలర్ టీ.వీ.లు, రెండు రూపాయల కిలో బియ్యం, పదిపైసల రుణాలు, పాత రుణాల మాఫీలు, ఉచిత విద్యుత్తు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, ప్రతి పేద కుటుంబానికి 2000 రొక్కం, మరీ చిన్న పేద కుటుంబానికి వెయ్యి రొక్కం, సగం ధరకే వంటగాసు- భూలోకంలో స్వర్గాన్ని సృష్టించే వారిని దేవుళ్ళనక ఏమంటారు? పేట పేటకీ, వీధి వీధికీ దేవుళ్ళు దర్శనమిచ్చే సమయమిది. ఒక దేవుడిని మించి మరో దేవుడు. ప్రతీ గ్రామం ప్రస్తుతం కలియుగ వైకుంఠం. గల్లీకో దేవుడు. దేవుళ్ళకి ప్రాంతాల బాధలేదు. కర్మాగారాలతో తగాదా లేదు. గిడ్డంగులతో పనిలేదు. దేవుళ్ళకి వ్యయాలతో అసలు పనిలేదు. అన్ని వరాలూ వారి నాలుక చివరలో వున్నాయి. క్షణక్షణానికీ వారి బుర్రల్లో ఉత్పత్తి అవుతున్నాయి. కొందరు దేవుళ్ళ వరాలు తీర్చడానికి ఒక్క, ఆంధ్రరాష్ట్రం కాదట - 28 రాష్ట్రాల ఆదాయం చాలదట. ఈ దేశానికి అయిదు మూడేళ్ళ ఆదాయం కావాలట. అంటే కొన్ని లక్షల కోట్లు. ఇక్కడే - లెక్కలు వేసుకునే నెలజీతాల ఉద్యోగులకీ, దేవుళ్ళకీ తేడా. వారు గాలిలో చెయ్యి తిప్పితే ఉచిత వైద్యం వస్తుంది. మైకులో ఊదితే రుణాలు మాఫీ అయిపోతాయి. వీధి మలుపు తిరిగితే బ్యాంకు పాసుబుక్కుల వర్షం పేదవారి యిళ్ళమీద కురుస్తుంది.

అయ్యా, మానవ మాత్రులు చెయ్యలేని పనిని చేసే వాళ్ళనే మహానీయులంటారు. మహానీయుల ఆలోచనలకి కూడా అందని వరాలివ్వగలిగిన వాళ్ళని దేవుళ్ళంటారు.ఈ ఎన్నికలు ముగిసే లోగా సందు సందుకీ, వీధి వీధికీ మన నాయకుల గుడులు వెలవాలని



ఆశిద్దాం. ఓట్లు తర్వాత యివ్వవచ్చు. ముందు కొబ్బరికాయ కొట్టి, కర్పూరం వెలిగించి హారతులివ్వండి. ప్రజలకి మేళ్ళు చేసేవారే దేవుళ్ళు. చేస్తామనే వారు చిన్నరకం దేవుళ్ళు. పదవులు వచ్చాక - వీరంతా అల్లా, క్రీస్తు దేవి పాటి చెయ్యరా అని నాకు గర్వపడాలని ఉంది.

కష్టని వాళ్ళు, దేవుడి మీద నమ్మకం లేని కొందరు దీనిని 'వెంపారి' అంటారు. ఇప్పుడిప్పుడు కమ్యూనిస్టులు కూడా మనదారికి వచ్చేసారు. అల్లా భక్తుల్ని విగ్రహాల ముందు మోకరిల్లుతూ, చెవిలో పువ్వులు పెట్టుకుని ఉండగా నేను చూశాను. చూసి పులకించి పోయాను.

లోగడ ఎలాగే ఎన్టీఆర్‌కి గుడులు వెలిశాయి. అమ్మ జయలలితగారి గుడుల్లో ప్రార్థనలు జరిపి యిప్పటికే చాలమంది తరిస్తున్నారు. ఎన్టీఆర్‌కి దేవాలయం ఉంది. శ్రీకాకుళం ప్రాంతంలో అమర గాన గంధర్వులు ఘంటసాల గారికి గుడి ఉంది. అయితే వీరంతా ఫోటో దేవుళ్ళు.

ఈ సారి ఎన్నికల్లో సాక్షాత్తూ వేంకటేశ్వర స్వామిని గుర్తు చేసే దేవుళ్ళు మన వీధుల్లో తిరుగుతున్నారు. వారి లక్ష్యం మీ జీతాల్ని ఆనందమయం చేయడం. మీ పిల్లలకి మూడు చక్రాల బళ్ళు కావాలా? మీ ఆయనకి హీరోహోండా కావాలా? మీకు రవ్వల బేసరి కావాలా? ఇప్పుడిప్పుడే తమిళనాడులో ఉంగరాలు పంచుతున్నారు. కొంచెం టైమిస్తే నగల సైజులు పెరుగుతాయి. యింటికో సైకిలు రిక్షా, రెండు జతల చెప్పులు, నాలుగయిదు పంచెల జతలు, రెండు జతల ఎడ్లు, కొందరికి సారా బుడ్లు - మీ యిష్టం - వారి మనసుల్లో ఆలోచనలు దూరాలని మీరు కోరుకోండి. గుడులు కట్టండి. ఈ దేశం సుభిక్షంగా ఉండాలంటే పేటకో అల్లా మార్కు గుడి కావాలి. ఏయే స్థాయిల్లో ఆయా నాయకుల గుళ్ళు కట్టుకోండి. ఉదాహరణకి : రెండు కిలోల బియ్యం నాయకుడి గుడి, ఉంగరాల నాయకుడి గుడి, పాసుబుక్కుల నాయకుడి గుడి, అయ్యా, మీజన్మలు మరో ప్రపంచంలో కాదు - యిక్కడే తరిస్తాయి. ఈ విషయంలో బీహారు ప్రజలు ముందున్నారని మరిచిపోకండి.

అడగందే అమ్మయినా పెట్టదని సామెత. కాని అడగకుండానే పెట్టేనాయకులు మన గల్లీల్లోకి వస్తున్నారు. వీరు ఒక్క ఓటునే అడుగుతున్నారు. ముందు గుడి కట్టండి. కొబ్బరికాయలు కొట్టండి. తరించండి. అన్నిటికన్నా ముఖ్యం చెవిలో పువ్వులు మరిచిపోకండి.

* * *

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

# రామరాజ్యం

## ఏప్రిల్ 6, 2009

**ఎన్నికల** సమయంలో ప్రజలంతా ప్రత్యేకమైన మత్తులో ఉన్నారు. రాజకీయ నాయకులంతా ప్రస్తుతం శ్రీరాముడిని మరిపించే ఆవేశంలో ఉన్నారు.సామాన్య ప్రజలకు ఇంటినిండా సామగ్రి, వంట చెఱకు, డ్రాయింగ్ రూముల్లో ఫర్నిచరు, డబ్బూ, ధాన్యం – అన్నీ సమృద్ధిగా లభించే బంగారుకాలం కళ్ళముందు దర్శనమిస్తోంది. తమకేం కావాలో కోరకుండానే తమకు సమకూర్చే అద్భుతమైన నాయకత్వం వారిని ఆనందపారవశ్యంలో ముంచెత్తుతోంది.

ప్రాంతీయ పార్టీలు మార్గదర్శకులు కాగా కేంద్రంలో ప్రధాని మన్మోహన్ సింగ్‌గారూ, కాబోయే ప్రధాని అద్వానీగారు ఉచిత బియ్యం, గోధుమలు ఇస్తామని వాగ్దానాలు చేసున్నారు. ప్రజలు షాకంతో ఉన్నారు. ఈ వరాల మూటలు దాచుకోడానికి తమ కొంపలు చాలవే అని తబ్బిబ్బవుతున్నారు.

అక్టోబరు విప్లవం తర్వాత – ఆకలితో ఉన్న ప్రతీవాడికీ – వీధి చివరన రొట్టె అందించే సౌకర్యాన్ని కల్పించ లేకపోయినందుకు ఆనాటి కమ్యూనిస్టు వ్యవస్థ కింపడినట్టు విన్నాం. తర్వాత తర్వాత అలాంటి దురలవాట్లేవీ ఆ వ్యవస్థకూడా పెట్టుకోలేదు.

కాని ప్రస్తుతం భారత దేశంలో జరుగుతున్న విప్లవం అక్టోబరుని మరిపించేదిగా ఉంది. దీనిని మనం ఏప్రిల్ విప్లవంగానో, ఎన్నికల విప్లవంగానో చరిత్రలో నిలుపుకోవలసిన కర్తవ్యం ఉంది.

కలర్ టీవీలూ, బియ్యం, గోధుమలూ, కిరసనాయిలు, సైకిళ్ళూ – లాంటివన్నీ ఇచ్చేసిన తర్వాత మరేం ఇవ్వాలో తెలీక డి ఎం కే నాయకులు తమిళనాడులో సతమతమవుతున్నారు.

రాజశేఖర రెడ్డిగారు దైనందిన కార్యక్రమంగా వేలకోట్ల వరాలను సభల్లో గుప్పిస్తున్నారు. సామాన్య ప్రజలు చప్పట్లు కొట్టి కొట్టి అలిసిపోయి నీరసపడిపోయి ఉన్నారు. ఇదివరకే ప్రతి ఇంటికీ బియ్యం, అపరాలు, వంట చెఱకు – అన్నీ పంపించేస్తామని చిరంజీవిగారు హామీ ఇచ్చివున్నారు. కాఫీపొడి, టీపొడి, చింతపండు, మిరియాలు, జీలకర్ర వంటివి కేసీఆర్‌కి మిగిల్చారు. వీరంతా మహాకూటమిలో భాగం కనుక – ఒక పార్టీ ఇచ్చినవే మరో పార్టీ ఇవ్వడం ఉపయోగం ఉండదు కనుక 'మహా కూటమి' వరాల స్పెషల్ మానిఫెస్టోని సమిష్టిగా విడుదల చేయడం బాగుంటుంది.

అయితే ప్రస్తుతం రాజకీయ నాయకులంతా చంద్రబాబు నాయుడుగారు పక్కలో బల్లెం అయిపోయారు. ఇవ్వగలిగిన వరాలు ఆయా నాయకులు ఆలోచించుకునే లోగానే ఆయన ప్రజలకు ఇచ్చేస్తున్నారు. తనకి ఏమీ మిగల్చడం లేదని కొందరు నాయకులకి బెంగ పట్టుకుంది. తెల్లారి లేస్తే తమ ఆలోచనల్లోకి వచ్చే వరాలను ఆయన ఏదో సభలోనో వాగ్దానం చేసేస్తున్నారు. దాన ధర్మాలలో వీరు శిబి చక్రవర్తినీ, కర్ణుడినీ మరిపిస్తున్నారు.

చంద్రబాబు గారి ఔదార్యానికి హద్దులు లేవు. చేతికి ఎముకలేదన్న విషయం ప్రస్తుతం పోటీతో నిరూపించుకుంటున్నారు. వారు పేదవారికి నెలకి 2 వేలు, కొంచెం పేదలకు పదిహేను వందలు, తరువాతి రకం పేదలకి వెయ్యి ఇస్తారు. ఇప్పటికే నిరుద్యోగ భృతి ఇవ్వలేక – తిని రోడ్ల మీద పడేవారితో వేగలేక బ్రిటన్ వంటి దేశాలు కటకటలాడుతున్నాయి. వారంతా ఈ ఉదారతకి ముక్కు మీద




నేర్చుకోవడానికి ఒక మనుష్యి చాలడం లేదు. అసలు కొన్నాళ్ళపాటు చంద్రబాబుగారిని బ్రిటన్ ఆహ్వానించి ఆ ప్రభుత్వం వారి దగ్గర పాఠాలు నేర్చుకోవాలని బ్రిటన్ ప్రధాని గార్డన్ బ్రౌన్‌గారికి నా సలహా.

చిరంజీవిగారికి ఇలాంటి ఆలోచనలే ఉన్నాయి. అయితే ఆయన వంట చెఱకు దగ్గరే ఆగిపోయారు. వారి బావగారు అల్లుగారు 'మా దగ్గరా చాలా గొప్ప పథకాలున్నాయి. వాటిని విస్తృతాం' అని ప్రజల్ని ఊరిస్తున్నారు. అయితే చిరంజీవిగారికి ఉచితంగా డబ్బుని ఎలా పంచాలో తెలియడంలేదు. మిత్రాగారూ, వరాలవారూ ఈ విషయంలో కాస్త వెనుకబడ్డారని చెప్పక తప్పదు. 'వీరికి సచివాలయంలో పని చేసిన అనుభవం ఏముంది కనుక?' అని చంద్రబాబుగారు ఎద్దేవా చేశారు. కనుక - రేపు చిరంజీవిగారు పదవిలోకి వస్తే బాబుగారి 'సచివాలయం అనుభవాన్ని వాడుకోవాల'ని మనం కోరడంలో తప్పులేదు. వారి వారి పథకాలను ఇట్టే రేపు మరో 'మహోన్నత కూటమి' వరాలను తీర్చడానికి ఏర్పడగలదని మనం ఆశించాలి.

ఇంతా ప్రజలకు ఏమేం మేళ్ళు జరుగుతాయో చూద్దాం. గిరిజనులకు ప్రత్యేకమైన పంచాయితీలు, రైతుల రుణాల రద్దు, కొత్త రుణాలను 20 పైసలకే ఇవ్వడం, మహిళలకు ప్రత్యేకమైన బ్యాంక్ అకౌంట్, ఉచిత గ్యాస్ కనెక్షన్, వెనుకబడినవారికి 3వేల కోట్ల నిధి ఏర్పాటు, పన్నెండు గంటల విద్యుత్తు, అయిదేళ్ళలో 50 లక్షల మందికి ఉద్యోగాలు, 500 కోట్ల రైతు రక్షణ నిధి, కిరోసిన్ పదిహేను లీటర్ల సరఫరా, పత్రికా విలేఖరులకు ఉచితంగా ఇళ్ళజాగాలు - ఇవి కేవలం నమూనాలు.

వీట్లో ఏ పదిహేను హామీలు అసలు జరిపినా లక్షా పదునాలుగువేల కోట్ల రూపాయలు కావాలని ఎక్కడినుంచి తెస్తారని కిట్టని నాయకులు రోశయ్య, జయప్రకాష్ నారాయణ వంటివారు నిలదీస్తున్నారు. వారు ఏ స్విట్జర్లాండు బ్యాంకు నుంచి తెస్తారో వీరికేం తెలుసు? ఇలాంటి విమర్శలో వీరి ఈర్ష్య మాత్రమే తెలుస్తోంది.

ఎన్నికలు పూర్తయేలోగా ఆయా పార్టీలకు నా సలహాలు కొన్ని. పళ్ళూడిపోయినవాళ్ళకి ఉచితంగా పళ్ళుకట్టించే పథకం ఏర్పాటు చెయ్యాలి. పళ్ళు - వయస్సువల్ల, ఎన్నికలలో ఓడడం వల్ల, దొమ్మీలలో - ఎలాగయినా కావచ్చు. అలాగే యువకులకు రెండేసి నెలలకు మూడు జీన్ పాంటులూ, ఒక మోటారు సైకిలూ, ఒక సెల్‌ఫోన్ ప్రతి కుర్రాడికీ ఓ ఐపాడ్, మాంసాహారులకి వారానికి మూడు కోడిపెట్టలు, శాకాహారులకి కూరగాయలు, మధ్య తరగతివారికి చపాతీలు చేసుకునే పెనం, ఇడ్లీ పళ్ళేలు, వైను షాపులుండవు కనుక తెల్లకార్డులమీదే సరఫరా చేసే 'మందుశ్రీ' పథకంలాంటివి ఎన్నయినా చేయవచ్చు.

అయితే రేపు వీరు తీరా పదవిలోకి వచ్చాక - ఆఫీసుల చుట్టూ, ఆఫీసర్ల చుట్టూ తిరగడానికి అరిగిపోయిన చెప్పులుంటాయి కనుక - ఇప్పుడే వాలుగేసి చెప్పుల జతలు (నాయకులం మీదకి విసరరాదని వ్యక్తిగతమైన పూచీకత్తుతో - ఇరాక్ వార్తల్ని వీరు చూసేవుంటారు కనుక), తీరా ఎన్నికల తరాత ఈ నాయకులు మరిచిపోతే ఓటు వేసి గెలిపించిన ఓటర్లకి ఉపయోగపడేవిధంగా తలో ముష్టి చిప్ప, జోలి తప్పని సరిగా ఇవ్వాలని నా సలహా.

అనుమానం లేదు. మనకి రామరాజ్యం వచ్చేస్తోంది. అయితే ప్రస్తుతం సభకో రాముడు, గల్లీ గల్లీకో రాముడు దర్శనమిస్తున్నాడు. తీరా మనల్ని ఏ రాముడు పరిపాలిస్తాడో తేల్చుకోడానికి మే 26 వరకూ ఆగాల్సి ఉంటుంది.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# సిక్కు షూ - కథా కమామిషూ

ఏప్రిల్ 13, 2009

ఒక్క విషయానికి మనం గర్వపడాలి. మన దేశంలోనూ జార్జి బుష్ దొరగారికి దీటయిన నాయకుడు ఉన్నాడని. ఆయన పేరు చిదంబరం. మొన్న పత్రికా సమావేశంలో పాత్రికేయుడు జర్నాయిల్ సింగ్ విసిరిన బూటుని తప్పించుకోవడంలో చిదంబరంగారు బుష్‌గారికి ఏమీ తీసిపోరని నిరూపించారు. అయితే బుష్‌గారు ఆ పనిని రెండు సార్లు చేయగా, చిదంబరంగారు ఒకసారే చేశారు. అయితే ఆ ప్రతిభని మనం గంగిగోవుపాలలాగా భావించాలి. నిజానికి తప్పు వారిది కాదు. జర్నాయిల్ సింగ్ రెండో బూటు విసిరి ఉంటే వారు తమ ప్రతిభని ద్విగుణీకృతం చేసుకునేవారు.

ఈ సంఘటన మనకి కొన్ని కొత్త సూచనలు చేస్తోంది. ముందు ముందు మన రాజకీయ నాయకులు - అద్వానీ, మాయావతి, కరుణానిధి వంటివారు కూడా - పత్రికా సమావేశాల్లో బూట్లను తప్పించుకునే కౌశలాన్ని పెంపొందించుకోవాలని. ఈ తర్ఫీను జరిపే మంత్రిత్వశాఖని హోం శాఖతో పాటు చిదంబరంగారికే ఇవ్వాలని.

అయితే ఆయా కారణాలకు ఆవేశపడే సంస్థలు, పార్టీలూ మాత్రం - ఈ రెండు సందర్భాలలోనూ నిరుత్సాహాన్ని చవి చూశాయి. అటు బూటుని సరిగ్గా విసరలేక అరబ్ పాత్రికేయుడు జైలుకి వెళ్ళాడు. ఇటు జర్నాయిల్ సింగు కూడా అలాంటి అనుభవలేమినే ప్రదర్శించాడు. అయితే అటు అరబ్ ప్రపంచం సంతోషించి నివాళులర్పించినట్టే, ఇటు అకాలీదళ్ సిక్కు సోదరులంతా జర్నాయిల్ సింగుని హీరోగా అభినందించారు. ఆయన అరెస్టయిన అరగంటలోనే అతని కోర్టు ఖర్చులకు 2 లక్షల రూపాయలు అకాలీదళ్ ప్రకటించింది. అయితే మనది గాంధీ పుట్టిన దేశం. చిదంబరంగారు గాంధీ పార్టీనాయకులు. కనుక పది నిముషాల్లోనే జర్నాల్ సింగుని ఆయన క్షమించారు.

ఇక్కడ మరొక కోణం ఉంది. ఎవరో పాత్రికేయుడు ఓ సిక్కు ప్రతినిధిని అడిగాడు - జర్నాయిల్ బూటుని వేలం వేసే ఆలోచన ఏమయినా ఉందా అని. ఆ ప్రతినిధి నవ్వాడు. 'తెలియదు' అన్న సూచనని ఇచ్చాడు. ఇక్కడే గొప్ప వ్యాపార రహస్యం దాగి ఉందని నా ఉద్దేశం. ఆనాడు గాలిలో లేచిన అరబ్ బూటు కారణంగా ఆ కంపెనీ బూట్లు కొన్ని లక్షలు అమ్ముడు పోయాయి. అరబ్బులు తమ ఆత్మ గౌరవానికి చిహ్నంగా ఆ 'పవిత్రమయిన' బ్రాండు బూట్లని కొనుక్కుని భద్రపరుచుకున్నారు. అలాగే ఈ సిక్కు బూటుకి అలాంటి గౌరవం దక్కే అవకాశం ఉంది. ఇంగ్లండు, కెనడా వంటి దేశాల్లో ఈ సిక్కు బూటు బ్రాండు సిక్కుల ఆత్మగౌరవానికి చిహ్నంగా అమ్ముడుపోయే అవకాశాలున్నాయి.

అందుకనే ఓ గొప్ప వ్యాపారానికి ఇది కేవలం ప్రాతిపదికగా బూట్ల వ్యాపార సంస్థలు ఈ పాటికే గుర్తించివుంటాయని నా నమ్మకం. మన క్రికెటర్లకి ఆయా కంపెనీలు - రీబోక్, అడీడాస్ వంటివి - తమ బూట్లనీ, బాట్లనీ ఇచ్చినట్టు ముందు ముందు పాత్రికేయులకి ఈ కంపెనీలు విరివిగా బూట్లు సరఫరా చేస్తారనడంలో నాకెట్టి అనుమానమూ లేదు. ఒక్క పాత్రికేయుడి ఒకే ఒక్క బూటు ఆసేతు హిమాచల పర్వతం ఇంత ప్రాచుర్యాన్ని తీసుకురాగలిగిందంటే - ఎన్ని టెస్టు మాచ్‌లూ, ఎన్ని వింబుల్డన్‌లు ఆడితే -




సచిన్, సానియాలు ఆ బూట్లకు అంత పబ్లిసిటీ ఇవ్వగలరు? కనుక వ్యాపారానికి పాత్రికేయుల బూట్లు దగ్గర తోవగా బూట్ల కంపెనీలు గుర్తిస్తాయని మనం ఆశించవచ్చు.

మళ్ళీ ఇక్కడ ఓ తిరకాసు ఉంది. రేపు మరో పాత్రికేయుడు పద్ధతి మార్చి - పెన్నుతో పొడిస్తే, చొక్కా విప్పి విసిరితే, కాఫీ కప్పు గిరాటు వేస్తే, కుర్చీ తీసి గాలిలోకి ఎగరేస్తే! ఈ పనులు చెయ్యడానికి ఇప్పుడే ఆయా వస్తువుల కంపెనీలు 'తాలిబన్ల'లాగ పాత్రికేయుల్ని తర్ఫీదు చేస్తున్నాయేమో! ఏమయినా జరిగేవరకూ జరుగుతుందని మనకు తెలీదు. ఏ చర్య వల్ల ఏ వ్యాపారం రాణిస్తుందో ఇప్పటికే ఆయా కంపెనీలు పరిశోధనలు ప్రారంభించి ఉంటాయని నాకు గట్టి నమ్మకం.

ఇదంతా జరిగేవరకూ మనకు తెలీదు కనుక, ఇకముందు ప్రతి పత్రికాసమావేశం కొత్త ఉత్సాహాన్నీ, ఆకర్షణనీ సంతరించుకుంటుందని నాకనిపిస్తుంది.

అటు తర్వాత జరిగిన మరొక సంఘటన - జిందాల్ గారిమీద చెప్పు విసరడం. జిందాల్ గారు బొత్తిగా వ్యాపారి. రాజకీయ నాయకులున్న మేధాసంపత్తిని మనం వ్యాపారులలో ఆశించలేం. కాగా చెప్పు విసిరింది ఓ ఉపాధ్యాయుడు. పాపం, ఓ ఆడపిల్ల మీద చేతులు వేసిన పెద్దమనిషి. అటువంటి వ్యక్తిలో చెప్పులు విసిరే 'కళ' ఎక్కువగా రాణించదు.

అయితే, నాకు మాత్రం - నాయకులందరిలో మాయావతి మీద గౌరవం ఎక్కువ. ఆవిడ మూడో ఫ్రంటుని నిలదీసి తనని ప్రధానిని చేస్తేనే ఆ ఫ్రంటులో చేరతానని కుండబద్దలు కొట్టేసింది. ఈ బూటు సంఘటన జరిగాక - మొన్నటి పత్రికా సమావేశంలో ఆమె తన కుర్చీని - పాత్రికేయులకి ఓ పది అడుగులు దూరంగా వేయించుకున్నారు. దీనివల్ల రెండు ముఖ్యమయిన విషయాలు రుజువయ్యాయి. 1) తన మీద పాత్రికేయులు రూఢీగా చెప్పులు విసురుతారనే విశ్వాసం ఆమెకి ఉండడం. 2) పాత్రికేయుల అనుభవలేమిని నమ్ముకుని ఆమె పత్రికా సమావేశాలు నడపడం. మరో ఫ్రంటు మాటేమోగాని, ఈ 'బూటు తెలివి' ఒక్క కారణానికే మాయావతే ప్రధాని కావాలని - నా వోటు వేస్తున్నాను - ఆమె బూటుకి దొరకని నాయకురాలు కనుక!

* * *

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com




# ఎన్నికల రాజకీయాలు

ఏప్రిల్ 20, 2009

నా కెప్పుడూ మన దేశంలో కమ్యూనిస్టుల్ని చూస్తే ముచ్చటగానూ, కాస్త ఈర్ష్యగానూ ఉంటుంది. వాళ్ళెప్పుడూ సిద్ధాంతాల గురించి మాట్లాడుతుంటారు. ఎదుటి వాడు ఏం చెయ్యాలేదో చెపుతుంటారు. తామేమీ చెయ్యక్కరలేని దశలోనే ఉంటారు. ఎప్పుడూ ఎదుటివాళ్ళని తప్పు పడుతుంటారు. తమని ఎవరూ తప్పుపట్టే అవకాశం లేదు. ఎందుకంటే వారికి పదవిలోకి వచ్చే అవకాశం లేదు. ఇన్‌కంబెన్సీ సమస్య లేదు. వాళ్ళకీ మతానికీ చుక్కెదురు. బర్ధన్, రాజాగారయితే మరీ మడికట్టుకున్న మహానుభావుల్లాగ కనిపిస్తారు. అనర్గళంగా అందరినీ విమర్శిస్తుంటారు. వారేం సాధించనక్కరలేదు. తమది కాని సిద్ధాంతాలను ఎగదోస్తూ, స్టాలిన్, లెనిన్‌లను పూజిస్తూ భారత దేశంలో మాత్రం దేవుడు ఉండే అవసరం లేదని చాటుతుంటారు. ఇటీవల యుపీఏ లో ఉన్నా కాంగ్రెసుని విమర్శించడమే వారి పని. కనీసం అల్లాగారిలాగ దీపం ఉండగానే ఇల్లయినా చక్కబెట్టుకోలేరు. పాలనలో ఉన్న రెండు రాష్ట్రాలలోనూ వారు చేసిన నిర్వాకం ఏమీ లేదు. పశ్చిమ బెంగాలులోని దాదాపు 22 సంవత్సరాల పాలనలో పరిశ్రమకు విలువ నీడ లేకుండా చేశారు. వాటిని ఆహ్వానించాలని నడుం కట్టిన ఒక్క ముఖ్యమంత్రి - బుద్ధదేవ్ భట్టాచార్య - దేశం గర్వపడగలిగిన ఒక్క పరిశ్రమనీ నిలుపుకోలేకపోయారు. ఇక కేరళలో ఈ మధ్యనే పొలిట్ బ్యూరో సభ్యులు కోట్లు స్వాహా చేసినట్టు బయటపడింది. ఆ విషయంలో వారు నిప్పుకు నీరెత్తినట్టు ఉండిపోయారు. మళ్ళీ కమ్యూనిస్టులలోనే - కేరళలో అభిప్రాయ బేధాలు. సీతారాం ఏచూరి గారు చెప్పే 'అన్వయాలు' వాలాంటి అజ్ఞానులకు బొత్తిగా అర్ధంకావు. కాని రాజగారూ, బర్ధన్ గారూ, కారత్ గారూ - మరో ఉపగ్రహం నుంచి వచ్చిన వారిలాగ నాకు దర్శనమిస్తారు.

ఎవరయినా ఎక్కడయినా మతాన్ని దూషిస్తారా అని వారు ఎదురు చూస్తుంటారు. పన్నెండేళ్ళు నవీన్ పట్నాయక్ గారు బీజేపీతో కాపురం చేశారు. వారికి అన్నాళ్ళూ మతంతో కానీ, మత శక్తులతో కానీ తగాదా లేదు. ఒక్కసారే బీజేపీతో వేర్పడుతున్నట్టు ప్రకటించారు. అంతే. వెంటనే సీతారాం ఏచూరిగారు అక్కడ వాలిపోయారు. రాత్రికి రాత్రి వారు పవిత్రులయిన 'పరిణామా'న్ని ఒక్క కమ్యూనిస్టులే చూడగలిగారు. ప్రస్తుతం వారు మహా కూటమిలో సహచరులు. మొన్నటిదాకా తమిళనాడులో కమ్యూనిస్టులు డీ.ఎం.కె మిత్రులు. ఆ మధ్య కరుణానిధిగారి రాజకీయ జీవిత షష్టిపూర్తికి కమ్యూనిస్టులు అనర్గళంగా ఉపన్యాసాలు ఇచ్చారు. కారత్ గారు కాలేజీ రోజుల్నుంచే కరుణానిధిగారి భక్తులని వక్కాణించారు. ఇవాళ వారు మేడం జయలలిత పార్టీ బంధువులు. ఎన్నికలు ఎలాంటి వారినయినా రొంపిలోకి దింపుతాయి.

కమ్యూనిస్టుల గురించే ఇంత రొప్పుకోవడం ఎందుకు? వారు పురుషులందు పుణ్య పురుషులు కనుక. మత శక్తుల్ని రూపు మాపి ఈ దేశంలో సమ సమాజాన్ని స్థాపిస్తామని గుండెలు చరుచుకుంటారు కనుక. మరి మిగతా వారు ఆ పని చెయ్యరా? చేస్తారు. కాని పదవిలోకి వస్తే చెయ్యరనీ, చెయ్యలేదనీ తెలుసు. కాని వీరు పదవిలోకి రారనే తెలుసు! కాగా బర్ధన్, రాజా వంటి నాయకుల కోసం నా దుష్టస్మాతలను మరిపించేంత ముచ్చటగా ఉంటుంది నాకు.









ఇక, తెలంగాణా రాష్ట్ర సమితి చంద్రశేఖరరావుగారితో నాకు తగాదా లేదు. వారెప్పుడూ ఇలాంటి పవిత్రమైన కబుర్లు చెప్పరు. వారు సభల్లో "ఆంధ్రా నాయకుల్ని పాంటు విప్పి తంతాం", "జుత్తులు పట్టుకు కొడతాం", "చొక్కాలు విప్పి విరగదంతాం" వంటి సరసమయిన పదాలనే వాడుతారు. రాజావారిలాగ, బర్దన్ గారిలాగ నుదురు చిట్లించరు. "కొట్టు కొట్టండి బుర్ర పగలగొట్టండి, జుట్టూడలాగండి. చెవులు మెలేయండి" అన్న చందాల కేశవదాసుగారి (శ్రీకృష్ణ తులాభారం) వారికి స్ఫూర్తి. ఆడిన మాట తప్పినందుకు వారు బాధపడరు. అసలు తప్పడానికే వారు 'ఆడతారు'. ఎన్నికలలో ఓడినా వారి పట్టుదలకి పగ్గాలు ఉండవు. పదవి ఇవ్వలేదని ఆనాడు చంద్రబాబుతో వేరుపడి, రెండు ఎన్నికలదాకా (మొన్న మొన్నటిదాకా) అయ్యన్నీ వైయస్‌నీ చెడతిట్టు తిట్టి - ఒక ఎన్నికలో గెలిచి, మరో ఎన్నికలో బోరవిరిచిన విజయం సాధించినందుకు భంగపడి, రాజీనామా చేసి, రెండు రోజుల్లోనే దాన్ని ఉపసంహరించుకుని, తిట్టిన పార్టీతోనే చేతులు కలిపిన ఘనత చంద్రశేఖర రావుగారిది.

మరి చంద్రబాబునాయుడుగారు తక్కువ తినలేదు. చంద్రశేఖరరావు చేత తిట్టించుకుని, తెలంగాణా ప్రసక్తి లేదని మొన్నటిదాకా మాట్లాడి, నిన్నటినుంచే తెలంగాణా ఏర్పడాలని భాషించి, మొదట్నుంచీ తెలంగాణా కావాలన్న వారితో చెయ్యి కలిపి (మెజారిటీకి టీ ఆర్ ఎస్ మద్దతు కావాలనే ఉద్దేశంతో), నిన్న 16 వ తేదీ మొదటి విడత పోలింగ్ - తెలంగాణా జిల్లాలకు - పూర్తి అవుతూనే - 23 వ విడత ఎన్నికలకి ఆంధ్రా ప్రాంతాలకు వారిని దూరంగా ఉంచి -

అయ్యా, ఈ రాజకీయాలు నా బోట్లకు అర్థం కావు. ఎన్నికలింకా పూర్తికాకుండానే - కలుపుకున్న పార్టీలను దూరంగా ఉంచే 'మైల' పాత్రలు - మహా కూటములు ఈ దేశాన్ని ఎలా ఉద్ధరిస్తాయో ఓటరుకి అర్థమవుతుందనుకుంటాను.

అయితే కూటముల ఉద్దేశం సిద్ధాంతాలు కాదు - మెజారిటీ. రిజర్వేషన్ల ఉద్దేశం మైనారిటీల సంక్షేమం కాదు - వోట్లు. ఈ లెక్కలు ఓటరు మనస్సు దాకా ఎప్పుడో పోయిందని ఈ మధ్యనే అతను ప్రతీ ఎన్నికలో చెప్పక చెప్తున్నాడు.

ఈ మధ్య పేపర్లలో ఎటు చూసినా - ప్రతి రోజూ కోట్ల రూపాయలు ఆయా పార్టీలు తరలిస్తుండగా పోలీసులు పట్టుకుంటున్నట్టు మనం చదువుతున్నాం. అంతే కాదు. లక్షల విలువ చేసే విస్కీ, బ్రాందీ సీసాలు బయట పడుతున్నాయని వింటున్నాం. నాయకులకు నాదో సూచన. దేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడల్లా - ఎన్నికలను ప్రకటించి పోలీసుల్ని నిఘా వెయ్యనిస్తే కోట్ల నల్ల ధనం బయటికి వస్తుంది. అయితే పోలీసుల మీద ఎవరు నిఘా వేస్తారు?

అయ్యా, చేనుని కంచెలు మేసే భయంకరమైన కాలమిది. కమ్యూనిస్టులూ, చంద్రబాబులూ, చంద్రశేఖర రావులూ కేవల మైనారిటీ నమూనాలు.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com



# నీతి మూతి

ఏప్రిల్ 27, 2009

**ప్రాథమిక దశలో** యోగాభ్యాసం చేసేవారికి ఓ కార్యక్రమం ఉంది. నేను రోజూ నడిచే పార్కులో యోగా చేసేవారు ఒక్కొక్కప్పుడిగా నవ్వుతారు. "యోగులు నవ్వారు" అంటుంటాను నేను. ఆ చర్యలో చక్కని పరమార్థం ఉంది. నవ్వుని కాస్సేపు 'నటించినా' - ఆ మేరకు ఉపయోగమే జరుగుతుంది. క్రమంగా నవ్వు అలవాటవుతుంది. ప్రసన్నతకు నాంది అవుతుంది.

ఈ సూత్రాన్ని ప్రాంతీయ అభిమానానికి చక్కగా అనువదించుకున్నారు మన రాజకీయనాయకులు. తమ ప్రాంతీయుల్ని ఆనందపరచడానికో, తృప్తిపరచడానికో 'కబుర్లు' చెప్పి - కేవలం కబుర్లు మాత్రమే చెప్పి - క్రమంగా ఆ 'అభిమానాన్ని' దురభిమానం స్థాయికి తెచ్చిన నాయకులు కోకొల్లలు. ఎదుటివాడు ఆనందించి, వివాదాలు చేసే కొద్దీ ఈ స్లోగం, ఈ మత్తూ మరింత పెరుగుతుంది. కాగా, వ్యవస్థ మీద తిరగబడి అయినా ప్రాంతీయుల మద్దతు సంపాదించాలనే 'ప్రాంతీయ సంస్కారం' ఈ మధ్య విలదొక్కుకుంటోంది. క్రమంగా వీరి ప్రాంతీయబలం దృష్ట్యా వ్యవస్థ కూడా గాజులు తొడిగించుకుని నోరుమూసుకుంటోంది. ఈ అవ్యవస్థ తమ బలంగా దోచివిరుచుకుని - పదవిని పెంచుకుంటున్న నాయకమ్మన్యుల కాలమిది. భయంకరమైన పరిణామమేమిటంటే ప్రాంతీయ దురభిమానాన్ని రెచ్చగొట్టే వీరు రేపు దేశనాయకులయి రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ పరిపాలనను సాగించడం. ఈ పని అప్పుడే ప్రారంభమయిపోయింది.

2050 లో ఈ కాలమ్ ఎవరి చేతుల్లోనయినా పడితే అప్పటి ప్రధాని నిస్సిగ్గుగా తమ ఊరికి మేలు జరిపే పనులని చేసుకుని తమని వ్యతిరేకించే ప్రాంతీయుల్ని చావగొట్టించే ముచ్చటని మాడవచ్చు. అయితే ఈ మాత్రం దానికి 2050 దాకా ఆగాలా ఆనేవారుండకపోరు. కేంద్రం గద్దె ఇంకా ఎక్కలేదుగాని రాజ్‌థాకరే గారు రేపటి 2050 మార్కు ప్రధానికి చక్కని నమూనా.

కొన్ని ఉదాహరణలు చెప్పుకోవాలంటే - ముందు రాజ్‌థాకరేగారితోనే ప్రారంభించాలి. రైల్వే పబ్లిక్ సర్వీస్ పరీక్షలు రాయడానికి పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వాళ్ళని చావగొట్టించి, రాష్ట్రేతరుల కార్లూ, ఆస్తులూ ధ్వంసం చేసిన నాయకుడు ఇంకా స్వేచ్ఛగా, హాయిగా తిరుగుతూనే ఉన్నాడు. ఆయన చేసిన పని గొప్పదీ, సహేతుకమైనదీ అని ఈ మధ్య ఎవరో ఆవేశంగా టీవీలో వ్యాఖ్యానించారు.

ముస్లిం చేతులు నరుకుతానని సభలో మాట్లాడిన పాతికేళ్ళ కుర్రాడిని - ప్రధాని కావాలని ఉవ్విళ్ళూరుతున్న ఓ ముఖ్యమంత్రి మొదటిసారిగా నేషనల్ సెక్యూరిటీ చట్టం కింద అరెస్టు చేయించింది. భేష్, మంచిపనే.

అలాంటి మనిషిని కిందపడేసి రోలర్‌తో తొక్కిస్తానని ఆవేశంగా చెప్పి సభను రంజింపజేసిన ఓ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్రమంత్రి అల్లాని ఏమీ చెయ్యలేకపోయిందీ వ్యవస్థ..!

ప్రభాకరన్ మీద ఈగ వాలితే ఈ దేశంలో రక్తం ఏరులయి ప్రవహిస్తుందని, దమ్ముంటే అరెస్టు చేయండని బోరవిరిచిన వైకో గొంతు ఢిల్లీకి, చెన్నై ప్రభుత్వానికి వినిపించలేదు! ఇది రాజ్యద్రోహం. దీనికి నేషనల్ సెక్యూరిటీ చట్టం ప్రమేయం లేదేమో ఢిల్లీనాయకులు చెప్పాలి.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఆ మధ్య చచ్చిపోయిన ఓ ఎల్.టి.టి.యీ నాయకుడి మీద కవిత్వాన్ని వెలగబెట్టారు తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధిగారు. ఎందుకు రాశారంటే కవిగా స్పందించానన్నారు. ఈ మధ్య ఓ టి.వి. ఇంటర్వ్యూలో ప్రభాకరన్ తన మిత్రుడనీ, ఆయన ఉద్యమంలో చాలామంది దౌర్జన్యకారులు చేరారనీ, ఆయనేమయినా అయితే తాను చాలా చింతిస్తాననీ వాక్రుచ్చారు. వారు ప్రస్తుత ప్రస్తుత కేంద్ర పాలక వ్యవస్థలో భాగస్వాములు. దీని గురించి స్పందన తెలియజేయమని జయలలిత దగ్గర్నుంచి చాలామంది రాజకీయ నాయకులు కేంద్రాన్ని నిలదీశారు. కాని ఢిల్లీ చలించలేదు. పాలక వ్యవస్థని నపుంసక స్థాయికి తెచ్చిన ఘనత వహించిన ప్రాంతీయనాయకులున్న కాలమిది.

రాబోయే ఎన్నికలలో తమిళులను తృప్తిపరచడానికి ప్రతి పార్టీ తమదయిన దురభిమానాన్ని చాటుకోంది. నిన్నకాక మొన్ననే జయలలితగారు మరొక అడుగు ముందుకు వేసి "శ్రీలంకలో తమిళులు ఏనాటికీ బానిసలుగానే ఉంటారు. కనుక శ్రీలంకలో తమిళులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని మేం పోరాడుతాం" అని ప్రకటించారు. పొరుగుదేశంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఈ దేశంలోని పార్టీ బోరవిరుచుకోవడమేమిటి? అయినా ఇది నాకు చాలా నచ్చిన రాజకీయ పాచిక.

ముందు ముందు ఇదే స్ఫూర్తితో అకాలీ దళ్‌వారు కెనడాలో ప్రత్యేక అకాలీ రాష్ట్రం కోసం, వైయస్ గారు జోహాన్స్ బర్గ్‌లో (దక్షిణాఫ్రికాలో) ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం, నరేంద్ర మోడీగారు మారిషస్‌లో ప్రత్యేక తమిళ రాష్ట్రం కోసం, కరుణానిధిగారు మలేషియాలో మరో ప్రత్యేక తమిళ రాష్ట్రం కోసం పోరాటం సాగిస్తారని మనం ఆశిద్దాం.

ప్రాంతీయుల ఆవేశాన్ని రెచ్చగొట్టడానికి వ్యవస్థ మర్యాదని కాలరాసి, వోట్లనీ, పదవులనే లక్ష్యంగా పెట్టుకుని తమ ఎదిరింపుల్ని వెల్లబాటు చేసుకుని - పాలక వ్యవస్థకి గాజులు తొడిగే నాయకమ్మన్యుల కాలమిది. "నేనేం మాట్లాడినా కేంద్రం నన్నేం చెయ్యలేకపోయింది చూశావా?" అని అల్లాగారు తన అనుచరులతో లోపాయికారీగా మీసాలు మెలేయగా వాటికి సంపెంగ నూనె రాసే ప్రాంతీయ తొత్తులు పెచ్చు రేగే పిచ్చి రోజులివి. సామాన్య మానవుడికి క్రమంగా పాలక వ్యవస్థ నపుంసకత్వం తేటతెల్లమయి నిర్వీర్యత కలుగుతోంది. కాని దారి ఎటు?

నిన్న ఒకాయన టీవీలో అంటున్నారు: వైకోగారి ప్రత్యేక తమిళ రాష్ట్ర ఉద్యమం ప్రజల తలకెక్కిస్తుంటే - ఈ పాతికేళ్ళలో ఆయన జాతీయ నాయకులయి ఉండేవారని అప్పుడే సంతోషపడవద్దు బాబూ! ఇంకో నాలుగయిదేళ్ళు భ్రమిస్తే యోగాభ్యాసం నప్పులాగ ఈ విషం ప్రజల తలకెక్కుతుంది. వారినే మనం ఢిల్లీలో దర్శించినా ఆశ్చర్యం లేదు.

ఏమయినా, ప్రస్తుతం పాలల్లో ఉప్పుబెడ్డ వేసే ఘనతలో - ఈ దేశంలో చాలామంది నాయకులు పోటీ పడుతున్నారు. పడి సాధిస్తున్నారు. రాజ్ ఠాకరేకి ఒక నీతి, వరుణ్‌కి ఒక నీతి, అల్లాకి ఒక నీతి, వైకోకి ఒక నీతి, కరుణానిధికి మరో నీతి - ఎటొచ్చీ 'నీతి'కే కాలదోషం పట్టిన రోజులివి. నీతికి మూతి పగిలిన కాలమిది.

***

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ మెచ్చే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# నాకు తెలిసిన శ్రీ శ్రీ

## మే 4, 2009

మిత్రులు కిరణ్‌ప్రభ గారు శ్రీ శ్రీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన గురించి రాయమన్నారు. అందుకనే ఈ వ్యాసం. శ్రీ శ్రీ గురించి నాకు తెలిసింది నా అభిప్రాయాలతో సహా నా ఆత్మకథ 'అమ్మ కడుపు చల్లగా' లో రాశాను. ఇప్పుడు రాయడం ఒక విధంగా పునరుక్తే.

విశాఖపట్నంలో ఆయన బంధువర్గాన్నీ, కుటుంబాన్నీ నాకు తెలుసు. వారి బంధువుల్లో ఒక కవి పూడిపెద్ది లక్ష్మణ మూర్తి (పూలమూర్తి) మొన్నటిదాకా ఉన్నారు. నేను యూనివర్సిటీలో చదివే రోజుల్లోనే పురిపండాగారి ప్రోత్సాహంతో, గుప్తా బ్రదర్స్ రామంగారి పూనికతో ప్రచురితమయిన 'చరమరాత్రి' కథల సంపుటానికి నేను ప్రూఫులు దిద్దాను. వారికి చదువుకునే రోజుల్నుంచీ స్వాగతనిచ్చిన అబ్బూరి, ప్రోత్సహించిన పురిపండా, వారి మహా ప్రస్థానం కవితా సంపుటిని మొదటిసారిగా వారి చేవ్రాతతో, వారి కవితా పఠనం రికార్డింగుతో ప్రకటించిన గూటాల కృష్ణమూర్తిగారిని తెలుసు. నేనింతవరకు కొన్ని సినిమాల్లో మాటలూ, పాటలూ రాసిన సందర్భాలున్నాయి. నా మొదటి చిత్రం 'డాక్టర్ చక్రవర్తి'కి మనసున మనసై పాటని శ్రీ శ్రీ రాస్తున్నప్పుడు నేను అక్కడే ఉన్నాను. నేను మద్రాసు, కడప రేడియో కేంద్రాలలో పనిచేసినప్పుడు శ్రీ శ్రీ గారితో వ్యక్తిగతంగానూ, వృత్తిపరంగానూ పరిచయాలూ, అనుభవాలూ, ఇబ్బందులూ, జ్ఞాపకాలూ - అన్నీ ఉన్నాయి. ఈ పెట్టుబడితో ఈ నాలుగు మాటలూ.....

ఖద్దరు కట్టినవాడే కాంగ్రెసు వాడని ఆ రోజుల్లో భావించినట్టుగా, వచనం రాసినవాడే కవి అని భావించినట్టుగా - ఈ మధ్య కాలంలో ఎవరు సాహిత్యం గురించి ఏం రాసినా శ్రీశ్రీని ఉట్టంకించడం ఓ ట్రేడ్ మార్కు అయిపోయింది. శ్రీ శ్రీ గురించి అవగాహన లేనివారూ, అవగాహన అక్కరలేదని భావించినవారూ, లేకపోయినా పరవాలేదనుకునేవారూ - ఆయన్ని చాకలి గుర్తులాగా వాడుకోవడం గమనిస్తున్నాను. Using his name became an intellectual snobbery.

మరొక ఆత్మ వంచన.

*నీవూ నేనూ ఆమె ఈమె వీడూ వాడూ*
*అంతా సామాన్యులమే.....*

పాటే మనమూ వ్రాయలేమా - అనుకుంటూ, అంటూ ఆయన అడుగు జాడల్లో నడుస్తున్నామని భావించే చాలామంది సొల్లు కవులకి - ఆ సరళమయిన కవిత్వం వెనుక శ్రీ శ్రీ తొలినాళ్ళ పెట్టుబడి చాలా ఉందనీ, తన పదిహేడో ఏటనే

*అత్యంత ప్రమదప్రదం బగుచు నత్యాశ్చర్యమౌం గూర్చు నీ*
*ప్రత్యూష స్ఫురదభ్రమండల విభావైచిత్రము౦ గాంచి.....*

వంటి పద్యాలు రాశాడని తెలీదు. ఆ రచనలు ఛందస్సు నడుం విరగ్గొట్టిన కవి తొలినాళ్ళలో వేసిన పిల్లి మొగ్గలుగా మాత్రమే భావించేవారికి నా నమస్కారం.

భాషను నిరంకుశంగా స్వాధీనం చేసుకున్న కవే -

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






*అలోలము లాలోచన*
*లేవేళో నా లోపల*
*ప్రాలేయన్నాయల వలె*
*తారాడగ కోరాడగ.*

రాయగలడని నాకనిపిస్తుంది.

ఇంగ్లీషు, ఫ్రెంచి, స్పానిష్, రష్యన్, కాంగో, అల్జీర్స్ వంటి ఎన్నో దేశాల భాషల కవిత్వాన్ని ఆపోశన పట్టాడు. వాల్ట్ విట్మన్, ఇ.ఇ.కమ్మింగ్స్, అలెగ్జాండర్ ఫ్లెసిస్, పాబ్లో నెరూడా వంటి కవుల్ని అనుసరించాడు. అనువదించాడు.

*అరటి తొడలు గిల్లేద్దాం*
*పగటి కలలు జల్లేద్దాం*
*ముక్కుకి సూటిగా పోవడం*
*ముద్దుకి మాటుగా రావడం*
*ఆపేసి అబద్ధం కాని ఆనందం నొల్లేద్దాం*

అంటూ మాటలతో, పాటలతో ఆడుకున్నాడు.

ఉపాధికోసం సినీపాటలు రాశాడు. అవన్నీ అనితర సాధ్యంగా. రేడియో ఆఫీసులో నా ముందు కూచుని కథలు రాశాడు. నాకోసం నాటికలు రాశాడు. నాతో పాటు కూర్చుని ఓ నాటికకు ప్రయోక్త అయారు. 'వ్యక్తికి బహువచనం శక్తి' అనే జాతీయ రూపకాన్ని రాయించినందుకు గర్వపడతాను నేను.

ఆయన బుద్ధి పాదరసం. మాటల మధ్యలో అల్బర్ట్ కామూ 'రినోసిరస్' నాటకం గురించి చెపితే మర్నాటికి కొత్త నాటిక రాసుకొచ్చేశారు! కొత్త ఆలోచనకి విద్యుత్తులాగ స్పందిస్తారు. మనసులో ఏ చిన్న మెరుపు మెరిసినా - కలంలో కలకలం రేగుతుంది. తన జీవిత కాలంలో అన్ని ప్రక్రియల్ని స్పృశించిన రచయిత ఆయన.

వ్యక్తిగా ఆయన పసివాడు. ఆయన్ని రెచ్చగొట్టడం చాలా సులువు. సిద్ధాంతాలతో ఒక జీవిత కాలం కట్టుబడ్డ కవి - అలవాట్లతో, అవసరాలతో అతి సులువుగా రాజీపడటం నాకు తెలుసు. అయితే ఓ కవి మహనీయుడని తలుచుకుంటున్నప్పుడు ఇలా చెప్పడం ఆయన్ని దొంగ దెబ్బ కొట్టడం అనిపించుకుంటుందేమో. కాని ఉద్దేశం అది కాదు. ఆయన గురించి నాకు తెలిసినట్టూ - తెలిసినవి చెప్పడమే నా ఉద్దేశం. కవిత్వాన్ని ఒడిసి పట్టుకున్నవారే వచన రచనలోనూ ప్రతిభను చాటగలరనడానికి నా దగ్గర నాలుగు ఉదాహరణలున్నాయి: దేవులపల్లి, వేలూరి శివరామ శాస్త్రి, శ్రీ శ్రీ, శ్రీ పాద సుబ్రహ్మణ్య శాస్త్రి. నలుగురూ కవిత్వాన్ని ఉపాసించినవారే. 'ఉపాసించిన' అన్న మాటని తెలిసే వాడుతున్నాను.

నూరేళ్ళకి ఆయన మీద ఓ కాలమ్ రాస్తూ ఓ అభిమాని (పేరు అనవసరం) ఈ వాక్యాలు రాశారు:

ప్రజాతంత్ర పత్రికలో ఆయన ఆత్మ చరిత్రాత్మ కథనంలో ఆయన లైంగికాంశాల గురించి రాసిన కొన్ని భాగాలు పూర్తిగా అభ్యంతరకరమే.

శ్రీ శ్రీ భావుకతతో కవితా కోణంలో మాట్లాడుతుంటాడు. ప్రత్యక్ష ప్రభావాన్ని పెద్దగా పట్టించుకోడు.

ఈ మాటలు నావి కావు. ఆయన ఇందిరాగాంధీ 20 సూత్రాల ప్రణాళికను సమర్థిస్తూ రచన చేశారు. వ్యవస్థని ఎండగట్టే కవి - అవసరం కోసం అకాడమీ అవార్డును పుచ్చుకున్నారు.

ఇవి ఆయన బలహీనతలుగా ఇక్కడ ఉటంకించడం లేదు. శ్రీ శ్రీని లైఫ్ సైజ్‌లో 'వ్యక్తి'గా చూడగలిగినప్పుడు ఓ సరైన అవగాహన ఉంటుందని నా కనిపిస్తుంది. ఆయనతో మరికొన్ని ఇబ్బందులు నాలాంటి వారికి తెలుసు. అవి ఇక్కడ అనవసరం.

ఏమయినా శ్రీ శ్రీ మహా కవి. తెలుగు సాహిత్యం, తెలుగు దేశం తలకెత్తుకోవలసినంత గొప్ప కవి.




అరసం, విరసం, నీరసం వంటివి నాకు తెలీదు. ఆయనకే పూర్తిగా తెలీదని నాకనిపిస్తుంది. ఆయన గొప్ప జర్నలిస్టు. తన చుట్టూ ఉన్న ప్రతీ విషయానికీ అద్భుతంగా స్పందించాడు. భాషతో ఆడుకున్నాడు. స్వేచ్ఛగా పాడుకున్నాడు. వ్యభిచారం దగ్గర్నుంచీ, విస్కీ దగ్గర్నుంచీ, తనకి ఆనందాన్ని ఇచ్చే ఏ అంశమయినా ఆయన దృష్టిని దాటిపోలేదు. ఆయన రచనల్నీ, దృక్పథాన్నీ, ప్రవర్తననీ ఏవో సిద్ధాంతాల చట్రాల మధ్య బిగించాలని చాలా మంది మేధావులు జుత్తులు పీక్కొన్నారు గాని - శ్రీశ్రీ పసివాడిలాగ ప్రపంచాన్ని పరికించి

'చెప్పుడు వెన్నెలలిక్క నిల్చునా?' దశ నుంచి

*నేలా నీరూ గాలీ వెలుగూ*
*కొందరి సొత్తని అనరాదు - అవి*
*అందరి హక్కై అలరారు*

అదే పనీ పాటుదాకా స్వేచ్ఛగా పాడుకుని, మేధావిలాగ పరీక్షించి - అపూర్వమైన సెన్సాఫ్ హ్యూమరుతో జీవితాన్ని అనుభవించి శలవు తీసుకున్నాడు.

*"రెండూ శ్రీలు ధరించి*
*రెండు పెగ్గ్స్ బిగించి*
*పరులు శబ్ద విరించి*
*అనుచు మీటెను దంచి*
*అద్భుత కవితా విపంచి"*

ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. దీనితో విభేదించేవారితో నాకేం తగాదా లేదు.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






# ఒబామా హుస్సేన్ సాహెబ్‌గారు

మే 11, 2009

**పొరుగింటి పుల్లకూర** చప్పరించి లొట్టలు వేయడం మన జాతి లక్షణం. ఇవాళ ప్రసార మాధ్యమాల ధర్మమా అంటూ ఇటలీ ప్రధాని బెర్లుస్కోనీ పెళ్ళానికి విడాకులివ్వడం, ఫ్రెంచి అధ్యక్షుడు సార్కోజీ ప్రేయసితో విహార యాత్రలు చెయ్యడం, ఆస్ట్రేలియా తార నికోల్ కిడ్మెన్ మూడో పెళ్ళి రంకు కథలు, ప్రపంచ సుందరి ఏంజెలినా జోలీ (నాకేమో వయస్సులో రమాప్రభ అంత అందమైనదిగా లేని నటి) నల్ల కుర్రాళ్ళ దత్తత కథలు నోరెళ్ళబెట్టుకుని చదివి ఆనందిస్తున్నాం.

పక్కింట్లో దోసెలు పోస్తుంటే మనింట్లో నెయ్యి కాచుకుని చొంగలు కార్చినట్టు అమెరికాలో మొదటిసారిగా నల్ల అధ్యక్షుడు పదవిలోకి వస్తే మనదేశానికే జరిగినట్టు పొంగిపోయాం. ఛానల్స్ ఆ ముచ్చటని క్షణ క్షణం చూపించి డబ్బు చేసుకున్నాయి - ఊదరకొట్టేసి. నల్ల అధ్యక్షుల ఉపన్యాసానికి అక్కడివాళ్ళు గుండెలు బాదుకుని ఏడుస్తూండగా ఇండియాలో చాలామంది సానుభూతి ఏడుపులు ఏడిచారు. జుత్తుపీక్కున్నారు. మిఠాయి పంచారు.

ఆయన అసలు పేరు ఒబామా హుస్సేన్ గారని ప్రతిపక్షం వారంటే కొట్టినంత పనిచేశారు అమెరికాలోనూ, ఇక్కడా. ఏనాడయినా రక్త బాంధవ్యం గొప్పదన్న సామెత ఆనాడు ఎవరికీ గుర్తు రాలేదు. ఈనాడు ఒబామా హుస్సేన్ సాహెబ్ గారు ఆ సామెతని నిజం చేస్తున్నారు.

ఒబామాగారు పదవిలోకి వచ్చి వందరోజులు పట్టుమని పూర్తికాకుండానే ముస్లిం సోదరులకి గొప్ప ఉపకారాలు చేశారు. 26/11 న పాకిస్థాన్ ఉగ్రవాదులు ముంబైలో వందలమంది చావుకి కారణమయినా - పాకిస్థాన్‌లో దౌర్జన్యకారుల ఆట కట్టిస్తేనే ఆర్థిక సహాయం చేస్తామని మధ్యమధ్య సరదాగా ఒబామా గారు చెప్తున్నా - నిన్న కాక మొన్ననే పాకిస్తాన్ తాలిబన్లని ఎదిరించడంలో గణనీయమైన కృషి చేస్తోందని నాకు నమ్మకం కుదిరిందని హుస్సేన్ సాహెబ్ గారు పత్రికా ప్రకటనలో చెప్పారు. వంట బ్రాహ్మడు, ఫలానా మనిషి ఆకలితో ఉన్నాడని నేను భావిస్తున్నాను కనుక రెండు గుండిగల అన్నాన్ని వడ్డిస్తున్నాను - అంటే తిరుగేముంది? అతను ఆకలి వేసేవాడి కడుపులోకి ఎలా దూరాడు? అని ఎవరు ప్రశ్నిస్తారు? స్వాత్‌లో ఇంకా తాలిబన్లు తుపాకులు పట్టుకు రోడ్లమీద తిరుగుతూనే ఉన్నారు. అయితే ఈ ఛానల్స్ ఏవీ తెల్ల భవనం ఛాయలకు చేరవేమో!

మధ్య మధ్య అమెరికా తన చిత్త శుద్ధిని చాటుకోడానికి పాకిస్తాన్‌ని పబ్లిక్‌గా కొన్ని ప్రశ్నలడుగుతుంది: హైస్కూలు మాస్టరు పేము బెత్తం పుచ్చుకుని కుర్రాడిని నిలదీసినట్టు:

"ఐ ఎస్ ఐ కీ తాలిబన్లకీ సంబంధాలేమిటీ?"

"జర్దారీగారు నక్వీగారితో ఎన్నిసార్లు మాట్లాడారు?"

"గిలానీ గారు మసూద్ అజర్‌తో విందు కుడిచినప్పుడు - ఈ మూడింట్లో ఏ పదార్థాలు తిన్నారు? - 1) కోడిపలావు 2) మటన్ బిరియాని 3) పంజాబీ కైమా (ఏ ఒక్కటి చెప్పినా పూర్తి మార్కులు) "

పాకిస్తాన్ కిసుక్కున నవ్వుకుంటుంది. వెనకటికి ఓ నాటికలో నా పాత్ర అంటుంది: ఆ మాత్రం అబద్ధం చెప్పలేని అసమర్థులం అనుకుంటున్నావా మామయ్యా - అని. కసాబ్ పాకిస్తాన్ వాడే కాదని, నక్వీ, మసూద్ అజర్‌లు ఎక్కడున్నారో తెలీదని, దావూద్ ఇబ్రహీం




మనిషి పేరవి తెలీదని చెప్పగలిగిన పాకిస్తాన్‌కి ఈ దిక్కుమాలిన ప్రశ్నలకి అబద్ధాలు చెప్పడం ఒక లెక్కా? ఏతా వాతా ఓ బిలియన్ డాలర్లు ఖజానాలో చేరుతాయి.

అమెరికాలో నల్ల అధ్యక్షుడి వల్ల మనకేం ఒరగకపోగా పక్క దేశానికి ఒరగబెడుతున్నాడని మనం గర్వపడవచ్చు. అసలే కంప్యూటర్ పరిశ్రమ కృంగిపోయిన నేపథ్యంలో, ఆర్థిక మాంద్యం ప్రపంచ దేశాల మాడు పగలకొడుతున్న నేపథ్యంలో – తమ దేశంలో కంప్యూటర్ వ్యాపారం భారత దేశానికి ఎట్టి పరిస్థితులలోనూ ఉపకరించరాదని, బెంగుళూరుతో చేసే వ్యాపారం బఫెలోతో చేయండి, లేకపోతే పన్నులు వడ్డిస్తామని ఒబామా హుస్సేన్ గారు హెచ్చరించారు.

పొరుగు దేశాలు ఎలా ఉండాలో, ఏం చెయ్యకూడదో బల్ల గుద్ది చెప్పే అలవాటున్న అమెరికా స్వభావాన్ని వంటబట్టించుకున్న ఇద్దరు ప్రముఖ నాయకులు ఇండియాలో – అందునా దక్షిణ భారత దేశంలో తమిళనాడులో ఉన్నారు. వారు జయలలిత, కరుణానిధి గార్లు. శ్రీలంకలో ప్రత్యేక తమిళ రాష్ట్రం ఏర్పరిచే బాధ్యత నాది అని కరుణానిధిగారు మొన్న ఆసుపత్రిలో మంచం మీద నుంచి ప్రజలకు హామీ ఇచ్చారు. "ఆ మాట నేనెప్పుడో చెప్పాను" అన్నారు జయలలితగారు.

ఈ స్ఫూర్తితో ఇలాంటి రాజకీయాలకు ఆద్యులయిన దేశ అధ్యక్షులు ఒబామా గారు జయలలిత, కరుణానిధిగార్ల మార్గ దర్శకత్వంలో – ఆంధ్ర ప్రదేశ్‌లో చార్మినార్ ప్రాంతాన్ని 'మినీ తాలిబన్ దేశం'గా, పాత ఢిల్లీలో జుమ్మా మసీదున్న ప్రాంతాన్ని 'మినీ ముస్లిం ఈలం'గా, అలాగే అయోధ్యని 'ద్రావిడస్తాన్'గా ఏర్పరిచే హామీలను తమ సోదర దేశానికి ఇవ్వగలరని – వారి ఆలోచననీ, ఆదర్శాన్నీ అందిపుచ్చుకున్న కరుణానిధిగారు కాంగ్రెసుతో సంప్రదించి ఈ మూడు దేశాల ఏర్పాటుకీ సహకరిస్తారని మనం ఆశించవచ్చు.

ఏమయినా నల్ల అధ్యక్షులు ఒబామా హుస్సేన్ సాహెబ్‌గారు సాధించే విజయాలు చంకలు గుద్దుకునే సమయం ఆసన్నమయింది. ఇక ఛావన్స్ దే ఆలస్యం. ఒబామా హుస్సేన్ గారి ప్రాపకాన్ని పొందాలంటే, వారి సహాయ సహకారాలు అందాలంటే అందరికీ అందమయిన కంప్యూటోపేర్లి ఇప్పట్నుంచే పంపండి.

✲✲✲

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# ఎన్నికలు – ఎన్ని పాఠాలు!

మే 18, 2009

అరవైయేళ్ళ రాజకీయ చరిత్రలో భారతదేశం గర్వపడగలిగిన ఘన విజయం ఈ వ్యవస్థది. ప్రజాస్వామికానిది. వెరసి ప్రజాస్వామ్యానిది. ఈ వ్యవస్థ పరిణతినీ, విశ్వాసాన్నీ, క్రమశిక్షణనీ చాటి చెప్పే మరో గొప్ప ఎన్నికల సందర్భం విజ్ఞతతో గట్టెక్కింది. మన పొరుగు రాష్ట్రం పాకిస్తాన్ చరిత్రని చూస్తే ఈ పరిణామపు గొప్పతనం అర్థమవుతుంది. ఆ దేశపు మొదటి ప్రధాని హత్యకు గురయాడు. ఇటు తూర్పు పాకిస్తాన్ ప్రధాని ముజిబుర్ రెహ్మాన్ కుటుంబమంతా మారణహోమానికి గురయింది. ఈ అరవైయేళ్ళలోనూ ఎందరో సైన్యాధిపతులు ఎందరో రాజకీయనాయకుల్ని పక్కకి తోసి గద్దెలెక్కారు. ఒక నాయకుడూ ఒక మిలటరీ ఛీఫ్‌ని విమానం దిగకుండా ఆపాలని ప్రయత్నించారు. మరో మిలటరీ నియంత ఒక నాయకుడిని విమానం దిగగానే మళ్ళీ తిరుగు విమానం ఎక్కించారు. మరో నియంత ఎన్నికయిన ప్రధానికి ఉరి శిక్షని విధింపజేసి (భుట్టో) ఉరితీయించారు.

ఇలాంటి ఘన చరిత్ర వెనుకటి ముస్లిం పరిపాలకులలోనూ పరిపాటే. ఒకనాటి ఢిల్లీ పాలకులు (మొగలాయీల కాలంలో) తన సొంత అన్న రాజ్యాధిపతి కాకుండా కళ్ళు పీకించారు. మరొక కొడుకు తాజ్‌మహల్ కట్టిన తండ్రిని జైలులో పెట్టాడు. మొన్నటి ముష్రాఫ్ గారు సుప్రీం కోర్టు న్యాయమూర్తిని బర్తరఫ్ చేశారు. మరో జైలుకి వెళ్ళిన నేరస్థుడు (జర్దారీ) పెళ్ళాం పోయిన ఒక్క కారణానికే నాయకుడయి అధ్యక్షుడయాడు. న్యాయమూర్తిని తిరిగి రప్పించాలన్న మరో పార్టీ ఉద్యమానికి తలవొంచి ఆ న్యాయమూర్తిని పదవిలోకి రప్పించారు! ఇలాంటి సంఘటనలు - ఒక సర్వేపల్లి రాధాకృష్ణన్, ఒక జాకీర్ హుస్సేన్, ఒక అబ్దుల్ కలాం జరిపించడాన్ని మనం ఊహించలేం. వ్యవస్థకి గల ఉదాత్తత, దానికి ప్రజలు ఇచ్చే విలువా, ఆయా నాయకుల ఘనతా - ఇన్నింటిని మనం గణనలోకి తీసుకోవాలి.

ఇక ఇప్పటి ఎన్నికలు. రాజకీయాలు నీచ స్థాయికి వచ్చేశాయి. కాని వ్యవస్థ ఇంకా దిగజారడానికి టైముంది. కలర్ టీవీలు, డబ్బుల బదిలీలు, ఉచిత ఇళ్ళ పట్టాలు, భూములు, బియ్యం, తినుబండారాలు, వంట సామాన్లు - ఏం ఇస్తాం - ఇస్తామన్న పార్టీలు బరిలో ఉన్నాయి. కుటుంబానికి నెలకు 2 వేల రూపాయలు బాంకులో వేస్తామన్న చంద్రబాబుగారిని, కలర్ టీవీలు, వంట సామాన్లు ఇస్తామన్న నాయకుల్ని ప్రజలు ఎందుకు గెలిపించలేదో నాకింకా అర్థం కాలేదు.

కాగా, ప్రతిసారీ వోటరు నాయకులకు చావుదెబ్బ కొట్టి తన అభిప్రాయాన్ని నిర్దుష్టంగా ఎప్పటికప్పుడు చెప్తూనే ఉన్నాడు. తాయిలాలు చూపించే నాయకుల్ని పక్కన పెట్టాడు. పదవి, ధనమూ లేకుండా కేవలం సిద్ధాంతాల పునాది మీద నిలిచిన ఒక్క నాయకుడిని - జయప్రకాష్ నారాయణని అసెంబ్లీకి పంపారు. అలవాటుగా - ఎవరు పదవిలోకి వచ్చినా వారితో చేతులు కలిపి - మంత్రి పదవులు దక్కించుకునే పార్టీ - పి.ఎం.కె (తమిళనాడు) రామదాసుగారిని అన్ని సీట్లలోనూ ఓడించారు. ఎవరు పదవిలోకి వచ్చినా అన్బుమణి రామదాసు ఆరోగ్యమంత్రి తప్పదు - అన్నది ఓ పొలిటికల్ జోక్. అలనాడు - ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ప్రతి మంత్రిమండలిలోనూ విధిగా ఉండే ఒక నాయకులుండేవారు. తమ పార్టీ ఓడిపోయినప్పుడు ఆయన లోక్‌సభ ప్రతిపక్షనాయకుడయి మంత్రి స్టేటస్‌నే అనుభవించారు! ఆయన జగ్జీవన్‌రాం. మరి కాంగ్రెసుని దూరంగా పెట్టి - ఎన్నికల్లో సఖ్యత లేదని బుగ్గలు పూరించిన లల్లూ పరిస్థితి నేలమట్టమయింది. సాధించిన మూడు సీట్లతో మూడు మంత్రిపదవులను సంపాదించుకున్న రాంవిలాస్ పాశ్వాన్ పార్టీ సోదిలోకి లేకుండా పోయింది.

అందరిలోకీ సిద్ధాంతాల కబుర్లు చెప్పి ఈ దేశం భ్రష్టుపట్టడానికి - ఏ అభివృద్ధికరమయిన కార్యక్రమాలు జరగనివ్వకుండా అడ్డుపడుతూ - అయిదేళ్ళు పూర్తికాకుండానే తాముకట్టిన కూటమిని గంగలో వదిలేసిన ఘనత సాధించిన పార్టీ - కమ్యూనిస్టు

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

మార్క్సిస్టులు. వారితో ప్రతినాయకుడూ - ఒక లెనిన్, ఒక స్టాలిన్. వారెంత డబ్బు గడించారో ప్రజలకి తెలుసు. వారు ముసుగులో పడిన పరిగింజల్లాగ పేలుతూ, ఈ దేశాన్ని కాంగ్రెసు, బి.జె.పి ప్రమేయంలేని పరిపాలనతో నడిపిస్తామని అడ్డమయిన అడ్డదారులూ తొక్కి, అర్థాంతరంగా దారి మార్చుకున్న నవీన్ పట్నాయక్‌ని, ఒక దారేలేని జయలలితని, ఏదారయినా ఎప్పుడయినా మార్చుకోడానికి సిద్ధంగా ఉన్న చంద్రబాబుని - సిద్ధాంతం అన్న మాటకే అర్థం తెలీని చంద్రశేఖర రావుని, అవకాశవాదానికి ఆనవాలుగా నిలిచిన దేవెగౌడని కలుపుకుని తందనాలాడారు. వోటరు నిశ్శబ్దంగా ఈ వీరంగాన్ని గమనించాడు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దక్కిన ఒకే ఒక్క మెజారిటీతోనే (లోక్‌సభలో) ఇంత చిందులు తొక్కిన కమ్యూనిస్టు పార్టీ - మామూలుగా నిలవ గలిగిన కేరళ, పశ్చిమ బెంగాలుతో సహా మట్టి కరుచుకునేటట్లు చేశాడు.

చిరంజీవిగారు తన పుట్టిన స్థలంలోనే ఓడిపోయారు. తెలంగాణా కోసం రకరకాల తిట్లను హామీలను సమీకరించిన కే సీ ఆర్ - మొదట కాంగ్రెసుతో చెయ్యి కలిపి, బయటికి వచ్చి పోటీ చేసి గెలిచి, మళ్ళీ రాజీనామా చేసి ఎన్నికలో పోటీ చేసి ఈసారి మూతి పగిలి, తిట్టిన చంద్రబాబుతో చెయ్యి కలిపి, మూడో కూటమితో వేదికల మీద చేతులెత్తి, ఇంకా ఫలితాలు రాకుండానే ప్లేటు ఫిరాయించి ఎన్డీఏకి దూకి, ఎటూ కాని స్థితిలో మైనారిటీ స్థాయికి తన పార్టీని, జీరో స్థాయికి తన ఉద్యమాన్ని తెచ్చుకున్న ఘనత వారిదే. వీటన్నిటికీ మూల పురుషుడు ఓటరు!

తెలుగు దేశంలోంచి బయటికి వచ్చి తెలంగాణా వివాదం పేరుతో పార్టీ స్థాపించి, తర్వాత ప్రజాపార్టీతో విలీనమయిన దేవేందర్ గౌడ్‌ని వోటరు క్షమించలేదు.

తమిళనాడులో మరొక మహా నాయకుడున్నాడు. అతనిపేరు వైకో. దేశద్రోహకరమైన ఉపన్యాసాలిచ్చినందుకు అయన చాలా సార్లు అరెస్టయి జైలుకి వెళ్ళాడు. శ్రీలంకలో ప్రత్యేక తమిళ రాష్ట్రం ఏర్పడాలని - అసలు మన దేశంలోనే ప్రత్యేక రాష్ట్రం కావాలని ఈ మధ్య గొంతు చించుకున్నాడు. శ్రీలంకలో ప్రభాకరన్‌కి ఏమయినా జరిగితే తమిళనాడులో రక్తం ఏరులయి పారుతుందని హెచ్చరించాడు. దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని అరెస్టు చెయ్యమని సభల్లో సవాలు విసిరాడు. ఆయన ఉద్ఘాటనలకు తమిళ ప్రజలు ఉద్రేకులయిపోయి ఓట్లు గుద్దేస్తారని అందరూ భావించారు. కాని ఈ సారి ఆయన జీవితంలో తొలిసారి ఓడిపోయాడు!

ప్రాంతీయాభిమానానికి, దురభిమానానికి, సంకుచితానికి, ద్రోహానికి మధ్య వున్న పల్చటి తెరని గుర్తించగల విచక్షణ మహారాష్ట్ర బెంగాలు తర్వాత అంత ప్రాంతీయ దురభిమానం చూపగల తమిళనాడు ఓటరు గుర్తిస్తాడని, నిరసిస్తాడని ఎవరూ కలలోనైనా ఊహించలేదు.

అందరికన్న అగ్రస్థానంలో ఉన్న మరో మహా నాయకురాలు - మాయావతి. నన్ను ప్రధానిని చేస్తేనే ఎవరితో నయినా పొత్తు పెట్టుకుంటానని 'మాయాబజారు'లో ఎస్.వి.ఆర్. లాగ 'పిగ్గిలేకుండా' బోరవిరుచుకున్న ఆమె నోరు మూసుకుని ఎక్కడ ఉండాలో ఓటరు చెప్పాడు. కనీ విని ఎరుగని రీతిలో కాంగ్రెసు ఉత్తర ప్రదేశ్‌లో చొచ్చుకు వచ్చింది.

నోరు చేసుకునే సిద్ధాంతాల ఊదర, నేనే గొప్ప అని బోర విరుచుకునే అహంకారం, చెయ్యలేమని తెలిసీ చేస్తామనే పరాల బుకాయింపు, ప్రగల్భాలు, నోటి దురుసుతనం, స్వార్థం, పోచికోలుతనం - ఇవ్వన్నిటినీ స్పష్టంగా ఓటరు గుర్తుపట్టగలడనడానికి ఈ ఎన్నిక నిదర్శనం.

మాయావతి ప్రగల్భాలు విన్న వోటరే, ఏమీ భేషజం లేని ఓ మామూలు నిజాయితీపరుడయిన నాయకుడు జయప్రకాష్ నారాయణ ఏకైక గొంతుకూడా విన్నాడు. ఇదీ ఈ భారతీయ వ్యవస్థ మరో గొప్ప విజయం.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






# ఉద్యమాలు - ఉబ్బరాలు

మే 25, 2009

**ఈ ఎన్నికలలో** ఓటరు నిశ్శబ్దంగా, కాని నిర్దుష్టంగా నిరూపించిన సత్యం ఒకటుంది.

ప్రాంతీయ పార్టీల ఉద్యమాలకు, బుకాయింపులకు, రెచ్చగొట్టే భాషణలకు, సాగించే దౌర్జన్యాలకు ఓటరు ఏమాత్రం చెక్కు చెదరకపోగా, ఈసారి నిర్దాక్షిణ్యంగా వారిని అణగదొక్కాడు.

ఉద్యమంలో ఉద్రేకంకన్నా నాయకత్వపు చిత్త శుద్ధి, సౌశీల్యం ముఖ్యమని చరిత్ర నిరూపించిన సత్యం. దీనికి మొదటి గొప్ప ఉదాహరణ - ఈ దేశపు స్వాతంత్ర్యోద్యమం. నాయకుడు: మహాత్మా గాంధీ. రెండవ గొప్ప ఉదాహరణ - దక్షిణాఫ్రికాలో శతాబ్దాల బానిసలను గణతంత్ర దేశపు పౌరులుగా మలిచిన ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు ఉద్యమం. నాయకుడు: నెల్సన్ మండేలా. మూడవ గొప్ప ఉదాహరణ - ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం. నాయకుడు - పొట్టి శ్రీరాములు.

రైల్వే సర్వీస్ కమిషన్ పరీక్షలు రాయడానికి వచ్చిన పై రాష్ట్రాల వారిని పదిమంది గూండాలతో చావగొట్టించి, కనిపించిన టాక్సీలను రాళ్ళతో కొట్టి ధ్వంసం చేసి 'మహారాష్ట్ర మానూ'లను ప్రేరేపించిన క్షుద్ర, దుర్మార్గ నాయకుడు రాజ్ థాకరే శివసేన ఈ ఎన్నికలలో సోదిలోకి లేకుండా ఓడిపోయింది. అలాంటి ఆలోచనే తమకు లేదని, రాజ్ థాకరేతో తమకు సంబంధం లేదని, మహారాష్ట్ర మానూ వంటి తప్పుడు కూతలు మేము కూయబోమని ఇవాళే ఉద్ధవ్ థాకరే లెంపలు వేసుకుంటున్నారు.

ఏ ఘనతా సాధించకపోయినా, మరొకరు చేసిన ఆ ప్రతి పనికీ అడ్డుపడి మంగలంలో పేలాల్లాగ షైటేగిపోయిన కమ్యూనిస్టు పార్టీ మళ్ళీ కరిచి - పార్లమెంటులో కనీసపు పార్టీ స్థాయిని కూడా పోగొట్టుకుంది. అహంకారం, తలవొంచే స్వభావం లేని కారణంగానే తమకు తల బొప్పికట్టిందని - బుగ్గలు పూరించి నీతులు వల్లించే బర్దన్‌గారు అంతే గొప్పగా పూరించి, మదురు చిల్కించి కమ్యూనిస్టు మేధావి ఫోజులో ఉద్ఘాటించారు.

అసందర్భమయినా అలనాటి హిందీ భాషా వ్యతిరేక ఉద్యమం ముప్పై ఏళ్ళ ద్రావిడ పార్టీలకు నాయకత్వాన్నిచ్చింది - తమిళనాడులో. ఆనాటి ఉద్యమానికి నాయకులు - అన్నాదురై. గొప్ప చిత్తశుద్ధి, సౌశీల్యం కల నాయకులు.

అసంగతమైనా - 'తెలుగువాడి ఆత్మగౌరవం' అనే కొత్త నినాదానికి ఆనాడు కన్ను తెరిచి, మనసు కదిలి ఓటరు ఆంధ్రప్రదేశ్‌లో కొత్త చరిత్రను సృష్టించాడు.

నాయకుడు: ఎన్టీ రామారావు. గొప్ప ఆత్మస్థైర్యం, నిజాయితీకల నాయకులు.

ఒకనాడు దేశంలో సోషలిస్టు ఉద్యమం - నిజమైన రాజకీయ జిజ్ఞాసువులను ఉత్తేజపరిచింది. నాయకుడు: రామ మనోహర్ లోహియా. ఈ లల్లూలు, ములాయంలు ఆ నాయకత్వపు పురిటివాసనయినా లేని కుక్కగొడుగులు.

ప్రత్యేక తెలంగాణా మీద నాకు ఏవిధమయిన అభిప్రాయమూ లేదు. కాగా, నా అభిప్రాయంతో ఎవరికీ పనిలేదు.

కాని అలనాడు - ఎన్నికలలో అవినీతి కారణంగా కోర్టు చెన్నారెడ్డిగారిని అయిదేళ్ళు రాజకీయాలనుంచి బహిష్కరిస్తే - రాజకీయ పునరావాసానికి తెలంగాణా ఉద్యమం వారికి సాకయింది. దరిమిలాను చెన్నారెడ్డిగారు గవర్నరయారు. ముఖ్యమంత్రి అయారు -

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

వివిధరోజుల దాకా. ఉద్యమం మట్టి కరిచింది. లేదా కరిపించింది కేంద్రం. నాయకుల ఉద్యమాలను పదవులతో కొనవచ్చునని, డబ్బుతో నోరుమూయించవచ్చునని సూత్రాన్ని నిజం చేసిన మొదటి సందర్భమిది. రెండో సందర్భం - రాజకీయాలలో కేరళలో కొరుకుడు పడని నాయకులు పట్టం థానూ పిళ్ళైని మన రాష్ట్రానికి గవర్నరుని చెయ్యడం. (అయ్యో ఇది 1960 నాటి మాట!)

మొన్నటికి మొన్న చంద్రబాబునాయుడుతో తగాదా కారణంగా బయటికి వచ్చి తెలంగాణా ఉద్యమానికి మళ్ళీ ప్రాణం పోసిన కె.చంద్రశేఖరరావు ఎన్ని రకాలుగా, ఎన్ని సార్లు, ఎంత ఘోరంగా భంగపాటు పడ్డారో ఇటీవలి చరిత్రే చెపుతుంది. కరీంనగర్ నుంచి రెండు లక్షల మెజారిటీతో ఎన్నికయి, రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేసి మెజారిటీని తగ్గి, మళ్ళీ నాయకుడయి - బాబుని బూతులు తిట్టి, మహాకూటమి పేరుతో మళ్ళీ బాబుతోనే చేతులు కలిపి, ఎన్నికలవగానే ఇంకా ఫలితాలు రాకుండానే ఎన్డీయే వేదిక నెక్కి చేతులెగరేసిన నాయకమ్మన్యులను ఎక్కడ నిలపాలో ఓటరుకి తెలుసు. తలసాని శ్రీనివాస యాదవ్, కడియం శ్రీహరి - మిత్రత్వం - తెలంగాణావాదులు, నాయకులు - వెరసి ఉద్యమానికే ముఖం చెల్లని స్థాయిలో నిలిపాడు ఓటరు. 2004 లో నిండు మనస్సుతో, పూర్తి నమ్మకంతో ఓటు చేసిన ఓటరు ఇప్పుడెందుకని ఎదురు తిరిగాడు?

సమయాన్ని చూసి ఎక్కడ తెలంగాణా వచ్చేస్తుందోనని, అందులో తన వంతు ప్రయోజనాన్ని జారుకోవాలని ఆరాటపడి తెలుగు దేశంలోంచి బయటికి వచ్చి, అంతలో ప్రజాస్వామ్యం జెండా ఊపిన దేవేందర్ గౌడ్ చిత్తుగా ఓడిపోయారు. "తెలంగాణా మీదే" అన్న తెలుగు దేశం, ప్రజారాజ్యం - అసెంబ్లీ వెనక బెంచీలకు పరిమితమైపోయారు.

తమిళ ఆత్మాభిమానం, తమిళుల ఊచకోత, తమిళుల హక్కు - అని పీడించుకుని అరిచిన రెండు పార్టీలు - వైకో, రాందాస్‌లని పునాదులతో సహా పెకలించుపోయాయి. నాయకులు మొదటిసారిగా ఓడిపోయి ఓటమికి చరిత్రల్ని సృష్టించారు.

స్వార్థప్రయోజనాలకు నాయకులు నెత్తిన వేసుకునే ఉద్యమాలకు ప్రజల స్పందన ఎలా ఉంటుందో ఎప్పటికప్పుడు చరిత్ర చెపుతూనే ఉంది. తెలంగాణా తల్లులూ, తమిళ పులులూ - అన్నీ ఆ నాయకమ్మన్యుల 'జేబు ఉద్యమాలే'నని ఓటరు తెగేసి చెప్పాడు.

ఏతా వాతా - ఏ కొందరికయినా - తెలంగాణాకు న్యాయం జరగలేదన్న అభిప్రాయం ఉన్నా, మహారాష్ట్రీయులకు నిజంగానే అన్యాయం జరుగుతున్నా, తమిళులకు ప్రాణ నష్టం జరుగుతున్నా - శీలం లోపించే, చిత్త శుద్ధి వ్యగ్రమయిన ఈ నాయకులు - నిజమైన ఆ 'మైనారిటీ' ఆక్రందనని ధ్వంసం చేస్తున్నారని, చేతకాని ఓటరు తన విసుగుదలనీ, నిస్పృహనీ, విముఖతనీ, నిర్వీర్యాన్నీ, నిస్సహాయనీ అతి నిర్ద్వంద్వంగా, ముఖం మీద కొట్టి మరీ నిరూపించాడు. ఆ కారణానికి ఈ ఎన్నిక మరో గొప్ప చరిత్ర. గుణపాఠం.

ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# ఫామిలీ అండ్ కో

**జూన్ 1, 2009**

**భారత దేశంలో** కుటుంబ వ్యవస్థ క్రమంగా మాయమవుతోందన్న ఆలోచనతో నేను ఏకీభవించను. ఉన్న కుటుంబాన్ని మరింత విస్తృతం చేసుకుని - ఒకరికి ముగ్గురు భార్యలతో, వారి పిల్లలతో, మంత్రి పదవులతో సుభిక్షంగా ఉన్న ఒక్క కరుణానిధి తాతగారివే ఈ విజాన్ని నిరూపించడానికి సాక్ష్యంగా తెచ్చుకుంటాను.

భారత దేశంలో - ముఖ్యంగా రాజకీయాలలో రాణించాలంటే రెండు మూడు పద్ధతులున్నాయి. బహుభార్యాత్వాన్ని పక్కన పెట్టి - కరుణానిధిగారిలాగ వీలయినంత మంది భార్యల్ని పెంచుకో, ఏ భార్య కొడుకు వల్ల ఏం లాభం వస్తుందో ఎవరికి తెలుసు? దాదాపు మూట యాభై సంవత్సరాల క్రితమే వాగ్గేయకారుడు త్యాగరాజు వాపోయాడు - 'దుడుకుగల నన్నే దొరకొడుకు బ్రోచురా?' అంటూ. ఆయన బ్రతికుంటే ఆ దొరపేరు కరుణానిధి అనీ అతని కొడుకుల పేర్లు స్టాలిన్, అళగిరి, ఒక కనిమొళి అని గ్రహించేవాడు. లేదా సినిమాల్లోని నటులయినా అయివుంటే ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కలిసి వస్తుంది. అదీ ఇదీ లేకపోతే కనీసం సినీనటుడి అల్లుడయినా పరవాలేదు.

కుటుంబంలో భాగం కావాలని తహ తహలాడుతూ, కాలేదని బాధపడుతూ, అయినా కుటుంబం ఎన్నికలలో నిలదొక్కుకోవాలని తంటాలు పడే కుటుంబేతరుల మనస్సుల్లో కూడా 'కుటుంబ' వ్యవస్థ ఉన్నదని మనం మరిచిపోకూడదు.

నాకు 28 ఏళ్ళు వచ్చేనాటికి నేను రేడియోలో చిన్న నౌకరీ వెలగబెడుతున్నాను. కాని ఇవాళ ఓ 28 ఏళ్ళ అమ్మాయి ఈ దేశపు రాష్ట్రపతి ముందు నిలబడి ప్రధాని, పెద్దల సమక్షంలో దేశ మంత్రివర్గంలో భాగమయింది. యువతకు పట్టం గట్టడం గొప్ప పనే అయినా తన తండ్రి ఒకప్పుడు పార్టీలో ఉన్న కారణానికో, ఆ రాష్ట్రం ప్రాతినిధ్యం కారణానికో ఇంకా బొడ్డూడని ఓ 28 ఏళ్ళ అమ్మాయిని మంత్రిని చేయడం ఈ దేశపు రాజకీయ విజ్ఞతకు నిదర్శనం. ఏమిటీ? రాజకీయ 'వికారం' అంటున్నారా తమరు? మీ మాట నాకు వినిపించడం లేదు.

మధురై ప్రాంతాలలో ఇప్పటికీ అళగిరి గుండా అనే తప్పుడు మాటలు అనేవారున్నారు. ఏదీ? ఇప్పుడనమనండి. మంత్రిగారి పర్యవేక్షణలో వారికి పాధికారంగా ఆయన పళ్ళూడగొట్టించగలడు. కారణం - వారు కరుణానిధిగారి పెద్దబ్బాయి. ఎన్నికలలో ఎందరినో గెలిపించారు. హస్తినాపురంలో ప్రస్తుతం పెద్ద కుర్చీలో కూర్చున్నారు.

కరుణానిధిగారు ఢిల్లీలో తమ పెద్దకొడుకుని స్థిరపరిచి, మేనల్లుడిని ఖాయం చేసి, చిన్న భార్యకూతురుకి కనీసం డిప్యూటీ స్పీకర్ పదవినయినా ఇప్పించాలని ప్రయత్నించి - తిరిగి వచ్చి - తన తమిళనాడు సామ్రాజ్యాన్ని చిన్న కొడుకుకు పట్టం కట్టారు. వాటాలు సరిపోయాయి. అయితే చిన్న భార్య - ముద్దుల భార్యతోనే ఇంకా తగాదా ఉంది. కనిమొళికి సరైన పదవి ఏర్పరచాలి. త్వరలో వారిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గానో, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్‌గానో నియమించవచ్చు. ఏమిటీ? అవన్నీ చదువుకున్న వారి పదవులని ఎవరో అంటున్నారా? మా అళగిరిగారినడగండి. మీ చదువులు ఎంతవరకు పనికొస్తాయో చెప్పగలరు.

ఇక కాశ్మీర్ కుటుంబం మరొకటి ఉంది. అది ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ దేశ సేవ చేస్తోంది. అలనాటి షేక్ అబ్దుల్లా గారబ్బాయి ఫరూక్ అబ్దుల్లాగారు ముఖ్యమంత్రి అయారు. ఈ మధ్యన ఫరూక్ గారబ్బాయి ఉమార్ అబ్దుల్లా గారు

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ముఖ్యమంత్రయ్యారు. ఇప్పుడు తండ్రిగారు, బావగారు సచిన్ పైలట్ గారు కేంద్రంలో మంత్రి పదవుల్లో ఉన్నారు. ఆ విధంగా కాశ్మీరు కుటుంబం ఢిల్లీలో స్థిరపడింది.

మొన్నటి దాకా – ఓ పదిహేనేళ్ళపాటు – లల్లూగారూ, రాబ్రీ దేవిగారు బీహార్ సెక్రటేరియట్‌ని తమ వంట గదికే బదిలీ చేసుకున్నారు. ఈ మధ్యనే నితీశ్ కుమార్‌గారు సామాన్లన్నీ మళ్ళీ సెక్రటేరియట్‌కి చేర్పించారు.

అయితే వీరందరికీ మార్గదర్శి గాంధీగారి కుటుంబం. మోతీలాల్ గారి కొడుకు నెహ్రూ ఈ దేశానికి మొదటి ప్రధాని. వారమ్మాయి ఇందిరా గాంధీ కాంగ్రెసు అధ్యక్షురాలు. తరువాత ప్రధాని. వారి చిన్నబ్బాయి సంజయ్ కన్ను మూసేదాకా అనధికార ప్రధానిగానే చలామణీ అయారు. అయినా, తల్లి పోయాక రాజీవ్ గాంధీ ప్రధాని. ఆయన పోయాక సోనియా గాంధీ దాదాపు ప్రధాని అయారు. కాకపోయినా ఇప్పుడూ అనధికార ప్రధానే. చాకిరీ ముసలాయనకీ, అధికారం అమ్మగారికీ. ముందు ప్రధాని కావలసిన రాహుల్ సిద్ధంగానే ఉన్నాడు. 2020 ప్రాంతాల్లో ప్రియాంక వదేరా కొడుకు సిద్ధమవుతాడు.

అయితే మహాత్ములకి వారసత్వం ఉండదు. వారు వసుధైక కుటుంబానికి చెందిన వారు కనుక. గాంధీగారు, రాధాకృష్ణన్ గారు, నెల్సన్ మండేలా ఏ కుటుంబానికి సభ్యులు? అరవిందులు, రామకృష్ణ పరమహంస, భగవాన్ రమణ మహర్షిల వారసత్వం – ఈ దేశపు సంస్కృతీ వైభవం. ఒక్క వ్యాపారాల్లోనే వాటాలుంటాయి. రాజకీయ వ్యాపారంలో కులాలకీ, ప్రాంతాలకీ, మతాలకీ (ఎంత గొప్ప కులాతీత, మతాతీత దేశమండి మనది!) – వీరందరినీ దృష్టిలో పెట్టుకుని మరీ మంత్రి పదవులిచ్చారని కాంగ్రెసు పార్టీ వాక్రుచ్చింది! కనుక రాజకీయ కుటుంబాల్లో – అందునా బహుభార్యాత్వం ఉన్న మేక్రో (macro) కుటుంబాల్లో ఇంకా వాటాలుంటాయి.

నాకింకా కరుణానిధి తాతగారి మీద సానుభూతి ఉంది. ఆయన మూడో భార్యకి ఆరడి తప్పలేదని. త్వరలో ఆయన కనిమొళికేదో వాటా ఇవ్వాలి కాస్త ముందుగా ఎన్నికలు జరిగుంటే ఆయన కనిమొళిని మనకి రాష్ట్రపతిని చేసి ఉండవచ్చు. పోనీ ఉపరాష్ట్రపతి! ఆశ్చర్యం వద్దు. వేచి ఉండండి.

అయ్యా, ఈ దేశంలో పుడితే సంగ్మా కూతురుగా పుట్టాలి. లేదా కరుణానిధి మూడో భార్యకి కూతురుగా పుట్టాలి. కష్టపడి కవి అయితే ఏం లాభం కరుణానిధి అయిదో పెళ్ళాం అయినా అయితే ఢిల్లీలో పదవొస్తుంది.

ఎన్నికలలో ఓటరు ఎంత కుండ బద్దలు కొట్టినా దాపులు కాచిన దొంగల పంపకాలు కొన్నయినా తప్పవు. దీని పేరే సంకీర్ణ ప్రభుత్వం. సంకర ప్రభుత్వం అని కిట్టనివాళ్ళు అంటారు.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






# సరస్వతీ నమస్తుభ్యం

జూన్ 8, 2009

అలహాబాదు త్రివేణీ సంగమంలో ఒక సూక్ష్మం ఉంది. గంగా యమునా నదులే మన కళ్ళకు కనిపిస్తుంటాయి. మరి సరస్వతి ఎక్కడ? వాటిలో ఎక్కడో ఉంది. మనకి కనిపించదు. కాని ఉంది. అందుకనే అది త్రివేణీ సంగమం. కనిపించకపోయినా ఉండేదీ, ఉన్నా కనిపించకపోయేదీ సరస్వతి నది. సరిగ్గా మన దేశంలో 'అవినీతి' సరస్వతి నదిలాంటిది.

బంగారు లక్ష్మణ్‌గారు అలనాడు లక్షరూపాయలు పుచ్చుకున్నప్పుడు, సుప్రీం కోర్టు లాయర్ ఆనంద్‌గారు డబ్బు గురించి మాట్లాడుకుంటూ కెమెరాలకు దొరికినప్పుడూ, నిన్నటికి నిన్న చెన్నైలో రామచంద్రా మెడికల్ కాలేజీ అధికారి సీటు ఇవ్వడానికి 40 లక్షలు అడిగినట్టు కెమెరా ముందు తెలిసినప్పుడు - మనం చంకలు గుద్దుకుంటాం. ఎందుకని? కొత్త విషయం తెలిసినందుకు కాదు. పలుగురికీ తెలిసిన విషయానికి ఆ రోజు రుజువు దొరికినందుకు. ఎట్టకేలకు సరస్వతి నది కంటికి కనిపించినందుకు. కాని అదే సరస్వతి నది అని మీకు నమ్మకం ఏమిటి? అవునని మీరు రుజువు చెయ్యగలరా?

ఈ దేశంలో తరతరాలుగా త్రివేణీ సంగమంలో మునిగి తలమీద బురద నీళ్ళు జల్లుకుని - సరస్వతీ నదీ జలాలు మన నెత్తిమీద పడి మనల్ని పునీతుల్ని చేసినట్టు పులకించడం మన వ్యసనం. మీ వాడికి మెడికల్ సీటు వచ్చిందా? మీరు సరస్వతీ నదిని ఆశ్రయించారని మాకు తెలుసు. మీకు రేషన్ కార్డు వచ్చిందా? చిన్న చిరుజల్లు తమ నెత్తిన పడిందని మా కర్థమవుతుంది. అది ఈ దేశపు సంప్రదాయం. అప్పుడప్పుడు కొత్తగా ఈ దేశం చెడిపోవడం వల్ల - ధన్యా రాజేంద్రన్ వంటి పాత్రికేయులు 'టైమ్స్ నౌ' వంటి ఛానళ్ళలో మునిగిపోవడం వల్ల - అప్పుడప్పుడు సరస్వతి నది కంటబడడం - కొందరు రహస్యంగా కిసుక్కున నవ్వుకుని ఛానల్ వ్యాపార సరళికి అభినందించడం జరుగుతుంటుంది. కానీ ఆ నిజం ఛానల్‌లో బయటపడ్డాక - ఎంత మంది 40 లక్షలు పోగుచేసుకుని తమ పిల్లల్ని డాక్టర్లను చేయాలని తహ తహలాడారో ఆ ఛానలే పరిశోధన చేయగలిగితే విచిత్రమైన విషయాలు బయట పడతాయి.

సరే. ఇప్పుడేం జరుగుతుంది? రాష్ట్ర ప్రభుత్వం ఆ కాలేజీకి షోకాజ్ నోటీసు ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇదేమిటని అడుగుతుంది. 'అవినీతి'ని ఆ మాత్రం గుట్టుచప్పుడుగా చేసుకోలేవా? అని లోపాయకారిగా మందలిస్తుంది. మెడికల్ కౌన్సిల్ అసలు విషయాన్ని తేల్చడానికి ఒక పరిశీలక సంఘాన్ని ఏర్పరుస్తుంది. ఇంకా తేల్చవలసినదేముంది? కాదు. ప్రత్యేకంగా ఈ సంఘం నిజాన్ని శంఖంలో పోస్తుంది. (చెన్నైలో అవినీతి బయట పడ్డాక ఈ మూడు పనులూ జరిగాయి!) దేశమంతా తృప్తిగా నిట్టూరుస్తారు. వాళ్ళకి తెలుసు. మన గ్లాసులో ఉన్న నీటిలో సరస్వతి నది ఉన్నదని దేవుడయినా నిరూపించలేడని. గంగా యమునల మధ్య ఈ 'సరస్వతి' అనే 'ప్రాణశక్తి' తరతరాలుగా తలదాచుకున్నదని.

ఏదీ? నిరూపించండి. సరస్వతీ నదిని ప్రత్యేకంగా దర్శనమిప్పించండి. రామచంద్ర మెడికల్ కాలేజీ యాజమాన్యానికి సంబంధించిన పెద్దమనిషి - సీటు కావలసిన విద్యార్థి తల్లిదండ్రుల్ని తన ఇల్లు కట్టుకోడానికి అప్పు అడగవచ్చుకదా? ఆ డబ్బు అప్పుకి కాదని ఏ కెమెరా విశ్లేషించలేదు కదా? తప్పుని ఒప్పు అని నమ్మించడమయినా చేతకానంత అసమర్థులా మన విద్యా సంస్థల అధికారులు? రంగూ రుచీ వాసనా లేని నీళ్ళకి 'సరస్వతి' బ్రాండు ఎలా వేయగలరు? కెమెరా ముందు 40 లక్షల గురించి మాట్లాడిన








ఆధికారి సంస్థనంతటినీ ఎలా కలుషితం చేయగలడు? నాకే ఇన్ని దిక్కుమాలిన ఆలోచనలు వస్తే ఏ రాంజెత్మలానీ గారో, సుప్రీం కోర్టు ఆనంద్‌గారో ఈ కేసుని వాదిస్తే సరస్వతీ జలం 'సామర్లకోట మురికి నీరు' అని నిరూపించలేరా?

ఈ దేశంలో అవినీతి నమూనాలు పట్టుబడడం వల్ల ఓ ఉపకారం ఉంది. మీకూ నాకూ కాదు. ఆ అవినీతిపరులకి. ముందు ముందు అలా పట్టుబడకుండా ఉండే ఏర్పాట్లని ఆయా అవినీతిపరులు చేసుకుంటారు. ఈ మధ్య భగవద్గీత ఉపన్యాసానికి వెళ్ళినా బాంబులకోసం తణిఖీలు సాగుతున్నాయి. ముందు ముందు కెమెరాలు, మైకులు లేకుండా తణిఖీలు చేసి - గదిలోకి వచ్చిన వారితోనే డబ్బు గురించి మాట్లాడుతారు. అసలు ఈ పాటికే ఈ జాగ్రత్తలు తీసుకుని ఉంటారని, అలా జాగ్రత్త పడని, ఓ తొందరపాటు మనిషిని ఈ పాటికే ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేసి ఉంటారని నా ఉద్దేశం.

ఈ దేశంలో సాలీనా 32,000 కోట్ల ధనం అవినీతి కారణంగా చేతులు మారుతోందని తెలిసింది. అంటే గంగా యమునల కంటే సరస్వతీ ప్రవాహంలో హోరూ, జోరూ ఎక్కువ. బ్యూరోక్రాట్స్ - అనగా ఐయ్యేయస్‌లూ, ఐ.పి.యస్.లు వగైరాలు ఈ అవినీతికి పెద్ద పురోహితులట. కేవలం అయిదు నెలలు నాయకమ్మన్యులు ప్రజల్ని వోటు కోసం దేబిరిస్తే - ఆ తర్వాత అయిదేళ్ళు ఈ ప్రజలు రేషన్ షాపులు, గ్యాసు డిపోలు, ఎలక్ట్రిక్ ఆఫీసులూ - మీ ఇష్టం - ప్రతీ రోజూ - డవాలా బంట్రోతుల దగ్గర్నుంచి, గుమాస్తాల దాకా సిగ్గూ బిడియం లేని దోపిడీకి గురవుతూ బ్రతకాలి.

ఆ మధ్య రెండు టేకు చెట్లు తోటలో గాలివానకు కూలాయి. నిజాయితీగా వాటిని మార్కెట్‌కి తరలించడానికి సాధికారికమయిన అనుమతిని తీసుకోదలిచాను - అసమర్థుడయిన పెద్దమనిషిని కనుక. అన్ని దశలలోనూ లంచాలకు 8 వేలు పోగా నా చేతికి 250 రూపాయలు వచ్చింది! మా మిత్రుడొకాయన ఈ కథ విని ఫలశ్రుతిని చెప్పాడు. "వెర్రివాడా! నాకు చెపితే 700 రూపాయల ఖర్చుతో కలపని దాటేయించేవాడిని కదా?" అని. అవినీతిలో ఉన్న సౌకర్యం నాకప్పుడర్థమయింది. దేశంలో ప్రతీ తల్లిదండ్రీ ఛావల్ ఉద్యమానికి చేయూత నివ్వలేడు. అవినీతితో రాజీపడి కాలం గడుపుతుంటాడు. అదే అవినీతికి శ్రీరామ రక్ష.

సాలీనా 32,000 కోట్లు ఖర్చు చేసే వారిలో నిస్సహాయమైన నిజాయితీపరులు, దిక్కుమాలిన నిస్సహాయులు, అవకాశవాదులు, రాబందులున్నారు, కుళ్ళిన మాంసాన్నయినా పీక్కుతినే తోడేళ్ళూ - అందరూ ఉన్నారు.

చేతిలోకి వచ్చే ప్రతీ దోసెడు నీటిలోనూ సరస్వతీ నది ఉంది. దాన్ని గుర్తుపట్టామన్న అలౌకికమయిన సాహసం మనల్ని ఆశ్చర్యపరుస్తుంది. కొండొకచో ఆనందపరుస్తుంది. కాని ఎక్కువమంది ఆ పుణ్యానికి అర్రులు చాచి, ఆ నదిలో తడిసి పునీతులౌతూ ఉంటారు. మధ్య మధ్య 'విశ్వాసాన్ని' ఇలా ఛేదించి తాత్కాలికమయిన ఆనందాన్ని పొందుతుంటారు. సరస్వతీ నది అంతర్యామి. మనల్ని అనుదినం తరింపజేస్తూనే ఉంటుంది.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com



# మను(వ) సంతతి

జూన్ 15, 2009

నాతో మార్నింగ్ వాక్ చేసే 80 ఏళ్ళ మిత్రుడొకాయన ఈ మధ్యనే అడిగాడు: వృద్ధనారీ పతివ్రత అన్నారు కదా? మరి మగాళ్ళ సంగతేమిటని. నేనన్నాను: వృద్ధనారిని పతివ్రత చేసింది మగాళ్ళే స్వామీ. మగాళ్ళ వ్యభిచారాన్ని కాపాడటం పాతివ్రత్యంగా అలనాడు ప్రచారం చేసిందీ మగాళ్ళే - అన్నాను. కుష్టురోగంతో మగ్గుతున్న మొగుణ్ణి మరో ఆడదానితో వ్యభిచరించడానికి బుట్టలో భర్తని పెట్టుకుని తీసుకెళ్ళిన సుమతి పతివ్రత అని చాటిందీ మగాళ్ళే. న్యాయంగా నీకీ దశలో ఈ పోయేకాలం ఏమిటని ఆ మొగుడిని చెప్పుతీసి కొట్టాలి కదా? అయ్యో, అది పాతివ్రత్యానికి భంగం. ఎవరు చెప్పారు? మొగాళ్ళు.

మనువు కూడా మగాడేనని మనం మరచిపోకూడదు. ఆడవాళ్ళకి మగాళ్ళతోపాటు సమాన హక్కులు ఎక్కడా ఏ రంగంలోనూ ఇచ్చిన పాపాన పోయినట్టు తెలియదు - నాకు తెలిసి. కాకపోతే చచ్చిన తర్వాత వచ్చే పుణ్యం ఎవడు చూడొచ్చాడు కనుక - మగాడు చేసిన పుణ్యంలో సగం ఆడదానికీ, ఆడది చేసిన పాపంలో సగం మగాడికీ పంచాడు. ఇది గొడవలేని 'మగ' పెద్దరికం.

ప్రస్తుతం మన పార్లమెంటులో మూడో శాతం ఆడవారికి ప్రాధాన్యం ఇచ్చే వ్యవహారం కూడా మగవారి పెద్దరికమే. పదమూడు సంవత్సరాలపాటు - పదవిలోకి వచ్చిన ప్రతి రాజకీయ పార్టీలు - పదవిలోకి రాకముందు - పదవిలోకి రావడానికి ఆడవాళ్ళకి మూడోవంతు సీట్లు ఇస్తామని జబ్బలు గుద్దారు - ఇవ్వలేరని తెలిసికూడా. 1996లో మెజారిటీ ఏకోశానా చాలని అసమర్థ ప్రధాని దేవెగౌడగారు - ఇలాగైన 'ఆడ' పరపతి కోసం ఓ బిల్లు పెట్టారు - అలనాడు మట్టికొట్టుకుపోయే ప్రధాని వీపీ.సింగుగారు మండల్ కమిషన్ రిపోర్టుని మన నెత్తిన రుద్దినట్టు. పెళ్ళికాని వాజ్‌పేయిగారు పెద్దమనిషి తరహాలోనే - 1999లో రెండు సార్లు బిల్లుని ప్రవేశపెట్టారు. కానీ ఏమీ జరగలేదు.

అయితే దేశంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు పార్టీ ప్రస్తుతం ఆడపెత్తనంలో ఉంది కనుక - సంసార పక్షంగా 'ఆడవారి ప్రాతినిధ్యా'న్ని చాటి చెప్పడానికి రాష్ట్రపతినీ, మొన్ననే లోక్ సభ స్పీకర్ పదవినీ మహిళలకి ఇచ్చారు. అదే మార్గంలో మన రాష్ట్రనేత రాజశేఖర రెడ్డిగారు కూడా హోం శాఖని మహిళకి ఇచ్చారు. అంతవరకూ బాగానే ఉంది.

ఈసారి వందరోజుల్లో పార్లమెంటులో మూడో శాతం ప్రాధాన్యాన్నిచ్చే బిల్లుని ప్రవేశపెడతామని కాంగ్రెసు తొందర పడింది. అంటున్నప్పుడే అది జరిగని పని అని, అనడంలోనే తమ పెద్దరికం చాటుకుని - అనడమే ఘనతగా రానున్న ఎన్నికలకు మిగుల్చుకోవాలన్నది వారి లక్ష్యం కావచ్చు. ఎందుకంటే ఇలాంటి బిల్లు శాసనం కావాలంటే - రాజ్యాంగ సవరణ జరగాలంటే - రెండు సభల్లోనూ రెండొంతులు భేషరతుగా అంగీకరించాలి. కింద సభలో సాదా సీదా మెజారిటీతో పదవిలోకి వచ్చింది కాంగ్రెసు. రాజ్యసభలో మూడొంతుల మెజారిటీ ప్రశ్నేలేదు.

ఈ బిల్లుని ఆమోదిస్తే తను విషం తాగి చచ్చిపోతానన్నారు జనతాదళ్ (యునై) నాయకులు శరద్ యాదవ్ గారు. అనవసరంగా విషాన్ని వృథా చెయ్యవద్దని, ఈ పని కాంగ్రెసు వల్ల అయేపనికాదని ఆయనకి నచ్చచెప్పినట్టు బీజేపీ నాయకురాలు సుష్మా స్వరాజ్‌గారన్నారు. ములాయం, లల్లూగారలు విషం దాకాపోయి విషాన్ని నష్టపోయేంత తెలివితక్కువ నాయకులు కారు. కనుక వారు



ముక్తకంఠంగా వ్యతిరేకించారు. వారి కారణాలేమిటి? 30 శాతం ఆడవారు వస్తే పరవాలేదుకాని, అందరూ చదువుకున్న, సంపన్న కుటుంబాల వారే వచ్చిపడుతుంటారని వారి భయం. తద్వారా రాబ్రీదేవి వంటివారికి అవకాశం రాదుకదా? కనుక ఈ ముప్పైశాతంలో మళ్ళీ వెనకబడినవారికీ, వెనుకపడినవారిలో ముందుపడినవారికీ, వెనుక పడుతూ పడుతూ ఉన్నవారికీ, తమ వెంట పడేవారికీ - మీ ఇష్టం - ఆ 'మండల్'గారికి ఏనాడో 'భారత రత్న' ఇచ్చివుండాల్సిందండి.

ఈ దేశంలో నాయకత్వమే కుక్కలు చింపిన విస్తరి. మొన్న బ్రిజేష్ మిశ్రాగారంటున్నారు. దేశంలో జాతీయ స్థాయిలో పార్టీ అవసరం ఎంతయినా ఉంది - లేకపోతే - ప్రాంతీయవాదంతో ఈ దేశాన్ని పుల్లిస్తరాకులాగ చించే నాయకత్వం వస్తోందని - తమిళనాడుని నమూనాగా ఉటంకించారు. తమిళులకి ప్రత్యేక రాష్ట్రం, ప్రత్యేక భాష, కేంద్ర నిధులలో వాటా, హిందీని బహిష్కరించడం, మేనల్లుళ్ళు, కొడుకులు, కూతుళ్ళకి వాటాలు - అన్నీ జరిగాక - ప్రత్యేక ప్రతిపత్తితో వేర్పాటు (86 వ జన్మదినం నాడు కరుణానిధిగారి ప్రవచనం తమరు వినలేదా?) వారికి దేశంతో పనిలేదు. తమ అధికారం, కుటుంబ సభ్యుల పదవులతోనే పని.

ఏమాట కామాటే చెప్పుకోవాలి - నేడు మహిళల బిల్లుని ఎదిరించే మగనాయకుల మనస్సుల్లోనూ అలాంటి ఆలోచనలే ఉన్నాయి.

పాపం, ఇలాంటి ప్రయోగం - పంచాయితీల స్థాయిలో - రాజ్యాంగానికి 73, 74 సవరణల కింద - నగర పాలికల బిల్లును లోగడ శాసనం చేశారు. అప్పుడేమయింది? మగాళ్ళు పెళ్ళాలని, చెల్లెళ్ళని, వారూ వీరూ లేకపోతే - పక్కింటి పుల్లమ్మల్నీ నిలబెట్టారు. తీరా ఆ గడువు పూర్తయి, మరుసటి ఎన్నికల్లో ఆ నియోజకవర్గం స్త్రీల ప్రాతినిధ్యం నుంచి బయటపడేసరికి - పెళ్ళాల్ని వంటగదులకి తరలించి మొగుళ్ళు మళ్ళీ అందలాలెక్కారు. రాష్ట్ర స్థాయిలో మన లల్లూగారు భార్యామణిని ముఖ్యమంత్రిని చేసిన కసరత్తు, ప్రస్తుతం పప్పూ యాదవ్ గారు జైల్లోనే సుఖపడుతూ భార్యని ఎన్నికలలో నిలబెట్టిన వైనం తమకి తెలిసిందేకదా?

అయ్యా, ఆడవాళ్ళ రిజర్వేషన్ బిల్లు మగాళ్ళ చేతుల్లో ఆటబంతి. గోడకి కొడితే తిరిగొస్తుంది. కొట్టకపోతే చేతిలోనే ఉంటుంది. ఎవరూ విషం మింగరు. ఏ ఆడవాళ్ళూ వంటిల్లు దాటరు. మనకి 'అభినవ' మనువులు పార్లమెంటు నిండా ఉన్నారు. 'ఆత్మవంచన' మన జన్మహక్కు కాదంటారా? వందరోజులేగా గడువు? ఈ ముసళ్ళ పండగని ముందు ముందు చూసి ఆనందిద్దాం.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com







gollapudimaruthirao.blogspot.com
gmrsivani@gmail.com

# దేవుళ్ళూ - దేవులాట

జూన్ 22, 2009

**మేం రోజూ ఉదయం** నడిచే పార్కులో - గోడ వెంబడే నడిచే మార్గం ఉంది. మధ్యలో రావి చెట్టు నీడన ఓ వినాయకుడి రాతి విగ్రహం ఉంది. ప్రతిదినం వినాయకుడికి పాలాభిషేకం, విబూదితో అభిషేకం, తేనెతో, చందనంతో అభిషేకం జరుగుతుంది. కొత్త బట్టలు కట్టి, పుష్పమాలలతో అలంకరిస్తారు. రోజూ ఎవరో ఒకరు ప్రసాదాన్ని ఏర్పాటు చేస్తారు. కేవలం దైవ భక్తులు కొందరు పార్కులో మధ్యకి చేరతారు. ప్రసాదం భక్తులు చివర క్యూలో చేరతారు. నేను నాస్తికుడిని కాను. కాని టోకెనిజం మీద నాకెక్కువ నమ్మకం లేదు. అలాగని పూజలకి వ్యతిరేకిని కాను. ఎన్నడూ పార్కు మధ్యకి వెళ్ళి నమస్కారం పెట్టుకోలేదు. ఏనాడూ నడిచే మార్గంలో ఒక్కసారి నమస్కారం పెట్టకుండా ఉండలేదు.

ఈ మధ్య ఒకరోజు ఒకాయన నన్ను పలకరించాడు. ఆయన చేతిలో రెండు పాలపాకెట్లు ఉన్నాయి. "ఈ పాకెట్లు అక్కడ పూజారికి ఇస్తారా?" అన్నాడు నాతో. ఆశ్చర్యపోయాను. "మీరే ఇవ్వవచ్చుకదా?" అన్నాను. అప్పుడు చెప్పాడు: రోజూ ఆ రాతిమీద పాలు పోయడం వల్ల పుణ్యం వస్తుందని నాకు నమ్మకంలేదు. ఆ రెండు పాకెట్లూ ఏ పేద పసిబిడ్డకో ఇస్తే ఉపయోగం ఉంటుంది. అయినా దీన్ని అక్కడ ఇవ్వమని నా చేతిలో ఎవరో పెట్టారు. కనుక నేను మీకిస్తున్నాను - అని.

ఇందులో తికమక నన్ను ఆశ్చర్యపరిచింది. చిన్న ఆత్మవంచనకూడా కనిపించింది. అక్కడ అభిషేకం జరిగేది కేవలం రాయికే అని ఆయన నమ్మితే - ఈ పాలవల్ల చక్కని సామాజిక ప్రయోజనం కలుగుతుందని ఆయన భావించివుంటే - హాయిగా, ఏమీ బాధలేకుండా ఆ ఇచ్చిన వ్యక్తిని మోసం చేసి ఏ పసిబిడ్డకో దాన్ని అందజేసి ఉండొచ్చుకదా? ఇందులో రెండు విషయాలున్నాయి. పాలని ఇచ్చిన వ్యక్తి నమ్మకాన్ని పాటిస్తున్నాడు. తను ఇవ్వకుండా తన నమ్మకాన్ని కాపాడుకుంటున్నాడు. దీనికి ఇంగ్లీషులో అందమయిన పేరుంది. ఇంటలెక్చువల్ హిపోక్రసీ. కొందరికి - ఈ తరంలో చదువుకున్న కొందరికి - ఈ గుణం ఒక ఫాషన్. కొన్ని విశ్వాసాలను ఎదిరించడం అందమయిన 'లేబుల్'. 'నుదిటిమీద బూడిదని పూసుకోవడం శుద్ధ అనాగరికత - నో - ఐ కాంట్ స్టాండ్ దిస్' అని బుజాలెగరెయ్యడం - బూడిదమీద కంటె బుజాలెగరెయ్యడం మీద మక్కువని ప్రదర్శించేవారున్నారు. బాబాగారు అరచేతిలోంచి బూడిద తీస్తారట - అంటూ టీవీ యాంకర్ బర్ఖా దత్ ముఖమంతా పుళ్ళ చేసుకుని అట్టహాసంగా నవ్వడం నేను టీవీలో చూశాను. లాజిక్‌తో మాత్రమే అవగాహనకు నిలిచే, అర్థమయ్యే ఈనాటి విజ్ఞానానికి ఈ అట్టహాసం ప్రతినిధి. ఇందులో చిన్న అహంకారం ఉంది, అవహేళన ఉంది. తనకి ఎక్కువ తెలుసుననే సుపీరియారిటీ కాంప్లెక్స్ ఉంది. వెరసి - అజ్ఞానానికి అందమయిన ఉదాహరణ ఉంది.

ఈ దేశంలో దౌర్జన్యం, అవినీతి, విప్లవం, తిరుగుబాటులాగే మతాన్ని, వీలయితే దేవుడినీ, లేదా తనకి అర్థంకాని అన్ని ఆలోచనలనీ వెక్కిరించడం ఓ ఫాషన్. సామూహిక అజ్ఞానాన్ని సహజమయిన వినోదంగా మార్చుకునే వికారానికి ఆధునికమయిన నమూనా రెండు పాలపాకెట్లతో నడిచే తోవలో నిలిచిన 'దైవభక్తి'లేని మా మానవతావాది.

160 సంవత్సరాల కిందట త్యాగరాజస్వామి దేవుడిని ప్రశ్నించారు: నిన్ను ఎవరని నిర్ణయించిరిరా? అంటూ. రాముడనా, శివుడనా! పరబ్రహ్మమనా? అని అడిగారాయన. అద్వైతానికి అపూర్వంగా పట్టం కట్టిన ఆదిగురువులు ఆదిశంకరులు. మనిషి దేవుడన్న



ఆలోచనకి పరాకాష్ఠ అది. త్వమేవాహమ్. మరి ఆ ఆలోచనని అందుకోవడం ఎలాగ? మనకి తెలిసిన ప్రపంచంలోనుంచి తెలియని, తెలియవలసిన ప్లేన్‌లో ఒక స్థాయిని అందుకునే కృషికి ఆలంబనే ద్వైతం. బాబాగారు ఓ మాట అన్నారు: ఆచరణలో ద్వైతాన్ని పాటించు. ఆదర్శంలో అద్వైతాన్ని నిలుపుకో అని.

మనిషి తనకి ప్రియమయినవన్నీ - తనని ఆనందపరిచేవన్నీ దేవుడికి జరిపితే ఆనందిస్తాడనే ఆలోచనతో ముందు తాను ఆనందిస్తున్నాడు. అందుకే రామదాసు సీతమ్మకి చేయించిన చింతాకు పతకం, తిరుమల స్వామికి భక్తుడు చేయించే వజ్రపు కిరీటం, పట్టుపీతాంబరాలు అన్నీను. నమ్మకం అన్నది మానవ శరీరంలో కొన్ని రసాయనిక మార్పుల్ని తెస్తుందని ఈ మధ్య కొందరు శాస్త్రజ్ఞులు చాలా ఇబ్బంది పడుతూనే తలలూపారు. పోనీ, ఆ మాత్రం నమ్మితే మతానికి కాలుమోపేపాటి ఏక్స్‌ప్లెన్స్ దక్కినట్టే.

ఏ రుచీ తెలియనివాడికి తీపి రుచిని చెప్పాలంటే ఎలాగ? పసిబిడ్డ చిరునవ్వులాగ ఉంటుందా? అది గొప్ప ఆలోచనా? గొప్ప అనుభూతా? అందమయిన సూర్యోదయమా? వీటన్నిటికీ కళాకారులు శతాబ్దాలుగా పేర్చారు. 'రుచి'కి ఎన్నో దారులు. కాని రుచి మాత్రం అనుభవైక విదితం మాత్రమే. స్వామి రామాని చదువు. పరమహంస యోగానందని చదువు. అరవిందుల్ని చదువు. రామకృష్ణ పరమహంసని చదువు. భగవాన్ రమణుల్ని చదువు. ఏమీ చేతకాకపోతే ఉదయం సూర్యోదయాన్ని చదువు. అందులో దేవుడిని వెదికిన రవీంద్రుడి ఒక జీవితకాలపు MUSE చేతికి అందుతుంది.

ఏతావాతా - దేవుడి గురించీ, దైవత్వం గురించీ, - కొన్ని వేల సంవత్సరాలుగా - కొన్ని వేలమంది మహానుభావులు - కొన్ని లక్షల ఆలోచనల్ని - కొన్ని లక్షల గ్రంథాలలో, ప్రవచనాలలో, పాటలలో, మాటలలో పోగుచేసిపెట్టారు.

ఒక గొప్ప స్థాయిలో నిజాన్ని చూడగలిగిన, అర్థం చేసుకోగలిగిన మహనీయులు - ఆ ప్రయత్నం చేయలేని, చేయవసరం లేని, చేయనక్కరలేని నేలబారు మనిషికి కొన్ని విలువల్ని సంకేతాలుగా అందించారు. పెద్ద నిజానికి ఈ చిన్న పని నేలబారు 'ఊతం'. వీటిని ఆలోచన స్థాయిలోనయినా అర్థంచేసుకోడానికి ప్రయత్నించని హేతువాదమే మొహమంతా పళ్ళుచేసుకుని ఇకిలించేది. వీరి సహజ మిత్రుడే మా మార్నింగ్ వాక్ - రెండు పాల పాకెట్ల మానవతావాది.

'ఆ నుదిటి మీద బూడిద ఎందుకయ్యా?' అని వెక్కిరించే తెలివయిన ఆధునికుడు, చదువుకున్న పదిమందిలో తన ఘనతని నిలుపుకోవచ్చు. బూడిదని పెట్టుకున్న వాడికి దాని ప్రాధాన్యం తెలియనక్కరలేదు. తెలియదు నిజానికి. విశ్వాసం పట్టే పరిశీలించి - చూపిన వాస్తవాలకి వంతపాట. దానికి కాళ్ళూ చేతులూ ఉండవు.

ఒక చిన్న అనుభవాన్ని ఉటంకించి ముగిస్తాను. మా అమ్మమ్మ ప్రతీ ఆదివారం ఒంటినిండా నువ్వుల నూనె రాసి అరగంట సేపు ఎండలో నిలబెట్టేది చిన్నప్పుడు. ఒంటికున్న రోగాల్ని సూర్యభగవానుడు పోగొడతాడని దండం పెట్టుకోమనేది. నా ఏభయ్యో ఏట చుండ్రు వస్తే డా.బిసిరాయ్ అవార్డును పుచ్చుకున్న ప్రఖ్యాత చర్మవ్యాధి నిపుణులు డా. ఏ. తంబయ్య గారి దగ్గరికి వెళ్ళాను. ఆయన నన్ను ఎగాదిగా చూసి నువ్వులనూనె రాసుకుని ఎండలో నిలబడమన్నాడు. ఎంతసేపు? సరిగ్గా సూర్యనమస్కార స్తోత్రం చదివినంత సేపు! సూర్యుడి తొలికిరణాలలో ఉన్న కొన్ని లక్షణాలు మన చర్మరుగ్మతల్ని పోగొడతాయని ఆయన శాస్త్రయుక్తంగా వివరించాడు.

విశ్వాసానికీ - విజ్ఞానానికీ మధ్యలో ఎక్కడో దారితప్పిన తరం పెద్ద కనిపించేలాగ నన్నే దశకి కాలం ప్రయాణం చేసింది. మా అమ్మమ్మది విశ్వాసం. తంబయ్యది శాస్త్రం. రెండింటి లక్ష్యం - చికిత్సే. పెట్టుబడి సూర్యరశ్మే. కాని అమ్మమ్మ మూఢనమ్మకాలు - కారణం చెప్పలేదు కనుక. తంబయ్య అయిదువందలు [illegible] చేసే నిపుణుడు - కారణం అడిగితే చెప్పగలిగేవాడు కనుక.

ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# బొమ్మా బొరుసూ

జూన్ 29, 2009

ఓ గొప్ప నిజానికి రెండు పార్శ్వాల కథ - ఒకేసారి ఇటీవల జరిగింది. తనకు దక్కిన అధికారంతో తన పరపతిని పెంచుకోడానికి ఓ రాజకీయ నాయకురాలు - ఎవరూ ఊహించలేని కార్యక్రమాన్ని చేపట్టింది. చరిత్రలో ఎవరూ ఊహించలేని పరపతిని సాధించిన ఓ గొప్ప కళాకారుడు - ఆ పరపతిని తట్టుకోలేక - అకాలంలో కన్ను మూశాడు. నాయకురాలు - మాయావతి. కళాకారుడు - మైకేల్ జాక్సన్. ఇద్దరి కథలకీ విచిత్రమైన పోలికలున్నాయి. ఒకటి ప్రారంభ దశలో ఉన్న రోగం. ఒకటి ముగింపు రాసిన రోగం.

అయితే ఇద్దరి మధ్యా రెండు ధ్రువాల దూరం ఉంది.

ప్రజాసేవకి - ముఖ్యంగా దళిత జనోద్ధరణకి కంకణం కట్టుకుని, ప్రజల మద్దతుని సంపాదించి, అధికారంలోకి వచ్చిన నాయకురాలు - తినడానికి తిండిలేక 139 ఆకలి చావుల పాలయిన రాష్ట్రంలో 1200 కోట్ల ఖర్చుతో స్మృతి చిహ్నాలను ఏర్పరుస్తోంది. ఎందుకట? ఢిల్లీలో రాజ్‌ఘాట్‌ని నిర్మించిన కేంద్ర పాలకులు కోట్లు ఖర్చు చేస్తూ దళిత సంస్కర్తలను విస్మరించారు కనుక తానా పని చేస్తున్నానన్నారు. ఇది ప్రజాధనాన్ని దుర్వినియోగం చెయ్యడమని ఒకాయన కోర్టుకెక్కారు. సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించేలోగానే ఆవిడ 24 గంటల్లో 15 విగ్రహాలను ఆవిష్కరించారు. ఇది కేవలం మొదటి విడత. మొత్తం 40 విగ్రహాలు ఆమె లెక్కలో ఉన్నాయి. ఇందులో 6 విగ్రహాలు ఆవిడవే. తన విగ్రహాలను తనే ఆవిష్కరించుకున్న ఘనత చరిత్రలో ఇదే మొదటిది. పదిమంది తన దుబారా గురించి ఏమనుకుంటున్నారో పట్టించుకోకుండా - కేవలం తన పరపతికోసం ఇలాంటి పర్వాలు జరపడం కూడా ఇదే మొదటిసారి. ఒక పంతులమ్మని కోరి అందలం ఎక్కించిన ఘనత కాన్షీరామ్‌ది అయితే - కోట్ల ఖర్చుతో తన పుట్టిన రోజులు జరుపుకుని - దళితుల ప్రచారానికి - 'మాయాబజార్'లో ఎస్.వి.ఆర్ అన్నట్టు సిగ్గులేకుండా ప్రజాధనాన్ని ఖర్చుచేసిన తొలి రాజకీయ నాయకురాలు కూడా ఆవిడే.

ఇది పరపతికోసం ఒక వ్యక్తి ఎంత నీచస్థాయికి దిగజారవచ్చునో చెప్పే ఉదాహరణ. ఇక ప్రపంచంలో ఊహించలేనంత పరపతిని సాధించి - దాన్ని నిలుపుకోవడం, తట్టుకోవడం చేతకాక - ప్లాస్టిక్ సర్జరీలు, పసిపిల్లలతో సెక్స్, కోర్టుకేసులు, స్థాయికి మించిన జీవనశైలి, ఇవేవీ ప్రశాంతతనీ, మనశ్శాంతినీ ఇవ్వలేని నేపథ్యంలో నిద్ర మాత్రలు, మత్తుమందులకు మరిగి - వాటిని అదుపులో పెట్టుకోలేని దశలో - తాను సాధించిన అపూర్వమైన కళని పెంచుకునే లేదా ప్రదర్శించే సామర్థ్యాన్ని కోల్పోయి, పది సంవత్సరాలు అజ్ఞాతంలో, కేవలం డిప్రెషన్‌లో బతికి - ఏభయ్యేళ్ళకే నూరేళ్ళు నిండిన ఓ అపూర్వ కళాకారుని దయనీయమైన చరిత్ర - మరొక పార్శ్వం.

ఈ రెండింటిలోనూ కొన్ని సామాన్య లక్షణాలున్నాయి. ఒకే రోగానికి చెందిన రెండు పార్శ్వాలివి. ఒకటి: పరపతిని పెంచుకోవాలని అన్ని సంస్కారాలనూ వదిలేసిన యావ. రెండోది - పెంచుకున్న పరపతిని తట్టుకోలేని దయనీయత. 50 ఏళ్ళ మహా కళాకారుడిలో ఈ రోగం లక్షణాలు మనిషిని బలి తీసుకున్నాయి. 50 ఏళ్ళ నాయకురాలిలో ఈ రోగం లక్షణాలు ఇప్పుడిప్పుడే ముదరడం ప్రారంభించాయి.

ఈ రెండూ ఒకే జబ్బుకి రెండు స్థాయిలు. ఈ రెంటికీ ఒకే చికిత్స, ఒకే విరుగుడు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






***పరపతిని సంపాదించడం, నిలదొక్కుకోవడం - రెండూ భయంకరమైన సవాళ్ళే. రెండూ భయంకరమైన అగ్నిగుండాలు. చల్లార్చడానికి నీరు మాత్రమే చాలదు. రెప్పగొట్టే గాలిని ముందు ఆపగలగాలి.***

తన 5వ ఏట నుంచీ 35 సంవత్సరాలు యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతుల్ని చేసిన ఒక మహా కళాకారుడు గత పది సంవత్సరాలుగా ఆ పరపతి కారణంగానే రుగ్మతతో క్రమంగా శిథిలమయాడు. ఆ రుగ్మత పేరు - అహంకారం. అదే జబ్బు ప్రస్తుతం మాయావతికి తలకెక్కే దశలో ఉంది. అయితే మైకేల్ జాక్సన్‌కి పట్టినంత వ్యవధి పట్టదు ఈవిడకి తలకెక్కడానికి. ఆయన పరపతీ స్థాయీ వేరు ఈవిడది వేరు కనుక. ఈవిడకి ఒక ఎన్నిక చాలు. తరువాత జబ్బు ముదిరినా ఎవరూ పట్టించుకోరు.

చికిత్స గురించి చెప్పాను. ఇలాంటి జబ్బు నుంచి బయటపడడానికి మనిషికి ఏం కావాలి? ***ఆత్మజ్ఞానం కావాలి. ఉదాత్తత కావాలి. గొప్ప సంయమనం కావాలి. గొప్ప ఆదర్శం కావాలి. గొప్ప సంస్కారం కావాలి.***

***మనిషి పరపతిని చిరంజీవిగా నిలిపేవి శిలా విగ్రహాలు కావు. ఓ మహత్తరమైన కృషిని జాతితో పంచుకునే అలౌకికమైన దృష్టికావాలి.*** మానవాళి పురోగతిలో ఈనాటికీ పాలుపంచుకుంటున్న ఓ విజ్ఞాన ఋషి ఉన్నాడు. ఆయన థామస్ ఆల్వా ఎడిసన్. ఆయన నిశ్శబ్దంగా మన జీవితాలను స్పృశించి వినయంగా పక్కన నిలబడ్డాడు. ఎంత మంది విద్యుచ్ఛక్తికి కారకుడైన ఎడిసన్‌ని గుర్తుచేసుకుంటారు? సమాచార మాధ్యమాన్ని విప్లవాత్మక స్థాయిలో నిలిపిన గ్రాహం బెల్ (టెలిఫోన్ పరిశోధకుడు)ని ఈ జాతి ఎలా మరచిపోగలదు? ***మానవాళి నుంచీ తీసుకోవడంలో కాదు - ఇవ్వడంలో పరపతికి చిరంజీవత్వం వస్తుంది.*** తన జీవితకాలంలో కేవలం 143 మైళ్ళు మాత్రమే తిరిగిన ఏసుప్రభువు ఇవాళ ప్రపంచంలో మూడువంతుల మానవాళిని 2009 సంవత్సరాలుగా ప్రభావితం చేస్తున్నాడు. ఆయన శిలువ మీద తన ప్రాణాల్ని ఇచ్చాడు. మారణద్రవ్యాలతో ప్రాణం తీసుకోలేదు. జాతికి ఆధ్యాత్మిక సంపదని పంచిన ఆదిగురువులు ఆది శంకరులు చిరంజీవులు. వారికి శిలా విగ్రహాలు అక్కరలేదు.

మాయావతి ఒక పక్క శిలా విగ్రహాలు నిర్మిస్తుండగానే అవకాశం వస్తే బుల్‌డోజర్‌తో కూలుస్తాననే నాయకులు - ములాయం సింగ్ గారు పక్కనే సిద్ధంగా ఉన్నారు. ***చరిత్రలో చెరపలేని కీర్తికి పెట్టుబడి సామర్థ్యం మాత్రమే కాదు, ఔదార్యం, జీవుని వేదన కావాలి.***

***మహాత్ములకి విగ్రహాలు అవసరం లేదు. నేలబారు మనుషులకే సిమ్మెంటు ముఖాలు కావాలి.*** ఎంత సాధించినా ఉదాత్తత తోడు లేని కారణంగా శిథిలమైన మైకేల్ జాక్సన్ జీవితమూ ఈ నిజాన్నే ఆవిష్కరిస్తుంది. ఉదాత్తత అంటే అర్థం తెలీని మాయావతి సృష్టిస్తే పార్కులూ ఈ నిజాన్నే సూచిస్తున్నాయి.

***

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com



# లౌకిక సమాధులు

## జూలై 6, 2009

**అక్టోబరు విప్లవం** జరిగిన దాదాపు 60, 70 ఏళ్ళకి రష్యాలో ఓ విప్లవాత్మకమైన చిత్రం తయారైంది. దాని పేరు రిపెంటెన్స్. పశ్చాత్తాపం..! రాజకీయ సిద్ధాంతాల వైఫల్యం, ఆనాటి నాయకులను వెక్కిరించే అతి సునిశితమైన విశ్లేషణాత్మకమైన చిత్రమది. దాని రిలీజ్‌ని అప్పుడు ప్రభుత్వం ఆపేది. పెడితే పన్నెండేళ్ళ తర్వాత గోర్బచేవ్ దాని విడుదలకి అనుమతించారని చెప్తారు. సిద్ధాంతాల లిబరలైజేషన్‌కి ఆయన సంకేతం.

కథంతా చెప్పను. ఆఖరి సీను.. అక్టోబరు విప్లవాన్ని చూసి 90 ఏళ్ళ వృద్ధ మహిళ ఓ ఇంటి తలుపు తడుతుంది. ఓ పదహారేళ్ళ అమ్మాయి వస్తుంది. 'ఇక్కడ చర్చి ఎక్కడుంది' అని అడుగుతుంది వృద్ధురాలు. అమ్మాయి తెల్లబోయి కాస్త తటపటాయించి 'చర్చ్ లేదు కానీ అటు మార్గం ఉంది' అంటుంది. వృద్ధురాలు నవ్వి నిట్టూర్చి 'చర్చ్ లేని మార్గం మాత్రం ఎందుక'ని కెమేరాకి వెనుతిరిగి నడిచి వెళ్ళిపోతుంది. అది ముగింపు..!

అమెరికా నన్నెప్పుడు ఆశ్చర్యపరచకుండా ఉండలేదు. దేవుడు, చర్చిలు, తత్వచింతన. ఎక్కడ ఎప్పుడు జరుగుతుందో, అసలు జరుగుతుందో లేదో ఇప్పుడు తెలియదు. 'ఓ గాడ్' వంటి హాస్యచిత్రాలు కూడా ఇప్పుడు రావడం లేదు.

ఇన్ని సంవత్సరాలు వచ్చినా, ఇన్ని సంవత్సరాలు గడిచినా నల్లవారి హక్కుల కోసం పోరాటం సాగించిన మార్టిన్ లూథర్‌కింగ్ వంటి వారు కూడా ఇప్పుడు కనిపించటం లేదు. ఈ తరానికి ఎమర్సన్ అనే మేధావి గురించి తెలుస్తుందనుకోను. గత సంవత్సరం వెళ్ళినప్పుడు బోస్టన్‌లో ఆయన ఇంటి ముందు ఒక్క మనిషి కూడా లేడు. ఆయన వ్యాసాలని తల్చుకుని పులకరిస్తూ ఆ ఇంటి ముందు నిలబడి ఫోటోలు తీయించుకున్నాను నేను. ***జీవించడంలో, జీవనాన్ని సుఖవంతం చేసుకోవడంలో మనిషి అనుక్షణం పరుగులు తీయడం అమెరికాలో కనిపిస్తుంది.***

"హ్యూస్టన్‌లో ఎవరూ నాకు మనుషుల్లా కనిపించలేదు. ఏదో పరిగెత్తుతున్న యంత్రాల్లాగా దొర్లిపోతున్నారు" అన్నాడు మిత్రుడు కొళ్ళబండి కవితా ప్రసాద్ మొన్నన షికాగోలో. ప్రతి సుఖాన్నీ వ్యాపారం చేయడంలో, ఇలాంటి వాటిల్లో 'ఇంత ముమ్మరంగా వ్యాపారం చేయవచ్చా!' అని మనకే ఆశ్చర్యం కలిగించే వ్యాపారం ఎత్తుగడల ముమ్మరం– టీవీల్లో, ప్రకటనలలో, రోడ్లమీద కనిపిస్తూ ఉంటుంది.

ఉదాహరణకి చేపల్ని పట్టడానికి విసిరే దారం చివర ముల్లుని రకరకాల చేపల్ని పట్టుకోడానికి, పట్టగానే మనకి సిగ్నల్ అందడానికి ఏ బరువుకి ఆ హంగుతో ఉన్న ముల్లు అమ్మకం ప్రకటనని నేను టీ.వీలో చూశాను. మీరు వీపు గోక్కోవాలనుకోండి మీ ప్రయత్నం లేకుండా వీపుని గోకే చక్కటి మెత్తని కుర్చీలు అమ్ముతారు. మీరు కుడివైపు తిరిగితే కుడివైపు గోకుతుంది. ఎడం వైపు తిరిగితే ఎడమ వీపు గోకుతుంది. దురద పొర్లు ఉధృతాన్ని బట్టి కుర్చీని పెంచుకునే సాధనాలున్నాయి. 90 రోజులు ఉచితంగా గోక్కుని మీకు నచ్చకపోతే మీరు తిరిగి ఇచ్చేయొచ్చు. తలనొప్పి పోయే మాత్రలున్నాయి. కానీ అసలు ఆలోచనల్లోకి తలనొప్పి రాగానే మాత్రలకంటే పదిరెట్లు ముందుగా గుర్తుకొచ్చే ఓ వింత పౌడర్ కావాలా?, అది నాలుగు రకాల్లో దొరుకుతుంది. అడపా దడపా వచ్చే తలనొప్పి, భయంకరంగా వచ్చే తలనొప్పి, శ్రమవల్ల వచ్చే తలనొప్పి, తల సరిగ్గా లేకపోవడం వల్ల వచ్చే తలనొప్పి, నొప్పి కొక రంగులో, పొడర్లు









శాంపిల్‌గా ముప్పై తల నొప్పుల వరకు ఉచిత డోసులు మీకిస్తారు. నొప్పి తగ్గకపోతే మిగిలిన తలనొప్పి శాంపుల్స్ వెనక్కి పంపించెయ్యొచ్చు. డబ్బు వాపసు గారెంటీ. వ్యక్తిగతమైన ప్రమేయమూ, ప్రయత్నం లేకుండా, ఆలోచనకైనా తావివ్వకుండా వ్యాపారాన్ని ఊహించడానికైనా వీల్లేని కోణాల్లో జరిపే మెలకువ, పరిశోధనా తెలివి తేటలు నానాటికీ కొత్తదారులు, వెర్రితలలూ వెయ్యడం మరింత ఉధృతంగా కనిపిస్తుంది ఇప్పుడిప్పుడు.

జీవితంలో సుఖాన్నీ హాయినీ సంపాదనకీ, వ్యాపారానికీ కలిపి పీట ముళ్ళు వేస్తూ ఊహించని ఊబి వేపుకి అతిశాస్త్రీయంగా, అతి పకడ్బందీగా అతి నిర్దుష్టంగా, అతివేగంగా ప్రయాణం చేసే ధోరణిప్పుడు ప్రబలంగా, స్వయంభూకన్నా ఉధృతంగా అమెరికానాహ్వానించింది, ఆమోదించింది. *దేవుడిని కొండల మీద నిలిపి, పడే శ్రమ మధ్య నుంచి, తన ఆదర్శాన్నీ, లక్ష్యాన్నీ వెతుక్కునే ఏర్పాటు. జీవితంలో సుఖాలను దూరం చేసుకోవడం ద్వారా దృక్పథాన్ని మరింత క్రమబద్ధంగా ఫోకస్‌లో ఉంచగలమన్న ఆనాటి తాత్విక చింతన. భారతదేశం పేదరికం మధ్యలోనుంచి ఆధ్యాత్మిక విభవాన్ని అన్వేషించిన శతాబ్దాల అన్వేషణ. ఇవన్నీ ఈ సమాజానికి ప్రస్తుతం అర్థంకాని విషయాలు.* అయితే ఇక్కడ యోగా క్లాసులు, ధ్యానం తర్ఫీదు క్లాసులు కూడా ఉన్నాయి. ఏడు రోజుల తర్ఫీదుకి 70 డాలర్లు. మూడు నెలలకి 30 డాలర్లు రాయితీ. ఇంటి దగ్గరే నేర్చుకుంటారా? 20 సీడీల్లో ఒకసారి కొనుక్కుంటే 50 డాలర్లు. రెండు విడతల్లో కొనుక్కుంటే విడతకి 30 డాలర్లు. మరో ఇద్దరిని మీతో పాటు యోగాకి సిద్ధం చేసారనుకోండి.. పది డాలర్లు రాయితీ. అయ్యో! యోగా రోగం కుదిరిందా! పతంజలి ఇప్పుడు బ్రతికుంటే గ్యారంటీగా ఆత్మహత్య చేసుకునుండేవాడు.

అన్నట్టు ఆత్మహత్య చేసుకున్నా, అర్థాంతరంగా చచ్చిపోయినా సమాధి చేసేందుకు నగిషీ పెట్టెకు సరసమైన ధరలున్నాయి. సాదా సీదా పెట్టెలు 200 డాలర్లకి దొరుకుతాయి. నగిషీ ఉన్న ఖరీదైన మనుషుల శవాల పెట్టెలు 500 డాలర్లకున్నాయి. ఇక సమాధులకీ ఇక్కడ వేరే రేట్లున్నాయి. వ్యాపారం జీవితాన్ని ఆమోదించుకుని విలువల్ని సమూలంగా గొంతు పిసికిన సఫోకేషన్. పిసికినట్టుకూడా అర్థంకానంత సౌందర్యంతో ఎప్పటికప్పుడు కొత్త రేపర్లతో తనకి దర్శనమిస్తూవుంటుంది.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com









# చీమ కుట్టిన విప్లవం

జూలై 13, 2009

మిత్రులు, రచయిత ఇద్దాసపురపు జగన్నాథ రావు గారి దగ్గరనుంచి వచ్చిన ఈ-మెయిలు ఆధారం దీనికి.

ఒక విధంగా పాత కథే కానీ ఈ కొత్త అన్యాయం అందరూ వినదగ్గది. నేటి రాజకీయున్నైన బ్లాక్ మెయిల్ ని కుండబద్దలు కొట్టినట్టు విశ్లేషించేదీనూ.

మొదట పాతకథ. వేసవి కాలమంతా కష్టపడ్డ చీమ, శీతాకాలానికి కావల్సిన ఆహారాన్ని గూటికి చేర్చుకుంది. గడ్డి మొక్కల్లో పుట్టిన మిడత వేసవంతా తుళ్ళుతూ, తూలుతూ ట్రైతక్కలాడుతూ జల్సా చేసింది. శీతాకాలం వచ్చింది. చీమ వెచ్చగా తనింట్లో తలదాచుకుంది. తిండీ, గూడూ లేని మిడత చలిలో వణికీ వణికీ ప్రాణాలు పోగొట్టుకుంది.

ఇప్పుడు మన దేశవాళీ కథ. వేసవికాలమంతా చీమ రాత్రింబగళ్ళు కష్టపడి శీతాకాలానికి కావల్సిన ఆహారాన్ని గూటికి చేర్చుకుంది. మిడత చీమ తాపత్రయాన్ని చూసి నవ్వుకుని వేళాకోళం చేసింది. తుళ్ళుతూ తూలుతూ ట్రైతక్కలాడింది. జల్సా చేసింది. ఇప్పుడు శీతాకాలం వచ్చింది. మిడత చలిలో గడగడ లాడింది. ఐతే చచ్చిపోలేదు. వెంటనే పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసింది. తనలాంటి వాళ్ళు చలిలో వణుకుతూ అలమటిస్తూ ఉంటే చీమలాంటి వాళ్ళు ఇంట్లో తిని బలుస్తూ సుఖపడే హక్కేమి ఉందని నిలదీసింది.

వెంటనే ఎన్.డి.టి.వి, బి.బి.సి. సి.ఎన్.ఎన్ మిగతా చిల్లరముల్లర ఛానెల్స్ మనుషులంతా చుట్టూ మూగారు. చలిలో వణికే మిడతని, పక్కనే గూడులో వెచ్చగా తింటున్న చీమ ఫోటోలని ఛానళ్ళలో గుప్పించారు. ఆ ఫోటోలని చూసి ప్రపంచ ప్రజలంతా నిశ్చేష్టులయ్యారు. ఇది నిర్భాగ్యమైన దోపిడీ, సమసమాజంలో జరక్కూడని అన్యాయం, ఇదే పీడిత ప్రజానీకానికి తరతరాలుగా జరిగే మోసం ..కలాలు విజృంభించాయి, గళాలు ఎలుగెత్తాయి, కవులు ఇజాల బూజులు దులిపారు. ప్రపంచం గగ్గోలయింది. చీమ ఇంటి ముందు అరుంధతీ రాయ్ ధర్నా చేసింది. మిగతా మిడతలని కూడగట్టుకుని, శీతాకాలంలో మిడతలకి వేరే నివాసాలు , అశనాలు కల్పించాలని మేధాపాట్కర్ నిరాహారదీక్ష మొదలు పెట్టింది. ఇది మైనారిటీలకి జరిగే ఘోరమైన అన్యాయమని కెమేరా ముందు మాయావతి రాసుకొచ్చిన ప్రకటన చదివింది. ప్రపంచ మానవ హక్కుల సంఘం కోఫీ అనన్ గారూ కలిసి మిడతవంటి అభాగ్యుల ప్రాథమిక హక్కులని కాపాడవలసిన భారత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. మిడతని మానవతా వాదులందరూ సమర్థిస్తూ లేఖల్ని పంపించాలని ఇంటర్నెట్లో సానుభూతి పరులు గగ్గోలు పెట్టారు.

కొందరు అట్టడుగు వర్గాలపట్ల దేవుడూ చిన్నచూపు చూశాడని విధిని ఆడిపోసుకున్నారు. కొందరి చర్చి యాజమాన్యాలు మిడతవంటి వారి మనశ్శాంతికి దయామయుడు కరుణకి ప్రార్థనలు జరిపారు. లల్లూ ప్రసాద్ గారు అన్ని భారతీయ రైళ్ళలో మిడత



బాధితులకి ప్రత్యేక బోగీలు ఏర్పాటు చేశారు. కొన్ని ముఖ్య రాష్ట్రాల్లో మిడతా రాస్తా రోకో నడిపారు. రాబోయే శీతాకాలం నుంచీ మిడతలపట్ల జరిగే అన్యాయాన్ని అరికట్టడానికి ప్రభుత్వం మిడతల దౌర్జన్య నివారణ చట్టాన్ని మి-పోటా రూపొందించడానికి ఒక న్యాయ మూర్తుల సంఘాన్ని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో , అన్ని విద్యాసంస్థల్లో మిడతలకి రిజర్వేషన్లు అర్జున్ సింగ్ అనే అపూర్వ రాజకీయ మేధావి మంత్రి ప్రకటించారు. మి-పోటా చట్టం క్రింద మొదటి తప్పుగా చీమ మీద జరిమానా విధించింది ప్రభుత్వం.

ఆ జరిమానాని చీమ కట్టలేని కారణంగా చీమ ఇంటిని, ఇంట్లో దాచుకున్న ఆహారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఒక పత్రికా సమావేశంలో అన్ని ఛానళ్ల సమక్షంలో వాటిని మిడతలకు సగర్వంగా సమర్పించింది. అరుంధతీరాయ్ ఇది న్యాయానికి విజయమని ఎలుగెత్తింది. అల్లా గారు బుగ్గలు పూరించి ఇది సాంఘిక న్యాయమని హిందీలో ఉటంకించారు. సి.పి.ఐ, సి.పి.ఎమ్ వారు ముఖ్యంగా ఏచూరి వంటి ప్రభృతులు దీన్ని అట్టడుగు వర్గాల పునరుజ్జీవనానికి విప్లవమని కొనియాడారు. కోఫీ అనన్ గారు మిడతలని తమ సందేశాన్ని వినిపిస్తూ ఐక్యరాజ్య సభలో ప్రసంగించడానికి ఆహ్వానించారు.

చాలా సంవత్సరాల తర్వాత చీమ అమెరికాకు వలసపోయింది. సిలికాన్ వేలీలో బిలియన్ల విలువగల కంపెనీని ప్రారంభించింది . భారతదేశంలో మిడతల రక్షణ పథకం అమలులో ఉన్నప్పటికీ పాలీనా వందలాది మిడతలు ప్రాణాలు పోగొట్టుకుంటూనే ఉన్నాయి. ఐనా కష్టపడే చీమల్ని కొట్టి నష్టపడే మిడతలకి ఉపకారం చేసే దేశంగా భారతదేశం ఇంకా బడుగు దేశంగానే ఉండిపోయింది.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com


అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

# (July 20,2009) Price Of Pleasure ఆనందం ఖరీదు-ఆలోచన

చాలామంది ఆనందానికీ, ఖరీదుకీ లంకె వుంటుంది. ఖరీదయిన కారూ, ఖరీదయిన సూటూ, ఖరీదయిన భోజనం,ఖరీదయిన పరుపూ- మీ యిష్టం -ఏదయినా దాని చివర వున్న చీటీని బట్టి మనస్సులో ఆనందానికి తూకం వుంటుంది. మా ఆవిడ షాపులో చీరెల రంగులూ, నాణ్యాన్ని చూసే ముందు ధరని చూస్తుంది. ఖరీదు నాలుగంకెల్లో వున్నాక- ఆమెకి మెల్లగా చీరె నచ్చడం ప్రారంభిస్తుంది. ఆ తరువాతే రంగు, మన్నికా వగైరా. ఓసారి నేను తెచ్చిన చీరెని ఆనందంగా అందుకుంది. తృప్తిగా కట్టుకుంది. ఖరీదుని దాచి నెలరోజుల తర్వాత చెప్పాను-ఫలానా మార్కెట్లో చవకగా తీసుకున్నానని. ఆ క్షణం నుంచీ ఆ చీరెమీద ఆమెకి మక్కువ పోయింది.

మా పెద్దబ్బాయి అన్నిటా వాళ్ళమ్మ పోలిక. ఓసారి బూట్లు దరిద్రంగా వున్నాయన్నాను. నన్ను జాలిగా చూసి-అవి ఫలానా బ్రాండువి- యింగ్లండులో ఆక్స్ ఫర్డ్ స్ట్రీట్ లో 10 రూపాయలకి కొన్నానని గర్వపడ్డాడు. మొన్న స్విట్జర్లాండు నుంచి వస్తూనే ఓ కళ్ళజోడు చూపించాడు. "దీని ఖరీదు చెప్పు?" అన్నాడు- కంటి మెద అటూ యిటూ తిప్పుతూ. మా ఆవిడ సంగతి తెలిసినవాడిని కనుక పదివేల దగ్గర మొదలెట్టాను. మా వాడు తప్పిపోయిన అనాధని చూస్తున్నట్టు నన్ను క్షమిస్తూ నవ్వాడు. ఇది ఫలానా వీధిలో ఫలానా షాపులో కొన్నానన్నాడు. దాని ఖరీదు 75వేల రూపాయలు. బ్రిటిష్ ప్రధాని గార్డెన్ బ్రౌన్ దగ్గర్నుంచి మెడోన్నా దాకా అంతా అక్కడే కళ్ళజోళ్ళు కొంటారట. అసలు స్విట్జర్లాండు నుంచి తిరిగి వస్తూ లండన్లో అగడానికి కారణం- ఆ కళ్ళజోడుని ఖరీదు చెయ్యడం.

ఓసారి బదరీనాథ్ నుంచి కారులో ఢిల్లీ చేరాం. ఉదయం చెన్నై విమానం. ఆ రాత్రి మా అబ్బాయితో ఐదు నక్షత్రాల హొటల్లో వున్నాను. రాత్రి 11 గంటలకి కేవలం పెరుగూ అన్నం తెప్పించుకున్నాను. దాని బిల్లు చూశాక్ అన్నం నోటికి పోలేదు. బిల్లు 750 రూపాయలు! అయితే- ఆ మాట విన్నాక మావాడికి ఆ హొటల్ మీద మోజు పెరిగింది.

అనుభవించే ప్రతి వస్తువూ ముందు ఆలోచనల్లో అనందాన్ని పంచాలి- చాలామందికి. ఏ ఖరీదూ అక్కరలేని చందమామ వెన్నెల బొత్తిగా చవకగా వుంటుంది. ఆల్ప్స్ ని చూస్తూ-డాలర్ల ఖర్చుతో హొటల్ గది వరండాలోకి తొంగిచూసే వెన్నెలకి మాత్రమే ఆ రుచి వుంటుంది.

నేనూ ఏ వస్తువయినా కొనేముందు ధరని చూస్తాను-అర్ధంలేని ఖరీదునీ, అవసరంలేని స్థాయినీ మించిపోతుందేమోనని. పదివేల రూపాయల లండన్ బూట్లు నా కాళ్ళను కరుస్తాయి. అంతకంటె వెయ్యిరూపాయల విశాఖపట్నం బూట్లు నమ్మకంగా నాకు సుఖాన్ని పంచి నాలుగుసార్లు కొత్తవి కొనుక్కునే వనర్లని జేబులో మిగులుస్తాయి.

కొందరు విమానాల్లొ క్లబ్ క్లాసుల్లో ప్రయాణాలు చేస్తారు. నేను ప్రయత్నించి మరీ "ఎకానమీ" లో కూర్చుంటాను. సుఖం కంటె తన అంతస్థు "లేబుల్" వారిని ఆనందపరుస్తుంది. అంతకంటె గర్వపరుస్తుంది.

ఉపాధికీ, పట్టెడన్నానికీ నోచుకోలేని కోట్లాదిమంది వున్న మన సమాజంలో- ఈ 'లేబుల్' కాస్త ఎబ్బెట్టుగా, హాస్యాస్పదంగా వుంటుంది. అయితే చాలామందికి సుఖం అన్నది వస్తువు చివర అంటించిన ధర చీటీ. అవసరాన్ని తీరిస్తే చాలదు. తమ అతిశయాన్ని రెచ్చగొట్టగలగాలి.



విచిత్రమేమిటంటే– ఒక్క భారతదేశంలోనే పేదరికానికి చాలా సంపన్నమయిన అర్ధం వుంది. డబ్బు లేకపోవడం అంటే మరే దేశంలోనయినా దరిద్రానికి గుర్తే. కాని ఒక్క భారతదేశంలోనే దాని అర్ధం వేరు. ఇక్కడ 'లేమి'కి అర్ధం వైభవం. ఆ వైభవం స్థాయి–ఆ వ్యక్తి స్థాయి, సంస్కారం, మానసిక పరిపక్వతని బట్టి పెరుగుతుంది. పరమాచార్య వుంటిమీద బట్ట ఖరీదు పట్టుమని పదిరూపాయలుండదు. భగవాన్ రమణ మహర్షి — మనిషికీ పశువుకీ తేడాని తెలిపే చిన్న ఆఛ్ఛాదన– కౌపీనం చాలునని తను జీవించి నిరూపించారు.

అడవిలో, ఆశ్రమంలో కందమూలాలు తిని తపస్సు చేసుకునే భరద్వాజ మహర్షి– శ్రీరాముడిని రాజ్యానికి ఆహ్వానించడానికి భరతుడు సైన్యంతో తరలి వచ్చినప్పుడు–అందరికీ మృష్టాన్న భోజనంతో విందుని చేశాడు. కందమూలాలు తిని బతికే బైరాగి చేసిన ఘనమయిన విందు 'భరద్వాజ విందు'గా పురాణాలలో శాశ్వతంగా నిలిచిపోయింది. కోరుకుంటే తను ప్రతీ రోజూ ఆ స్థాయిలో విందుని అనుభవించ వచ్చుకదా? ఆ అవసరం– ఆ పరిపక్వ దశలో ఆ ఋషికి అనవసరం. కాని దేశాన్ని పాలించే మహారాజుకీ, అయన పరివారానికీ అది మర్యాద.

అస్థి, అంతస్థు, అర్ధంలేని కీర్తి, సౌఖ్యం– అన్నీ పతనానికి దారితీస్తాయి. మార్లిన్ మన్రో దగ్గర్నుంచి నిన్న మొన్నటి మైకేల్ జాక్సన్ దాకా ఎన్నయినా ఉదాహరణలున్నాయి. అందుకే టాటాలూ, బిర్లాలూ గుడులు కట్టించీ, ట్రస్టులు నెలకొల్పీ ఎప్పటికప్పుడు తమ దృక్పధాన్ని సంస్కరించుకుంటూంటారు.

చూపు బేధంలోనే ఆనందపు రహస్యం వుంది. కాలికి తొడుక్కునే లండన్ బూట్లలో కాదు. అమెరికాలో పీటర్ జి.పీటర్సన్ అనే వ్యాపారికి నడిమంత్రపు సిరి ఎత్తుకుని కోట్లు సంపాదించాడు. ఆయన ఈ మధ్య ప్రజా సేవకి బిలియన్ డాలర్ల ట్రస్టుని ఏర్పాటు చేశాడు. ఆయన ఎప్పుడూ ఆనందంగా,తృప్తిగా కనిపించే తన డ్రైవర్ని అడిగాడట:

"ఎప్పుడూ ఆడిటర్లతో, పన్నుల ధ్యాసతో, బాంకుల చెక్కుబుక్కులతో నేను సతమతమవుతూంటాను. నువ్వు ఆనందంగా ఎలా వుందగలుగుతున్నావ"ని.


డ్రైవరు నవ్వి అన్నాడట:"మీకు లేనిది– ఒకదాన్ని నేను సమృధ్ధిగా సంపాదించుకున్నాను సార్" అని.

"ఏమిటది?"

"ఇంకచాలు అనే ఆలోచనని" అన్నాడట.

ఆనందాన్నీ,తృప్తినీ, సుఖాన్నీ– ఆలోచనలొ ఎంత గొప్పస్థాయిలోనయినా నిలుపుకోవచ్చు. దానికి భగవాన్ రమణ మహర్షి, పీటర్సన్ డ్రైవరూ– యిద్దరూ రెండు రకాలయిన ఉదాహరణలు.

★★★★★★★

# (July 27,2009)Ring Festival ఉంగరం గరంగరాలు

ఈ మధ్య తమిళనాడులో అద్భుతమైన వితరణ జరుగుతోంది. నిన్నకాక మొన్ననే తమిళనాడు ఉపముఖ్య మంత్రి స్టాలిన్ గారు 3.67 లక్షల ఖర్చుతో 250 ఉంగరాలను పంచారు. ఎందుకు? తల్లిదండ్రులు తమ పిల్లలకు తమిళ పేర్లను పెట్టుకుంటే ఒక ఉంగరం యిస్తారు. మొదటి విడతలో తమిళరసి, తమిళరసు, తమిళ చెల్వన్, ఇళక్కియ, తెన్ మొళి, అరవిందన్, మణిమేఖలై-యిలాంటి రకరకాల పేర్లతో తమ పిల్లలకు బారసాలలు చేసి తల్లిదండ్రులు ఆనందంగా ఉంగరాలు సంపాదించుకున్నారు.



ఇది చాలా విప్లవాత్మకమైన పథకం. భాషాభిమానానికీ, రాష్ట్రాభిమానానికీ చిహ్నం. అయితే యిలాంటి "సంతర్పణ'ని కరుణానిధిగారి హయాంలో ఆలోచించి వుంటే ఆయన ఒక ఉంగరం నష్టపోయేవారు. కారణం- వాళ్ళబ్బాయి పేరు స్టాలిన్ కనుక.

ఇలాంటి ప్రోత్సాహం తెలుగు దేశంలోనూ జరగాలని నా కోరిక. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పురోగతిని గుర్తించి తెలుగుదనం ఉట్టిపడే పేర్లు పెట్టుకున్నవారికి ఒక ఉంగరమో, చిన్న వెండి కడియమో, అదీ యిదీ కాకపోతే ఏడుకొండలవాడి ముద్రబిళ్ళో యివ్వాలి. తమిళనాడుకొ ఏమాత్రం తీసిపోని పేర్లు మన రాష్ట్రానికీ ఉన్నాయి. ఈ రోజుల్లో అందరూ త్రిష, రుత్విక్, భిషక్, భుక్, తొక్ అని పేర్లు పెట్టుకుంటున్నారు. నేను తెలుగువాడిని కనుక- కొన్ని పేర్లు బొత్తిగా అర్ధం కావడం లేదు. దీని అర్ధం ఏమిటండీ అని మొన్న ఒక తండ్రిని అడిగాను. ఆయన గర్వంగా చిరునవ్వు నవ్వి- లలితా సహస్రనామంలో ఈ పేరు ఉందండీ.. అమ్మవారిని తాకే కాంతి కిరణాన్ని ఈ విధంగా పిలుస్తారు-అన్నాడు. నాకు ఆయన పాండిత్యానికి ఈర్ష్య, నా తెలివితక్కువ తనానికి బాధా కలిగింది. 48 సంవత్సరాల కిందట నేను రాసిన 'వెన్నెల కాటేసింది' అనే నవలలో ప్రధాన పాత్ర పేరు సుబ్బులు.

నేటి రచయితలయితే నికష్, వినిర్మిత్, సంగవిహీన్, పరిప్రుత్- యిలాంటి పేర్లు పెట్టేవారేమో. నా అసమర్ధతకి ఆలశ్యంగా పాఠకుల్ని క్షమాపణ కోరుకుంటున్నాను.

ఏతావాతా-తెలుగు దేశంలో మన ప్రభుత్వం తెలుగు పేర్లను ప్రోత్సహిస్తే- తర్వాత బాబ్జీ, బుజ్జీ, చిట్టీ, బంటీ, గొంటీ అని పిలుచుకున్నా- పల్లెల్లోవారయితే- పుల్లయ్య, ఎర్రయ్య, వెర్రప్ప, వెంగళప్ప, తుప్పన్న, నారయ్య వంటి పేర్లు పెట్టుకోవచ్చు. కొద్దిగా చదువు వంటబట్టిన పట్నం మనుషులయితే- కాళహస్తి, తిరుపతి, అన్నవరం-అని క్షేత్రాల పేర్లతో పిలుచుకోవచ్చు. మరీ మతం మీదా, దేవుడిమీదా ముఖం మొత్తితే- విశాఖ, తుని, చంద్రగిరి వంటి పేర్లు పరవాలేదు. సాహితీపరులు పోతన్న, తిక్కన్న,ధూర్జటి, మల్లన్న వంటి పేర్లు పెట్టుకోవచ్చు

మరి యిదివరకే పేర్లు పెట్టుకున్న వారి మాటేమిటి? నా పేరు మారుతి. రుష్యమూక పర్వత ప్రాంతాలలో కోతి పేరు. ఏ సింహాచలం కోతిగానో పేరు మార్చుకోవలసి వుంటుంది. తమిళనాడు ప్రభుత్వం ముందు ముందు ఆ పురోగతిని సాధిస్తుందనడంలో నాకే అపనమ్మకం లేదు. ఈ మార్పుల ప్రకారం సర్ సి.వి.రామన్ పేరు మార్చి- సర్ సి.వి.అన్బళగన్ గా మార్చవచ్చు. గణిత శాస్త్ర నిధి రామానుజం పేరు బొత్తిగా బీహార్ వాసన కొడుతోంది కనుక అ పేరు నల్ల చెళ్వమ్ గా మార్చుకోవచ్చు.




చిన్నప్పుడు మా పెదనాన్న పార్వతీపురం నుంచి వచ్చేవాడు. నన్ను దగ్గర కూచోపెట్టుకుని మా నాయనమ్మని– అంటే వాళ్ళమ్మని బూతు తిడితే అణా యిచ్చేవాడు. ఇది అయనకి వినోదం. నేను పుష్కలంగా బూతులు మాట్లాడి జేబు నిండా డబ్బులు సంపాదించేవాడిని. ఆ దశలో నా స్థాయి– నా కంటే పెద్దవారి ప్రోత్సాహం. తద్వారా వచ్చే ప్రశంస. బహుమతి. ఇది పసివాడిలో కుసంస్కారానికి పెట్టుబడి.

దీనికీ స్టాలిన్ గారి ఔదార్యానికీ పెద్ద తేడా లేదు. ఒక నాయకుడు– ప్రాంతీయ అభిమానానికి యిచ్చే ప్రతిఫలం– క్రింది స్థాయివాడిని అకర్షిస్తుంది. అలరిస్తుంది. తాత్కాలిక ప్రయోజనాలను తీరుస్తుంది. ఆ పని నాయకుడే చేస్తుంటే మజాగా వుంటుంది.

కాని ప్రాంతాన్ని దాటి దేశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని చెప్పడానికి నాయకత్వంలో ఔద్ధత్యం కావాలి. మహాత్ముడు కావాలి. వివేకానంద కావాలి. ఇంకా అలౌకికమైన సంస్కారానికి మనిషిని ఉత్తేజపరచడానికి రమణ మహర్షి కావాలి. కబీర్ కావాలి. తులసీదాస్ కావాలి.

రాముడినీ కృష్ణుడినీ, హనుమంతుడినీ, గాంధీ, నెహ్రూలనూ యింటింటి పేర్లుగా సంస్కృతిలో భాగంగా నిలపడానికి బదులు ప్రాంతీయ తత్వానికి పాచికలుగా చేసే నాయకుల దశకి ఈ దేశం ప్రయాణం చేసింది.

అచిరకాలంలో– మనుషుల, భాషల, ప్రాంతాల, కులాల, నదుల మధ్య గోడలు బలమయి, తమ హక్కులయి– గర్వపడే శక్తిగా మారి స్థిరపడతాయి. అలాంటి దయనీయమయిన దశలోనే ఒకప్పుడు బుడతకీచులు, ఈస్టిండియా కంపెనీవారూ మన దేశాన్ని కొల్లగొట్టడానికి విజయవంతంగా దిగబడ్డారు.

చరిత్ర పునరావృతానికి యిప్పుడిప్పుడే వేళ్ళు నాటుతున్నాయి. ఈ నాటి ఉంగరాలు ఆ దుర్దశకి పెట్టుబడులు.

★★★★★★★




# (Aug 03,2009)Crime and Punishment సీజరు పెళ్ళాలు

ఎప్పుడయినా, ఎక్కడయినా– పెద్ద రాజకీయనాయకుడి అవినీతి బయటపడిందనుకోండి. ఆయన సమాధానానికి మీరు ఎదురుచూడ నక్కరలేదు. ఒకే ఒక్క వాక్యం చాలాకాలంగా వినిపిస్తోంది. ఇప్పుడూ వినిపిస్తుంది: "ఇది ప్రతిపక్షాలు నా మీద చేసిన కుట్ర".

ఆ తర్వాత వారి నిజాయితీ, సేవలను మనకి వెల్లడిస్తారు."నేను ౩౦ ఏళ్ళుగా రాజకీయాల్లో సేవ చేస్తున్నాను. 16 ఏళ్ళు కేంద్ర మంత్రిగా గౌరవాన్ని సాధించాను. 3 సార్లు గవర్నరుగా ఉన్నాను. రెండేళ్ళు ఫలానా కమిటీ చైర్మన్ గా వున్నాను"– యిలా సాగుతుంది–ఆవేశంగా.

నాధూరామ్ గోడ్సే కూడా మహాత్మా గాంధీ మీద తుపాకీ పేల్చేవరకూ ఈ దేశాన్ని పదిమందిలాగ ప్రేమించే దేశభక్తుడే. నేరస్తుడిలో నేరానికి ముందున్న గొప్పతనం వారి నేరానికి మద్దతు నివ్వదు. "నేను 30 ఏళ్ళు ఘనత వహించిన భర్తని. ఇవాళే మా ఆవిడ పీకకోశాను"– అన్నది సాకు అవుతుందేకాని సమర్ధనగా చెల్లదు. "అవును. నేనే చేశాను బాబూ. మరెప్పుడూ చెయ్యనని లెంపలు వేసుకుంటున్నాను. నాకే శిక్ష విధించాలో నిర్ణయించండి" అని యింతవరకూ ఏ రాజకీయనాయకుడూ అనలేదు!

ఆ మాటకి వస్తే అమెరికా శ్వేత భవనంలో మోనికా లెవెన్ స్కీతో రంకు నడిపిన అధ్యక్షులవారే– ఓ పక్క లెవెన్ స్కీ తన ప్రేమాయణాన్ని సరదాగా పత్రికలకి విప్పి చెప్తూంటే– తను నిర్ధోషినని కమిటీ ముందుకి వచ్చారు. విశేషమేమిటంటే దేశం వారి నిర్దోషిత్వాన్ని అంగీకరించింది.

ప్రస్తుతం అలాంటి వినోదం – ఈ దేశంలో వెనుకబడినవారి హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్– కేంద్ర మంత్రి స్థాయిని అనుభవిస్తున్న బూటా సింగ్ గారి విషయంలో జరిగింది. మహారాష్ట్రలో రామారావు పాటిల్ అనే ఆయన వెనుకబడిన వారి పట్ల అన్యాయం చేశారు. అందుకు విచారణ జరపాల్సిన బాధ్యత బూటా సింగుగారిది. వారి మీద శిక్ష పడకుండా తప్పించడానికి బూటా సింగ్ గారి సుపుత్రుడు శరభ్ జిత్ సింగ్ గారు కోటి రూపాయలు అడిగాడు. రామారావు పాటిల్ అనే ముద్దాయి యిచ్చాడు. ఎలాగ? అంత మొత్తం చేతులు మారాలంటే మధ్యవర్తులు ఉండాలి కదా? ఏతావాతా అందరూ దొరికారు. అరెస్టయారు.

సంప్రదాయం ప్రకారమే "ఇది నా శత్రువుల కుట్ర" అన్నారు బూటా సింగ్ గారు.

"కారణం దేవుడికే తెలియాలి" అన్నారు దైవభక్తులు, 400 కేజీల బరువైన వారి సుపుత్రులు శరబ్ జిత్ సింగ్ గారు. ఇలాంటప్పుడు వారికి దేవుడే గుర్తొస్తాడు.

లోగడ యిలాగే మాయావతిగారి మీద కేసులు పెట్టినప్పుడు వారూ శత్రువుల కుట్రగానే పేర్కొన్నారు. అప్పుడెప్పుడో జయలలితగారూ ఈ మాటే వాక్రుచ్చారు. ప్రతిపక్షాలు ఎప్పుడూ నిజాయితీపరులు, సేవాతత్పరులయిన నాయకుల మీద యిలాంటి కుట్రలు పన్నుతూంటాయని మనం గ్రహించాలి.







gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

అయితే మన దేశంలో ఓ సుఖం వుంది. నాయకుల మీద నేరాలు ఏనాటికీ రుజువుకావు. ఏనాయకుడూ ఏనేరానికీ, ఎప్పుడూ జైలుకి వెళ్ళిన దాఖలాలు లేవు. ఇలా జరిగినప్పుడు ఆ నాయకుడేం చేస్తాడు? ప్రజల ముందుకు వెళ్ళి తన నిజాయితీని వొలకబోస్తాడు. పార్లమెంటుకి ఎన్నికవుతాడు. నేరస్థులకి చలివేంద్రం లాంటిది పార్లమెంటు.

ఈ దేశంలో ఎల్.కె.అధ్వానీగారి మీద కేసులున్నాయి. ఒకప్పుడు పీ.వీ.నరసింహారావుగారిమీద కేసులున్నాయి. మాయావతిగారి మీద కేసులున్నాయి. నరేంద్ర మోడీగారిమీద కేసులున్నాయి. జయలలిత మీద కేసులున్నాయి. బాల ధాకరేగారిమీద కేసులున్నాయి. రాజ్ ధాకరేగారిమీద కేసులున్నాయ్. ఎన్టీఆర్ మీద కేసులుండేవి. అయినా యీ జాబితాలో– అంతా ప్రధాని, ముఖ్యమంత్రి, పార్లమెంటు సభ్యులు, ఆయా పార్టీల నాయకులుగా గౌరవంగా కాలక్షేపం చేస్తున్నారు. ఆమాటకి వస్తే – ఈ దేశంలో ఉరిశిక్షలు పడిన నేరస్థులకే దిక్కు లేదు. అఫ్జల్ గురు హాయిగా జైల్లో జీవిస్తున్నారు. చార్లెస్ శోభరాజ్ ఆ మధ్య జైల్లోనే పెళ్ళి చేసుకుని సుఖంగా సంసార జీవితాన్ని సాగిస్తున్నాడు. పప్పూ యాదవ్ జైల్లోనే పుట్టిన రోజు వేడుకలు జరుపుకొంటున్నాడు.

విదేశాలలో ఈ సుఖం లేదు. జపాన్ ప్రధాని జైలుకి వెళ్ళారు. అమెరికా నిక్సన్ గారు పదవీ భ్రష్టులయారు. పాకిస్థాన్ లో అయితే పదవిలో ఉన్న నాయకులు అవినీతి నాయకులకి టిక్కెట్లు కొని పరాయి దేశాలకి పంపిస్తారు. కాని మన దేశంలో శిలా విగ్రహాలను నిర్మించుకుంటూ హాయిగా పుట్టిన రోజుల జరుపుకొంటూంటారు. గట్టిగా ఏ అవినీతయినా బయట పడితే – ఇది నా శత్రువుల కుట్ర అన్న పాత పాట వుండనే వుంది.

కారణం ఏమిటి? ఈ దేశంలో న్యాయవ్యవస్థ చేవచచ్చి ఈడిగిల పడుతోంది. అవినీతి బలగాన్ని పెంచుకుని గొంతు చించుకుంటోంది. అవకాశవాదం పార్లమెంటులో తలదాచుకుంటోంది. నీతిని గూండాయిజం నోరుమూయిస్తోంది. మెజారిటీ వీధిన పడి ఎప్పటికప్పుడు తన పబ్బం గడుపుకొంటోంది. పరాయి రాష్ట్రాలవారి పళ్ళు రాలగొట్టిన రాజ్ ధాకరే గారిమీద ముంబై ప్రతీ పోలీస్ స్టేషన్ లోనూ కేసులుంటే ఆయన మాత్రం హాయిగా యింట్లోనే స్వేచ్ఛగా కాలం గడుపుతున్నారు. ఈ దేశంలో నేరాలు ఓ పట్టాన రుజువుకావు. రుజువయినా శిక్షలు అమలుజరగవు. జరగలేదని గొంతు చించుకున్నా ప్రభుత్వం పట్టించుకోదు. అన్యాయం గొంతుచించుకుంటుంది. అధికారం ధన వ్యామోహానికి లాలూచీ పడుతుంది. అచిరకాలంలో బూటా సింగుగారి తనయుడు పార్లమెంటుకి పోటీ చేసి గెలుస్తాడనడంలొ నాకెట్టి సందేహమూ లేదు. రాజకీయ నయకుడిని డబ్బిచ్చి కొనవచ్చునన్న సూత్రాన్ని ఎరిగిన ముద్దాయి రామారావు పాటిల్ మహారాష్ట్రలో మరో మన్నికయిన నాయకుడవుతాడు.

సీజరు పెళ్ళాం నేరం చెయ్యదు– అన్నది పాత సూక్తి. ఎవరు పెళ్ళామో, ఎందరు పెళ్ళాలో, ఎవరు సీజరో– నేరాలేమిటో– అసలవి నేరాలో కావో, ఏ పెళ్ళానికి ఏ నేరం వర్తిస్తుందో– ఏ పెళ్ళాన్ని అడ్డం పెట్టుకుని ఏ శత్రువులు ఏ సీజరుని నాశనం చెయ్యాలని కుట్ర పన్నుతున్నారో– అయ్యా, యిది పెద్ద ఊబి. దీని వల్ల– చదివించే పేపర్లకీ, కాలాన్ని అమ్ముకునే ఛానళ్ళకె కావలసినంత – గడ్డి !!

★★★★★★★★★★



# (Aug 10,2009) Fake Melodrama దొంగ మెలోడ్రామా

ఒక చక్కని డిటెక్టివ్ కథ.

ఫమీదా అనే యిల్లాలు. హనీఫ్ సయ్యద్ భర్త. ఇద్దరూ తమ దేవుడినీ, మతాన్నీ ప్రేమిస్తారు. ఆ రెంటికీ దూరమయిన వాళ్ళని ద్వేషిస్తారు. అంతేకాదు. వాళ్ళని నాశనం చేసే కుట్రకూడా చేస్తారు. వారు ఆరేళ్ళ క్రితం అలాంటి కృషి చేసి కొన్ని బాంబుల్ని తయారు చేశారు. భార్యామణి ఫమీదా ఆ బాంబుల్ని ఒక టాక్సీలో భద్రంగా తీసుకొచ్చి గేట్ వే ఆఫ్ ఇండియా (ముంబై)లో ఓ మూల వుంచి– టాక్సీ దిగి వెళ్ళిపోయింది. మరి టాక్సీవాడికి తను అక్కడికి వచ్చిన వైనం తెలీదా? తెలిసినా వాడూ ఆ బాంబు పేలుడిలో పోతాడని ఆమె ధైర్యం. ఆశ. కాని అలా జరగలేదు. టాక్సీ డ్రైవరుకి టీ తాగాలనిపించి టీకొట్టు దగ్గరికి వెళ్ళాడు. ఇప్పుడు బాంబు పేలింది. టాక్సీ ధ్వంసమయింది. కేవలం 54 మంది చచ్చిపోయారు. 144 మంది గాయపడ్డారు. బతికిన టాక్సీ డ్రైవరు షాకయి తాను తెసుకొచ్చిన ఫమీదాగ్రి యిల్లుని పోలీసులకి చూపించాడు. దంపతులు అరెస్టయారు. ఇది 2003 నాటి మాట. ఈ ఆరేళ్ళలోనూ– ఏ ఒక్క క్షణమూ. ఏ ఒక్క రోజూ– న్యాయస్థానం తమని నిర్దోషులుగా పరిగణించి, తమ దైవ భక్తికి మెచ్చుకుని, మేకతోలు కప్పి యింటికి పంపుతారని ఆ దంపతులు ఊహించి వుండరు. అంటే– ఈ ఆరేళ్ళూ వారి మనస్సుల్లో ఉన్న తీర్పునే న్యాయస్థానం నిన్న (ఆగస్టు 7 న) ప్రకటించింది. ప్రాణం పోయేవరకూ ఉరి తీయాలని తీర్పునిచ్చింది.

ఇప్పుడు చక్కని మెలోడ్రామా.

తీర్పువిన్నాక ఫమీదా తన కొడుకుని చూసి భోరున ఏడ్చిందట. పత్రికలవారికీ గుండె కరిగి ఆ విషయాన్ని చక్కగా వర్ణించారు. శ్రమ తీసుకుని ఎవరయినా చచ్చిపోయిన 54 మంది కథల్ని కెలికితే వారిలో ఎంత మంది బిడ్డల తల్లులున్నారో, ఎంత మంది తల్లుల బిడ్డలు దారుణంగా రూపయినా తెలియకుండా చచ్చిపోయి తల్లిదండ్రుల దుఃఖానికి కారణమయారో తెలిసేది. అలాగే కాలో చెయ్యో కన్నో పోగొట్టుకుని ఉపాధిని నష్టపోయిన నిర్భాగ్యుల కథలు– 144 మందివి తెలిసేవి. ఎన్ని కుటుంబాలు గత ఆరేళ్ళుగా వీధిన పడ్డాయో తెలిసేది.

మరొక కథ.

నళిని అనే మరో దేశ భక్తురాలు– దాదాపు 18 ఏళ్ళ కిందట– రాజీవ్ గాంధీని దారుణంగా హత్య చేసే గూడుపుఠానీలో పాల్గొంది. రాజీవ్ గాంధీతో పాటు మరో 18 మంది శరీరంలో భాగాలు కూడా దొరకకుండా ఛిద్రమయిపోయారు. కాగా హత్య జరిపాక– నళిని మురుగేశన్ తో కాపురం చేసి పిల్లనికంది. ఇప్పుడు ఆ పిల్లకి తల్లిగా తన మీద చట్టం జాలి చూపించాలని పదే పదే న్యాయస్థానానికి దరఖాస్తులు పెట్టుకుంది. అమెరికావంటి దేశాలలో న్యాయస్థానం యిలాంటి నేరాలకి 70 సంవత్సరాలు, 122 సంవత్సరాలు శిక్షల్ని విధిస్తాయి.




ఇక– రాజీవ్ గాంధీ కూతురు– ప్రియాంక ఒకరోజు జైలుకి వెళ్ళి నళినితో కబుర్లు చెప్పి "మా నాన్నని ఎందుకు చంపావు? మా నాన్న నీకేం అపకారం చేశాడు?" అని అడిగింది. అడగాల్సింది ఆ ప్రశ్నకాదు. ఆ గుంటకి తెలివితేటలుంటే– "మా నాన్నతో పాటు – ఎందుకు చచ్చిపోతున్నారో తెలియకుండా– శరీరాలు ముక్కలు ముక్కలై చచ్చిపోయిన 18 అనామకులు నీకేం అపకారం చేశారు?" అని అడగాలి. రాజీవ్ గాంధీ చావుకి కారణమయినా వుంది. కాని అతనితో పాటు చచ్చిపోయిన వారికి ఏ కారణమూ లేదు– ఆ క్షణంలో సమీపంలో ఉండడం తప్ప. అయితే యింత మంది చావుని నళిని ముందే ఊహించివుండాలి. నళిని మీద కోపం లేదని చెప్పడానిక్ ప్రియాంక ఎవరు? మదర్ థెరిస్సానా? ఆ మాట రాజీవ్ గాంధీతో పాటు చచ్చిపోయిన 18 కుటుంబాలవారు అనగలరా? అసలు వాళ్ళెవరు? యిప్పుడు వారి పరిస్థితి ఏమిటి? ఎవరయినా ఆలోచించారా? రాజీవ్ గాంధీ పోయాక శ్రీపెరుంబుదూర్ లో అందమయిన స్మృతి చిహ్నం వెలిసింది. కాని ఆ 18 కుటుంబాలకీ దక్కాల్సిన ఉపశమనమో, ఉపకారమో దక్కలేదని ఆ మధ్య ప్రియాంక అనే ఆధునిక మదర్ దెరిస్సా నళినిని క్షమిస్తున్నట్టు ప్రకటించినప్పుడు ఆ కుటుంబాల వారు పత్రికల్లో వాపోయారు.

మరో గొప్ప మెలోడ్రామా.

మొన్ననే రాఖీల పండగ జరిగింది. తమ శ్రేయస్సునీ, జీవితాల్నీ చల్లగా కాపాడమంటూ మహిళలు సోదరుల చేతులకి రాఖీలు కట్టే సత్సంప్రదాయం ఉత్తర హిందూ దేశమంతటా వుంది.

కాని జైల్లో వున్న కసాబ్ అనే కసాయి నాకెవరూ రాఖీ కట్టడం లేదే అని వాపోయాడు. అవును కట్టి తీరాలి. 163 మంది చావుకి కారణమయిన ఓ హంతకుడు– పరాయి దేశం జైల్లో మ్రగ్గుతూండగా– ఆడపిల్లలందరొ వెళ్ళి ""చాలా మంచిపని చేశావు బాబూ! యిలాగే ముందు ముందు మా వాళ్ళని చంప్ పుణ్యం కట్టుకో'' అని ఆ లం.కొ (దీని అర్థం తమకు తెలిసేవుంటుంది) కి తప్పని సరిగా రాఖీ కట్టాలి.

ఈ దేశంలో డిటెక్టివ్ కథల కన్నా మెలోడ్రామాకి మనం పెద్ద పీట వేస్తాం. కష్టాలకు కార్చే కన్నీరు కన్నా కరుణతో కార్చే కన్నీరు మనకి గొప్పది. మనకి మానవతాహక్కుల సంఘాలున్నాయి. మానవత్వం వున్న మనుషులున్నారు. అన్నిటికీ మించి అర్థం పర్థం లేని సెంటిమెంటుని పత్రికల్లో మోసే మహనీయులున్నారు. మెలోడ్రామాని అమ్ముకునే పత్రికలున్నాయి.

ఇవన్నీ తెలిసిన ఫమీదాలు, నళినిలూ, కసాబ్ లూ వున్నారు. అందుకే మనది కర్మభూమి మాత్రమే కాదు. మన "ఖర్మ'భూమికూడా.

★★★★★★★★★★

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Aug 17,2009) Exploiting Tomorrow 'రేపు ' దోపిడీ

బహుశా ఎవరూ ఈ విషయాన్ని ఆలోచించి ఉండరు. మనల్ని ప్రతిరోజూ, ప్రతీ క్షణం ఎవరో ఒకరు దోచుకుంటున్నారు. నమ్మించి మోసం చేస్తున్నారు. మనల్నికాపాడవలసిన వాళ్ళే మనల్ని కబళిస్తున్నారు. పోలీసు స్టేషన్లో పోలీసులు మానభంగాలు చేస్తున్నారు. నిన్ననే చెన్నైలో పోలీసులు ఇన్ కమ్ టాక్స్ అధికారులుగా నటించి ఓ నగల వ్యాపారిని కొల్లగొట్టారు. రాజకీయ నాయకులు మోసాలు చేసి సమర్ధించుకొంటున్నారు, అధికారులు లంచాలు తీసుకుని సమాజాన్ని గుల్ల చేస్తున్నారు

కాని మనిషి మనుగడ సజావుగా , ఏ పొరపొచ్చాలూ లేకుండా , నమ్మకంగా, తనగురించి ఆలోచించకపోయినా ఎటువంటి మోసమూ, కల్తీ లేకుండా మనకి సేవ చేసే శక్తి ఒకటి ఉంది. దాని పేరు ప్రకృతి.

ఒక్కసారి ఆలోచించండి., పసిగుడ్డు తల్లి గర్భంలోంచి బయటికి వచ్చిన కొద్ది క్షణాలు ఆక్సిజన్ అందకపోతే మెదడు దెబ్బ తింటుంది.. నరాలు దెబ్బ తింటాయి. స్పాస్టిక్ లక్షణాలు నిలదొక్కుకుంటాయి. మనం ఏనాడూ ఆలోచించకపోయినా నిముషానికి 54 సార్లుగా – సంవత్సరాలూ, దశాబ్దాలూ, కొండొకచో శతాబ్దాలూ గాలి మనకి ఆక్సిజన్ ని పంచుతోంది. మన ప్రాణాల్ని నిలబెట్టుతోంది. చెట్లు నిశ్శబ్దంగా, నమ్మకంగా ఆహారాన్నిస్తున్నాయి. మృగాలు ఏనాడూ నీతి తప్పవు. ఆకలి వేస్తున్న సింహం జంతువుని వేటాడి తిన్నాక ఎనిమిది రోజులపాటు తన ఒడిలో మరో జంతువు ఆడుకున్నా ముట్టుకోదు.

కాని ఏ విధంగానూ అనుభవించలేని, ఏ విధంగానూ దాచుకోలేని, శాశ్వతంగా తానే మిగలడని తెలిసినా మనిషి ఎంత సంపదని, ఎంతగా పొరుగువాడిని దోచుకుంటున్నాడు..!

ఇది ఒక ఎత్తు. ఈ ప్రకృతికి పట్టినపెద్ద చీడ మనిషి. మనిషికి దక్కిన పెద్ద ఆయుధం తెలివితేటలు. అంతకు మించి – 'నేటి' ని సుఖవంతం చేసుకోవాలనే యావ. అర్హతకు, అవసరానికి మించిన ఆదుర్దా, దోపిడీ.

ప్రస్తుతం కరువు కాటకాలు దేశంలో తాండవం చేస్తున్నాయి. రుతువుల ప్రకారం వర్షాలు పడడం లేదు. చక్కగా ప్రకృతి యిచ్చే, యివ్వగల అద్భుతమైన వనర్లు దోపిడీ జరుగుతోంది. ఋషి ఆశ్రమాలకి పూర్వకాలంలో రాజులు వెళితే అడిగే యోగక్షేమాలలో ముఖ్యమైన ప్రశ్న: నెలకి మూడు వర్షాలు కురుస్తున్నాయా? అని. మూడు సంవత్సరాలకి ఒకసారీ వర్షం కురిసే అవకాశం లేదిప్పుడు.

అడవిలో ఏనుగుని ఏ జంతువూ చంపలేదు. కేసరి కుంభస్థలాన్ని బద్దలుకొట్టి తినడం భర్తృహరు ఊహించిన కవి సమయం. ఆఫ్రికాలో నేను స్వయంగా చూశాను. అడవిలో భయపడే ప్రతీ జంతువూ గౌరవించేది ఒక్క ఏనుగునే. ఏనుగు ఏదైనా ప్రమాదంలో లేదా వయసు వల్ల మరణించాలి. కాని వేల ఏనుగుల్ని చంపి , దంతాలు అమ్ముకుని బ్రతికిన ఓ పెద్ద దోపిడి దొంగ , వీరప్పన్, మొన్ననే మరణించాడు.

నీటిని కొనుక్కునే దశకి మానవుడు వచ్చాడు. ముందు ముందు యుద్ధాలు నీటికోసం జరుగుతాయన్నారు. ఇప్పుడే కావేరీ జలాలకోసం రాష్ట్రాల పోరు స్థాళీపులాక న్యాయంగా చూస్తున్నాం. ముందు ముందు పీల్చే గాలికి 'రేషన్' వస్తుందన్నారు – ఈ మధ్యన తమిళనాడులో ఓ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన దేశ ప్రఖ్యాత పర్యావరణవేత్త.




ఒక కారు వంద మైళ్ళు నడిస్తే – ఓ మనిషి జీవితానికి సరిపోయే ఆక్సిజన్ వినియోగమౌతుందట. ఆ లెక్కన ఒక్క చెన్నై అన్నా శాలైలో రోజుకి ఎని వందల జీవితాల ఆక్సిజన్ ఖర్చయిపోతోంది.! మరి అంతరిక్షంలో పక్షుల్లాగ ఎగిరే విమానాలు ఎన్ని లక్షల మందికి వినియోగపడే ఆక్సిజన్ని మింగేస్తున్నాయి..!?

ఆరువందల యాభై వేల సంవత్సరాలలో ఎప్పుడూ లేనంతగా మనిషి ఈ ప్రకృతిని దోచుకుంటున్నాడు, భూమి ఉపరితలం వేడెక్కి మంచుకొండలు కరుగుతున్నాయి. సముద్రమట్టం పెరుగుతోంది. అడవులు అంతరించి పోతున్నాయి. ఈ భూమిమీద పరిశ్రమలు, బొగ్గుపులుసు వాయువు, ఇంధనాల వల్ల ఏర్పడే వేడి – సముద్రాలను ఆర్చుకుపోవడమే కాదు, భూమిలో ఉన్న తేమనీ పీల్చేస్తుంది. భూమి పగుళ్ళు తీస్తుంది. ఆకాశం వర్షించదు.

2070 ప్రాంతానికి 'స్నానం' అంటే ఏమిటో – అది రెండు, మూడు తరాల క్రిందటి 'అదృష్టం' గా చెప్పుకునే దశవస్తుంది. తినడానికి ప్రకృతి ఇచ్చే ఆహారం ఉండదు. రసాయనిక ఆహారం మీద ఆధారపడవలసి వస్తుంది. శరీరం అర్థాంతరంగా వొడిలిపోతుంది. ఆయుష్షు కుంచించుకుపోతుంది. మృత్యువు మీదపడుతున్నందుకు ఆనందించే రోజులు వస్తాయి.

మనకి అన్యాయం జరిగితే ఎదురుతిరుగుతాం, సమ్మెలు చేస్తాం..దోచుకుంటాం..లూఠీ చేస్తాం. కానీ యివన్నీ ప్రకృతిమీద అనుక్షణం మనిషి చేస్తున్నాడు. కొన్ని లక్షల సంవత్సరాలుగా భూమిలో ఉన్న వనర్లని కొన్ని దశాబ్దాలలో ఆర్చేస్తున్నాడు.

ప్రకృతికి నోరులేదు, ఎదిరించదు . విశ్వాసంగా , నమ్మకంగా 'అమ్మ' లాగ ఆదరించే ప్రకృతి క్రమంగా ఛిద్రమయి పోతుంది. ఓపికున్నంతకాలం – తను కాలి వెలుగునిచ్చే శక్తి ప్రకృతి. ఏదో రోజు వెలుగూ ఉండదు, ప్రకృతి ఇచ్చే ఫలితమూ ఉండదు.

విశ్వాసఘాతకుడైన మనిషి తన ముందు తరాల దోపిడికి నిర్జీవమై, దారుణమైన 'కృతఘ్నత' కి లోనౌతాడు.

★★★★★★★★★★




## (Aug 24,2009) Story Of A Student's Tooth కుర్రాడి పన్నుకథ

ఎనిమిదేళ్ళ కుర్రాడు బొత్తిగా ఏమీ తెలీని దశలో మేష్టారిని తిట్టాడు. మేష్టారికి కోపం వచ్చి చెంప మీద కొట్టాడు. కుర్రాడి పన్ను రాలిపోయింది. తిట్టు ఎవరికీ గుర్తు లేదుకాని చేతిలో పన్ను కనిపిస్తోంది. మేష్టారిని అందరూ నిలదీశారు. ఈ కథకి ప్రత్యామ్నాయం కథ– నిన్న మొన్నటి జిన్నా రచయిత జస్వంత్ సింగ్ గారిది.

ఆయనికి 70 ఏళ్ళు దాటాయి. ఆల్జైమర్స్ వ్యాధి ముసురుకొస్తోంది. పాత విషయాలు మరిచిపోతున్నారు. 42 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటున్నారు. 30 సంవత్సరాలుగా ఒకే సిద్ధాంతానికి కట్టుబడిన ఒకే రాజకీయ పార్టీలో ఉంటున్నారు. బి.జె.పీకీ, ఆ పార్టీ మాతృ సంస్థ ఆర్.ఎస్.ఎస్.కీ ఉన్న అవినాభావ సంబంధాలు వారికి తెలియవని ఎవరూ నమ్మరు. అంతకంటే ఎందరో ఆర్.ఎస్.ఎస్. స్వయం సేవకులు నాయకత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీలో ఏ సిద్ధాంతాలకు ఛలామణీ ఉన్నదో మనకంటే వారికి ఎక్కువ తెలిసి వుండాలి. అంతకంటే జిన్నా ఆర్.ఎస్.ఎస్.కి బద్ధ శత్రువని వారికి ఏనాడో అర్థమయి వుండాలి. ఇంకా జిన్నా ఉదంతం ప్రస్థుత పార్టీ అధ్యక్షులను ఒకప్పుడు సంచలనం లేపి గద్దెదించిన విషయం వారికి గుర్తుండే ఉండాలి. ఇవన్నీ తెలిసి జస్వంత్ సింగ్ గారు నిర్దుష్టంగా, స్పష్టంగా, సహేతుకంగా , నిస్సంకోచంగా జిన్నాపెద్దమనిషి అనీ, మహానుభావుడనీ, పటేల్ లోపభూయిష్టమయిన పనులు చేశాడనీ 750 పేజీల గ్రంధాన్ని రాసి ప్రచురించారు. పటేల్ 1948 లో ఆర్.ఎస్.ఎస్ ని బహిష్కరించినా "ఉక్కుమనిషి"గా ఆయన పరపతి ఇంకా గుజరాత్ వంటి రాష్ట్రాలలో ఆకాశంలో వున్నదనీ, ప్రస్థుతం గుజరాత్ ను తమ పార్టీయే పాలిస్తోందనీ వారికి గుర్తుండేవుండాలి.

కాగా, జిన్నాగారి గురించి గ్రంథ రచన చేస్తున్నట్టు తెలిసినప్పటినుంచీ బీజేపీ భుజాలు తడువుకొంటోందనీ, అసెంబ్లీ ఎన్నికలలో ఒకసారీ, పార్లమెంటు ఎన్నికలలో ఒకసారీ ఆ గ్రంధావిష్కరణని వాయిదా వెయ్యమని రాజ్ నాధ్ సింగ్ గారు తనని కోరినట్టు జస్వంత్ సింగ్ గారే చెప్పారు.

ఎంత రవీంద్రనాధ్ ఠాకూర్ గారు "ఎక్కడ ఆలోచనకు స్వేఛ్ఛ ఉంటుందో, ఎక్కడ శిరస్సు ఎత్తి నిలవగలుగుతామో" అన్నా అవి రాజకీయ పార్టీలలో, తలబొప్పికట్టే సిద్ధాంతాల గుహల్లో చెల్లవని జస్వంత్ గారి మేధా సంపత్తి వారికి తెలియజెప్పి వుండాలి. రాజీ ఏ విధంగానూ అంగీకరించని ఆర్.ఎస్.ఎస్. పంచలో వుంటూ రవీంద్రనాధ్ ఠాకూర్ కలిసి వస్తాడని 750 పేజీల గ్రంధ రచనకి పూనుకొని ఉండరు. జిన్నాని పొగిడి, పటేల్ ని తెగడిన రచనకి తన పార్టీ శ్రేణులు వారికి బ్రహ్మరధం పడతారని ఎదురుచూసి వుండరు.

ఉదాహరణకు– కాంగ్రెసులో 30 సంవత్సరాలుగా వుంటున్న, వుండాలనుకుంటున్న ప్రణబ్ ముఖర్జీగారు నెహ్రూగారి అసమర్థత గురించీ, ఇందిరా గాంధీ అరాచకం గురించీ 700 పేజీల గ్రంధం రాసి, ప్రచురించి పార్టీలో "మెప్పు' పొందుతారని ఆశించడం అవివేకం.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

పార్టీ అంటేనే కొన్ని సిద్ధాంతాలకు కట్టుబడిన ఒక వర్గం అని అర్థం. అందులో 30 సంవత్సరాలుగా వున్న 42 ఏళ్ళ అనుభవజ్ఞుడికి ఈ విషయం తెలియదనుకోవడం ఆత్మవంచన. నిజంగా "జిన్నా' గ్రంధంలో తాము పేర్కొన్నవన్నీ చారిత్రక సత్యాలనీ, చరిత్రకు చక్కని సమన్వయమని వారు భావిస్తే– స్వయంగా పార్టీకి రాజీనామా చేసి ఆ గ్రంధాన్ని ప్రచురించాలి.

ఇది ఒక పార్శ్వం.

జరిగిన అనర్థం ఏమిటంటే– ఔచిత్యాన్ని పాటించకుండా, అడ్డుగోలగా, అర్థాంతరంగా ఫోన్ లో జస్వంత్ సింగ్ గారికి ఉద్వాసన చెప్పి బీజేపీ అపప్రధని కొనితెచ్చుకుంది. జస్వంత్ గారి 750 పేజీల విన్యాసం తర్వాత బీజేపీ అంత ముఖం చాటు చేసుకోనవసరం లేదు. ఆలోచించి, సమక్షంలో చెప్పినా జస్వంత్ సింగ్ గారు అర్థం చేసుకోవలసిన పరిస్థితి.

ఇప్పుడు నా మొదటి కథ. న్యాయంగా బూతులు తిట్టిన కుర్రాడికి మేష్టారి చెంప పెట్టు ఆక్షేపణీయం కాదు. కాని ఊడిపోయిన పన్ను విద్యార్థి పట్ల సానుభూతికీ మేష్టారి పట్ల కోపానికీ కారణమయింది.

జస్వంత్ సింగ్ గారు తన ఉద్వాసనని చాలా గంభీరంగా, చాలా వినయంగా, చాలా హుందాగా అంగీకరించడం ద్వారా పదిమంది సానుభూతినీ ఎక్కువగా కొట్టేశారు. వారి తప్పు కంటే పార్టీ అనౌచిత్యం ఎక్కువ అపకీర్తిని పోగుజేసుకుంది.

అయితే పోయిన పన్ను కుర్రాడికి మళ్ళీ పుట్టుకొస్తుంది. కాని మేష్టారి పట్ల అతను వాడిన బూతు ఏనాటికీ "శ్రీరామ' కాదు. కాలేదు.

జిన్నా గారి మీద జస్వంత్ సింగ్ గారి 750 పేజీల గ్రంధం చాలా గ్రంధాలయాలలో ఆయన బర్తరఫ్ కి బలమైన మద్దతుని శాశ్వతంగా పలుకుతూనే వుంటుంది.

★★★★★★★★★★



# (Aug 31,2009) Time Will Not Rewind కాలం వెనక్కి తిరగదు

చాలా సంవత్సరాల క్రితం – ఇప్పుడా స్నేహితుడి పేరు కూడా గుర్తు లేదు– మేం తిరుపతి యాత్రకి కారులో వెళ్తున్నాం. పుత్తూరు దాటగానే– మా చుట్టూ వున్న కొండల్ని చూస్తూ "మారుతీరావుగారూ, మీకు తెలుసా? ఈ కొండలు సంవత్సరాల తరబడి సముద్ర గర్భంలో వుండగా ఏర్పడినవి. ఇలాంటి శిలలు సంవత్సరాల నీటి రాపిడితో యిలా నునుపు తేరుతాయి" అన్నాడు.

నేను ఆశ్చర్యపోయాను. కొండల్ని యిప్పుడు పిండి చేయడం మనకి వెన్నతో పెట్టిన విద్య. ఆ మాటకి వస్తే దేశాల్ని, నగరాల్ని, భవనాల్ని, పార్టీలని, సంస్కృతులని – మీ యిష్టం– దేనినయినా కూలదోయడం కష్టంకాదు. అలనాటి హిరోషిమా, నాగసాకీ దగ్గర్నుంచి, నేటి ఇరాఖ్, ఆఫ్ఘనిస్థాన్ లు, మొన్నటి న్యూయార్క్ లో వరల్డ్ ట్రేడ్ సెంటర్, ముంబై మారణహోమం– దేన్నయినా, ఎలాగయినా మానవుడు కేవలం తన "దృక్పథం'లో బేధం కారణంగా కూలద్రోయగలడు. కానీ– ప్రకృతి– ఆ మూల పదార్థాలను రూపు దిద్దడానికి– లక్షల కోట్ల సంవత్సరాలు పడుతుంది. ఏతావాతా, పుత్తూరు, తిరుపతి కొండలు కొన్ని లక్షల సంవత్సరాలు సముద్ర గర్భంలో వున్నాయన్నమాట! సముద్రం యిక్కడికి 60 మైళ్ళ దూరంలో వుంది. కాలగమనంలోఅదేమంత పెద్దదూరం కాదు.

వెంటనే నన్ను సమ్మెటతో కొట్టినట్టు రూపు దిద్దుకున్న మరొక ప్రశ్న: "మరి మన వెంకటేశ్వర స్వామి మాటేమిటి?"

కొన్ని లక్షల సంవత్సరాలు తిరుపతి కొండలు సముద్రగర్భంలో వున్నాయి. కొన్ని వేల సంవత్సరాల తర్వాత బయటపడ్డాయి. కొన్ని వందల సంవత్సరాలు అక్కడొక దేవుడున్నాడు. కొన్ని తరాల జీవితాలు (ఒక జీవితకాలం– యిప్పటి లెక్కల దృష్ట్యా చూసుకున్నా 60 అనుకుంటే)కొన్ని విశ్వాసాలకు,నమ్మకాలకు ముడివడ్డాయి. అంతవరకు పరవాలేదు. ముడిపడి ఒకరినొకరు నరుక్కుంటున్నారు. వీరశైవమూ, వైష్ణవమూ, శాక్తేయమూ– యిదంతా చరిత్ర.

ఇక్కడ కాస్సేపు శాఖా చంక్రమణం– ఆ మధ్య అమెరికా తానా సభలలో నేను దాశరధి గురించి ప్రసంగించాను. మిగతావారు నన్నయ్య, తిక్కన, పోతన– ప్రభృతుల గురించి మాట్లాడారు. నేను ప్రసంగాన్ని ప్రారంభిస్తూ "దాశరధి గురించి యితముత్థమనే నిర్ణయాలకి రావడానికి కాలం చాలదు. ఆయన చేతన, కవిత, ఆలోచనల స్థాయి– కాలగమనంలో ఫిల్టర్ కావాలి" అన్నాను. దాశరధిగారిని నాకు తెలుసు. వారి రచనలు తెలుసు. వారితో కలిసి తిరిగాను. భోజనం చేశాను. కబుర్లు చెప్పుకున్నాను. ఈ మాట నన్నయ్య గురించి అనలేం. నన్నయ్య రోజూ పెళ్ళాన్ని సాధించేవాడా? భారతం రాస్తున్నప్పుడు పిల్లలు గొడవ చేస్తే విసుక్కుని కసురుకునేవాడా? ఆ కసురు ఉత్పలమాలలో వుండేదా? షష్ఠ్యంతాలలో వుండేదా? పోతన్న గారికి అజీర్ణ వ్యాధి వుండేదా? ఏ వైద్యుడు ఆయన రోగాన్ని కుదిర్చేవాడు? యిలామనం ఆలోచించం. కాలం చాలా వివరాల్ని మన మనస్సుల్లోంచి తొలగించి, ఫిల్టరు చేసి– ఆయన కవితా వ్యక్తిత్వాన్ని మాత్రమే మన మనస్సుల్లో మిగిల్చింది.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!



మరో ఉదాహరణ– సుబ్రహ్మణ్య భారతి దేశభక్తి పూరితమయిన గీతాలకూ, అద్భుతమైన కవితా పటిమకూ నిదర్శనంగా యిప్పటికీ తమిళులు ఆయన్ని ఆరాధిస్తారు. కాని ఆ రోజుల్లో ఆయన సంప్రదాయ విలువలకి విడాకులిచ్చి– బ్రాహ్మణ్యానికి తప్పనిసరి అయిన పిలకను తీసేసి, తలకి పాగా చుట్టి, మీస కట్టుని వుంచారు. సరే. దాదాపు 90 ఏళ్ళ క్రితం ఆయన మూర్తిని ఈనాటి తరం ఎలా సంస్కరించి గుర్తుంచుకొన్నదో – ఈ రెండు ఫొటోలే నిదర్శనం. మరో నిజాన్ని గమనించాలి. తన జీవితకాలంలో సుబ్రహ్మణ్య భారతి తన కులాన్ని దూరం చేసుకున్నాడు. ఈ 90 సంవత్సరాలలో సమాజం ఆయన మతాన్ని ఆయన నుదుటినుంచి చెరిపేసింది! చరిత్ర తన కాల గమనంలో తన సవరణల్ని తాను చేసుకుంటుంది. ఈనాటి సమాజానికి ఆయన వైష్ణవంతో పని లేదు.ఒకటి:ఆనాటి నిజ రూపం. మరొకటి సమాజం సంస్కరించుకున్న యిప్పటి రూపం. ఆ రోజుల్లో ఆయన పెళ్ళాం భుజం మీద చెయ్యి వేసి రోడ్డు మీద నడిచేవారట. ఆ కారణంగా వారిని కుల బహిష్కారం చేశారట



ఈ కథ యిప్పుడు మనకి విడ్డూరంగా, ఆసక్తికరంగా అనిపిస్తుంది.

ఇప్పుడు –ఒక జాతీయ పార్టీలో చిచ్చుపెట్టిన జిన్నా కథ. ఈ తరానికి – కనీసం ఏ కొందరికో– జిన్నా అంటే ముంబై మలబారు హిల్ లో జిన్నా బంగళా, అలనాటి దేశ విభజన కారణంగా 10 లక్షల మంది ఊచకోత, మరో 30 లక్షల మంది నిర్వాసులయి దేశం నుంచి తరిమిగొట్టబడడం, హత్యలు, మానభంగాలు, అటుతర్వాత పాకిస్థాన్ దేశ గవర్నర్ జనరల్ పదవి– యివీ మిగిలాయి.

కాని విచిత్రంగా– ఈనాటి 20 ఏళ్ళ యువతరాన్ని పలకరిస్తే– వారిని ఈ మధ్య ఏదో టీవీ ఛానలు ప్రశ్నించింది:జిన్నా, పటేల్ మీకు తెలుసా? అని. నమ్మండి. 99 శాతం వెర్రి మొహం వేశారు. యీ ఆలోచనల్ని, జ్ఞాపకాలని దాటి నేటి యువతరం అపుడే ముందుకు సాగిపోయింది! దేశ విభజనకి సంబంధించిన పీడకలకి– తిలాపాపం తలా పిడికెడు అన్నట్టుగా –నెహ్రూగారికీ, పటేల్ గారికీ, జిన్నా గారికీ– అందరికీ పాత్రవుంది. అయితే వారి పాత్రలు– కొన్ని తరాలపాటు రెండు మతాల మధ్య వున్న అసహనపు ఛాయలు కారణంగా రూపుదిద్దుకున్నవా? వారి ఆలోచనా సరళి ఆనాటి రాజకీయ ధోరణికీ, ఆవశ్యకతకీ అద్దం పడుతోందా? ఏమో? యింకా కాలం గడవాలి. ఇప్పటికే నేటి తరం వారి జ్ఞాపకాలను అటకెక్కించేశారు. రాజకీయ పార్టీలు మాత్రం జుత్తుపీక్కొని కొందరి కెరీర్ లని బలితీసుకుంటున్నాయి.

జిజ్ఞాసి ఆలోచిస్తాడు. మేధావి విశ్లేషిస్తాడు. చరిత్ర విమర్శిస్తుంది. రాజకీయం దాన్ని వాడుకుంటుంది. కాని కాలం– నిష్కర్షగా, నిర్ధుష్టంగా, క్రూరంగా– అర్ధంలేని, అవసరం లేని నిజాల మీద ముసుగు కప్పి ముందుకు సాగిపోతుంది.

లక్షల సంవత్సరాల కిందట తిరుమల స్వామే ఈ కాలగమనంలో లేడు! ఇక వ్యక్తుల, నాయకుల, పార్టీల, ఉద్దేశాల, ఉద్యమాల పర్యవసానం ఎంత హాస్యాస్పదం!

★★★★★★★








# (Sept 07,2009) A Tribute An analysis ఒక నివాళి ఒక విశ్లేషణ

నా అరవయ్యో యేట రాజకీయాలనుంచి వైదొలగుతాను– అన్నారు రాజశేఖరరెడ్డి ఆ మధ్య. ఈ మధ్య ఎవరో ఆ ప్రస్థావన తెస్తే "ఒకటి రెండు పనులు చక్కబెట్టి ఆ పని చేస్తాను" అన్నారు.

కాని మృత్యువుకి ముందువెనుకలు నిర్దుష్టంగా తెలుసు. మృత్యువు కొన్ని జీవితాలకు అమోఘమైన డిగ్నిటీని యిస్తుంది. అనూహ్యమైన గ్లామర్ ని యిస్తుంది. ప్రజాస్పందననీ, ఆవేదననీ జత చేస్తుంది. ఒక్క మృత్యువుకే ఆ శక్తి వుంది. తప్పనిసరిగా విషాదం, ఆవేదన– ఆ వ్యక్తి మంచి చెడ్డలమీద మన్నికయిన తెరని కప్పి– కేవలం అమరుడి వ్యక్తిత్వాన్నే ఆకాశానికి ఎత్తుతుంది. గత నాలుగు రోజుల్లో రాజశేఖరరెడ్డిగారి వ్యక్తిత్వాన్ని ఎవరూ విశ్లేషించలేదు. విశ్లేషించలేరు. ఈ దశలో ఆయన నిష్క్రమణ ఆయన జీవితానికి అర్ధాంతరంగా, హడావుడిగా అప్తవాక్యాన్ని రాయవలసిన అగత్యాన్ని కలిగించింది.

దివంగత నేతపట్ల ఈ విశ్లేషణ కాస్త ఎబ్బెట్టుగా, క్రూరంగా కనిపించవచ్చు. కాని ఆ వాటా చరిత్రది అని మనం మరిచిపోకూడదు. రాజకీయ రంగంలో ఇంకా ప్రారంభంలోనే ఉన్న రాజీవ్ గాంధీని, ఊహించలేని వ్యతిరేకతకి గురయిన ఇందిరాగాంధీని మృత్యువు అమర వీరుల్ని చేసింది.

ఆయితే రాజశేఖరరెడ్డి ఘనతని కేవలం మృత్యువుకే కట్టబెట్టి చేతులు దులుపుకోవడం అన్యాయం. 31 సంవత్సరాల క్రితం కేవలం రాజకీయమైన ప్రయోజనాలనే దృష్టిలో పెట్టుకుని తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఓ వైద్యుడు మూడు దశాబ్దాలలో ప్రజల గుండె చప్పుడుని చదవగల స్టెతోస్కోపుని సంపాదించుకున్నాడు. వంశపారంపర్యంగా వచ్చిన నిష్కర్షమైన వ్యక్తిత్వాన్ని తను నమ్మిన నిజాలకు అంతే నిర్దుష్టంగా అన్వయించడం అలవాటు చేసుకున్నాడు.

అలనాడు తెలుగుదేశం రెండు కోణాలనూ తాకుతూ 1400 మైళ్ళ ప్రస్థానం– ఆయనకి కనువిప్పునీ, ప్రజలకు ఆయన పట్ల మెప్పునీ సంపాదించిపెట్టింది. దక్షిణాఫ్రికాలో దమన నీతిని పాటించే ప్రభుత్వాన్ని ఎదిరించి గాంధీ ఇండియాకి వచ్చినప్పుడు గోఖలేవంటి నాయకులు స్వాతంత్ర్య పోరాటాన్ని సాగిస్తున్నారు. గాంధీకి గోఖలే చెప్పిన మొదటి సలహా– నువ్వు సేవ చెయ్యాలనుకుంటున్న దేశం ఏమిటో, ఆ ప్రజలు ఎవరో, వారి మనోభావాలు ఏమిటో ముందు తెలుసుకో– అన్నారు. గాంధీ ఆ పని చేశారు. తత్ఫలితమే మహాత్ముని అవతరణ.

ఆంధ్ర దేశంలో రాజశేఖరరెడ్డిగారి పాదయాత్ర అలాంటి మలుపు. తదాదిగా ఆయనకి ప్రజల పట్లా, ప్రజలకి ఆయన పట్లా కొత్త బంధుత్వం ఏర్పడింది. ఆ బంధుత్వాన్ని ఆయన సార్ధకం చేసుకున్నారు. చరితార్ధం చేశారు.



ఐటి అభివృద్ధులతో, స్టేడియం నిర్మాణాలతో, అమెరికా అధ్యక్షుల సత్కారాలతో పరపతిని కుదించుకున్న నాయకత్వంనుంచి పేద ప్రజానీకపు ప్రతినిధిగా కుర్చీలో కూర్చున్నారు.తరతమ బేధాలు లేకుండా ఆరోగ్యానికి వసతుల్నీ, వృద్ధులకు పెన్షన్లనీ, ఆహారాన్నీ, నిత్యావసరాల్నీ యుద్ధప్రాతిపదిక మీద సమకూర్చారు. కొత్త ఆలోచనను కాగితం రాసుకున్నారు. రాసిన ఆలోచనకు ఆచరణ రూపం యిచ్చారు.

ఇక, మొన్నటి ఎన్నికలలో రాజశేఖరరెడ్డి వ్యక్తిత్వం కొత్త మెరుగులు దిద్దుకుంది. సినీగ్లామరుతో మైదానాలు నిండినా, పూల వర్షాలు కురిసినా నిండిన కదుపులూ, జరిపిన మేళ్ళే నిజమయిన వోట్లుగా తర్జుమా కాగలవని నమ్మి విశ్వాసంతో, నిలకడతో వోటర్లను పలకరించారు.వోటర్ నిష్కర్షగా, నిర్దుష్టంగా, నిర్ద్వంధంగా, నిర్మొహమాటంగా కుండ బద్దలు కొట్టేశాడు. కలుపుమొక్కల్నీ, అవకాశవాదుల్నీ వేళ్ళతో పెకలించాడు.

తర్వాతి చర్య– రాజశేఖరరెడ్డిని రాజకీయ నాయకుడి స్థాయినుంచి రాజకీయ వేత్త స్థాయికి లేవదీసింది. భారతదేశంలో ఏ రాష్ట్రమూ యివ్వనంత బలాన్ని కేంద్రంలో కాంగ్రెసుకి– 33 సీట్లను– ఆంధ్రదేశం యిచ్చింది. కేంద్రాన్ని సమర్ధిస్తున్న కారణానికే మంత్రి పదవుల్ని బేరం పెట్టి, అలిగి, కొడుకులకీ, మేనల్లుళ్ళకీ, కూతుళ్ళకీ, యిష్టులకీ పదవులు సంపాదించిపెట్టిన పొరుగు రాష్ట్ర బ్లాక్ మెయిల్ నేపధ్యంలో– రాజశేఖరరెడ్డి ఒక్క పదవిని కూడా కోరలేదు. తన పార్టీని కేంద్రంలో బలపరిచి– రాష్ట్రం వేపు తిరిగి "మీకేం సంక్షేమం కావాలో చెప్పండి. ఏ పధకాలు కావాలో చెప్పండి. డబ్బుని నేను కేంద్రంనుంచి తెస్తాను" అని ధైర్యంగా, గర్వంగా చెప్పారు. ఇది రాజకీయ వేత్త పరిణతికీ, విశ్వాసానికీ నిదర్శనం. తనవారి పదవుల్ని కొనుక్కోవడం కంటె తన ప్రజల vote bank ని బలం చేసుకోగలిగిన నాయకుడు– కేవలం రేపుని కాదు, భవిష్యత్తు వేపు దృష్టిని సారిస్తున్నట్టు లెక్క. వ్యక్తిగత ప్రాతినిధ్యానికి కాక, సమాజ ప్రయోజనానికి పెద్ద పీట వేసి పదిమంది నాయకులకంటె పది అడుగుల ఎత్తున నిలిచారు రాజశేఖరరెడ్డి. A politician thinks of the next election while a statesman thinks of the next generation.

ఈలోగా మృత్యువు తొందర పడింది. కాని మృత్యువుకి కొన్ని లక్షణాలున్నాయి. It leant dignity and grace to his life!

KOUMUDI WITH YSR in 2007

★★★★★★★★★★ ★★★★★★★★★ ★★★★★★★★★ ★★★★★★★★★★

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

# (Sept 14,2009) Glamour In Corruption గ్లామర్ అవినీతి

నాకు జర్దా కిళ్ళీ అలవాటు చేసింది మిత్రులు, దర్శకులు కె.విశ్వనాథ్. "చెల్లెలి కాపురం" సినీమాకి కథా చర్చలు జరిపే రోజుల్లో. మంచి ఆలోచన చేసినప్పుడల్లా ఉప్పొంగిపోయి తనూ ఒక కిళ్ళీ కట్టుకుని నాకూ ఒకటి యిచ్చేవారు. మంచి ఆలోచనా, చిన్న మత్తూ– రెండూ ఆనందంగా వుండేవి యిద్దరికీ. క్రమంగా మత్తే ఆలోచనయి, క్రమంగా వ్యసనమయి దాదాపు 20 సంవత్సరాలు స్థిరపడింది. నాకంటె విశ్వనాథ్ ముందు మానేశారు. నా జీవితంలో వ్యసనంగా చెప్పుకోవలసిందీ, మానెయ్యడానికి యాతన పడవలసింది జర్దా కిళ్ళీయే.

మానెయ్యడానికి ముఖ్య కారణం –యింకా విచిత్రం. నేను ముమ్మరంగా నటిస్తున్నరోజులు.. నా హవా సాగుతున్న రోజులు. రోజుకి మూడు కంపెనీల షూటింగులు చేసేవాడిని. మా మేకప్ మాన్ మూడు కంపెనీలలోనూ– జర్దా, కిమామ్, వక్క, సున్నం –యిదంతా ఒక పాకేజ్– తీసుకునేవాడు. అతి విరివిగా మేకప్ డిపార్ట్ మెంట్ వారూ, మిగతా విభాగాల వారూ– ఈ సరంజామాని వాడుకునేవారు. కంపెనీ సొమ్మేకదా? మళ్ళీ 4 గంటల తర్వాత మరో కాల్ షీట్ కి వెళితే అక్కడా ఈ సరంజామా అంతా తీసుకునేవాడు మా మేకప్ మాన్. వినియోగం మామూలే.ఇలా రోజుకి మూడు కంపెనీల్లో. పేరు నాది. వాడకం– యూనిట్ వారందరిదీ. నా పేరిట అయే ఖర్చుని ఆపే అవకాశం లేదు. పైగా ప్రొడక్షన్ మేనేజరూ ఈ వ్యసనానికి దాసుడే. ఉల్ఫాగా వచ్చిన సరుకు కదా? ఈ దుర్వినియోగం, exploitation నన్ను భాధపెట్టింది. తర్వాత నా సరంజామాని నేను తెచ్చుకోవడం ప్రారంభించాను. దుర్వినియోగం కాస్త తగ్గినా– వినియోగం జరిగేది. ఈ దశలో అలవాటుని పూర్తిగా అటకెక్కించాలన్న నిర్ణయానికి వచ్చాను.

ఈ కథ నీతి:పరపతి ఉన్న వ్యక్తుల వెనక అవినీతిని పోషించేవారు కోకొల్లలుగా వుంటారు. సమకూర్చి పంచుకునేవారూ ఉంటారు. మరో విధంగా చెప్పాలంటే– నీ అవసరం ఎదుటి వ్యక్తికి ఉన్నప్పుడు– నీ బలహీనతల్ని ఆనందంగా పోషిస్తాడు. కారణం– "బలహీనత' నువ్వు గర్వపడేదికాదు. అతను చేసే పనీ గర్వపడేదికాదు. కాగా– నీ తల వొంచేది. ఉదాహరణకి– రోజూ పూజకి పువ్వులు తెచ్చియివ్వడం భక్తి అనిపించుకుంటుంది. రోజూ చీకటిపడే సమయానికి విస్కీ తెచ్చియివ్వడం– నిన్ను లోబరుచుకునే గాలం అనిపించుకుంటుంది.

ఇక– రాజకీయాలలో– దేశీయమైన స్థాయిలో– ఈ అవినీతి విశ్వరూపం దాలుస్తుంది. ఇలాంటిదే మొన్న ఓ విషయం వెలుగులోకి వచ్చింది. కేంద్రంలో కొత్త మంత్రివర్గం పదవుల్లోకి వచ్చాక– గత మూడు నెలలుగా– యిద్దరు మంత్రి పుంగవులు తమ నివాస గృహాలు– వారి వారి అవసరాల మేరకు సిద్ధం అయేవరకూ– ఎక్కడ వుంటున్నారు? విదేశాంగ మంత్రి ఎస్.ఎమ్.కృష్ణగారు మౌర్య షెరాటన్ అనే 8 నక్షత్రాల హొటల్లో ప్రెసిండెంట్ సూట్ లో వుంటున్నారు. దానికి అద్దె రోజుకి లక్ష రూపాయలు. నెలకి 30 లక్షలు.

మరో మంత్రిగారున్నారు. వారు దేశ సేవ చెయ్యాలని ఈ మధ్యనే కంకణం కట్టుకుని ఖద్దరు దుస్తులు ధరించి వాడ వాడలా తిరిగి, ఎన్నికయి, మొదటిసారిగా మంత్రి అయారు. వారు శశి తరూర్ గారు. ఆయన తాజ్ హొటల్లో ఒక సూట్ లో నివసిస్తున్నారు. దానికి అద్దె రోజుకి 40,000 రూపాయలు. నెలకి లక్షా యిరవై వేలు. ఆయా మంత్రులు ఉండడానికి ఢిల్లీలో ఆయా రాష్ట్రాల వసతి గృహాలున్నాయి. ఇంకా ఎన్నో కార్పొరేట్,



ప్రైవేటు కంపెనెల గెస్ట్ హౌస్ లు ఉన్నాయి. అయినా ఈ ఘనత వహించిన మంత్రి పుంగవులిద్దరూ ఖరీదయిన హొటళ్ళలో వున్నారు. ఇందుకు వారి సమర్ధన– గవర్నమెంటు సొమ్ముతో కాక– తమ సొమ్ము ఖర్చుచేసుకుని ఉంటున్నామని. తొలిసారి మంత్రి అయిన శశితరూర్ గారి బాధ వినదగ్గది. రాష్ట్ర వసతి గృహాల్లో వారికి రెండు దక్కవట– 1.వ్యాయామం చేసుకునే విసులుబాటు. 2.ఏకాంతం.

మనకి అర్ధంకాని విషయం– సమాజానికి సేవ చేస్తానని కంకణం కట్టుకుని, ప్రజల్ని ఒప్పించి, ఎన్నికయి, మంత్రి అయి– యిప్పుడు వ్యాయామం, ఏకాంతం కావాలనే కుర్ర మంత్రి కావాలని ఎవడేడ్చాడు? వారి ఊరిలోనే బస్కీలు, గుంజీలు తీసుకుంటూ పడివుండొచ్చుకదా? ఇక పదవిలేక యింట్లో కూచున్న మనిషిని బూజు దులిపి కాంగ్రెసు అధిష్టానం మంత్రిని చేస్తే లక్ష రూపాయల విడిదిలో బైఠాయించిన వృద్ధ నేత ప్రజలకి ఏం సందేశం యిస్తున్నట్టు?

విదేశాంగ మంత్రి ఉంటానంటే– రోజుకి పది లక్షలు ఖర్చు చేసే సంస్థలు వందలు ముందు కొస్తాయి. మౌర్యా హొటల్ యాజమాన్యమే ఆ పని చేసివుండొచ్చు. కాని దానికి ప్రతిఫలం–లోపాయకారీగా వారు రాబడతారని కృష్ణగారికి తెలియని అమాయకులు కారు. ఇప్పటికే వారు కోటి రూపాయలు– కేవలం వసతి కోసం ఖర్చు చేశారు.

మూడు నెలల తర్వాత ఈ విషయం తెలిసిన ప్రణబ్ ముఖర్జీ గారు వారిని రాష్ట్ర భవనాలకు తరలమని చెప్పాక వారాపని చేశారు. మరి ఇప్పుడు వ్యాయామం ఏమయింది? ఏకాంతం మాటేమిటి?

సమాజంలో అవినీతికి అర్ధం కేవలం నిదుల్ని దోచుకోవడం, విధుల్ని మరిచిపోవడమేకాదు. విచక్షణని మరిచి, ప్రజలకు మార్గ దర్శకం కావలసిన– ఎన్నికయిన ప్రజాసేవకుడు– యిలాంటి అనుచితమైన విలాసాలకు లోనుకావడం భయంకరమైన అవినీతి. మన వ్యవస్థలో "అవినీతి'కి 700 పై చిలుకు ఉదాహరణలు దొరికే చోటు ఒకటుంది. అది పార్లమెంటు.

తాను వడికిన ఖద్దరు నూలుతో నేసిన బట్టను కట్టుకుని, మేకపాలు తాగి జీవించి, బడుగు మనుషులతో అడుగులు వేసిన ఒక బారిస్టరు– అవును– మహాత్ముడు– యిదే నేలమీద మొన్న మొన్ననే వున్నాడంటే మన పిల్లలు విడ్డూరంగా చూసే రోజులొచ్చాయి.

★★★★★★★★★★ ★★★★★★★★★ ★★★★★★★★★ ★★★★★★★★★★




# (Sept 21,2009) New Face In NewDelhi ఢిల్లీకి కొత్త గొడ్డు

ఈ మధ్య ఢిల్లీకి ఓ అందమయిన మంత్రి చేరారు. ఆయన న్యూయార్కునుంచి తెలివైన వ్యాసాలు రాయగా మనం పత్రికలలో చదువుకున్నాం. మనకి సంబంధించని విషయాలు ఆయన చెప్తూంటే ఆనందంగా విన్నాం. ఐక్యరాజ్య సమితిలో కబుర్లు పొరుగింటి పుల్లకూరలాంటివి. అవి పూరి, రుచి ఎక్కి నోరూరిస్తాయి. అవి విని, తిని మనం తృప్తిపడ్డాం. ఇంతకీ ఆయన పేరు శశి తరూర్. ఆయన ఆ మధ్య ఐక్య రాజ్య సమితి కార్యదర్శి కావాలని మనమంతా ఆశించాం. కొన్ని దేశాలు మద్దతు పలికాయి. ఆయన న్యూయార్కులో కార్యదర్శి అయి అక్కడి కబుర్లూ కాకరకాయలూ మనకి చెప్తూంటే మనకి తియ్యగా, పుల్లగా వినసొంపుగా వుండేవి. కాని బన్ కె మూన్ అనే ఆయన కార్యదర్శి అయిపోయారు. అటు తర్వాత ఈ అందమయిన ఉద్యోగి మనమంతా యిచ్చిన మద్దతుకి మురిసి, అది తన పరపతిగా అపార్థం చేసుకుని– ఈ అందమయిన మేధావి ఇండియా వచ్చి – తన రాష్ట్రానికి వెళ్ళి– మొదటి సారిగా ఖద్దరు కండువా ధరించి– దేశభక్తి కబుర్లు దంచి "తెలివైన వాడు, ఉండదగిన వాడు'అని వోటర్ ని మెప్పించి, ఢిల్లీ అధిష్టానానికీ ఇలాంటి దురభిప్రాయమే కలిగించి మంత్రి అయిపోయాడు.

ఆయన ఈ మధ్యనే అయిదారు ఖద్దరు కండువాలు కొన్నారుకాని– ఎక్కువగా ఖరీదయిన అమెరికా సూట్లూ, అమెరికా మార్కు షర్టులూ ధరిస్తారు. అమెరికా మార్కు ఆలోచనలే చేస్తారు. ఇంగ్లీషు కూడా అమెరికా ధోరణిలోనే మాట్లాడుతారు. అంతేకాదు. మంత్రి అయితే అయారుకాని– వారికి భారతీయుల పట్ల, రాజకీయ నాయకుల పట్ల, ఇక్కడి విమాన సంస్థల పట్ల– అమెరికా ఆస్ట్రేలియావారికున్న చిన్న చూపే వుంది. ఈ మధ్య ఎన్నికలు కనుక "మెరుగయిన' ప్రశంసల్ని గుప్పించారుకాని– వారికి భారతీయులు "గొడ్లు'వంటి వారని, ముఖ్యంగా విమాన సంస్థలు గొడ్ల చావిడీలు నడిపే పాలెగాండ్రని– యిలాంటి సదభిప్రాయాలున్నాయి.

అవడానికి మంత్రి అయారే కాని– వారికి మంత్రులుండే బంగళాలు నచ్చవు. వారు బతికే ధోరణి నచ్చదు. వారికి రాజకీయ వాతావరణం రణగొణ ధ్వనిలాగవుంటుంది. వారి ఏకాంతానికి భంగం కలుగుతుంది. ప్రణబ్ ముఖర్జీ వంటి పెద్దాయన చెప్పారు కనుక– హొటల్ గది ఖాళీ చేశారుగాని వారికి తాజ్ హొటళ్ళలో "సూట్'లలో వుండాలనే వుంటుంది.

ఖర్చులు తగ్గించమన్న పెద్దాయన పిలుపుకి గతిలేక స్పందించి "సరే, నేనూ నలుగురిలాగే విమానాల్లో గొడ్లచావిడి క్లాసులోనే ప్రయాణం చేస్తాను" అని సరిపెట్టుకున్నారు. డబ్బు తగినంత లేని, గత్యంతరం లేని, పరిస్థితులకు తలవొంచే మామూలు తరగతి భారతీయులందరూ వారికి "గొడ్లు'లాగ– చేసే తరగతి వారికి "గొడ్ల తరగతి'లాగ కనిపిస్తుంది.(వారామధ్యనే ఈ గొడ్ల తరగతిలో కేరళ వెళ్తూ హాయిగా నిద్రపోయిన దృశ్యాన్ని ఓ అమెరికా ఫొటోగ్రాఫర్ పత్రికలో ప్రకటించారు. అయితే అది తప్పనిసరిగా గొడ్లచావిడిలో నిద్ర ముంచుకొచ్చిన సందర్భం అయివుండొచ్చు.)

ఇవాళ వారి "గొడ్ల' హాస్యాన్ని విని ఆనందించలేనివారికి క్షమాపణ చెప్తూ వారు చెప్పిన వివరణ అనిర్వచనీయం. వారు "గొడ్లు' అన్నది ప్రయాణీకుల్ని కాదట. విమాన సంస్థలు ప్రయాణీకుల్ని గొడ్లలాగ చూస్తున్నారట. మరి వారా మధ్య కేరళ వెళ్ళినప్పుడు ఏ గొడ్డుకిచ్చే మర్యాదలు



చేశారో వారే తెలియజేయాలి. కొన్ని లక్షల గొడ్లు ఈ దేశంలో ప్రతీ రోజూ ఇవే చావిళ్ళలో ప్రయాణం చేస్తున్నాయనీ, ఆ గొడ్ల జాబితాలో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి వంటి వారున్నారని– ఏతావాతా మన దేశంలో "గొడ్ల'కి పవిత్రమైన స్థానం వున్నదని– ఈ అమెరికా గొడ్డుకి తెలీదు.

క్షమాపణ చెప్తూ వారన్న మాటలు మనకి మరింత ఆనందాన్ని కలిగిస్తాయి. "ప్రజలు హాస్యాన్ని అవగాహన చేసుకుని ఆనందిస్తారన్న నా ఊహ తప్పని నేను తెలుసుకున్నాను. నా మాటల్ని వక్రీకరించేవారితో మాట్లాడకూడదని యిప్పుడర్థమయింది" అంటూ తాను "గొడ్లు' అన్నది వ్యక్తుల్ని కాదని,ఎవరూ ఎదిరించలేని, పరిష్కరించలేని "సమస్య'లని విమర్శకులు అర్థం చేసుకోవాలి' అని అన్నారు. ఎంత గొప్ప అన్వయం!

ఇంత తెలివైన మేధావులు యిన్నాళ్ళూ మన మంత్రి మండలిలో లేనందుకు విచారిస్తూ–వారు ఉటంకించినట్టుగానే యిలాంటి వ్యక్తి మంత్రికావడం ఢిల్లీకి కొత్త గొడ్డు (వారి మాటల్లోనే "సమస్య' అనే అర్థం లోనే) వచ్చినందుకు ఆనందిద్దాం. అయితే గొడ్డుకో తెగులు వుంటుందన్నది సామెత కనుక


ఏకాంతమూ, వ్యాయామమూ కావలిసిన ఇలాంటి "అమెరికా' భారతీయుల్ని మనమంతా బతికే గొడ్లపాకల్లోకాక ఏ అండమాన్ లోనో, లేదా ఏ మాలీ దీవుల్లోనో నివసించే అవకాశం కల్పించాలని, వీరి మార్కు హాస్యాన్ని ఆస్వాదించే స్థాయికి ఈ దేశం పెరిగే వరకూ వీరి ఏకాంతాన్ని ఢిల్లీ అధిష్టానం కాపాడాలని మనం ఆశిద్దాం. భారతీయ "గొడ్ల' పాకల్లో అమెరికా "గొడ్లు' నివసించడం "పాడి' కాదు. (పాడిని న్యాయం అని వాడుకున్నా,'పశు సంపద' అని అర్థం చేసుకున్నా నా కభ్యంతరం లేదు.)

★★★★★★★★★★ ★★★★★★★★★ ★★★★★★★★★ ★★★★★★★★★★

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Sept 28,2009) Remembering S.Varalakshmi ఎస్.వరలక్ష్మి అస్తమయం

"బాలరాజు' సినీమాని నా తొమ్మిదో యేట మా అమ్మ వొడిలో కూర్చుని చూశాను విశాఖపట్నం మంగరాజుగారి పూర్ణా హాలులో. అది ఎస్.వరలక్ష్మి గారి మొదటి సినీమా. ఆ రోజుల్లో సినీమా అంటే ఓ వింత ప్రపంచంలోకి తొంగి చూడడం లాంటిది. నటీనటులు ఏ గంధర్వ లోకం నుంచో దిగివచ్చినట్టు అబ్బురంగా వుండేది. విభ్రమంతో, చొంగలు కారుతూ ప్రేక్షకులు చూసేవారు. వారిలో ఓ తొమ్మిదేళ్ళ కుర్రాడూ ఉన్నాడు. మరో పద్నాలుగేళ్ళ తర్వాత ప్రారంభమయి– దాదాపు బాలరాజులో పనిచేసిన అందరితోనూ సాహచర్యం లభించింది నాకు. అది జీవితం అల్లిన అందమయిన పడుగు పేకల జవుళి. నా రేడియో ఉద్యోగంలో ఒక పాట నన్నెప్పుడూ వెన్నాడుతూండేది. బాలాంత్రపు రజినీకాంతరావుగారి రచన. వరలక్ష్మి గారి గొంతు. "ఊపరె ఊపరె ఉయ్యాల, చిన్నారి పొన్నారి ఉయ్యాల''– అదీ. ఎన్నిసార్లు విన్నానో! నేనూ నా ధోరణిలో పాడుకునేవాడిని.



నాకంటె వరలక్ష్మి గారు 14 సంవత్సరాలు పెద్ద. జీవితంలో వైచిత్రి ఏమిటంటే మేమిద్దరం భార్యాభర్తలుగా కనీసం మూడు చిత్రాలు చేసిన గుర్తు. "శ్రీవారు'లో తొలి సన్నివేశం మరీ రుచికరమైనది. నేను భార్యా విధేయుడిని. ఓ భక్తురాలు శ్లోకాలు చదువుతోంది. పూజ అయాక "ఏవండీ' అని గావుకేక పెట్టింది. రెండు కాళ్ళు భయంభయంగా వచ్చాయి. మెట్లున్న చిన్న వేదిక మీదకు ఎక్కమంది. శ్రమ లేకుండా భర్త కాళ్ళకి నమస్కరించి తరించింది ఆ పతివ్రతా రత్నం. ఆమె వరలక్ష్మి. నేను భర్త. అదీ సినీమాలో మా యిద్దరి పరిచయం.

ఆవిడకి రేడియో పాటని గుర్తు చేశాను. కాని జ్ఞాపకం రాలేదు. ఎప్పటి పాట! 40 ఏళ్ళు పైన గడిచిపోయాయి. జీవితంలో ఎన్నో అనుభూతులు ముసురుకున్నాయి. సాహిత్యం గుర్తు చేశాను. నా ధోరణిలో పాడి వినిపించాను. అందుకుని మెల్లగా అన్నారు. ఇలాంటి సందర్భం కలిసివస్తుందని ఊహించనివాడిని. పొంగిపోయాను. షాట్ కీ షాట్ కీ మధ్య ఆవిడని బతిమాలి పద్యాలో పాటలో పాడించుకునేవాడిని. మూడ్ వున్నప్పుడు పాడేవారు. గాయనీమణులు సుశీల, జానకి,చిత్ర పద్యం చదివినా, పాటపాడినా మధురంగా వుంటుంది. సందేహం లేదు. కాని వరలక్ష్మమ్మగారు పద్యం చదివితే అందులో నాటకీయత ఉట్టిపడే గమకం తెలుస్తూంటుంది. ఈ గుణం కొంతలో కొంత పి.లీల గొంతులో కనిపిస్తుంది. ముఖ్యంగా ఆ బేస్, రేంజ్ ఆమెకే ప్రత్యేకం. ఇంతకు మించి నేనేం చెప్పినా మిత్రులు వి.ఏ.కె.రంగారావుగారు నా మీదకి దూకుతారు. ఉత్తరమయినా రాస్తారు. లేదా ఇంటికొచ్చి తగాదా పెట్టుకుంటారు.



నేను నటించే సినీమాలో కలిసేటప్పటికి ఆమె జీవితంలో చాలాభాగం గడిచిపోయింది. ఏదో పిలిచారు కనుక– వేసే వేషాలు. లేదా ఎంతో కొంత ఆదాయం కలిసివస్తుందనో. షూటింగ్ కి ఆమె యింటికి వెళ్ళి కారెక్కించుకునేవాడిని. "నా జీవితమే పెద్ద సినీమా మారుతీరావుగారూ" అనేవారావిడ. నా కంటె సీనియర్ కనుక, కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది కనుక ఆ జీవన విషాదాన్ని కావాలనే తాకేవాడిని కాదు.

రావుగోపాలరావుగారింట్లో వారి శ్రీమతి దేవీ నవరాత్రుల పూజలు జరిపేవారు. అక్కడికి వరలక్ష్మి గారు వచ్చినప్పుడు మా ఆవిడ కలుసుకుంది. కాంభోజిలో దీక్షితార్ కీర్తన్ "మరకతవల్లీం" అద్భుతంగా పాడారట. "నేను మీ ఫాన్ నమ్మా" అని మా ఆవిడ మురిసిపోతే "నేను మీ ఆయన ఫాన్ ని" అన్నారట. ఈ మాటని పదే పదే గుర్తు చేసుకుని గర్వపడుతూంటుంది మా ఆవిడ.

ఒకప్పుడు త్యాగరాజ భాగవతార్ తో, శివాజీతో, ఎన్టీ ఆర్ తో ఆమె నటన, పాడిన పాటలు చిరస్మరణీయాలు. 1947 లో పలనాటి యుద్ధంలో మాంచాల, 1954 నాటి సతీ సక్కూబాయి, 1957 నాటి సతీ సావిత్రి, మహామంత్రి తిమ్మరుసు, వీరపాండ్య కట్టబొమ్మన్, వేంకటేశ్వర మహాత్మ్యం వంటి చిత్రాలతో తెలుగు, తమిళ, కర్ణాటక దేశాలలో అపూర్వమైన ఖ్యాతిని ఆర్జించారు. ఈ తరం నటీమణులకు– ఆమాటకి వస్తే– నటులకు కూడా అర్ధంకాని గొప్ప screen presence ఆమెది. అది ఒక aura.

కీర్తికి కూడా ఒకొక్కప్పుడు కాలదోషం పడుతుంది. ఒక చిన్న సందర్భం గుర్తొస్తుంది. ఓసారి షూటింగ్ నుంచి ఇంటికి వస్తున్నాం. ఉన్నట్టుండి తేనాంపేట జంక్షన్ దగ్గర కారుని నిలిపేశాడు పోలీసు. కారు తప్పుతోవలో వచ్చింది. డ్రైవర్ ని పోలీసు నిలదీస్తున్నాడు. కారులో వరలక్ష్మమ్మగారు కనిపిస్తూనేవున్నారు. ఆమె తమిళనాడులో ఎంతో ప్రాముఖ్యాన్ని సాధించిన విదుషీమణి. ఆవిడ సమాధాన పరచబోతున్నారు. కాని పోలీసు డైవర్ తోనే మాట్లాడుతున్నాడు. రెండు గజాల దూరంలో వున్న వ్యక్తిని విస్మరించడం, గుర్తు పట్టనట్టు మాట్లాడడం మహానుభావులకీ, పోలీసులకే సాధ్యం. కాకపోతే ఆమె ప్రఖ్యాతిని తెలియని కుర్ర వయస్సువాడయినా అయి వుండాలి. ఉన్నట్టుండి వరలక్ష్మి గారు పదిరూపాయల నోటు తీసి పోలీస్ చేతిలో పెట్టారు. అంతే. బంజరులో పచ్చదనంలాగ అతని ముఖం మీద చిరునవ్వు మొలిచింది. కారు కదిలింది.

కీర్తిది దుర్మార్గమయిన రుచి. నిరుపరాయ్ కీ, ఐశ్వర్యారాయ్ కీ కాలం ఆ రుచిని వేర్వేరుగా పలకరిస్తుంది. కాని డబ్బు రుచి ఏనాటికీ మారాదు.

ఆ మధ్య వరలక్ష్మమ్మగారు అయ్యప్పస్వామి గుడి దగ్గర యింటికి మారారని విన్నాను. వై.జి.మహేంద్ర ఏదో సభలో ఆనాటి నటీమణులందరినీ ఒక వేదిక మీద కలిపాడు. వరలక్ష్మమ్మగారిని కలుసుకొందామని ఫోన్ చేశాను. ఎవరో తమిళం మాత్రమే తెలిసిన గొంతు ఫోన్ ఎత్తింది. నా గురించి చెప్పాను. ఆవిడ ఆరోగ్యం బాగులేదన్న విషయం తెలిసింది. ఎప్పుడు కలవొచ్చు? సమాధానం నా కర్ధం కాలేదు. నా "తెలుగు పరపతి' ఆ తమిళ గొంతుకి అందలేదు.

నా చిన్నతనంలోనే వెండి తెరమీద బంగారు పంటలు పండించిన ఓ విలక్షణమయిన నటీమణి, గొంతులో నాటకరంగపు హుందానీ, మాధుర్యాన్నీ నిలుపుకున్న నటీమణి బతికుండగానే ఈ తరానికి దూరమయింది. 22 సెప్టెంబరున కేవలం జ్ఞాపక మయిపోయింది.

★★★★★★




## (Oct 05,2009) Two Crimes రెండు నేరాలు – రెండు న్యాయాలు

రెండు ఆసక్తికరమైన సంఘటనలు ఈ మధ్య జరిగాయి. రెండింటికీ చిన్న పోలిక వుంది. పెద్ద వైరుధ్యముంది. రెండింటిలోనూ నేరం నుంచి పరారి వుంది. సమర్ధన వుంది. చెప్పరాని క్లేశముంది. అర్ధంలేని ఆత్మవంచన వుంది.

అలనాడు రాజీవ్ గాంధీ మారణహోమానికి జరిగిన గూడుపుఠాణీలో భాగమయి, మారణహోమాన్ని సాధించి, నేరస్థుడితోనే కడుపుచేయించుకుని పిల్లని కన్న నేరస్థురాలు– నళిని– 18 సంవత్సరాల తర్వాత చట్టం ప్రకారం తన యావజ్జీవకారాగార శిక్ష ముగిసిందికనుక విడుదలవడం తన హక్కని– ఈ నిర్ణయాన్ని తీసుకోవడంలో జాప్యం చేస్తున్న తమిళనాడు ప్రభుత్వం అలసత్వానికి నిరసనగా జైల్లో నిరాహార దీక్ష చేసింది.

31 సంవత్సరాల కిందట అమెరికాలో 13 ఏళ్ళ అమ్మాయిని రేప్ చేశానని ఒప్పుకున్న గొప్ప నటుడు, దర్శకుడు రొమాన్ పొలాన్ స్కీ– ఈ మధ్య స్విట్జర్లాండు జూరిక్ ఫిలిం ఫెస్టివల్ లో జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకోడానికి వచ్చినప్పుడు అరెస్టయాడు. రేప్ జరిగినప్పుడు అతని వయస్సు 44 సంవత్సరాలు. రేప్ అయినపిల్లకి యిప్పుడు 44 సంవత్సరాలు.

ప్రపంచం అంతా ఒకటయి సానుభూతిని చూపిన సందర్భం – రాజకుమారుడులాంటి రాజీవ్ గాంధీ మారణహోమం. మరికొన్నాళ్ళకి ఆయన నిర్దుష్టంగా ప్రధాని అవుతాడని అందరికీ తెలుసు. తమ రాజకీయ విప్లవంలో పెద్ద పొరపాటు రాజీవ్ గాంధీని హత్య చెయ్యడమేనని శ్రీలంక పులుల సిద్ధాంత వేత్త ఆంటన్ బాలసింగం అనర్ధం జరిగిన ఒకటిన్నర దశాబ్దాల తర్వాత అన్నాడు.

నేరాన్ని కోర్టులో ఒప్పుకున్న రొమాన్ పొలాన్ స్కీ అనారోగ్యంకారణంగా మూడు రోజులు వెసులుబాటుని సంపాదించి అమెరికా దాటేశాడు. రోజ్ మెరీ బేబీ, ది పియానిస్ట్ వంటి అద్భుతమైన చిత్రాలు నిర్మించాడు. పియానిస్ట్ కి ఉత్తమ దర్శకుడుగా ఆస్కార్ లభించినా అమెరికా వెళ్ళలేదు. కాన్ చల చిత్రోత్సవంలో బహుమతిని అందుకున్నాడు.

నళిని కూతురు– 18 ఏళ్ళ అమ్మాయి శ్రీ లంకలో పెరుగుతోంది. భారతీయ చట్టం ప్రకారం విధించిన శిక్షను అనుభవించాను కనుక స్వేచ్ఛ పొందే హక్కు తనకు ఉందని నళిని వాదన. ఇక్కడ మరో విషయం గుర్తు చేసుకోవాలి. ఒక నాయకుని హత్యలో భాగస్వామి కనుక ఆమెకి న్యాయస్థానం ఉరిశిక్షని విధించింది.అయితే సోనియా గాంధీ అనే దయార్ద్ర హృదయిని– అప్పుడామె గర్భవతి కనుక– తన భర్తని చంపినా ఆమెకి శిక్ష తగ్గించాలని విజ్ఞప్తిని చేసింది. తత్కారణంగా ఉరిశిక్ష యావజ్జీవ కారాగారశిక్ష అయింది.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

భారత దేశపు న్యాయ శాస్త్రం ప్రకారం యావజ్జీవ కారాగార శిక్ష అంటే 18 ఏళ్ళు. జైల్లో క్రమశిక్షణ పాటిస్తే శిక్షని తగ్గించే సంప్రదాయం కూడా వుంది.

అయితే ఇలాంటి సౌకర్యాలు అమెరికాలో లేవు. 1968 లో మానవ హక్కుల కోసం పోరాటం సాగించిన అద్భుతమైన ఉద్యమకారుడు మార్టిన్ లూథర్ కింగ్ ని హత్య చేసినందుకు జేమ్స్ ఎర్ల్ రే అనే నేరస్థుడికి న్యాయస్థానం 99 సంవత్సరాల జైలు శిక్షను విధించింది.(నిజానికి ఎర్ల్ రే నేరస్థుడు కాదని, నిజాన్ని కప్పి పుచ్చే కుట్రలో యితన్ని సాకుగా వాడారని ఒక ప్రతీతి ఉంది. నల్లజాతివారి మీద అమెరికాలో జరిగే ఏ నేరం కూడా యితమిత్థమని తేలదు. కెనెడీని చంపిన లీ హార్వీ ఆస్వాల్డ్ నోరిప్పే లోగానే చచ్చిపోయాడు. రాబర్ట్ కెనెడీని చంపిన హంతకుడు నోరిప్పలేదు. తమ అక్కసు తెర్చుకోవడం, చరిత్ర పుటల్ని మూయడం తెల్ల నేరస్థులకి వెన్నతో పెట్టిన విద్య) విచిత్రమేమిటంటే సోనియా గాంధీలాగే ఎర్ల్ రే శిక్షను రద్దు చేయాలని మార్టిన్ లూథర్ సతీమణి కొరెట్టా స్కాట్ కింగ్ అప్పట్లో ఉద్యమం జరిపారు.

ఒక మహానుభావుడిని చంపిన ఒక మామూలు నేరస్థురాలు. ఓ మామూలు అమ్మాయి మీద అత్యాచారం జరిపిన ఓ మహానుభావుడు. శిక్ష అనుభవించి స్వేచ్ఛ తన హక్కని వాదించే నేరస్థురాలు.శిక్షని తప్పించుకుని– గొప్ప కళాఖండాల్ని సృష్టించి– తీరా దొరికిపోయిన నేరస్థుడు– రెండూ రెండు రకాలయిన ఉదాహరణలు.

నేను రొమాన్ పొలాన్ స్కీని చూసాను– దాదాపు 40 ఏళ్ళ క్రితం బెంగులూరు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో. ఆయన "కుల్ డి శాక్"సినీమా చూసి దిగ్భ్రాంతుడునయాను. చాలా అందమయిన నటుడు పొలాన్ స్కీ. నాలాగే పొడుగయిన ముక్కు. ఆయన నటించిన చిత్రమూ చూసాను. ఆయన పత్రికా సమావేశంలో పాల్గొన్నాను.

ఈ రెండు సంఘటనలలోనూ సామాన్య గుణం ఒకటి వుంది. 18 సంవత్సరాలు గడిచాక తన నేరానికి ప్రక్షాలన జరిగి, తాను పవిత్రురాలయి, పదిమందిలాగ బతికే అవకాసాన్ని సంపాదించుకున్నానని నళిని ఉద్దేశం. ఉద్దేశమే కాదు– తన హక్కు అని ఆమె వాదన.

30 ఏళ్ళు గడిచినా, ప్రపంచాన్ని మెప్పించే కళాఖండాల్ని సృష్టించినా చేసిన పాపానికి నిష్కృతి శిక్షని అనుభవించడమేనని న్యాయవ్యవస్థ– ముఖ్యంగా అమెరికా న్యాయవ్యవస్థ ఉద్దేశం.

నళిని చేసిన అద్భుతమైన చర్య కారణంగా –కేవలం రాజీవ్ గాంధీ మాత్రమే కాక మరో 18 మంది దారుణంగా మరణించారు. తమిళ పులుల కక్షతో ఏ విధంగానూ సంబంధం లేని ఈ అనామకుల అనవసర, అనూహ్యమయిన మరణం కాలం గడుస్తున్న కొద్దీ ఆయా కుటుంబాల్ని మరింత దారుణంగా తయారు చేస్తాయి.

కాలం నేరానికి కాల దోషం పట్టిస్తుందని నేరస్థుడి వాదనయితే– కాలం గడుస్తున్నకొద్దీ నష్టపోయిన వారి దీన, హీన స్థితి మరింత దుర్భరమూ దయనీయమూ అవుతుంది. రాజీవ్ గాంధీ మారణహోమంనాడు ఆయనకు దగ్గర్లో ఉన్న పాపానికి చచ్చిపోయిన ఏలుమలై కొడుకు తండ్రి వుంటే



డాక్టరయేవాడేమో! తండ్రి పోవడం వల్ల తల్లి వంటపని చేసుకుని కొడుకుని గుమాస్తాగా చేయగలిగిందేమో! ఈ దారుణాన్ని ఆ కుటుంబం జీవితాంతం మర్చిపోలేదు. ఇది ఒక కుటుంబం కథ అయితే మనకు తెలీని 18 కథలున్నాయి. వారేనాటికీ హంతకుల్ని క్షమించలేరు.

అలాగే రొమాన్ పొలాన్ స్కీ నేరాన్ని– నష్టపోయిన  ఈనాటి 44 ఏళ్ళ స్త్రీ మానసిక స్థితితో, ఆమె కోల్పోయిన మనశ్శాంతితో బేరీజు వెయ్యాలి.

నేరాలు క్షణికాలు. ఆకస్మికాలు. కాని వాటి పర్యవసానాలు శాశ్వతం, పరివ్యాప్తం, సమగ్రం. నేరం ఒకరికి జ్ఞాపకం. మరొకరికి వెంటాడే పీడకల.

నళినికీ, పొలాన్ స్కీకీ వారి దుశ్చర్యల పర్యసానాన్ని నిర్ధారించే, నిర్ణయించే హక్కులేదు.

★★★★★★★

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Oct 12,2009) Natural Calamities విపత్తు – విపరీతం

చరిత్రలో ఎన్నడూ వూహించని విపత్తు ఆంధ్రరాష్ట్రంలో జరిగింది. కృష్ణా, గుంటూరు, మెహబూబ్ నగర్, కర్నూలు, అనంతపురం జిల్లాలలో కృష్ణా, తుంగభద్ర నదీజలాలు సృష్టించిన భీభత్సం భయానకం, నష్టం హృదయ విదారకం.

దశాబ్దాల కిందటి మాట. అప్పటి అమెచ్యూర్ నాటక రంగ ప్రముఖుడు, మహానటుడు కె.వెంకటేశ్వరరావు కొడుకు పోయాడు. ఈ విషయం తెలీని రేడియో అధికారులు ఆయన్ని రేడియో నాటికలో నటించడానికి పిలిచారు. అప్పట్లో రేడియో ప్రసారాలు సరాసరి సాగేవి. రికార్డింగుల్లేవు. కొడుకుని పోగొట్టుకున్న తండ్రి పాత్రని వెంకటేశ్వరరావు పోషించాలి. ప్రసారంలోనే బావురుమన్నాడు వెంకటేశ్వరరావు. అప్పుడు ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.ఎన్.మూర్తిగారికి తెలిసింది అతనినష్టం. కాని ఎదురుగా ప్రసారం జరిగిపోతోంది. ఇప్పుడేం చెయ్యాలి? అతన్ని ఎలా ఓదార్చాలి? ఆలోచించి, ఇద్దరు వయొలినిస్టులను స్టుడియోలోకి పంపి అతని దుఃఖాన్ని సంగీతంతో అలంకరించారు.

నేడు మన దేశంలో చాలామంది మూర్తిగారి వంటివారున్నారు. అయితే వారు గత్యంతరం లేక చేశారు. కాని నేటి తరం మూర్తులు– తెలిసి దుఃఖాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

హిరోషిమా, నాగసాకీ మీద ఆటంబాంబులు పడితే జపాన్ ప్రభుత్వం ముందు చూపుతో సరైన జాగ్రత్త తీసుకోలేదని మైకు ముందు మాట్లాడవచ్చు. 116 సంవత్సరాల చరిత్రలో కృష్ణా నదికి కనీ వినీ ఎరగని వరదలొస్తే ప్రభుత్వం ఎందుకు ముందు జాగ్రత్త తీసుకోలేదని మాట్లాడినవారున్నారు. నేను కాంగ్రెసువాదిని కాదు. ఏ పార్టీ తరఫునా మాట్లాడబోవడం లేదు.

సమాచార యంత్రాంగం ధర్మమాంటూ ఇవాళ రాబోయే విపత్తు నుంచి ప్రాణాలను కాపాడ గలిగారు. సమాచార యంత్రాంగం లేని రోజుల్లో– శ్రీశైలం నుంచి వచ్చే నీరు 36 గంటల్లో ప్రకాశం వంతెన చేరుతుందని చెప్పే మార్గం ఇదివరకు లేదు. టెలిఫోన్ల ద్వారా అధికారులకు చెప్తే వారు టముకు వెయ్యడమో, స్థానికంగా ప్రకటనలో చేసేవారు. అర్థం చేసుకున్నవారు జాగ్రత్త పడేవారు. మీదకు విపత్తు ముంచుకొచ్చేదాకా కొందరు కదిలేవారు కాదు. ఫలితం ప్రాణ నష్టం. ఇవాళ ఇన్ని ఛానళ్ళు గోలపెడుతూంటేనే ఇళ్ళు వదిలి రానివారున్నారు. ఏమయినా సమాచార యంత్రాంగం పుణ్యమాంటూ ప్రాణ నష్టం తప్పింది.

అయినా ఈ విపత్తులో ప్రజల ప్రాణాలను కాపాడడం సాధ్యమయింది. ఇది గొప్ప విషయం. తర్వాతి భాధ్యత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం. తర్వాత ఆస్తుల మాట. బతికుంటే బలుసాకు సామెతకదా? ఇలాంటి సందర్భంలో ఛానళ్ళ బాధ్యత– ప్రజలు భీతావహులుకాకుండా వారిని సముదాయించడం. ఒకవేళ పరిస్థితి విషమంగా వున్నా– ప్రాణం పోయే రోగికి డాక్టర్ ఇచ్చే సముదాయింపులాంటిదది.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఛానళ్ళు నెగిటివ్ ఆలోచనని ఫిల్టర్ చేసి, వీలయినంత ఆశనీ, ఉపకార ధోరణినీ కలిగించాలి. కారణం కోట్ల మంది చూసే ఒక ప్రసార మాధ్యమం సమాజాన్ని కకావికలు చెయ్యగలదు. కష్టంలో చేతులు కలిపి నిలబెట్టనూ గలదు.

పుంఖాను పుంఖంగా పెరిగిపోతున్న ఛానళ్ళకు నేటి స్థితి కోతికి కొబ్బరికాయలాగ దొరికింది. కొన్ని చానళ్ళు ఆయా పార్టీలవి. కనుక వారికి ఉపకారం కంటె ప్రచారం ప్రదమ లక్ష్యం. కాని మిగతా ఛానళ్ళూ దాదాపు ఆ పనే చేశాయి. Sensationalism undercuts the truth and spreads panic.

ఒక ఛానల్ ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోసింది. మరో ఛానల్ తాము కనీ వినీ ఎరగని సేవ చేస్తున్నామని రొమ్ము విరుచుకుంది. మరో ఛానల్ సినీమా ప్రోగ్రాంల మధ్య వరద భీభత్సాన్ని నంజుకుంది.

కాని సరదా అయిన విషయాలు ఇక్కడ చెప్పాలని వుంది:

ఒకావిడ మైకు ముందు చెప్తోంది: మాకు పంచిన అన్నం పొట్లాలలో ఉప్పు ఎక్కువయిందండీ.

మరొకావిడ: అల్లక్కడ ఎక్కడో పంచుతున్నారండి. మేం వెళ్ళి తీసుకోవాలంటండీ.

ఒకావిడ: ఆ పొట్లాలు తింటే మా పిల్లలు ఏమయిపోతారోనని భయంగా వుందండీ.

ఓ ఇంటి డాబా మీద తలదాచుకొన్న బాధితుడు: ఈ ప్రభుత్వం ఒక్కరూ మా దగ్గరికి రాలేదు.

మరొకడు: ఈ ప్రభుత్వం ఏం చేస్తోందని అడుగుతున్నాను!

నారా చంద్రబాబు నాయుడు: (లక్షల గ్రామాలు నీటిపాలయి, వందల గ్రామాలు ముంపు అయాక) కనకదుర్గమ్మ ఈ జిల్లాను, మల్లిఖార్జునస్వామి కర్నూలు జిల్లాను కాపాడారు.

అయితే అందరిలోకీ నా అభిమాన నాయకులు తెలంగాణా రాష్ట్ర సమితి అద్యక్షులు కె.చంద్రశేఖరరావుగారు. వారెప్పుడు, ఏది మాట్లాడినా నాకు కితకితలు పెట్టినట్టుంటుంది.

వారి ఉవాచ:




"నా కొడుకుల్లార.... దమ్ముంటే నా సవాలును స్వీకరించండి... దమ్ముంటే రండి" ఎందుకట? పబ్లిక్ గార్డెన్ లో లక్షమందితో సభ చేసి ఛీఫ్ ఇంజనీర్లను పిలిస్తే ప్రాజెక్టులపై బహిరంగ చర్చ జరుపుతారట.

తాను తప్పయితే పబ్లిక్ గా ఉరిపోసుకుంటారట.

(తెలంగాణాఉద్యమంలో ఎన్నిసార్లు "ఉరి'ని ఫణంగా పెట్టారు! రాని తెలంగాణాకు ఆయన ప్రాణాలు ఎన్నిసార్లు "ఉరి' కి గురయేవి!)

మిస్టర్ పొన్నాల లక్ష్మయ్యా! నీకు చీములేదు.... నెత్తురులేదు... ఒక్క నాలుక లేదు... ఆరు నాలుకలున్నాయి.

–(ప్రదేశ్ కాంగ్రెసు అద్యక్షుడు డి.శ్రీనివాస్ తో) నువ్వు నా కాళ్ళు కడిగి నీళ్ళు నెత్తిమీద చల్లుకున్నా, కాళ్ళు మొక్కినా కాంగ్రెసులోకి వెళ్ళే ఖర్మ నాకు లేదు. (అయితే కాంగ్రెసుతో చెయ్యి కలిపే ఖర్మ వేరే విషయమేమో. దానికి ఎవరూ కాళ్ళు కడగనక్కరలేదేమో!)

అన్నిటికన్నా గొప్ప విషయం ఈ కిందది:

హిందూపూర్ లో 200 ఇళ్ళు కూలాయి. ఎత్తయిన ప్రదేశంలో 40 ఎకరాల పోరంబోకు ఉన్నదట. బంజారా హిల్స్ లోని తన బంగళాని విక్రయించి హిందూపూర్ లో 200 మందికీ ఇళ్ళు కట్టించి యిస్తారట!!!

"నేను ఈ రాత్రే హైదరాబాదు చేరుకుని రాత్రి 10 గంటల్లోపు సీయం రోశయ్యకు ఓ లేఖ రాస్తా. మళ్ళీ తిరిగి వచ్చి నేనే పట్టా సర్టిఫికేట్లు యిస్తా. అప్పుడు కృష్ణా కాదుగదా దాని తాత వచ్చినా యిళ్ళు మునగవు."

ఇంతగా అరిటిపండు వొలిచినట్లు మరే నాయకుడూ నాకు తెలిసి ఉపన్యాసాలు ఇవ్వలేదు. అయితే ఈ పాటికే తెలంగాణాలో ప్రతి వ్యక్తి చేతిలోనూ చంద్రశేఖరరావుగారు వొలిచి పెట్టిన అరిటిపళ్ళు వున్నాయ్. అయితే అవి నోటిదాకా పోవడం లేదు. బోలెడు ఉరితాళ్ళున్నాయి. పట్టా సర్టిఫికేట్ల కోసం ఎదురుచూపులున్నాయ్.

ఫలితాన్ని కళ్ళకు కట్టినట్టు చూపడం ఒక కళ. ఆ కళను వంటబట్టించుకోవడానికి నన్నడిగితే– రోశయ్య, చంద్రబాబు, చిరంజీవి– ఆ మాటకి వస్తే మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ కూడా చంద్రశేఖరరావు బడిలో చేరాల్సిందే.

అయితే ఆయన పెట్టుబడి తెలంగాణా తిట్లు. వాటిని వంట బట్టించుకోడానికి ఈ నాయకులు మరో జన్మ నెత్తాలి.

★★★★★★★

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Oct 19,2009) New Wave కొత్తనీరు

ఈ మధ్య హైదరాబాదులో టీవీ చూస్తూ ఓ కొత్త సినీమా శీర్షిక కనిపించగానే ఆనందంతో హాహాకారాలు చేశాను. ఆ చిత్రం పేరు: "సారీ, మా ఆయన ఇంట్లో వున్నాడు"

దాదాపు 27 సంవత్సరాల క్రితం "ఇంట్లో రామయ్య- వీధిలో కృష్ణయ్య" పెద్ద హిట్ అయినప్పుడు చాలా మంది చాలా రకాలుగా మెచ్చుకున్నారుగాని ఒకే ఒక్క సమీక్ష నాకు బాగా గుర్తుండిపోయింది. అది చేసింది నిర్మాత నవతా కృష్ణంరాజుగారు. "ఆ సినీమాలో చిన్న బూతు వుందండీ. అది ఆడియన్స్ కి బాగా పట్టింది" అన్నారు.

సమాజంలో రంకు నడుపుతూ పెద్దమనిషిలాగ చెలామణీ అయే ఓ దొంగముండా కొడుకు, పెద్దమనిషి అయివుండీ పెద్దమనిషినని పెళ్ళాం దగ్గరే నిరూపించుకోలేని నిస్సహాయుడైన పెద్దమనిషి కథ అది. అందులో నేను దొంగముండా కొడుకుని. "మాపల్లెలో గోపాలుడు" లో పెద్ద పులుసు, చిన్న పులుసు శృంగారం వాటా కూడా నాదే. ఈ 27 సంవత్సరాలలో బూతు పెరిగి పెరిగి యిన్నాళ్ళకి విశ్వరూపం దాల్చింది.

ఎన్నో దశాబ్దాల క్రితం "బాలరాజు' చిత్రంలో కస్తూరి శివరావు "నా అప్పడాల కర్రా, నా ఆవకాయ బద్దా" అని పాట పాడితే పెద్దమనుషులు ఆ రోజుల్లో బుగ్గలు నొక్కుకున్నారు.

ఈ రోజుల్లో తెరమీద సంభోగం మినహా అన్ని భంగిమలూ ఏమీ సందిగ్దం లేకుండా చూపితే ప్రేక్షకులు కేరింతాలు కొడుతూ ఆనందిస్తున్నారు. మన సంస్కృతిలో చాలా మార్పులు వచ్చినట్టే- అభిరుచుల్లో, అభిప్రాయాల్లో, దృక్పధాలలో, అలవాట్లలో, విశృంఖలత్వంలో ఎన్నొ రకాల మార్పులు వచ్చాయి.

వ్యక్తుల మధ్య సంబంధాలలోనూ మార్పులు వచ్చేశాయి. ఇదివరకు పనిమనుషులు "అయ్యగారు, అమ్మగారు' అనేవారు. మొన్న ఓ పనిమనిషి వచ్చింది. జీతం గట్రా మాట్లాడుకుంటూ "అంకుల్ ఏం చేస్తారు?' అనడిగిందట మా ఆవిడని. ఆ పనిమనిషి అంకుల్ వాళ్ళాయనేనని మా ఆవిడకి అర్ధం కావడానికి చాలా సమయం పట్టిందట. ఆ మధ్య వైష్ణోదేవి యాత్రకి వెళ్ళాను. డోలీని మోసే బోయీలు చక్కగా "అంకుల్, కాస్త పక్కకి జరగండి" అని నాతో వరస కలుపుకున్నారు. "మేనళ్ళుల్లా, జాగ్రత్తగా తీసుకువెళ్ళండి' అందామని ఆవేశం వచ్చిందికాని "నెవ్యూలూ" అంటే వాళ్ళకి అర్ధం కాదేమోనని ఊరుకున్నాను.

ఇప్పుడిప్పుడు గర్ల్ ఫ్రెండూ, బోయ్ ఫ్రెండూ ఉండడం వ్యభిచారం అనిపించుకోదు. అభిరుచి, ఫాషన్ అనిపించుకొంటుంది. ప్రపంచ చలన చిత్రోత్సవాలలో విదేశీ చిత్రాలను చూస్తూంటాను. చాలా దేశాలలో- ఇరాన్,ఇండియా వంటి వెనుకబడిన దేశాలలో తప్ప- సెక్స్ ఆటవిడుపు, వినోదం, జీవితంలో విసుగుదల నుంచి విముక్తి, ఓ గేలం, ఓ ఎర, ఓ శక్తి, ఓ ఆయుధం. అప్పుడెప్పుడో మన దేశంలో స్త్రీ పురుషుల మధ్య సెక్స్




ని సమాజం ఉత్సవంలాగ జరిపే ఘట్టం ఇప్పటికీ కొందరు జరుపుతున్నారు. శోభనం వివాహంలో ఓ భాగం. సెక్స్ కీ వారసత్వానికీ, వంశాభివృద్ధికీ, సంప్రదాయానికీ, ముందు తరాల జీన్స్ కీ లంకె వుందని భావించే "వెనుకబడిన' జాతి ఇంకా మనమధ్య ఉంది. ఏడు తరాల జీన్స్ ఏదో తరంలో తప్పక నిలదొక్కుకుంటాయన్నది శాస్త్రీయంగా నిరూపణ అయిన సత్యం. వివాహంలో నూతన వధూవరులు తలంబ్రాలు పోసుకున్నప్పుడు వరుడు ఓ మంత్రం చెప్తూ వధువు తల మీద తలంబ్రాలు పోస్తాడు. "ప్రజామే కామస్సమృధ్యతామ్'అంటాడు. నేను కోరిన సంతానాలు సమృద్ధిగానుండుగాక- అని దానర్థం.

నక్షత్రాల హొటళ్ళలోనో, పార్కుల చెట్ల నీడల్లోనో అబ్బాయిలూ అమ్మాయిలూ ఇలాంటి దుర్భాషలాడతారనుకోను. ఆ మధ్య ఓ పత్రిక నన్ను ఇంటర్వ్యూ చేస్తున్నప్పుడు ఓ ప్రశ్న అడిగిందావిడ. "2050 కన్యాశుల్కమా? వరకట్నమా? సీనేంటంటారు?' అని. "అసలు వివాహ వ్యవస్థ వుంటుందో లేదో" అన్నాను. ఇది చదివిన – బొత్తిగా చదువుకున్న పెద్దమనిషి- కందాళం పార్థసారధి అనే ఆయన తన కూతురు పెళ్ళి శుభలేఖ లోనే భాగంగా మన వివాహ వ్యవస్థ వైభవాన్ని ఉటంకిస్తూ "పెళ్ళి పుస్తకం'గా ముద్రించి అందరికీ పంచాడు. ఇలాంటి అమాయకుల్ని మనం సులువుగా క్షమించవచ్చు.

ఏతావాతా, నాకు నచ్చిన సినీమా శీర్షిక స్ఫూర్తితో మరికొన్ని కొత్త చిత్రాల పేర్లని సూచిస్తున్నాను. "గదివెనుక గొళ్ళాం తీసే వుంటుంది'', "అయ్యో, గదిలో జాకెట్టు మరిచిపోయాను, "మళ్ళీ...అప్పుడేనా!", "కిటికీ మీద సెల్ ఉండిపోయింది చూడు', "ఆ తలుపు గొళ్ళాం పెట్టు", "మా ఆయన మళ్ళీ గొడవ చేస్తున్నాడు", "ఈసారి ఎక్కడ కలుద్దాం?"

నేను సినీమాలు రాసే రోజుల్లో మంచి టైటిల్ పెడితే నిర్మాత నాకు మంచి వాచీ కొనిచ్చే సంప్రదాయం ప్రారంభించాను- మనుషుల్లో దేవుడు, మరపురాని తల్లి, దేవుడు చేసిన పెళ్ళి-ఇలాంటివి. ఇప్పుడలాంటి దిక్కుమాలిన టైటిల్స్ పెడితే వాచీలు మాటేమోకాని వీపు వాచిపోతుంది. అయినా అలాంటి ఇబ్బందులు లేవు. "ఛీ, మళ్ళీ ఆమాటంటే మూతి మీద తంతాను" అన్నామనుకోండి. ఇందులో నాలుగయిదు సినీమా టైటిల్స్ వున్నాయ్. "ఛీ'',"మళ్ళీ ఆమాటంటే", "మూతి మీద", "తంతాను". ఇంకా మాట్లాడితే "మళ్ళీ" "ఆ మాటంటే" రెండు టైటిల్స్ గా పనికొస్తాయి.

చివరగా ఒక్క మాట. "సారీ, మా ఆయన ఇంట్లో వున్నాడు" సినీమాను నేను తప్పకుండా చూస్తాను. ఆవిడెవరో, వాళ్ళాయన ఆ రోజు ఇంట్లో ఎందుకున్నాడో, సారీ చెప్పాల్సిన పెద్దమనిషి సౌందర్యం ఎలాంటిదో- యివన్నీ నాకు ఉత్సాహాన్నిచ్చే విషయాలు. కేవలం టైటిల్ తో నిర్మాత నా వాటా వంద రూపాయల్ని కొట్టేశారు!

అయ్యో, చేసుకున్నవాడికి చేసుకున్నంత!

★★★★★★★




## (Oct 26,2009) Modern Gods కొత్తదేవుళ్ళు

ఈ మధ్య ఓ వార్త చదివాను. మీరత్ లో మీనాక్షిపురం అనే గ్రామంలో (నిజానికి యిలాంటి పేరున్న గ్రామం దక్షిణాదిన వుండాలి) సైనీ అనే తెగవారు ఈ దీపావళికి కొత్తరకం దేవుడి బొమ్మలు తయారు చేస్తున్నారట. ఆ బొమ్మలు గణేశ్, లక్షి . (నిజానికి లక్ష్మీ గణపతి విగ్రహం, ఆరాధన ఆంధ్ర దేశంలో ఉభయ గోదావరుల్లో ఎక్కువగా చూశాను నేను. లక్షి తొడమీద కూర్చోబెట్టుకున్న పది చేతుల గణపతి ఓ ప్రత్యేకమైన పూజా ప్రక్రియకి సంకేతం.) హస్తీంద్రానన మిందు చూడ మరుణ ఛ్చాయం త్రినేత్రం– యిలా వివరిస్తుంది ఈ మూర్తిని ధ్యాన శ్లోకం.

.



సాధారణంగా దేవతా విగ్రహాల్ని మట్టితోనో,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తోనో, ఆలయ ప్రతిష్టకయితే శిలతోనో నిర్మిస్తారు. కాని ఈ గ్రామస్థులు కొత్త పద్ధతిలో విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఆవు పేడ, ఆవు మూత్రం, పాలు, పెరుగు, నెయ్యితో ఈ విగ్రహాలు తయారవుతున్నాయట. ఆవుపేడని ఎండబెట్టి, పొడి చేసి మిగతా సరుకులన్నీ కలిపి ఓ ముద్ద చేస్తారు. ఆ ముద్దని కావలసిన రూపాల్లో, కావలసిన పరిమాణాల్లో అచ్చుల్లో పోస్తారు. ఆ అచ్చులకు రంగులు దిద్దుతారు. ఈ కృషికి గోసంవర్ధన సమితి చేయూత నిస్తోంది.

వయస్సులో పాలిచ్చి, వట్టిపోయిన ఆవుల్ని సాధారణంగా రైతులు పోషించలేక కబేలాలకు తోలేస్తారు. అయితే ఆ ఆవుల వల్ల కూడా ఓ ప్రయోజనాన్ని సిద్ధింప జేయడం, తద్వారా గోహత్యని మానుకోవడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఢిల్లీలో చాలా దుకాణాల్లో వీటి అమ్మకానికి అంగీకరించారట. బొమ్మలో కనిపిస్తున్న లక్ష్మీ దేవిని చూస్తూంటే పనివాడితనంలో, నైపుణ్యంలో ఏ మాత్రమూ లోపం లేదని తెలుస్తోంది.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పొల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఈ వార్త చదవగానే మనస్సులో కలుక్కుమన్న ఆలోచన– దేవుళ్ళ విగ్రహాలని పేడతోనూ, మూత్రంతోనూ తయారు చెయ్యడమా అని. దైవానికి అపూర్వమైన విలువనిచ్చే ఈ జాతి కనిపించే విగ్రహం మూత్రంతో తయారయిందన్న ఆలోచనతో సరిపెట్టుకోగలదా అని. ఐతే పండగలూ, పబ్బాలలో ఏ ప్రాంతాన్నయినా ఆవుపేడతో అలికి ముగ్గులు పెట్టి అలంకరించడం సంప్రదాయం కదా? Anti bacterial లక్షణాలు ఆవుపేడలో వున్నాయని మనవాళ్ళు భావించడమే ఇందుకు కారణం. పోనీ, దేవుడి బొమ్మలు కాకపోతే డ్రాయింగ్ రూముల్లో అలంకరించే రకరకాల బొమ్మల్ని తయారు చెయ్యొచ్చుకదా? లేపాక్షి బొమ్మలు ఈ వనరులతో కాకపోయినా తేలికయినకాగితం గుజ్జులాంటి వాటితో తయారయినవే.

ఓ శివ భక్తుడు వాపోయాడు: "ఏమి చేతురా లింగా!" అంటూ. పత్రం, పుష్పం, ఫలం, తోయం– ఏది ముట్టుకున్నాఎంగిలిగానే కనిపిస్తోందన్నాడు. నీటిలో కప్పవుంది. పువ్వుని తుమ్మెద ఎంగిలి చేస్తోంది. పత్రాన్ని పురుగులు తింటున్నాయి. తెలిసి తెలిసి నిన్నెలా పూజించడం అని బాధపడ్డాడు.

మనిషి తనకు యిష్టమయినవి, తాను గొప్పగా భావించేవన్నీ దేవుడికి సమర్పించి ఆనందిస్తాడు. ఆవు పొదుగులో పిండిన పాలు దేవుడికి అతి పవిత్రమైన క్షీరాభిషేకం. న్యాయంగా ఆ పాలు దూడకి చేరాలికదా? పొదుగుని కడిగి పాలు పిండినా ఒకరి సొత్తు మరొకరికి ఇవ్వడం కదా? మనలాగే దేవుడు స్నానం చెయ్యాలి. వస్త్రం కావాలి. యజ్ఞోపవీతం కావాలి. చామరం కావాలి. అన్నీ అయాక భోజనం కావాలి. సౌందర్యం గొప్పది. దేవుడు ఊహించలేనంత సౌందర్యవంతుడు. సామర్థ్యం గొప్పది. భగవంతుడి సామర్థ్యం అనంతం. మనకి చాలా కోరికలున్నాయ్. వాటన్నిటినీ తీర్చగల మహిమాన్వితుడు దేవుడు. ఆ శక్తి మన ఊహకందనిది. ఆ వెలుగు మనం చూడలేనిది. ఆ మహిమ మన ఆలోచనలకు అందనిది.

సరే. ఇవన్నీ ఎంగిలి. నోటినుంచి వచ్చే "మాట'? ప్రస్తుతి పవిత్రమైనదే కదా? కాని నోరు పరిశుభ్రమయినదని ఎలా చెప్పడం? మాట గొప్పదయినా అది వెలువడేది పంచభూతాత్మకమయిన నోటిలోంచి కదా? ఇవన్నీ మనిషి తన ఆలోచనల పరిధిలో చేసే ఆరాధన. మన ఊహల పొలి మేరల్ని తాకే muse.

ఈ లోపాలు లేని, ఈ ఎల్లలను తెంచి చేయగలిగే ఆరాధన ఏదయినా వుందా? వుంది. ఒక్క భారత దేశమే ఆ plane లో దేవుడిని ఆరాధించడాన్ని ఆచరించి సాధించింది. అది– ధ్యానం. వీటి వేటి అవసరమూ లేని, అక్కరలేని తపస్సు. ఏ రూపంతోనూ ప్రమేయంలేని నిశ్శబ్దం. పంచేంద్రియాలనూ లొంగదీసుకుని ఏకాగ్రతతో సాధించే యోగం.

ఈ మధ్య ఈ యోగానికీ రోగమొచ్చింది. ఏతావాతా ఇది అమెరికా పేటెంటయి కూర్చుంది. కొద్దికాలంలో ఒబామాగారు మన రాముడిని, కృష్ణుడినీ పేటెంట్ చేస్తారేమో! కాళ్ళూ చేతులూ సాగదీసి యిప్పుడు మనవాళ్ళు చేసే కసరత్తు ఈ "యోగా'నికి కేవలం ప్రాథమిక దశ. ఆ నిశ్చల స్థితిలో మనిషి గంటలు, రోజులు, కాలపరిమితిని మరిచిపోయి trance లో ఉండడానికి శరీరాన్ని లొంగదీసుకుని, ఒక దశలో మలుచుకునే

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

భౌతికమైన వ్యాయామం. యోగం యొక్క అంతిమ లక్ష్యం తపస్సు. Meditation. ఏయే చర్యల వల్ల శరీరం మానసికమైన ప్లేన్ లో ఏకాగ్రతకి భంగం కాకుండా ఉంటుందో దానిని యోగులు కనుగొన్నారు. పాటించారు. ఆ ఏకాగ్రతని సాధించారు. (విచిత్రం– దీన్నింకా యోగం అనే పిలవడం నా కాశ్చర్యం. అచిరకాలంలో పేటెంట్ చేసిన అమెరికా యోగాను "మైకేలిజం' "ఒబామాయిజం' అని మార్చినా ఆశ్చర్యం లేదు.)



ఎంగిలి, అంటు, మైలతో ప్రమేయంలేని ఓ గొప్ప స్థాయిని సాధించిన సంస్కృతి మనది. మనకి తెలిసిన అతి సమీప గతంలో ఇద్దరు మహనీయులు గుర్తుకు వస్తారు వెంటనే. రమణ మహర్షి, కామకోటి చంద్రశేఖర సరస్వతీ స్వామి. దాదాపు 78 సంవత్సరాల కిందట పాల్ బ్రంటన్ అనే ఫ్రెంచ్ తత్త్వ శాస్త్రజ్ఞుడు భారతదేశ మంతా యోగ మహిమాన్వితులను దర్శించాలని పర్యటించాడు. తన అనుభవాలను A Search in Secret India అని గ్రంధంగా ప్రచురించాడు. ఆయన పరమాచార్యని కలిసినప్పుడు "నేను నిజమైన యోగిని దర్శించాలని ఉత్సాహపడుతున్నాను. నేను చూచినవారంతా మాట్లాడేవారే. వారి యోగస్థితి తెలియడంలేదు" అన్నాడట.

పరమాచార్య నవ్వి "మీరు కోరిన చోటికి వెళ్తారు" అన్నారు. ఆ తర్వాత విచిత్రమైన పరిస్థితులలో బ్రంటన్ రమణాశ్రమం చేరి రమణమహర్షిని దర్శించుకున్నారు.

వట్టిపోయిన గోవులనుంచి ప్రయోజనాన్ని రాబట్టడం, ఊహించని వనరులలోంచి దేవతా విగ్రహాల్ని సృష్టించడం హర్షించదగిన కార్యక్రమమే.

బురదలోంచి కలువ లేస్తుంది. కింద పేద పురుగులు, కప్పలు, క్రిములు ఉంటాయి.కాని వాటి అంటకుండా పవిత్రంగా కలువ కళ్ళు విప్పుతుంది. మహానుభావులయిన ఆదిశంకరుల దగ్గర్నుంచి, వివేకానందుడి వరకూ అంతా మాతృ గర్భ సంజాతులే. శ్రీ కృష్ణుడు మాత్రం కంసుడి జైలులో దేవకీ దేవి సమక్షంలో చతుర్భుజాలతో స్వయంభువుగా అవతరించాడంటారు. ఈ సంస్కృతికి భాష్యం చెప్పిన ఆచార్యుడాయన. వీటి పరమార్థాన్ని విజ్ఞులు వివరించాలి.

ప్రతీ నేలబారు విషయానికీ, ప్రతీ అపూర్వమైన ఆలోచనకీ అందమైన లంకెలున్నాయి. వాటిలో కొన్ని సంకేతాలు. కొన్ని స్వయం ప్రకాశితాలు.

ఏమయినా, మీనాక్షిపురం పనివారు తాటిచెట్టుకీ తాత పిలకకీ లంకె సాధ్యమని నిరూపించారు.

★★★★★★★★

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






# (Nov 2,2009) Suffering Of Ignorance అజ్ఞాని ఆవేదన

ఇన్నేళ్ళొచ్చినా నాకు లోకజ్ఞానం పెరగలేదు. పైగా రాజకీయ జ్ఞానం బొత్తిగా కలగలేదు. ప్రాంతీయ జ్ఞానం బొత్తిగా కలిసిరాలేదు. కనుక ఈ కాలమ్ ని ఓ అజ్ఞాని కాలమ్ గా విజ్ఞులు చదువుకోవాలని నా మనవి.

చిత్రకారుడు ఎమ్.ఎఫ్.హుస్సేన్ గారు ప్రముఖులు. సాయిబుగారు. మనదేశంలో మనం ముస్లింలను గౌరవించి నెత్తిన పెట్టుకున్నట్టు ముస్లిం దేశాలే చేస్తున్నట్టు కనిపించదు. ప్రముఖ గజల్ గాయకుడు మెహదీ హస్సన్ పాకిస్థాన్ లో అనారోగ్యంతో దబ్బులేక ఆస్పత్రిలో ఉన్నాడని పేపర్లో చదివాను. మన దేశంలో బిస్మిల్లా ఖాన్ భారతరత్న. జకీర్ హుస్సేన్, ఫక్రుద్దిన్ ఆలీ అహమ్మద్, అబ్దుల్ కలాం గారలు మనకు గౌరవనీయులైన అధ్యక్షులు. అబ్దుల్ కలాంగారు భారతరత్న.

ఈ హుస్సేన్ గారినీ మన ప్రభుత్వం పద్మభూషణ్ యిచ్చి గౌరవించింది. వీరి ప్రతిభా పాటవాల్ని మెచ్చుకునే అభిమానులూ, intelellectuals ఈ దేశంలో వున్నారు. మంచిదే. 94 ఏళ్ళ ఈ చిత్రకారులు– సరస్వతి, లక్ష్మి , భారతమాతలను నగ్నంగా చిత్రించారు. పోనీ, వీరికి ఆడవాళ్ళు బట్టలిప్పుకుంటే సరదాయేమో అని సరిపెట్టుకుందామనుకుంటే– వాళ్ళమ్మ, మదర్ థెరిస్సా, ఇందిరా గాందీలకు బట్టలుంచారు. ఈ దేశంలో కోట్లమందికి లక్ష్మి , సరస్వతి తల్లికంటె ఎక్కువని ఈ పద్మభూషణులకు తెలియదనుకోవడం తెలివితక్కువతనం.

కొందరు ఉద్రేకపడి ఆయన చిత్రాల్ని చించారు.ఆయన ప్రదర్శనల్నిఆపారు. ఓపికచాలదుకాని నేనూ ఒకరాయిని వేసేవాడిని.

డేనిష్ పత్రికలలో అల్లా గురించి రాస్తేనే (నేనా పత్రికలు చూశాను. అవి ఎందుకు ఆక్షేపణీయాలో నాకయితే అర్ధం కాలేదు) వాటిని చూడని, చదవడమయినా రాని చాలామంది ప్రపంచంలో ఎన్నో దేశాలలో కార్లు తగలెట్టారు. ఇళ్ళు ధ్వంసం చేశారు. ఊరేగింపులు చేశారు. అప్పుడు ఈ ఉద్యమకారులను గర్హించే పెద్దలు ఏమయారు? అప్పుడు నోరెత్తితే వీరి ఇళ్ళూ కూలుతాయని వీరికి బాగా తెలుసు. "బాబూ, ముస్లిందేవుళ్ళ పాటి చెయ్యరా మా దేశంలో మా లక్ష్మీ సరస్వతులు. పోనీ. మతం ఓ పార్టీ సొత్తు అనుకుంటే. మా భారతమాత?'' అని ఒక్కరయినా హుస్సేన్ సాహెబ్ గారిని అడగరేం?

హుస్సేన్ గారి మేధావి న్యాయవాది టీవీలో మతఛాందసుల ముష్కర ప్రవర్తనమీద విరుచుకు పడ్డారు. భేష్. అటువంటి న్యాయం, విచక్షణ మనదేశంలో హర్షణీయమే. తనువేసిన బొమ్మలు గర్వపడే చిత్రాలే అయితే– హుస్సేన్ గారు ఎందుకు నోరిప్పరు? కబీర్ గీతాల్ని ఆనందంగా పాడుకునే ఈ దేశం ఆయనని ఎందుకు గర్హిస్తోందో ఆయనకి తెలియకుండానే దుబాయ్ లో తలదాచుకున్నారని అనుకోను. ఈ దేశంలో ప్రభుత్వం, మేధావి వర్గం, కళానిపుణులు, కళారాధకులు హుస్సేన్ వంటి మహానుభావులు విదేశాల్లో వున్నందుకు జుత్తు పీక్కొంటున్నారు? "మా దేవుళ్ళ చిత్రాలు ఇలా వేయడం సబబా? కొన్ని కోట్లమంది sensitivities ని దెబ్బకొట్టిన మీకు ముఖం చెల్లడంలేదంటే తప్పా? మా లక్ష్మీ దేవి,



సరస్వతి మీ అమ్మపాటి మర్యాదకి నోచుకోలేదా?'అని ఆ సాయిబుగారి ఒక్క వెంట్రుకయినా పీకరేం? భారతదేశంలో భారతమాతనే బట్టలిప్పినిలబెట్టిన చిత్రకారుడిని ఆరాధించే ఆత్మవంచన ఈ దేశానికి తగునా?

కంచిస్వామిమీద నేరారోపణ జరిగినంత మాత్రాన బెయిల్ కూడా నిరాకరించి ఆయన్ని 40 రోజులు జైల్లో పెట్టారు. భేష్. ఈ న్యాయ వ్యవస్థని చూసి నేను గర్వపడతాను. అయితే హత్యలు జరిపిన సినీనటులు, మాదక ద్రవ్యాలు విరివిగా మింగి తన సహచరుల చావులకు కారణమైన నాయకుల సుపుత్రులు, తుపాకులు పేల్చిన సినీనటులు, ప్రియురాళ్ళతో వేటలు జరిపి, ఆంక్షలున్న జంతువులను చంపి ఒక్కరాత్రికూడా జైలుకెళ్ళకుండా తప్పించుకున్న ఖరీదయిన నేరస్థుల దేశం మనది.

ఈ మధ్యనే తెలుగు దేశంలో ఓ ఇంగ్లీషు బడిలో (మైదుకూరులో సెంట్ జోసెఫ్ కాన్వెంట్)లో తెలుగులో మాట్లాడిన ఓ కుర్రాడిని "తెలుగు మాట్లాడను' అను బోర్డు మెడలో వేలాడేసి ఓ ఉపాధ్యాయ ప్రముఖుడు ఊరేగించాడట. మనం ఏ అడవుల్లో వున్నాం? ఏ రాతియుగంలో వున్నాం? నేను కనీసం రెండు దిన పత్రికలకు ఫోన్ చేసి – ఈ దుర్మార్గం మీద ఓ ఉద్యమం నడపండి. చూస్తూ ఊరుకుంటారేం? అని ఆవేశ పడ్డాను. ఓ పత్రిక వెంటనే 15 మంది ప్రముఖుల ఖండనల్ని ప్రకటించింది. ఈ ఉపాధ్యాయుడు ఇంకా బోర విరుచుకుని తెలుగు దేశంలో తిరుగుతున్నాడు. ముస్లిం దేశాలలో అయితే ఈ పాటికి ఓ హత్య జరిగేది. తెలుగు జాతి గాజులు తొడిగించుకుందని ఈ పాటికే ఈ ఉపాధ్యాయుడు రహస్యంగా ఆనందిస్తూ ఉండి ఉంటాడు. ఈ ఉపాధ్యాయుడిని భేషరతుగా దేశ ద్రోహ చట్టంకింద అరెస్టు చేసి రోడ్ల మీద ఊరేగించవద్దా? ముందు ముందు మరో భాషా ద్రోహికి ఈ అలసత్వం మార్గదర్శకం కాదా?తెలుగుకి జాతీయ భాషగా గుర్తింపు రావాలని గుండెలు బాదుకున్న భాషాభిమానులు పత్రికలు చదవడం లేదా?వారు ఏ ఉపగ్రహాలలో జీవిస్తున్నారు? ఈమాత్రం భాషాభిమానం లేని ఈ "నపుంసక' రాష్ట్రం రేపు (ఈ కాలమ్ ని అక్టోబరు 31 న రాస్తున్నాను.)ఈ దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనకు ముందున్నందుకు బోర విరుచుకోబోతోంది. ఎందుకొచ్చిన గర్వం ఇది?

ఏం దరిద్రం పట్టింది మన స్వాభిమానానికి? Intellectual hypocrisy is taken for granted as permissiveness to bigotry– in this country.

నేను తెలుగు దేశంలో లేనందుకు ఇన్నాళ్ళూ ఆనందించాను. ఇప్పుడిప్పుడు ఇంకా భారత దేశంలో ఉండక తప్పనందుకు విచారిస్తున్నాను.

ఇన్నేళ్ళొచ్చినా నాకు లోకజ్ఞానం పెరగలేదు. పైగా రాజకీయ జ్ఞానం బొత్తిగా కలగలేదు. ప్రాంతీయ జ్ఞానం అస్సలు కలిసిరాలేదు. కనుక ఈ కాలమ్ ని ఓ అజ్ఞాని కాలమ్ గా విజ్ఞులు చదువుకోవాలని నా మనవి.

★★★★★★

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Nov 9,2009) Hugging of Rajanartaki రాజనర్తకి పరిష్వంగం

నాకు చాలా యిష్టమయిన జోక్ ఒకటుంది. నిజానికి ఇది అబ్బూరి రామకృష్ణారావుగారు తమ ఉపన్యాసాల్లో –ఆ రోజుల్లో– తరుచు చెప్పేవారు.

వెనకటికి ఒకాయన అనాధ శరణాలయానికి సహాయం చెయ్యమని ఉత్తరం రాశాడట. ఉత్తరం చూసుకున్న పెద్దమనిషి బాగా ఆలోచించి ఇద్దరు అనాధల్ని పంపాడట.

అహింసకీ, శాంతికీ ప్రతీకగా నిలిచిన మహాత్మాగాంధీ పుట్టిన రోజునాడు ఆన్నార్తులకు రుచికరమైన చికెన్ బిరియానీ పంచితే ఎలావుంటుంది?

దక్షిణాఫ్రికానుంచే స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించిన మహాత్ముడు– ఇండియా వచ్చాక మిల్లుబట్టలను విడనాడమంటూ– మీ చేత్తో వడికిన ఒక్క నూలు బట్ట మీ వొంటిని కాపాడితే అది ఐశ్వర్యం అన్నాడు. మహాత్ముడు ఎప్పుడూ మేకపాలు తాగేవాడు. అతి నిరాడంబరమయిన జీవనం సాగించేవాడు. మరి ఆయన ఎక్కడికి వెళ్ళినా మేకల్ని వెదకాలి. లేదా వాటిని భద్రంగా ఆయనతో తీసుకువెళ్ళాలి. సరోజినీ నాయుడు జోక్ ఒకటి ఆ రోజుల్లో చాలా ప్రచారంలో ఉండేది. If only Bapu knows how much it costs Birla to keep him poor అని. రిచర్డ్ అటెన్ బరో తన గాంధీ చిత్రంలో ఈ జోక్ ని వాడారు ఒకచోట.

మహాత్ముడు అతి సరళమయిన జీవనానికీ, అతి పొదుపయిన అలవాట్లకీ ప్రతీక. ఆయన కాగితానికి పొదుపుగా రెండు పక్కలా రాసేవారు. వీలయినంత వరకు పనికి వచ్చే ఏ వస్తువునయినా తిరిగి ఉపయోగించే పద్ధతిని అవలంభించేవారు. భారతదేశంలో ప్రతి భారతీయుడి వ్యక్తిగతమైన హక్కుని సమర్ధించడానికి 1930 లో ఉప్పు సత్యాగ్రహాన్ని నిర్వహించారు బాపూ. దండీ యాత్ర ప్రపంచాన్ని నివ్వెరపోయి చూసేటట్టు చేసింది. ఏమి ఈ క్రాంత దర్శి ఉద్యమశీలం! రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం వేళ్ళతో వొణికింది. అప్పటి వైస్రాయి వేషాన్ని నాకు ప్రియమైన నటుడు సర్ జాన్ గిల్ గుడ్ "గాంధీ' సినీమాలో నటించారు. బ్రిటిష్ నాయకులకు "ఉప్పు" తయారు చెయ్యడంలో సందేశం అర్ధం కాలేదు! అంతకు మించి– ఆ ప్రయత్నాన్ని ఆపాలా వద్దా అన్నది బొత్తిగా వంటబట్టలేదు. కత్తి పట్టుకున్నవాడిని ఎదిరించవచ్చు. తుపాకీ పట్టుకున్న వాడిమీద కాల్పులు జరపవచ్చు. కాని సముద్ర తీరంలో నిలబడి చెంబుడు నీళ్ళతో ఉప్పు తయారు చేయబోయే ఓ 60 ఏళ్ళ ముసిలావిడని ఏం చెయ్యాలి? బ్రిటిష్ అధికారులకు అర్ధం కాలేదు. తెల్లబోయారు. అయితే దేశం నాలుగు చెరగులా ఉవ్వెత్తున లేచిన ప్రజా సందోహం ఒక చరిత్ర. ఆనాడు భారతీయుడి రక్తనాళాల్లో ప్రవహించిన విద్యుత్తు ఈ తరానికి తెలీదు. గాంధీ చిత్రంలో రవిశంకర్ తన సితార్ తో ఎంతో కొంత శృతి చేశారు. అది కేవలం ఆనాటి ఉత్తుంగ ఆవేశ తరంగానికి నమూనా.

ఇంత చెప్పాక మహాత్ముని జ్ఞాపకార్ధం చేసే కృషి ఎలాంటిదయి ఉండాలి? మొన్న ప్రపంచ ప్రఖ్యాతి గడించిన మాంట్ బ్లాంక్ కంపెనీ ఒక నివాళిని సమర్పించింది మహాత్మునికి. ఎలాగ? ఆనాడు కేవలం 14 లక్షల రూపాయలు ఖరీదు చేసే కలాన్ని విడుదల చేసింది! గాంధీ ప్రతి రోజూ తన రాట్నం మీద వొడికే సన్నటి ఖద్దరు దారం లాగ ఈ కలం చుట్టూ బంగారు తీగెను చుట్టారట. రోడియమ్ తో తయారయిన ఈ కలం




పాళీ మీద గాంధీజీ చేతికర్ర పట్టుకున్న ఆకారాన్ని ముద్రించారట. గాంధీజీ దండీ యాత్రలో 241 మైళ్ళు నడిచారు. మాంట్ బ్లాంక్ కంపెనీ సరిగ్గా 241 కలాలనే తయారు చేసిందట. ఈ కలాన్ని మహాత్ముని మనుమడు తుషార్ గాంధీ విడుదల చేశారు. ఇది కొనుక్కునే డబ్బు లేదా? లక్షా డెబ్బైయ్ వేల ఖరీదయిన ఇంకు పెన్ను, లక్షన్నర ఖరీదయిన బాల్ పాయింట్ కలాన్ని కొనుక్కోవచ్చు. అందుకూ స్థోమతు లేకపోతే ఆ పెన్నుని చూసి ఆనందించవచ్చు.

ఆ రోజుల్లో మదర్ థెరెస్సాకి అప్పటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ (?) ఓ ఖరీదయిన కారుని బహూకరిస్తూ- ఆ కారుని ముక్కలు చేసి ఆమె పేదలకు పంచినా ఆశ్చర్యంలేదని అన్నారట. సరిగా ఆపనే చేసింది మదర్.

నాకిప్పటికీ ఆలోచనకందని విషయం ఒకటుంది. ఈ 14 లక్షల పెన్నుని మహాత్ముడు చూస్తే వేరే గోడ్సే అవసరం వుండదేమోనని. అయినా ఈ పెన్నుని చెరిచి ఆయన కొన్ని వేల తకిలీలు తెప్పిస్తాడా? దూదిని కొనిపిస్తాడా? రాట్నాలు చేయిస్తాడా? అని.

ఖరీదయిన కంపెనీ అంతకంటే విలువయిన ఏ దేశపితకు నివాళినివ్వడం చాలా హర్షించదగ్గ విషయం. సందేహం లేదు. కాని నా కనిపిస్తుంది. మాంట్ బ్లాంక్ కంపెనీ- 241 మైళ్ళు నడిచిన మహాత్మునికి నివాళిగా 241 స్థలాలలో అన్నార్తులకు అన్నదానం చేసినా, 241 జీవితాలను ఉద్ధరించే విరాళాలిచ్చినా, 241 మందికి ఉచితంగా కలాలు పంచినా, 241 కలాలతో మహాత్ముని వైభవాన్ని తెలియజెప్పే వ్యాసపోటీని నిర్వహించినా ఇంతకంటె ఘనంగా ఉండేదేమో.

చాలా సంవత్సరాల క్రితం నాకు కాలూ చెయ్యీ విరిగి మద్రాసులో ఓ ఆసుపత్రిలో ఉన్నాను. స్పెషల్ వార్డ్ కిటికీలోంచి- వసంతం లో పూచిన మామిడి చివుళ్ళూ, పువ్వులూ కనిపించేవి. ఏమీ తోచక పాటలు రాసాను. వాటి పేరు "ఆసుపత్రి పాటలు". మిత్రులు పురాణం సుబ్రహ్మణ్య శర్మగారు వాటిని ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురించారు.

అందులో రెండు వాక్యాలు గుర్తుకొస్తున్నాయి.

ఆసుపత్రిలో వసంతం

నపుంసకుడికి రాజనర్తకి పరిష్వంగం లాంటిది.

మహాత్ముని జన్మదినాన మాంట్ బ్లాంక్ 14 లక్షల కలమూ నాకలాగే అనిపిస్తుంది.

★★★★★★★★

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Nov 16, 2009) Story Of Sambar And Vada సాంబారు వడ కథ

ఇప్పుడిప్పుడు రాష్ట్రమంతా వచ్చే దిన పత్రికలకు జిల్లా అనుబంధాలు వచ్చాయి. జాతీయ స్థాయిలో పది మందీ తెలుసుకోవలసిన వార్తల్ని- బొత్తిగా అనుభవం చాలని స్థానిక సంపాదకులు- జిల్లా అనుబంధానికి అంటగట్టి మరిచిపోవడం కద్దు.

ఒకటి రెండు ఉదాహరణలు. విజయనగరంలో దాదాపు 28 సంస్థలు ఒకటయి- ఏటేటా గురజాడ అప్పారావు స్మారక పురస్కారం యిస్తారు. ఇది విజయనగరానికీ, పుచ్చుకునేవారికీ గర్వకారణం.- అప్పారావుగారి స్మృతి చిహ్నం కనుక. చాలా సంవత్సరాలు- యిప్పటికీ కూడానేమో- ఇలాంటి వార్తలు జిల్లా తోకపత్రికల్లో మాయమవుతూంటాయ్.

మా గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ బహుమతికూడా అప్పుడప్పుడు స్థానిక తోకల్లోనే ప్రస్ఫుటంగా కనిపించి మాయమవుతూంటుంది. వార్త విలువ, scope పట్టించుకునే నాథులు లేరు.

ఇది రాయడానికి కారణం- మద్రాసువంటి మహానగరాలలో జిల్లా అనుబంధాలులాగే- ఆయా పేటలకు పరిమితమయే చిన్న చిన్న పత్రికలొస్తాయి. టినగర్ టైమ్స్, మైలాపూర్ టైమ్స్, సైదాపేట టైమ్స్-యిలాగ. మంచిదే. కాని ఈ టైమ్స్ లో వార్తలు- పదిమందీ పంచు కోవలసినస్థాయిలో వుంటే వాటి గతి ఏమిటని? ఈ ప్రశ్నకు బలాన్ని చేకూర్చడానికే ఈ కాలమ్.

నిన్న ఉదయం పత్రికలు తిప్పుతూంటే టి.నగర్ పత్రికని నా మీద పడేసి పోయాడు సైకిలు కుర్రాడు. దాని మీద సహజంగా నాకు చిన్న చూపు. మూడు నాలుగు మైళ్ళ విస్తీర్ణం వున్న ఓ పేట వార్తలు ఏం వుండి చచ్చాయని. కాని ఓ మంచి వార్త, ఆలోచింపజేసేవార్త, పదిమందీ ఆలోచించవలసిన వార్త కనిపించింది. దీన్ని అన్ని జాతీయ పత్రికలలో ప్రకటించి ఛానల్స్ లో చర్చ జరపాలని.

2005 ఏప్రిల్ 10 న ఓ ముసలాయన (పేరు ఆర్.సుందర్) పాండే బజారులో కాఫీ హొటల్ కి వెళ్ళాడు (శ్రీ బాలాజీ ఫుడ్స్). సాంబారు వడ ఆర్డరు చేశాడు. సర్వర్ 35 రూపాయల బిల్లు యిచ్చాడు. అందులో 32 రూపాయలు టిఫిన్ కీ- మిగతా మూడు రూపాయలూ-అమ్మకం పన్ను, అదనపు చార్జ్, సర్వీస్ చార్జ్. న్యాయంగా యివన్నీ కలిపితే 34-28 పైసలయింది.హొటల్ వారు చక్కగా దాన్ని 35 రూపాయలకి సవరించారు.

"ఇదేమిటయ్యా?' అని ఈ ముసలాయన సూపర్ వైజర్ నీ, మేనేజర్ నీ అడిగారట. అక్కడ వార్తలో ఒక్క వాక్యమే రాశారు. ఆయన్ని వెక్కిరించి, అవమానించారని.

రచయితని కనుక, తమిళ వెక్కిరింతల్ని 38 సంవత్సరాలు చూసినవాడిని కనుక ఈ విధంగా సంభాషణ సాగి వుంటుంది.

"య్యోవ్! ఏందయ్యా పొద్దున్నే తగాదా? పెద్ద తినే మొనగాడొచ్చాడు-తిన్నది వడ- నిలదీసేది గంట"




"ఏం ముసలాయనా?అంత యిచ్చుకోలేనోడివి ఎందుకు తిన్నావ్?"

"ఏం? నీకు కారణాలు చెప్పడానికి మాకు టైం లేదు.' పక్క టేబిలు మీద తింటున్న వారితో "వచ్చాడయ్యా మొనగాడు. 70 పైసలకి భారతం చదువుతున్నాడు. వెళ్ళవయ్యా- వెళ్ళు- యిచ్చావులే బోడి 35 రూపాయలు.."

తమిళనాడులో వెంటనే ఎక్కడలేని ఐకమత్యాన్నీ పక్కవాళ్ళు చూపుతారు. అంతా పెద్దలయిపోతారు.

"య్యోవ్! ఎందుకయ్యా షండ(తమిళంలో తగదా)? డబ్బిచ్చిపో"

"నీలాగ మేమంతా మాట్లడలేకా? అయినా నువ్వు సంపాదించింది కాదుకదా? నీ కొడుకో అల్లుడో యిచ్చాడు. తిని గమ్మున ఉండు"" (అందరూ నవ్వులు)

ఇలా సాగివుంటుంది సీను. సుందర్ గారికి కాలింది. కాగా యింతమంది అవమానం తలకెక్కింది. అంతటితో ఊరుకోలేదు. ఆ సర్వర్ యిచ్చిన బిల్లు జత చేసి హొటల్ కి నోటీసు పంపించాడు- తనకి 72 పైసలు, 5000 రూపాయల నష్టపరిహారం చెల్లించాలని.

ఆయనో పిచ్చిముండా కొడుకని నవ్వుకొని హొటల్ యాజమాన్యం ఆ నోటీసుని పొయ్యిలో పారేసివుంటుంది.

సుందర్ గారు అక్కడితో ఆగలేదు. జిల్లా వినిమయ దారుల న్యాయస్థానంలో కేసు పెట్టాడు. యాజమాన్యం కాస్త ఖంగు తిని వుంటుంది. వారు న్యాయస్థానంలో యిచ్చిన వివరణ- కంప్యూటర్ సమస్య కారణంగా బిల్లుని 35 రూపాయలకు సవరించామని, 72 పైసలూ వాపసు యిస్తామనీ అన్నారు. ఆమాట ఆనాడే అనివుండొచ్చుకదా? ఈ దేశంలో అహంకారంతో కూడిన పొగరుబోతుతనానికి అవకాశం ఏదీ?

14 నెలల తర్వాత ఘనత వహించిన న్యాయస్థానం- హొటల్ యాజమాన్యం 72 పైసలు యివ్వడానికి అంగీకరించారు కనుక (అంగీకరించడానికి 14 నెలలూ, కోర్ట్ లో కేసు మాటో!!) వారి సర్వీసులో (సేవలో) లోపం లేదుకనుక కేసు కొట్టేసింది.

కాని సుందర్ గారు పట్టువదలని విక్రమార్కుడు. రాష్ట్రస్థాయి వినిమయ దారుల న్యాయస్థానానికి అప్పీలు చేశాడు. మరో 2 సంవత్సరాల ఏడు నెలల తర్వాత రాష్ట్ర వినిమయదారుల న్యాయస్థానం అధ్యక్షులు జస్టిస్ తనికాచలం, సభ్యులు గుణశేఖరన్ గారలు- వినిమయదారుడు కోర్టు కెక్కాక 72 పైసలు వాపసు యిస్తాననడం సేవ అనిపించుకోదని, సేవ అన్నది వినిమయదారుడికి ఉపయోగం కావాలిగాని ,శిక్ష కారాదని అంటూ, 50 పైసల కంటే ఎక్కువ తేడా బిల్లులో ఉన్నప్పుడు 34-28 పైసల్ని 34 చెయ్యడం సబబు కాని 35 చేయడం అన్యాయమని తేల్చింది.




"ఇది అన్యాయమయిన వ్యాపార సరళి. దీనిని ప్రోత్సహించకూడదు. ఓ ముసలాయన్ని అంతమంది ముందు ఆనాడు అవమానించకపోతే ఆయన న్యాయస్థానం వరకు వచ్చేవారే కాదు" అంటూ 72 పైసలు వాపస్ యివాలని, సేవలో లోపానికి నెలరోజుల్లోగా వెయ్యి రూపాయలు చెల్లించాలని తీర్పు యిచ్చింది.

ఈ కేసు ఎన్నో ప్రశ్నల్ని రేపుతుంది.మన దైనందిన జీవితంలో ఎన్నో రంగాలలో– అనౌచిత్యాన్నీ, అలక్ష్యాన్నీ, పొగరునీ, పెడసరాన్నీ, భాధ్యతారాహిత్యాన్నీ, ఎవడికి చెప్పుకుంటావో పోయి చెప్పుకో అనే చులకనభావాన్నీ– వెరసి తమ హక్కుగా భావించే అవినీతిని ప్రతి దినం చూస్తాం.

సిగరెట్టు కాల్చి– 20 నిముషాలు ఆలశ్యంగా కుర్చీలో కూర్చున్న గవర్నమెంటు గుమాస్తామీద రేషన్ షాపులో రిక్షా వెంకయ్య విసుగుని చూపితే "ఏంటయ్యా అరుస్తావు? ఇది నీ అత్తారిల్లా?" అంటూ అతని అసమర్థతని నిలదీసినందుకుగాను "రేషన్ కార్డు ఈ మూల చిరిగిపోయింది. కొత్త కార్డ్ రాయించుకురా .అప్పుడు కిరసనాయిలు యిస్తాను"అని కార్డ్ మొహంమీద విసిరేస్తాడు. పాపం, వెంకయ్య టి.నగర్ సుందర్ కాలేదు. 72 పైసలకోసం 4 1/2 సంవత్సరాలు కోర్టుల చుట్టూ తిరగలేదు. తిరిగే ఉద్విగ్నత, పౌరుషం, చెల్లుబాటయే స్తోమతూ వెంకయ్యకి ఉండదు. ఉండదని సిగరెట్టు కాల్చే అవినీతిని తన హక్కుగా ఛలామణీ చేసుకునే గుమాస్తాకి తెలుసు. ఈ గుమాస్తాలూ, హొటల్ వినిమయదారులూ, వారిని ఉదారంగా సమర్ధించే చెంచాలూ ఇదంతా ఒక విషవలయం.

ఈ కథలో ముసిలి సుందర్ వీరుడు. కాని దురదృష్టవశాత్తూ ఆయన వీరత్వం కోట్లాది సామాన్య ప్రజకి మార్గదర్శకం కాలేదు. ఆ వ్యవధి,స్తోమతు చాలామందికి ప్రాక్టికల్ కారణాలకి పొసగదు కనుక.

చాలామంది 4 1/2 సంవత్సరాల పోరాటం కంటే 72 పైల నష్టానికి, ఆ క్షణంలో హొటల్ లో అవమానానికీ తలొంచుతారు. కాగా, దినం గడిస్తే చాలునని పరుగులు తీసేవాడు అవినీతితో పోరెక్కడ జరపగలడు?

ఇది గొప్ప నీతి కథ. అయితే సుందర్ వంటి నీతిమంతుడూ, రోజుగడుపుకోగలిగిన వాడూ సాధించగలిగిన విజయం. ఈ కథకి ఫలశ్రుతి. సుందర్ కో దండం. కాని తెల్లారిలేస్తే ఎంతమంది వెధవాయలతో మనం బతకాలి? ఎన్ని కోర్టు కేసులు?

సమాజంలో వ్యక్తిగత శీలం లోపించడం ఇందుకు కారణం. మరొక ముఖ్యమయిన కారణం– ఎవరేం చేసినా చెల్లిపోయే పరపతి, పదవి, అవినీతి, గూండాయిజం, డబ్బు, అలసత్వం–యిన్ని వున్నాయి వెనుకదన్నుగా. పైగా మనది ప్రజాస్వామ్యం. అదొక్కటి చాలు మనరోగం కుదర్చడానికి. ఎవడూ ఎవడికీ జవాబుదారీకాదు– 72 పైసలకి 4 1/2 సంవత్సరాలు పోరాటం సాగించే మొనగాళ్ళుంటే తప్ప.

★★★★★★★★★

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com



అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Nov 23,2009) Award For 'Trash' "చెత్త" నోబెల్

కేంద్ర మంత్రి జయరాం రమేశ్ ఈ మధ్య ఓ గొప్ప నిజాన్ని వక్కాణించారు. "దుమ్ము దూసర చెత్తకు ఏదైనా నోబెల్ బహుమతి వుంటే మన దేశానికి పోటీ లేకుండా ఆ బహుమతి దక్కుతుంది" అని.

వెంటనే దుమారం లేచింది. ఈ దేశంలో ఓ గొప్ప సంప్రదాయం వుంది. అధికారంలో వున్న పార్టీలు ఎప్పుడూ అబద్దాలే చెప్పాలి. ఎదుటి పార్టీలు నిజాలు చెప్పాలి. అధికార పార్టీ చెప్పిందికనుక ఎప్పుడూ అబద్ధం నిజంగానే చెలామణీ అవుతుంది. ప్రత్యర్థులు చెప్పారు కనుక నిజం ఎప్పుడూ అబద్ధంగానే కనిపిస్తుంది. ఇది అబద్ధమని సీబీఐ, పోలీసులు, కొండొకచో న్యాయస్థానాలూ సమర్దిస్థాయి. ఈ వ్యవస్థనే తెలుగులో "ప్రజాస్వామ్యం" అంటారు.

వెరసి– అధికారంలో వున్న నాయకులు, పార్టీవారు "మూడు కోతుల" పాత్రని నిర్వహిస్తూంటారు. చెడు చూడరు. చెడు వినరు. చెడు మాట్లాడరు. పొరపాటున ఏ కోతయినా తొందరపడి నోరిప్పితే ఆకాశం విరిగి మీదన పడుతుంది. ఉదాహరణకి మంత్రిగారు "కేంద్ర నాయకత్వంలో అవినీతి పరులున్నారు'' అనుకోండి. ఇదేమంత విడ్డూరమయిన విషయం?–ఆకాశంలో నక్షత్రాలున్నాయి అన్నట్టు! కాని ఆమాట అధికారంలో వున్న మనిషి అనకూడదు. అంటే–"అదిగో, మీ మంత్రిగారు చెప్పారు– అవినీతిపరులున్నారని. వారెవరో, వారు చేసిన అవినీతి ఏమిటో పార్లమెంటుకి చెప్పాలి" అని ప్రతిపక్షాలు నిలదీస్తాయి. అందుకే మధు కోడా అనే జార్ఖండ్ ఒకప్పటి ముఖ్యమంత్రి 4000 కోట్లు ఫలహారం చేశాడని ఇన్కంటాక్స్ రుజువులు చూపినా– న్యాయస్థానం ఒప్పుకునే వరకూ "ఇది నా శత్రువుల కుట్ర" అనడం రివాజు. బొత్తిగా సత్యం రామలింగరాజులాగ "అవునుసార్! బుద్ధి గడ్డి తిని 7000 కోట్లు తినేశాను" అని ఏ నాయకుడు ఒప్పుకుంటాడు? పాపం, రామలింగరాజుగారు కర్ణాటకలో వుంటే యెద్యూరప్పగారు ఆయన్ని మంత్రిని చేసేవారు.

సరే. ఇప్పుడేమయింది? జయరాంగారి మాటవినగానే– నలుగురు "చెత్త'మేయర్లు– నాలుగు అబద్దాలతో– "కోతుల" పాత్రలు ధరిస్తూ కెమెరాల ముందుకొచ్చారు. చెన్నై మేయర్ "దేశంలోకెల్లా మా నగరం పరిశుభ్రమయినది" అని నోరారా అబద్ధం చెప్పారు– మరొక పక్క భయంకరమైన చెత్త దృశ్యాలను ఛానల్ కన్నులపండగగా చూపించింది. అలాగే ముంబై మేయర్ గారు గర్వపడ్డారు. వెంటనే మరో చెత్త దృశ్యం. జయరాం రమేశ్ గారు నోరు పారేసుకున్నారుగాని మన దేశంలో "చెత్త"స్టేటస్ సింబల్.

అప్పుడెప్పుడో అబ్దుల్ కలాంగారు ఓ వ్యాసంలో వాపోయారు– బొత్తిగా పెద్దమనిషి కనుక.సింగపూర్ లో మనవాడు దిగుతాడు. అక్కడ సిగరెట్టు పీకలు రోడ్డు మీద పారెయ్యడేం? టొక్యోలో రోడ్ల మీద కిళ్ళీ ఉమ్ము వెయ్యడేం? బోస్టన్లో నిషేధించిన స్థలాలలో కార్లను నిలపడేం? భారత దేశంలో దిగగానే మనకి ఎక్కడ లేని స్వేచ్ఛ వస్తుంది. పేపర్లు రోడ్ల మీద విసిరేస్తారు. సిగరెట్టు పీకలు పారేస్తారు.




ఒక ఇంటర్వ్యూలో బోంబే మునిసిపల్ కమీషనర్ తినయ్కర్ ఓ మాట చెప్పాడు. ధనవంతుల కుక్కలు యజమానులతో షికార్లకు వస్తాయి. ఎక్కడ పడితే అక్కడ రోడ్ల మీద మలవిసర్జన చేస్తాయి. మళ్ళీ ఈ ధనవంతులే అధికారులు పేవ్ మెంట్లను శుభ్రంగా ఉంచడంలేదని, దుర్గంధభూయిష్టంగా వుంటున్నాయంటారు. కార్పొరేషన్ ఆఫీసర్లు ఏం చెయ్యాలని వారి ఉద్దేశం? ప్రతీ ఆఫీసరూ వాళ్ళ కుక్కల వెనుక ఓ చీపురూ చేటా పట్టుకు తిరిగి వాటి కుప్పలు ఎత్తాలనా?

అమెరికాలో ఏ కుక్క ఇలాంటి పని చేసినా దాన్ని వెంటనే తీసే బాధ్యత ఆ కుక్క యజమానిది. జపాన్ లోనూ అంతే. అమెరికాలో వున్న తెలుగు కుక్కకీ ఈ గౌరవం దక్కుతుంది. కాని అమలాపురం రాగానే అధికారులది కుక్క బతుకయిపోతుంది. చెన్నైలో ఏ ఆఫీసు మూలని చూసినా భయంకరమైన తాంబూలాల ఉమ్ములుంటాయి. ప్రతీ బస్సు స్టాండు రాటలకీ సున్నం ముద్దలుంటాయి.

అమెరికాలో ఎవరి ఇంటి చెత్తని వారు తీసుకొచ్చి చెత్తలారీకి అందే పద్ధతిలో డబ్బాని పెట్టాలి. లారీ ఫోర్క్ కి ఆ డబ్బా అందకపోతే? లారీ తీసుకెళ్ళదు. చెత్త అక్కడే వుండిపోతుంది. ఈ విషయాన్ని మా మిత్రులు డబ్లిన్ లో చెప్పారు.

మరి మనకి ఇండియాలో ఎంత స్వేచ్ఛ? నాలుగో అంతస్థునుంచి చెత్త గాలిలో విహరిస్తుంది. మనకి రోడ్లన్నీ విశాలమయిన కుప్ప తొట్టిలే!

ఇదో రకమయిన చెత్త. మనకి చాలా రకాలయిన "చెత్త' నాయకులున్నారు. మహారాష్ట్రలో మహారాష్ట్రులకే ఉద్యోగాలివ్వాలంటూ రాష్ట్రేతరుల్ని చావగొట్టే రాష్ట్రభక్తులు కొందరు. వాళ్ళు అత్యాచారాలు చేస్తున్నారంటూనే వారిని సమర్ధించే అశోక్ చావన్ వంటి ముఖ్యమంత్రులు మరికొందరు(నిన్న ఓ రైల్వే సభలో రాజ థాకరే పాటనే వీరూ పాడారు). శ్రీలంకనుంచి వచ్చిన కాంధిశీకులకు పౌరహక్కులు కల్పించాలనే 87 సంవత్సరాల ముసిలి ముఖ్యమంత్రిగారు. ఇవన్నీ ఒకెత్తు. తమకో సుందర దృశ్యం. తమిళనాడులో అన్నా డిఎంకె కి సంబంధించిన ఓ "చెత్త' నాయకుడు– బహుశా అమ్మ పాలనలో ఆనాటి మంత్రి అయివుండొచ్చు. అమ్మ పాదాల మీద తల ఆనించి మొక్కే సుందర దృశ్యాన్ని తమిళనాడు ప్రజలు చూసి తరించారు. ఏతావాతా, మన దేశంలో చెత్త రకరకాలు. అవి కేవలం దుమ్ము దూసర స్థాయిలోనే వుండవు. కొందరు నాయకుల బుద్ధుల్లో, కొందరు పౌరుల చేతల్లో, కొందరి ఆలోచనల్లో, కొందరి ఆచరణల్లో– ప్రతిఫలిస్తూంటాయ్.

భారత "చెత్త" సర్వాంతర్యామి.సర్వవ్యాపి. జయరాం రమేశ్ గారు – పాపం పదవిలో వున్న పాపానికి నిజం చెప్పి వీధిన పడ్డారు కాని– "చెత్త" నోబెల్ బహుమతి అంటూ వుంటే ఈ ప్రపంచంలో ఎవరికీ మనతో పోటీ చేసే దమ్ముండదు.

మనది ప్రజాస్వామిక దేశం. రోడ్లు మావి. ఉమ్ముతాం. పదవులు మావి. పీక్కొంటాం. కుక్కలు మావి. కుప్పలు వేయిస్తాం.

చెత్తమీది. కాని నోబెల్ బహుమతి మాది.

★★★★★★★★★★




అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Dec 07,2009) Story Of Commissions కమీషన్లు-కమామీషు

వెనకటికి ఒకాయన అడిగాడు: రైల్వే టైంటేబిల్ వల్ల లాభం ఏమిటని. చాలా పెద్ద లాభమే వుంది. రైళ్ళు ఎప్పుడెప్పుడు, ఎలా సమయానికి రావడం లేదో మనం అర్ధం చేసుకు ఆనందించవచ్చు. లేదా క్రమశిక్షణతో ఎప్పుడూ ఎలా లేటవుతాయో తెలుసుకోవచ్చు.అయితే ఎందుకు? చస్తే ఈ ప్రశ్నకు దేవుడుకూడా సమాధానం చెప్పలేడు.

అలాంటిదే మరో ప్రశ్న. ఈ దేశంలో ఎంక్వైరీ కమిషన్లు ఏం చేస్తాయి? రిటైరయిపోయిన న్యాయమూర్తులకు చేతినిండా పనినిస్తాయి. వారు పని చెయ్యడానికి సాయపడేవారికి పనులు దొరుకుతాయి. ఎప్పుడో ఎలాగో న్యాయం జరగకపోదనుకునేవారికి తృప్తి కలుగుతుంది. ఎప్పుడూ న్యాయం జరపనక్కరలేదని తెలిసిన ప్రభుత్వానికి పబ్బం గడుస్తుంది. ప్రతిపక్షాలకు అక్కసు తీరుతుంది. వెరసి– ఎప్పుడూ ఏమీ జరగదు.

అసలు కధేమిటంటే– ఎప్పుడయినా ఏదయినా ఉపద్రవం జరిగినప్పుడు రాజకీయ నాయకులు (అనగా అధికారంలో ఉన్న ప్రభుత్వం) వాడే మొదటి ఆయుధం– పరిశీలక సంఘం. ఇది అన్ని రోగాలకీ Shock absorber. అలాంటిదే మరో ఆయుధం– సీబీఐ విచారణ. సీబీఐ వారు ఎక్కడో ఆకాశం నుంచి దిగివచ్చిన దేవతామూర్తులో, హరిశ్చంద్రులో కారు. కాని సీబీఐ గవర్నమెంటు ఆరేసిన మడిబట్ట. అది పూనుకుంటే పవిత్రత సిద్ధించినట్టే. కాని వారూ గవర్నమెంటు మాటే వింటారనీ, గవర్నమెంటు అడుగులకే మడుగులొత్తుతారనీ అందరికీ తెలుసు. ఒత్తాలని వారికీ తెలుసు. ఇది అందరికీ తెలిసినా అందరూ అంగీకరించే చిదంబర రహస్యం. ప్రజాభిప్రాయం ఎప్పుడూ గొర్రె మనస్తత్వం. దాని నడకని మొదటి రెండు మూడు గొర్రెలు నిర్ణయిస్తాయి. దాని ఆవేశాన్ని ఆ గుంపులో మెజారిటీ నిర్ణయిస్తుంది. ఆ గొర్రెల దారిని మళ్ళించి, వాటిని సముదాయించి, నోరెత్తకుండా ఓ మూలకి తోసే అతి చాకచక్య మైన, సాధికారికమైనఎత్తుగడ పేరు– పరిశీలక సంఘం.

బొంబాయిలో పేలుళ్ళు జరిగాయి. కొన్ని వందలమంది చచ్చిపోయారు. చచ్చిపోతారని తెలిసిన పెద్దలు పాకిస్థాన్ కి తరలి పోయారు. పాకిస్తాన్ తో మనకో సుఖం వుంది. వాళ్ళు ఎక్కడ ఉన్నారో మనకు తెలుస్తాయి. వాళ్ళ అడ్రసులు దొరుకుతాయి. ఇళ్ళ ఫొటోలు పేపర్లలో వస్తాయి. కాని పాకిస్థాన్ ప్రభుత్వానికి వీరు దేవతామూర్తులు. కళ్ళకు కనిపించకుండా తిరుగుతూంటారు. ఆ మధ్య అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ క్రీడాకారుడు జావేద్ మియందాద్ కొడుక్కి దావూద్ ఇబ్రహీం కూతుర్నిచ్చి పెళ్ళి చేశారు. పెళ్ళికి చాలామంది వచ్చారు. ఆ పెళ్ళిలో ఒక్కరే ఎవరి కళ్ళకూ కనిపించకుండా తిరిగారు. ఆయన దావూద్ ఇబ్రహీం.

సరే. బొంబాయి పేలుళ్ళ మీద విచారణకి శ్రీ కృష్ణా కమిషన్ ని వేశారు. కేవలం 14 సంవత్సరాల తర్వాత రిపోర్ట్ వచ్చింది. ఇంతకీ టైగర్ మెమూన్ గారెక్కడ! 1984 లో సిక్కు ఊచకోత జరిగింది. నానావతీ కమిషన్ విచారణ జరిపింది. ఎన్నాళ్ళు? దాదాపు 25 సంవత్సరాలు. నేరస్థులని భావించిన వారు కొందరు చచ్చిపోయారు. ఇంకా జగదీశ్ టైట్లర్ గారు పిల్లి గెడ్డంతో మనమధ్య తిరుగుతూనే వున్నారు. ఇలాగ తలుచుకోవాలంటే– అహూజా కమిషన్, ధిల్లన్ కమిషన్, తెహల్కా కమిషన్, వాలేకర్ కమిషన్, ఖోస్లా కమిషన్, ముఖర్జీ కమిషన్, సహారియా కమిషన్, సర్కారియా కమిషన్, మిశ్రా కమిషన్, మార్వా కమిషన్–ఇలా కోకొల్లలు. కన్యాశుల్కంలో అగ్నిహోత్రవధాన్లు పక్కింటి వాడి గోడ




తనదేనని దావా వెయ్యాలంటాడు. గిరీశం వెంటనే "ఈ గోడ స్పష్టంగా మీదాన్లాగే కనబడుతోందండి" అంటాడు. ఈ కమిషన్లు సరిగా గిరీశం పాత్రను నిర్వహిస్తాయి. వీటికి తమ అభిప్రాయం చెప్పడం వరకే పరిమితం. చర్యని అప్పటి ప్రభుత్వం తీసుకోవాలి. కొన్న నివేదికల్ని ప్రభుత్వాలు బయటికి తియ్యవు. మండల్ కమిషన్ రిపోర్ట్ కొన్ని దశాబ్దాలు అలా పడివుంది. కొన్ని బయటికి వచ్చినా ఏ చర్యలూ తీసుకోరు. కొన్నిటికి కాలదోషం పడుతుంది.

ఇలాంటిదే ఇప్పుడు రంగంలో దిగిన లెబర్హాన్ కమిషన్ రిపోర్ట్. 1992 లో బాబ్రీ మసీదుని విశ్వ హిందూ పరిషత్, భజరంగ దళ్, శివసేన కార్యకర్తలు కూల్చారు. ఇది ఒక నిముషంలో జరిగే పనికాదు. కొన్ని గంటలు, కొన్ని వేలమందితో జరగాల్సిన పని. మరి ఇంత సమగ్రమైన పని జరుగుతూండగా దేశమంతా చూసింది. ప్రభుత్వాలు ఎందుకు చూడలేదు? సరే, దీనికి భాధ్యులెవరు? మన దేశంలో నాయకులు మతం పేరెత్తితే రెచ్చిపోతారు.(కులం పేరెత్తినా రెచ్చిపోతారు– అది రెండో పార్ట్.) రెచ్చిపోయారు. వెంటనే ప్రభుత్వం ఓ కమిషన్ ను నియమించింది. లెబర్హాన్ కమిషన్ ఈ దేశంలో ఓ చరిత్రను సృష్టించింది. 17 సంవత్సరాలపాటు 48 సార్లు వాయిదాలు తీసుకుని, అయిదేళ్ళ కిందటే విచారణ పూర్తిచేసి, మరో అయిదేళ్ళపాటు రచనకు కూర్చుని , 900 పేజీల అపూర్వ గ్రంధాన్ని సిద్ధం చేసింది.ఈలోగా ఈ నేరంలో భాగముందని నలుగురూ అనుకున్న పీవీ నరసింహారావుగారు కన్నుమూశారు. అప్పటీ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి కళ్యాణ్ సింగ్ ప్రస్థుతం గోళ్ళూ గిల్లుకుంటూ యింట్లో ఉన్నారు. అసలీపని రెచ్చగొట్టారని అభియోగం వున్న వాజ్ పేయీగారు అటు తర్వాత రెండు సార్లు ప్రధాని అయి, రెండో విడతలో అయిదేళ్ళు పాలన జరిపి, రిటైరయి ప్రస్థుతం అనారోగ్యంతో మంచమెక్కారు. నేరస్థుల జాబితాను లెబర్హాన్ గారు సోదాహరణంగా ప్రకటించారు. కాని ఇది కొత్తేముంది? అందరికీ తెలిసిన విషయమే కదా? అయితే ప్రస్థుతం నిజాన్ని శంఖంలో పోశారు. ఆ జాబితాలో ఉన్నవారంతా "అవును. మేం నేరాలు చేశాం. మీ దిక్కునవాడితో చెప్పుకోండీ' అని పదే పదే అంటూనేవున్నారు. మరీ ముఖ్యంగా లెబర్హాన్ నివేదిక బయటపడిన రోజున కళ్యాణ్ సింగ్ పత్రికా సమావేశాన్ని పెట్టి "ఆ రోజు మసీదు కూల్చినందుకు నేను సిగ్గుపడడం లేదు. బాధ పడడం లేదు. పశ్చాత్తాప పడడం లేదు. ఏం చేస్తారో చేసుకోండీ' అన్నారు.

అయ్యా, కొండని తవ్వడాన్ని ఎలుక మన పక్కనే వుండి చిరునవ్వుతో గమనిస్తోందన్న నిజాన్ని ప్రభుత్వం తెలుసుకోడానికి 17 సంవత్సరాలు పట్టింది. ఇది హాస్యవంతమైన లెబర్హాన్ కామెడీక్ ముక్తాయింపు. వెండి తెరమీద ఎన్నో సినీమాలు ఆడుతూంటాయి. కథలు మారుతాయి. ప్రేక్షకులు మారుతారు. నటులు మారుతారు. నిర్దేశకులు మారుతారు.సన్నాయి నొక్కులు మారుతాయి. కాని తెరకి దోషం అంటదు. అది ఎక్కడికీ పోదు. అలాగే దోషులు మారుతారు. నేరాలు మారుతాయి.కొత్త కమిషన్లు వస్తాయి. కాలం జరుగుతూంటుంది. ఏమీ జరగదని ప్రజలకి తెలుసు. ప్రజలకి తెలుసన్న విషయం నేతలకీ తెలుసు.ఇది కధముందే తెలిసిపోయిన కొత్త సినీమాలోని పాత ముగింపు.

కాని నాదొక్కటే బాధ. 17 సంవత్సరాల తర్వాత లెబర్హాన్ గారు నిరుద్యోగి అయిపోయారే– అని.

(ఆంధ్రప్రభ సౌజన్యంతో)





అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పొల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Dec 14, 2009) Fear of Hiranyakasipa హిరణ్యకశిపుడి భయం

మొన్న సోమవారంనాడు కోపెన్ హాగన్ లో ప్రారంభమయిన ప్రపంచ రాజ్యాల సమావేశం- గొప్ప చరిత్ర.. 110 దేశాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ఇది చరిత్ర అనడానికి కారణం- ఈ ఈ దేశాలు సాధించిన ఘనకీర్తి కాదు. ఈ దేశాలు ఈ భూగోళాన్ని తగలెట్టడానికి ఇన్ని సంవత్సరాలూ చేసిన నిర్వాకం.

తాము ఏ పని చెయ్యడం వల్ల అచిరకాలంలో ఈ భూగోళం సర్వనాశనం కాబోతోందో అర్ధం చేసుకుని- ఏదో ఒకటి చెయ్యక పోతే పుట్టె మునుగుతుందన్న "భయా"నికి కార్యరూపం ఈ చరిత్ర. పక్కవాడి మంచితనమూ నిన్ను బాగుచేస్తుంది. పక్కవాడి దుర్మార్గమూ నిన్ను హింసిస్తుందని ఏనాడో సుమతీ శతకకారుడు చెప్పిన నిజాన్ని ఈ దేశాలు అర్ధం చేసుకోడానికి ఇంతకాలం పట్టింది. అజ్ఞానం అనర్ధమే. కాని సామూహికమైన అజ్ఞానం కూడా ఒక్కొక్కప్పుడు కోపెన్ హాగన్ లాగ చూడముచ్చటగా వుంటుంది.

ఇక్కడో వింత. వివిధ దేశాల పారిశ్రామిక, ఆధునిక, సాంకేతిక ప్రయోజనాలకు ప్రకృతిని లొంగ దీసే కృషిలో బొగ్గుపులుసువాయువు పెచ్చురేగుతుందనీ, తద్వారా వాతావరణం వేడెక్కుతుందనీ, ధృవాలలో మంచు కరుగుతుందనీ, సముద్ర మట్టాలు పెరుగుతాయనీ, త్సునామీలు పెచ్చురేగుతాయనీ, భూకంపాలు,ఉప్పెనలూ ముంచుకు వస్తాయనీ, భౌగోళికమైన ఎల్లలే మారిపోతాయనీ- యిన్ని నిజాలని గ్రహించిన పెద్దలు ఇక్కడ సమావేశమయారు. అయితే ఈ 110 దేశాల ప్రతినిధులు వచ్చిన 1200 లిమో కార్లు, 140 విమానాలు – ఓ 50 మైళ్ళ చదరపు విస్తీర్ణంలో చెలరేగే బొగ్గుపులుసువాయువుని ఉత్పన్నం చేస్తుందట.

వెనకటికి అనాథ శరణాలయానికి సహాయం చెయ్యమని ఒకాయన ఉత్తరం రాస్తే-యిద్దరు అనాథల్ని పంపాడట ఓ పెద్దమనిషి. అక్కడ మాలేలో సముద్ర మట్టం కింద, ఇటు నేపాలులో హిమాలయ శ్రేణుల దగ్గర లాంఛనంగా మంత్రివర్గ సమావేశాలు జరిపి మానవుడు చేసిన తప్పిదాలను ఎలా సవరించుకోవాలా అని చర్చించారుకాని-కోపెన్ హాగన్ కి మన్మోహన్ సింగ్ గారు సైకిలు రిక్షా మీద, ఒబామాగారు సైకిలు తొక్కుకుంటూ వచ్చివుంటే- ఆ లాంఛనం కూడా చూడముచ్చటగా వుండేది. అయితే 110 దేశాలలో సమష్టిగా ఇంత విజ్ఞతని ఆశించడం దురాశ!

సరే. ఈ కోపెన్ హాగెన్ సమావేశానికి మూలస్థంభాలేమిటి? అభివృద్ధి పేరిట, అభ్యుదయం పేరిట, విజ్ఞానం పేరిట ఈ భూగోళాన్ని దోచుకుంటున్నామని అందరికీ ఏకాభిప్రాయం కలగడం.డబ్బున్నవాడు ఎక్కువ దోచుకుంటూండగా అంతగా డబ్బు లేనివాడు దోచుకోడాన్ని ఆక్షేపిస్తున్నాడని తెలుసుకోవడం. ఇలా "దోపిడీ' కొనసాగితే అది మాల్టా అయినా, మాల్దీవులయినా అంతా మూక ఉమ్మడిగా నాశనమవుతారనే నమ్మకం కలగడం. అయితే ఈ నాశనాన్ని ఆపడానికి ఎవరు ఎంతెంత ఏమేం చెయ్యాలో తేల్చుకోవడానికి ఈ సమావేశం.




"మేన్ ఫ్రైడే" అనే సినీమాలో ఒక దీవిలో ఏకాకిగా మిగిలిపోతాడు ఓ కోటీశ్వరుడు తన ఓడ పగిలిపోగా. సముద్రంలో పడవ మునిగి ఓ నల్లటివాడు ఆ దీవికి కొట్టుకొస్తాడు. వాడిమీద తుపాకీ ఎక్కుపెట్టి "నేను నీ యజమానిని" అంటాడు దొర. నల్లవాడు తెల్లబోయి "ఎందుకని?" అంటాడు. తెల్లదొర నవ్వి "నా దగ్గర తుపాకీ వుంది. నిన్ను చంపగలను.అందుకని" అంటాడు.

ప్రస్థుతం ఒబామాగారు, గార్డెన్ బ్రౌన్ గారూ (ఇది రంగుల కథకాదు– గమనించాలి)వంటి పెద్దలు అలాంటి కబుర్లే చెప్పబోతున్నారు.స్థూలంగా భారతదేశంలో ఒక్కో మనిషి వాడే సహజ వనరులకి 15 రెట్లు అమెరికాలో, 13 రెట్లు యూరోపులో, 12 రెట్లు జపాన్ లో కొల్లగొడుతున్నారు. అయితే "ఒద్దిక" చెయ్యాల్సింది ముందు భారతదేశం,చైనాలేనని ఈ పెద్దలు అంటున్నారు. కారణం– దొర చేతిలో తుపాకీ.

ప్రపంచంలో దేన్నయినా జయించవచ్చుకాని మనిషి స్వార్ధాన్ని జయించలేం. ఆ స్వార్ధానికి సమర్ధించుకునే తెలివి, సమర్ధనని చెల్లుబాటు చేసుకునే బలమూ వుంటే– దాన్ని "రాక్షసత్వం" అంటాం. ఇది ప్రతీ మానవుడిలో నిక్షిప్తంగా వుండే గుణం. సంస్కారం, సంస్కృతీ,పుట్టుక, మతం, చింతన– మనిషిని క్రమంగా ఈ రాక్షసత్వం నుంచి విముక్తం చేస్తాయి. ఇంత గొప్ప పని "దోపిడీ" ని భేషరతుగా జరిపే 110 దేశాల సమావేశం సాదించగలదనుకోవడం దురాశ. ఎవరి దోపిడీని వారు కాపాడుకోడానికి వారు ఎత్తులు వేస్తారు. దీన్నే దౌత్యమంటారు. గతిలేని చిన్న దేశాలు తలలూపుతాయి. చెల్లుబాటయిన పెద్ద దేశాలు రహస్యంగా నవ్వుకుంటాయి.

ఇంత వివరంగా ఈ కాలమ్ రాస్తున్నప్పుడు ఈ రచయిత బొత్తిగా "నిరాశావాది'గా తమకు కనిపించవచ్చు. కాని ఎవరయినా, ఎప్పుడయినా చూడగలిగితే– వేలాది సంవత్సరాలు ఈ భారతీయ వ్యవస్థ ఈ సమస్య ప్రసక్తే లేని ప్రశాంత జీవనం గడిపింది. మనిషి తనకి కావల్సింది మాత్రమే ప్రకృతినుంచి తీసుకుని, ప్రకృతి నియతిని బెల్లించకుండా తన జీవనాన్ని గడిపి, సుసంపన్నం చేసిన ఈ ప్రకృతి వైభవాన్ని కృతజ్ఞతతో తరతరాలుగా– ముందు తరాలవారికి అందిస్తూ శలవు తీసుకుంటూనే వున్నాడు భారతదేశంలో ఇంతవరకూ. ఈ అద్భుతమైన నియతికి కారణం తెలియకపోయినా ఆచరించిన వ్యక్తి మామూలు రైతు కావచ్చు. కారణం తెలిసి, ఆచరణలో ఆదర్శంగా నిలిచిన రుషి కావచ్చు. ఈ దేశంలో "చాలు" అనుకోవడం సంస్కారం. కావలసిందే తీసుకోవడం–సంపద. అవసరం లేని దాన్ని దూరంగానే వుంచడం –వైభవం. ఈ పనిని– ఏ తెలివి తేటలూ లేని జంతువులు– ఇప్పటికీ అడవుల్లో చేస్తున్నాయి. మన intellect కన్నా వాటి instinct గొప్పది. ఒకప్పుడు అది మనకీ ఉండేది. కాని మనం చదువుకున్నాం. జంతువులు చదువుకోలేదు. కనుక వాటికి మిగిలింది. మనకి పోయింది. విచిత్రం. Eco systems ని కాపాడాలని వాటి కెవ్వరూ నేర్పలేదు. కాపాడుకోకపోతే సర్వనాసనమైపోతామని మనం తెలుసుకోడానికి ఇంతకాలం పట్టింది.

మానవుడు తెలివి మీరాడు. తెలివి అక్కరలేని అవసరాన్ని పెంచింది. అవకాశాల ద్వారాలను తెరిచింది. స్వార్ధం ఎల్లలను చెరిపేసింది. బుకాయింపుకీ, హక్కుకీ, బడుగుతనానికీ, దోపిడీకీ– అన్నిటికీ ఒకే సూత్రాన్ని బిగించుకున్నాడు మానవుడు. తత్కారణంగా ఎంతవరకూ ప్రయాణం చేశాడు?– కోపెన్ హాగన్ దాకా.

(ఆంధ్రప్రభ సౌజన్యంతో)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!


అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Dec 21,2009) Small Treatment చిన్న చికిత్స

తొమ్మిది గంటలకి షూటింగ్ కాల్ షీట్ వుంటే అక్కినేని 8 గంటలకే మేకప్ రూంకి వచ్చి మేకప్ చేసుకుని 9 గంటలకి సిద్ధంగా వుండడం నాకు తెలుసు. ఆయన సినీ పరిశ్రమలోనే సీనియర్. వయస్సులో అందరికంటే పెద్ద. ఒక్క అడుగు వెనక వచ్చినా ఎవరూ ఆక్షేపించరు. పైగా అందరూ అర్థం చేసుకుంటారు. ఓసారి ఆయన్ని అడిగాను: కాస్త మెల్లగా రావచ్చుకదా అని. ఆయన సమాదానం నన్ను ఆశ్చర్యపరిచింది.

"నేను వేళకి వచ్చి మేకప్ రూంలో సిద్ధంగా వున్నానని తెలిస్తే అక్కడ డైరెక్టరూ, మిగతా టెక్నీషియన్లూ అప్రమత్తంగా వుంటారు" అన్నారు. ఇది నేనెన్నటికీ మరిచిపోను. ఒకవేళ డైరెక్టర్ కారు ఆలశ్యమయినా దిగగానే అడిగే మొదటి ప్రశ్న: హీరోగారు వచ్చేశారా? అని. వచ్చారంటే ఆరోజు తను పొరపాటు చేసినట్టే లెక్క.

ఊటీలో "పెయ్" లొకేషన్ వుంది. "పెయ్" అంటే తమిళంలో దెయ్యమని. ఆ లొకేషన్ కి ఆపేరెందుకొచ్చిందో తెలీదు. నేనూ ఎన్నో సినిమాలు ఆ లొకేషన్ లో చేసిన గుర్తు. చాలా ప్రసిద్ధమయిన స్థలం. ఎత్తుపల్లాలతో చూడ ముచ్చటగా వుంటుంది. షూటింగ్ కి ఊటీ వెళ్ళినవారంతా ఏదో ఒక సందర్భంలో దాన్ని ఉపయోగించుకోవడం కద్దు.సముద్రమట్టానికి కొన్ని వేల అడుగుల ఎత్తున ఉన్న ఊటీలో– ముఖ్యంగా ఆస్థలంలో మేఘాలు నేలబారుగా కదులుతాయి. ఊటీలో మంచు విడి తెల్లవారడమే 8 అవుతుంది. చలిని జయించి, స్నానాదులు ముగించుకుని ఊటీకి దాదాపు 18 మైళ్ళ దూరంలో వున్న ఈ లొకేషన్ కి రావడం– అదిన్నీ మేకప్ చేసుకుని రావడం పెద్ద గగనం. మేఘాలు దూరమయి సూర్యరశ్మి నేలని తాకేసరికి ఇంకా వేళవుతుంది. అయితేడైరెక్టరూ, సిబ్బందీ ఇక్కడికి వచ్చేసరికి– ఒకాయన మేకప్ చేసుకుని పల్చని దుస్తుల్లో వచ్చి కూర్చునేవారు. మేఘాలు కదిలేసరికి ఆయన కనిపించేవారు. ఆయన పేరు ఎన్టీ రామారావు. "రండి బ్రదర్" అని ఆయన పలకరింత వినగానే అందరికీ గుండె ఝుల్లుమనేది.

ఇద్దరు ప్రసిద్ధులయిన పెద్దల ఉదాహరణలివి. ఇద్దరూ తెలుగునాట చరిత్రని సృష్టించినవారు. ఒకాయన బొత్తిగా చదువురాని రైతు. విధి వక్రించకపోతే ఎన్టీఆర్ సర్వనాయక సమ్మతంగా ఈ దేశానికి ప్రదాని అయేవారు. ఎక్కడ నిమ్మకూరు? ఎక్కడ బిఏ చదువు? ఎక్కడ నాటకరంగం?– ఎంత దూరం ప్రయాణం?

నాయకత్వం వ్యవస్థకి ముందు చూపునివ్వాలి. స్ఫూర్తినివ్వాలి. మార్గదర్శకం కావాలి. హెచ్చరిక కావాలి. మేలుకొలుపు కావాలి. అది బెత్తం పుచ్చుకున్న బడిపంతులు కాకూడదు. ముందు నడిచే పెద్ద దిక్కు కావాలి. యద్యదాచరతి శ్రేష్టః అన్నది గీతాచార్యుడి వాక్కు.

ఈ ఇద్దరి కథల్లో రెండో పార్శ్యముంది. ఈ ఇద్దరూ సమయాన్ని పాటించమని ఎవరికీ పాఠాలు చెప్పలేదు. సిబ్బందిని నిలదీయ లేదు. ఎందుకు ఆలశ్యమయిందని కనుబొమ్మలు ఎగరేయలేదు. ఆలశ్యానికి సంజాయిషీ అడగలేదు. ఆంక్షలు విధించ లేదు. కోపం తెచ్చుకోలేదు. అసలా

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






విషయమే ప్రస్తావించలేదు. చిరునవ్వుతో పలకరించారు. తమ "తప్పు"ని ఎదుటి వ్యక్తి చేసిన "ఒప్పు" ఎత్తిచూపింది. సంస్కారికి ఆ పాఠం చాలు. పొరపాటు. ఇలాంటి పాఠం చదువురాని వాడిని కూడా సంస్కారిని చేస్తుంది.

నా చిన్నతనంలో ఓ గొప్ప సంఘటన నాకు చూచాయగా గుర్తుంది. మాయింటినిండా చిన్నాన్నలూ, చదువుకునే వారి పిల్లలూ, మేనత్తలూ– యిలా రకరకాలవారుండేవారు. అందరికీ మా అమ్మే వండి వార్చాలి. ఓ రాత్రి మా నాన్న ఆలశ్యంగా వచ్చారు. పనంతా పూర్తి చేసుకుని రొట్టె,కూర గిన్నెలో మూతపెట్టి వుంచింది అమ్మ. అందులో ఓ రొట్టె బొత్తిగా మాడిపోయింది. నాకర్థమయింది. ఈ రొట్టెని నాన్న ఎలాతింటారు?చూస్తూ కూర్చున్నాను– నాన్న ఏమంటారో చూద్దామని. నాన్న కాళ్ళు కడుక్కుని వచ్చి "అందరి భోజనాలూ అయాయా?'' అని అమ్మని పలకరించి, నన్ను నవ్వుతూ

ముద్దు పెట్టుకుని మాడిపోయిన రొట్టెని లొట్టలు వేసుకుంటూ తినేశారు. నేను ఆశ్చర్యపోయాను. రాత్రి నాన్నగారి కడుపుమీద చెయ్యివేసుకు నిద్రపోవడం అలవాటు. రాత్రి అడిగాను. "నిజంగా కాలిన రొట్టె బాగుందా నాన్నా?" అని. నాన్న నవ్వారు. నన్ను దగ్గరికి తీసుకుని "అమ్మ రోజంతా పనిచేసి అలసి పోయిందికదా? రొట్టె కాలిపోయిందని తనకీ తెలుసు . ఒకరోజు కాలిపోయిన రొట్టె తినడం వల్ల కొంప మునగదు'' అన్నారు. అమ్మ ఆ మాటలు వినే వుంటుంది . ఆ తర్వాత నా ఎరికలో ఎప్పుడూ రొట్టె మాడడం ఎన్నడూ చూడలేదు.

మన ప్రవర్తన గొప్పదే కావచ్చు. కాని ఎదుటి వ్యక్తి లోపాన్ని నీ ప్రవర్తనతో సంస్కరించడం చాలా గొప్ప ఆయుధం. చాలా బలమైనది. తుపాకులు, శతఘ్నులు చెయ్యలేని పనిని ఈ సహనం చేస్తుంది. దీనికి అంతర్జాతీయ స్థాయినిచ్చి, గొప్ప ఆయుధాన్ని చేసి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తలవొంచేటట్టు చేసిన మహానుభావుడు ఒకాయన ఉన్నాడు– ఆయన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. ఆయన్ని ఒక జాతి మహాత్ముడని గౌరవించుకుంది. జాతిపితని చేసి ఆరాధించింది.

(ఆంధ్రప్రభ సౌజన్యంతో)



# (Dec 28,2009) Story Of A New Lion కొత్త సింహం కథ

వెనకటికి ఒకాయన బెర్నార్డ్ షా నాటకాల్లో నీకు నచ్చిందేమిటని నాటకాల అభిమానిని అడిగాడట.

"ఆంద్రోకిస్ అండ్ ది లైన్" అన్నాడట అభిమాని.

"అందులో నీకు నచ్చిన పాత్ర?"

తడువుకోకుండా సమాధానం చెప్పాడట అభిమాని "సింహం" అని.

మా పెద్దబ్బాయి కిందటివారం చైనా వెళ్ళాడు. ఎందుకు? అక్కడి చలిని అనుభవించాలని. తీరా వచ్చాక పైన చెప్పిన నాటకాల అభిమానిలాగ– అతనికి నచ్చిన విషయాలు– చక్రవర్తుల కోట (ఫర్ బిడెన్ సిటీ),ప్రపంచ అద్భుతాల్లో ఒకటయిన చైనా గోడ– 600 సంవత్సరాల క్రితం 8852 కిలోమీటర్ల రాతిగోడ– ఇవేమీ కాదు. విచిత్రంగా ప్రభుత్వ పాలన గురించి, ప్రభుత్వ చర్యల గురించి, అసలు రాజకీయాల గురించి ప్రజలు ఎవరూ నోరెత్తకుండా జీవించడం.

"మీ గవర్నమెంట్ సంగతేమిటి?" తనతో వచ్చిన చైనా గైడ్ని అడిగాడట.

ఆమె సమాధానం– భుజాలెగరేసి పెదాలు నొక్కుకుందట.

"ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు? "

అదే సమాధానం.

బీజింగ్ లో తినామిన్ స్క్వేర్ మరో అద్భుతం. అంతకుమించి 1989 లో విద్యార్థి ఆందోళనను ప్రభుత్వం అణచివేసిన తీరు ఇంకా నిశ్చేష్టకరం. గైడ్ ని అడిగాడట– ఆ విషయం గురించి. నాకేమీ తెలియదదంది ఆ అమ్మాయి. దాదాపు 2000 మంది విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ 7 డిమాండ్లను తీర్చాలంటూ ఆందోళనకి దిగారు. ప్రభుత్వం ఏమీ చెప్పలేదు. తినామిన్ స్క్వేర్ లోకి టాంకులు వచ్చాయ్. 2000 మంది యువతమీద బాంబుల వర్షాన్ని కురిపించాయి. రక్తం ఏరులయిపారింది. ఈ వార్తని చైనా పేపర్లు చెప్పలేదు. చైనా ప్రజలు మాట్లాడలేదు. 20 సంవత్సరాల తర్వాత చైనా గైడ్ పెదవి విప్పలేదు. అప్పుడు చైనాలో వున్న విదేశీ వార్తా సంస్థలు తమ దేశాల్లో చెప్పుకున్నాయి. వారి వారి దేశాల్లో వారి ప్రజలు ముక్కుల మీద వేళ్ళేసుకున్నారు. తర్వాత– ఒక్కసారి– ఒక్కసారి కూడా– ఎవరూ ఎలాంటి ప్రతిఘటనా జరపలేదు. చైనాలో వంద కిలోల బంగారంతో నడిరాత్రి ప్రయాణం చేసినా ఏమీ భయం లేదు. ఎవరయినా నేరం చేసి పట్టుబడ్డాడా? కేవలం మూడు రోజులే విచారణ.




శిక్ష– టాంక్ ముందు అతన్ని నిలబెట్టడం. ఎవరయినా ప్రతిఘటిస్తున్నారా? అతన్నీనిలబెట్టండి టాంకుల ముందు. "ఎనీబడీ?"!! విప్లవానికి గుర్తు– 20 ఏళ్ళ కుర్రాడు కాలేజీ సంచీతో టాంక్ కి ఎదురుగా నిలబడిన దృశ్యాన్ని నేను మరిచిపోలేను– అన్నారు అమితాబ్ బచ్చన్ ఒకసారి. క్రమశిక్షణని సాధించడానికి రెండే మార్గాలు. 1. అద్భుతమైన సంస్కారం. 2. భయం.

ఈ మధ్య మరో అనధికారికమైన కథని కిందటివారమే సింగపూర్ వెళ్ళినప్పుడు విన్నాను. మలేషియాలో భయంకరమైన మాఫియా(గూండా) శక్తులు ఉండేవట. చాలా దారుణంగా దోచుకునేవారట. ప్రభుత్వం వారి అరాచకాన్ని అరికట్టలేక– వారిని రహస్యంగా పిలిచి "బాబూ! మమ్మల్ని ప్రశాంతంగా బతకనివ్వడానికి ఏం చెయ్యమంటారు?" అని అడిగిందట. "మాకంటూ ఒక ప్రాంతాన్నిచ్చెయ్యండి" అన్నదట మాఫియా. ఆ విధంగా సింగపూర్ వారికి దక్కింది. దౌర్జన్యకారుల మధ్య ఉన్న క్రమశిక్షణ అనూహ్యం. తప్పు చేస్తే ప్రాణానికే ముప్పు అని అందరికీ తెలుసు కనుక. ఆ భయంలోంచి, వారి క్రమశిక్షణలోంచి– ఒక నీతి, ఒక సంప్రదాయం ఏర్పడి ప్రస్థుత పాలనా వ్యవస్థకు పునాది అయిందట. ఈ కథని ఓ తెలుగు మిత్రుడు నన్ను చాంగీ విమానాశ్రయంలో దింపుతూ చెప్పాడు. ఈ కథ ఏ చరిత్ర పుస్తకానికీ ఎక్కదు. బహుశా యిది కథే కావచ్చు. అయితే ఆలోచిస్తే– ఈ కథకి కాళ్ళూ చేతులూ ఉన్నాయి.

మా అబ్బాయిని చైనాలో ఆనందపరిచిన ఈ కట్టుబాటు నన్ను భయపెట్టింది. కాని ఈ నిరంకుశత్వం విలువ తెలిసివచ్చే అరాచకం మొన్ననే మనదేశంలో వెలుగులోకి వచ్చింది. హర్యానాలో రుచిక అనే 14 ఏళ్ళ అమ్మాయిని ఓ ఇనస్పెక్టర్ జనరల్ మానభంగం చేశాడు. ఆ పిల్ల ఆ పరాభవాన్ని తట్టుకోలేక, కుమిలి మరో రెండేళ్ళకి ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసు కోర్టులో 19 సంవత్సరాలు నడిచింది. ఈ 19 సంవత్సరాలూ ఈ ఆఫీసరుగారు సుఖంగా నిమ్మకు నీరెత్తినట్టు గడిపారు. అంతేకాదు తన అధికారబలంతో కేసును మలుపులు తిప్పి వీలయినంత సాగదీశారు. ఆ కుటుంబాన్ని ముప్పతిప్పలూ పెట్టి గతిలేక ఊరు వదిలి వెళ్ళిపోయేటట్టు చేశారు.. 19 సంవత్సరాల తర్వాత న్యాయస్థానం వారికి కేవలం వెయ్యి రూపాయల జరిమానా, వారి వయస్సును దృష్టిలో వుంచుకుని 6 నెలలు జైలు శిక్షని విధించింది. చిరునవ్వుతో ఈ ఆఫీసరుగారు బెయిల్ కి కోర్టుని ఆశ్రయించారు. ఘనత వహించిన న్యాయస్థానం వారికి బెయిల్ మంజూరు చేసింది. ఇదీ మనదేశంలో చట్టాలు, న్యాయస్థానాల నిర్వాకం.తినామన్ స్క్వేర్ లొ టాంకులు ఎంత త్వరగా ఈ ఆఫీసర్ల మీదా, ఈ వ్యవస్థమీదా గురి పెడితే అంత ఉపకారం జరుగుతుందనిపించింది. 19 సంవత్సరాలు అదనంగా ఆ ఆఫీసరుకి బతికే అవకాశం కల్పించి, చట్టం ఈ దేశంలో గాజులు తొడుక్కుందని కొన్ని వందల సార్లు నిరూపణ అవుతున్న నేపధ్యంలో మా అబ్బాయి ఆనందానికి అర్ధం కనిపించింది. న్యాయానికి చట్టం గంతలు కట్టి కాలదోషం పట్టిస్తోంది ఒకచోట. ప్రతిఘటన పేరెత్తకుండా ప్రజల్లో "భయా"న్ని ప్రతిష్టించడం మరొక చోట. ఆలోచనలూ, ఆవేశమూ ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. నిస్సహాయతతో రక్తం మరుగుతోంది. ఏమిటి కర్తవ్యం? సమాధానాన్ని ఆచరణలో పెట్టింది చైనా.

ఊహించలేని నైతిక పతనానికి ఒక్కొక్కపుడు "భయం" కూడా పరిష్కారమంటోంది మన పొరుగు దేశం.

(ఆంధ్ర ప్రభ సౌజన్యంతో)